SOME PAGES IN THE ORIGINAL CONTAIN FLAWS AND OTHER DEFECTS WHICH APPEAR ON THE FILM

Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

పురుషోత్తమకవి, నాదెళ్ల

సీతామాహాత్మ్యము అను
అద్భుతోత్తరరామాయణము

చెన్నపురి, 1907

Record no. 333

Puruṣōttamakavi, Nādeḷla

Sītāmāhātmyamu anu Adbhutōttararāmāyaṇamu

Cennapuri, 1907

Record no. 333

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

పురుషోత్తమకవి, నాదెళ్ల.
సీతామాహాత్మ్యము అను అద్భుతోత్తరరామాయణము / నాదెళ్ల పురుషోత్తమకవి.- చెన్నపురి : కపాలీ ముద్రాక్షరశాల, 1907.
3, 24, 7, (1), 208 p. ;21 cm.
Record no. 333

Puruṣōttamakavi, Nādeḷla.
Sītāmāhātmyamu anu Adbhutōttararāmāyaṇamu / Nādeḷla Puruṣōttamakavi.- Cennapuri : Kapālī Mudrākṣaraśāla, 1907.
3, 24, 7, (1), 208 p. ;21 cm.
Record no. 333

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB   Date filming began:

శ్రీ

మేధాదక్షిణామూర్తయే నమః

శ్రీసీతామాహాత్మ్యము

అనుపేర పెద్దప్రబంధమై

శ్రీ అద్భుతోత్తర రామాయణము

అనబడు చిన్నపురాణము

దీనిని

బందరు హిందూబ్రాంచిస్కూల్ హెడ్మాష్టరగు

నాదెళ్ల పురుషోత్తముడు

రచియించి

చెన్నపురి కపాలీ ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటించెను.

1907

Registered copyright.]

[దీని వెల రూ. 1-8-0]

విజ్ఞాపనము.

1. పండితోత్తములారా! ఎట్టులయిన నిందలిపదములన్నియు సార్థకములుగ జేయనేర్ధయజూడుడీ. దాన తప్పుయొప్పును యోగ్యతయుం బ్రకాశింపగా తాము నిలువబెట్టుటనే నాగ్రంథము శోభించు నన్న సంతోషలాభము నాకబ్బు. ఎంతమాత్రమును స్వాధీనమ్ముకాని తప్పుమాటలున్న దయచేసి నాకే తెలియపఱుపుడు. అభివందన పూర్వకముగా నందికొని దిద్దికొనెదను.

2. కవీశ్వరులారా! మాయీకృతిపతి యొ[illegible]నేలినయ్య కాడు. లోకసామాన్యప్రభుడు. కాన నేనెవ్వరి యాస్థానగౌరవములకు నడ్డమువచ్చినవాడనుగాను. సద్భావముతో జిత్తగించి యాదరింపనే చూడుడు. పరశ్రేయసహానము త్తమ ధర్మమని మీరును గ్రంథములందు వ్రాయుచునేయుందురుగదా. ఇందు తప్పులున్నపట్లు దిద్దుబాటువిధము నాకే వ్రాయింపుడు. మీ యుపకారమును చెప్పికొనుచు దిద్దికొనెదను.

3. విద్యార్థులారా! ముందిందలి విషయసూచికను చదివి కథ యవగాహన జేసికొని యాపయిని గ్రంథముంజదువ మొదలిడుడు. తెలియనిమాట యెక్కడనేనొక్కటి రావచ్చు. ఏ డిక్షనరీచూచినను సులభముగానె యర్థముకానేవచ్చు. నేనును మీమాత్రపు చదువరినే కాన పండితకవులుచేసిన కబ్బములందువలె మిమ్ముల ద్రిప్పుల బెట్టు మాటలిందు చెప్పలేదు. ఇంతగ్రంథములోను అక్కడక్కడ ఏ అర డజనో తప్ప మిమ్ము బెడమార్గముల బెట్టు శృంగారపద్యము లట్టిలేవు.

తె యెక్కువగా మిగుల ముఖ్యములగు నీతులున్నవి. ఇది విశ్వసనీయమని నమ్మి చదువుడు.

4. వైష్ణవులారా! కథయెల్లను విష్ణువిలాసాభివర్ణనమేయాయె. మీ రెంత యాదరమున జూడనగునో అట్లె చిత్తగింపుడు.

5. శాక్తేయులారా! ఇది సీతామాహాత్మ్యమను పేరిటనొప్పు గ్రంథము. పర్యవసానమున పరాశక్తిప్రభావము తేలియాపై శ్రీరామాభివర్ణితమైన విషయమాయె. ఇంక నేమిమనవి చేయవలె? బహ్వాసక్తిం జిత్తగింపుడు.

6. శైవులారా! ఇది శివుడనంతవిధముల నభివర్ణింపంబడుచు నానందముతో విన్న ప్రియకథ. దీనిని మీరును అట్లె ప్రియమింప నాయన [illegible]గూదమింత యంతయున నగునా?

7. వేదాంతులారా! దివ్యజ్ఞాన మలవరచుకొని యహంకారమును నిర్మూలపఱచుట జీవికి బరమధర్మమని తెలుపు నీగ్రంథము తమకును మిగుల విశ్వసనీయమేకదా.

8. భక్తులారా! మీచిత్తము వచ్చినంత యుల్లాసమున హరిహరశక్తుల భజింపం బాడికొనదగినట్లు ఏర్పడిన చిత్రవిచిత్రపద పద్యములపుట్ట. అయ్యా దీనిని మన సాధనములబుట్ట యనికొనవచ్చుగా!

9. ధర్మపరులారా! ప్రవర్తన కత్యావశ్యకములైన నీతులున్న దీనిం బ్రీతింజూడరా!

10. హాస్యప్రియులారా! ఎన్నెన్ని పట్ల నవ్వుదురో ఎన్నికొనుచు మఱి చదువుడు. ఇంతయుత్సాహకరమైన కథమీకు ప్రీతియేయనరా!

11. గాయకులారా! మీకును విశ్వసనీయములగు నంశములు చాలనున్నవి. యుక్తములేమొ చిత్తగింపుడు.

12. రసికులారా! వర్ణనాంశములందు కొద్దిగా క్రొ లగపడును. ప్రేమతో పరిశీలింపుడు, బాగుగనే యుండవచ్చు.

13. కవిత్వప్రియులారా! అల్లికవివరమును ఆదరభావమున నరయుడు. కష్టప్రయత్నమున నొనగూడినట్లు బహుశః మీకే తోచును.

14. నాగరికులారా! విపరీతార్థబోధకములు విశేషార్థద్యోతకములగుచును విషయములన్నియును వీలయినంతవరకు సయుక్తికములుగానున్నవన వచ్చునేమో సద్భావమున జిత్తగింపుడు.

ఓ భువన శోభితులారా!

ఇపుడు భోజరాజు లేడు కృష్ణదేవరాయలును లేడు. అంతకును మీరే యున్నారు. మీయానందమే నాకు బహుమానము. మిమ్ము అంతవారితో బోల్చి నేనన్నందులకు మెచ్చి యుదార సాహసములే చూపజూతురేని మీ మీ హితుల నెచ్చరించి నా యీ పుస్తకములను వ్యాపింపజేయ దయజూడుడు. మీ కృపయుంటే దీనిని భారతమువలె ధర్మములు బోధించునందురు. భాగవతమువలె భక్తిగల్గించునందురు. రామాయణమువలె సత్కథవినుచునందురు. లేకుంటే లల్లాయిపదములందురు. ఏమైననుడు మీచేతనుంచితి. నా ప్రాప్తమెట్లుండునో చిత్తగింపుడు.

బుధవిధేయుడు,

బందరు
ది 1 [illegible] 1906.

నాదెళ్ల పురుషోత్తముడు.

What Sri Swami Vivekananda says about Sita.

"And what to speak of Sita? You may exhaust the literature of the world that is past, and I may assure you, will have to exhaust the literature of the world of the future, before finding another Sita, Sita is unique; that character was once depicted and once for all Ramas have been perhaps, several, but Sitas never. She is the very type of the Indian woman as she should be, for all the Indian ideals of a perfected woman have got around that one life of Sita, and here she stands, these thousands of years commanding the worship of every man, woman or child throughout the length and breadth of the land of Aryawarta. There she will always be, glorious Sita, purer than purity itself, all patience and all suffering. She who suffered that life of suffering without a murmur, she the everchaste, the ever pure wife, she the ideal of the people, the ideal of the Gods, the great Sita, our national God she must always remain' And every one of us knows her too well to require much delineation. All our mythology may vanish, even ovr Vedas may depart, and our Sanskrit language may vanish for ever, but as long as there will be five Hindus living here speaking the most vulgar 'patois' there will the story of Sita be present, mark my words; Sita has gone into the very vitals of our race. She is in the blood of every Hindu man and woman; we are all children of Sita.

శ్రీమేధాదక్షిణామూర్తయేనమః.

శ్రీసీతామహాత్మ్యమను శ్రీమదద్భుతోత్తర రామాయణముపైని
పండిత కవివరాభిప్రాయములు.

1. ఈగ్రంథమందే శ్రోత్రకన్నమద్గురువరులగు

మహారాజశ్రీ కస్తూరి గోపాలరావు పంతులుగారు కరుణించినది.

చ. పురుషవతంసనీకునోక ♦ పూటఁగవిత్వము నేర్పదానినీ
వరమతివృద్ధిచేసి బుధ ♦ వర్గము మేల్భళియంచు మెచ్చఁగా
ధరణిసుతామహత్వముసు ♦ ధామధురోక్తులనాంధ్రభాషశ్రీ
కరముగఁజేసినాఁడవది ♦ గాంచికరంబుఁబ్రమోదమందితిన్.

మ. కవితాధోరణికల్గుటబ్బురమహా ♦ కాలక్రమప్రాప్తదుః
ఖవికల్పాదులధైర్యవృత్తిఁదొలఁగం ♦ గాఁద్రోచికావ్యాళిఁగా
కవిలోకంబుననొప్పఁజెప్పుటమహా ♦ త్కృష్టంబుయుష్మత్కవి
త్వవిశేషంబులఁబూరుషోత్తమవచిం ♦ పంజాలునెవ్వాఁడిలన్?

ఉ. పదములకూర్పునందనును ♦ బద్యవికల్పితచారుగర్భితా
ర్థపదకవితాధురీణతయు ♦ వంశకుశస్థల ధర్మవర్ణనా
విదితనవార్థసంపదయు ♦ వీనులకింపొదవింప నస్త్రమి
స్థిదినిగమంబులందనమ ♦ హింజెలువొందదెపూరుషోత్తమా?

తే. ఆదిమాంతిమపద్యద్వ ♦ యంబనీదు | గణితశాస్త్రవివేకాధి ♦ గణ్యతయును
గ్రంథరచనానుకూలధా ♦ రాప్రయుక్త | కవనచాతురియునుదెల్పఁ ♦ గాఁదెయరయ

ధృవ. ప్రకృతకాలపుఁగావ్యకర్తల ♦ పాకముల్పదగుంభనా
దికవితారసముల్లసమ్మంబున ♦ ధీనిధుల్పరికింపనో
సుకవితాంకనవ్యకావ్యము ♦ శుద్ధమైచెలువొందినా
తికఠినంబయిపండితాళిను ♦ తింగనందగియొప్పెడిన్.

2. బందరు హిందూహైస్కూలునందు 46 వత్సరములు ప్రధానాంధ్రోపాధ్యా
యులుగనుండి యిపుడు విశ్రాంతిగొనియున్న విద్యావయోవృద్ధులగు

బ్రహ్మశ్రీ కాశీనాథుని బ్రహ్మయలింగారాధ్యులవారు కటాక్షించినది.

శ్లో. నాదర్లేవంశదుగ్ధాబ్ధి । యోగలేపేశభూరుహ ।
శ్రీదక్షిణాస్యపాదాబ్జ । షట్పదాయితమానస ॥

2. వేదశాస్త్రోక్తపదవీ । సంచారకరణోత్సుక ।
ధీరేడ్యకవితాయుక్త । పూరుషోత్తమకోవిద ॥

వ. భవత్ప్రణీత ప్రేషిత కృతిరత్నంబును నానోల్లీఢ రత్నంబుమాడ్కిఁ బరిశీలింపుచు నవల్లోకించి యపారసంతోషామృతపారాంనిధి వీచికా పరంపరలనవగాహక్రీడల నోలలాడఁ జరించెడి డెందంబుకలవార మైతిమి.

అందువిదగ్ధ జనశ్లాఘాస్పదంబులగు పదంబులును విబుధజనమానసాలంకారంబులగు నలంకారంబులును విశశ్చిచ్ఛ్రవణ కుతుక శ్రవణపుట పర్ణంబులగు వర్ణంబులును సుధీంద్రశ్లోకశ్లాఘ్యంబులగు వాక్యంబులును బరిపుష్టాఖిల విద్వద్గణమ్ములగు శ్లేషాదిగుణమ్ములును సరసార్థచయోల్లాసంబులగు సమాసంబులును హృద్యాఖ్యానపద్య విద్యావచ్చాతురీ గద్యంబులగు నానాపద్య గద్యంబులును గలిగియుంట వర్ణనీయంబు.

కావునని సీతామాహాత్మ్యంబను కావ్యరత్నంబు శివానుగ్రహాతిశయంబున నాచంద్రస్థాయిగా వర్ధిల్లత.

3. చల్లపల్లి సంస్థానోద్యోగియు అష్టావధానియునగు

బ్రహ్మశ్రీ అద్దేపల్లి రామశేషయ్యగారొసంగినది.

కం. భూవిశ్రుత కవితావి । ర్భావయశస్సాంద్ర! గర్భ ♦ బంధవిరచనా
భావిత కోవిదజనను । త్యావళితయుత! పూరుషోత్త ♦ మాఖ్యకవీంద్రా!

ఉ. పరమోత్కృష్టకవిత్వబంధరచనా ♦ ప్రావీణ్య! నీయద్భుతో
త్తరరామాయణసత్ప్రబంధముప్రశ ♦ స్తంబై జనస్తుత్యమై
కరమాశ్చర్యదమైమహోన్నతినిద్రా ♦ క్షాపాకమై ప్రౌఢమై
సురసాధిష్ఠితమైముముక్షుజనహృ ♦ ద్గ్రాయిత్తమైయొప్పెడిన్.

చ. స్థిరమహిమాభినందితము ♦ ధీరసభాంతరయోగ్యతావహో
హారసరసార్థగుంఫనము ♦ హాలలితంబు ప్రబంధవాచకా
భరణము వాక్సతీచరణ ♦ భాసితనూపురరమ్యనాదని
ర్భరచతురత్వవాగ్రథన ♦ భావితమానుభవత్ప్రబంధమే.

ఉ. పాయనినీతికిన్నధకుఁ ♦ బ్రాకటభక్తికిభారతంబు రా
మాయణ మల్లభాగవత ♦ మైపొలుపొందెడినీదుగ్రంథము
త్యాయతకీర్తిఁ బండితజ ♦ నాదరణీయము వైసలక్షణం
బైయసమానచాతురిస ♦ మంచితమయ్యెరసంబులొప్పఁగాన్.

ఉ. ఒక్కనికేమి! వేయితల ♦ లుండుటయే! మనిపల్కువారలిం
దొక్కటియైన సీసమున ♦ నుండినపద్యములన్గణించినం
బెక్కులువల్కఁబోరుపలు ♦ వృత్తములన్మనుగాంచియుండిన
న్నిక్కరణిన్మహెందుఁగను ♦ పించెనె? లెక్కకుమిక్కుటంబుగన్!

కం. ఇమ్మగసీతామాహా | త్మ్యమ్మగభీరాతిసరస ♦ మాధుర్యకళా°,
సమ్మతచాతుర్యకవి | త్వమ్మననిజయశమునించు ♦ దశదిశలందున్.

4. బందరు హిందూహైస్కూల్ సంస్కృతోపాధ్యాయులగు

బ్రహ్మశ్రీ పరిమి నరసింహశాస్త్రులుగారు ప్రసాదించినది.

శ్లో. ఆసీద్ధర్నికటేమహతీ బృందావనాభిధానగరీ |
అస్త్యేతస్యాంకాచనశాఖా శ్లాఘ్యామహార్యపాఠశాలాయాః ||

2. తస్యాంగురుపదముత్తమ మారోహన్భాసురోఽగ్రగణనీయః |
సాదెళ్లవంశకేతుః పురుషోత్తమ నామధేయకవివర్యః ||

3. కతిచిద్గ్రంథాన్పూర్వం రచయామాసైవతాంస్తునాపశ్యం |
అమునామృద్వ్యశైల్యారచితం రామాయణాఖ్యకావ్యరత్నమిదం ||

4. ఆనిశ్యేమన్నికటం మిత్రతయాతత్ప్రదర్శ్యమాంప్రమోదయితుం |
దృష్ట్వాతుష్యంమనసా మిత్రోత్సవలాభసహజమేవైతత్ ||

5. శ్లేషస్యప్రాచుర్యా చ్ఛబ్దాలంకారసంస్కృతేఃప్రాయః |
లోకోక్తిచిత్రితత్వా త్ప్రౌఢిమత్వంయుక్తమస్యకావ్యస్య ||

6. వృత్తానామతిశయతో మాహాత్మ్యవద్వర్ణ్యవస్తునోప్యత్ర |
కృతినాయకమాహాత్మ్య త్కృతిచాతుర్యాత్తథాస్యసుకవిమణేః ||

7. ఉత్తమమాసీద్యస్మా దుత్తరపదవాచ్యతాస్యకావ్యస్య |
పద్యేప్యేకస్మిన్ వృత్తానాంభూయసాంచసంకలనం ||

8. విస్మయజనకంవర్ణ్యం నిక్షిప్తంతత్రతత్రయదముష్మిన్ |
తస్మాదన్వర్థమభూ దద్భుతనామాస్యకావ్యవర్యస్య ||

9. తస్మాదేతద్విదుషాం శ్లాఘాస్పదమస్తుసౌమ్యదృష్టీనాం |
ఆచంద్రాదాతారంప్ర ఖ్యాతింప్రాప్నుయాచ్చకావ్యరత్నమిదం ||

10. ఇత్యాశిషమాశాస్తే స్థాలీస్థపులాకదర్శనన్యాయాత్ |
దృష్ట్వాకాంశ్చిచ్ఛ్లోకాన్ సముబుద్ధ్వాపరిమినరసింహః ||

5. పిఠాపురము హైస్కూల్ హెడ్మాస్టరువారగు

మహారాజశ్రీ కూచి నరసింహముపంతులుగారు కృపచేసినది.

అయ్యా! తమరు వ్రాయించినకార్డును గ్రంథమును జేరినవి. అవకాశముచూచికొని చదివి యానందింతునని యందుంచఁబడిన కార్డుమీఁదఁ గృతజ్ఞతానందనములతో నిన్న వ్రాసిపంపితిని. త్వరలో నాయభిప్రాయము పంపవలయునని మీరువ్రాసితిరి. అందుచే నచ్చటచ్చటమాత్రము చదువుటకు వీలయ్యెను.

కథ యెంతచదివినను దనివితీరని పరమపావనపురుషులగు శ్రీసీతారాములచారిత్రమై యున్నది. విషయవైచిత్ర్యము గ్రంథనామమేతెల్పుచున్నది. శైలి మృదుమధురమై శబ్దాలంకారభూయిష్టమై యొప్పుచున్నది. పెక్కుస్థలములయందు మీకుఁగలబంధకవిత్వనిపుణత్వమును ఆంధ్రభాషా కుశలత్వమునుఁ గానవచ్చుచున్నది.

శీఘ్రకాలముననే యాంధ్రదేశమందు మీ గ్రంథము వ్యాప్తమై బహుజనానందకరమై వెలయుంగావుత.

6. రాజమహేంద్రవరవాస్తవ్యులు అష్టావధానులగు
బ్రహ్మశ్రీ చల్లా సుబ్బారాయశాస్త్రిగారు పంపినది.

మ. సరసుల్మెచ్చి సుభాషణస్తవులు మె ♦ చ్చుం బండితాగ్రేసరు
ల్పరమానందము నొంద గ్రంథము రచిం ♦ పందుత్తరం బద్భుతో
త్తరరామాయణమట్టి శేఖరులకుం ♦ దార్కాణ మై యొప్పుచు
ద్ధరణిన్ రాజిలుచున్న దన్న సెనరై ♦ నంగాదనం జెల్లునే ?

తే. ప్రథితలక్షణమునకు భా ♦ రతమనంగ | గానధారాళతకు సుభా ♦ గవతమనగ
నవరసములకు రామాయ ♦ ణంబనంగ | దనర దేయుద్ది యాచంద్ర ♦ తారకముగ !

7. శ్రీబొబ్బిలిసంస్థానాస్థాన కవీంద్రులగు
బ్రహ్మశ్రీ మండలేముల సీతారామ శాస్త్రులుగారు అనుగ్రహించినది

గీతపద్య రత్నపంచకము.

1. పురుషోత్తమ కవివర్య ♦ మీరొనర్చి | ఘనదయామతి నాకడ ♦ కనిచినట్టి
యద్భుతోత్తరరామాయ ♦ ణాఖ్యమైన | శ్రోత్రపోత్రము ముదమిగు ♦ దొరకెనంటి.

2 ముగ్ధగుళికలు పదముల ♦ శుద్ధిచేత | లసదలంకారములనగ ♦ ల్పకల చేత
పూర్వగాథల సెంతయుం ♦ బొలిచి చదువు | వారల నపారసంతోష ♦ భరితులుగను
జేయునిది సందియము లేదు ♦ వేయునేల ? (ఇదిపంచపాది)

3. కవితయొంతయు మృదువయి ♦ కావ్యమెల్లc | గళలు దేరుచునున్నది ♦ కవివరేణ్య
పూర్వసుకృతమ్ము చేనీయ ♦ పూర్వమైన | గ్రంథమబ్బెను దనిగింపc ♦ గానుమీకు.

4. భూమిక నమీరు వ్రాసిన ♦ పొలుపు మీర | నన్ని విద్దెలవారల ♦ యాదరంబుc
గొనగc జాలెడు నిజ్జిలోక ♦ మున ప్రసిద్ధిc | గాంచి యొంతయు వ్యాపించు ♦ నంచితముగ.

5. కడు ప్రయాసమ్ము నకనోర్చి ♦ కవితc జెప్పి | యీశ్వరార్పితముగc జేయు ♦ శాశ్వతముగ
యశము సుకృతమ్ము సేకురు ♦ టబ్బురంబె | పురుషోత్తమకవిచంద్ర ♦ పుణ్యసాంద్ర!

8. గుంటూరు మిషన్ కాలేజీ సంస్కృతప్రధానోపాధ్యాయులగు
బ్రహ్మశ్రీ శిష్టా సీతారామ శాస్త్రులుగారు దయనంపినది.

శ్లో. శ్రీనాదెళ్లకులాబ్ధిసోమభవతా ప్రోక్తాం కృతిం దృష్టవాన్
యద్యప్యత్ర విచారితేపి బహవ స్సర్వే గుణాః ప్రాస్ఫురన్
నోవోపాశ్చ్యకృతసంస్కృతాదయ ఇహ శ్రీరామవిద్వన్మణే
ర్భాతి శ్రేష్ఠతరాకృతిర్హి భవతో మేగర్తపూర్వాసినః ||

శ్లో. ఆంధ్ర్యా గీర్వాణమయ్యా రసగుణలహరీయుక్తయా త్వద్గిరోర్వాభ్యాం
సంతుష్టిం కో న గచ్ఛేద్యది విదితమతిః పండితో భూన్మనుష్యః
శ్రీనాదెళ్లాన్వవాయప్రభవకవివర త్వద్విధా స్సంతి కేచి
ల్లోకే ద్రాక్షాగుళుచ్చైరుపమితవచసః పండితాః ప్రాయ ఏవ.

9. బందరు నోబుల్కాలేజీ సంస్కృతాంధ్రోపాధ్యాయులగు
బ్రహ్మశ్రీ శిష్టా నృసింహ శాస్త్రులుగారు కృపనొసంగినది.

శా. శ్రీనాదెళ్లకులావతంసపురుష ♦ శ్రేష్ఠా భవత్కావ్యము
న్నేనాద్యంతముగోరి చూచితిcజుమీ ♦ నిక్కంబు వేయేటికి
న్నానాలంకృతియుక్తపద్యరచనా ♦ నవ్యోక్తులన్మించుచు
జ్ఞానౌ నీదుకవిత్వమెట్లరసినన్ ♦ శ్లాఘింపకెట్లుండెదన్ ?

చ. బుధవరులొప్పుతప్పరసి ♦ పూనికతో నురిశీలనంబొగిం
బ్రథితముగాcగcజేసినను ♦ బంధకవిత్వగుణాదివేదులై
క్రుధను బరిత్యజించి తగు ♦ కూరిమి మించక మానరొర్పున
న్మధురము గుల్కు నీదగు స ♦ నాతనరామచరిత్రcజూచుచోన్.

గరిమమృదుపదబంధంబు ♦ కలిమిమీతి | కవులకింపగుశయ్యల ♦ ఘనతcజెంద
నద్భుతోత్తరరామాయ ♦ ణాఖ్యమొప్పి | నీదుకబ్బంబుగుణమూల ♦ నియతిcగాంచు
[illegible]బురుషోత్తమాఖ్యప ♦ జ్జనవరేణ్య (ఇదిపంచపాది)

10. రాజమహేంద్రవరము గవర్న్మెంటు కాలేజీ పండితులగు

మ-రా-శ్రీ బ్రహ్మశ్రీ కొక్కొండ వేంకటరత్నముపంతులుగారు

కరుణననిచినది.

తే. అద్భుతోత్తర రామాయ ♦ ణాహ్వయకృతి | యరయనా దెల్లపురుషోత్త ♦ మాఖ్యరచిత
మహహ! శ్రీదక్షిణామూర్తి ♦ కల్పితంబు | ఛాందసానందమగుఁగాదె? ♦ సర్వనుతము.

కం. కృతికర్తయొపురుషోత్తముఁ | డతిచతురతఁజేసెఁగృతిని ♦ నన్యులుపురుషుల్
స్తుతియింపఁగలరె? సీతా | పతిపురుషోత్తముఁడెకవికి ♦ వరములనిడెన్.

11. చెన్నపట్టణము, మైలాపూర్, సెంటు తోమస్ కాలేజీ పండితులగు

బ్రహ్మశ్రీ వనం గురుస్వామిశాస్త్రులుగారు కటాక్షమున బంపినది.

ఈగ్రంథంబామూలాగ్రంబుగా నవలోకనంబొనర్చితి. అద్భుతరామాయణంబను నామధేయంబు సార్థకంబుగనేయున్నయది. ఇందలి విషయంబులం బరికింప నేభావజ్ఞుల కాభావం బలవడియున్నది. వర్ణనీయాంశంబులు లోకానుభవమునకును శాస్త్రపద్ధతికిని విరుద్ధములేక చదువరులకు మనోరంజకముగ వర్ణింపబడియున్నవి. కవిత్వమన్నో నాతికఠినమై మొత్తముమీద ద్రాక్షాపాకముగా స్ఫురించును అక్కడక్కడ గర్భకవిత్వము బంధకవిత్వము మొదలగునవి కానంబడినను పండితులకును విద్యార్థులకు నది సమాదరణీయంబేకదా. పెక్కేల! ఈభాషాభివృద్ధికోరువారికి నీయద్భుతోత్తరరామాయణము పెక్కువిధముల జ్ఞానవృద్ధిగలుగఁజేయునని నొక్కివక్కాణించెద.

12. పెదకాంచీపురము హైస్కూల్ పండితులగు

బ్రహ్మశ్రీ దుర్భాల రామకృష్ణపండితులుగారు ప్రసాదించినది.

సీ. శ్రీకరంబుగనువి ♦ స్మితకరంబుగబుధ ♦ స్తుతికరంబుగనువి ♦ శ్రుతకరముగ
భువిలోననద్భుత ♦ బుద్ధిసంపన్నుఁడు ♦ బుధమండనుండుబ్ర ♦ బుద్ధుఁడవని
వరకవినాదెల్ల ♦ పురుషోత్తమాఖ్యుండు ♦ విరచింపఁగామించి ♦ వెలయుచుండు
సకలగుణంబుల ♦ న్సకలరసంబుల ♦ సకలవృత్తంబుల ♦ సత్పదముల

నద్భుతోత్తరరామాయ ♦ ణాఖ్యఁగనిన | వింతయగుసత్ప్రబంధంబు ♦ విమలమగుచు
సూరిజననికరంబులు ♦ చూచిమదిని | భూరిముదమొందఁగవిసువి ♦ భూతినొంది.

తే. పూర్వకవినాథసంఘసం ♦ ప్రోక్తనిఖిల | సత్ప్రబంధంబులనుబోలి ♦ జగములోలి
మెచ్చఁదగిశ్లాఘ్యపాత్రమై ♦ మెఱయుఁగొన్ని | తెఱఁగులందధికంబునై ♦ పరగుచుండు.

కం. పదములసొంపునురచనల | విధమునుబలుతెఱఁగులైన ♦ వృత్తంబులును
స్వాదజల్లుచునానందము | నెదలనునలరించునిపుణు ♦ లెల్లారసినన్.

13. గుత్తిమిషన్ హైస్కూల్ పండితులగు

శ్రీమాన్ ఉప్పుగల్లపల్లె రంగాచార్యులుగారు దయాపూర్వకముగా

సంచినది.

తే. అద్భుతోత్తరరామాయ ♦ ణాఖ్యమిందు | నద్భుతంబగుకథలెల్ల ♦ నమరియుండు
నద్భుతంబద్భుతతమంబు ♦ ననఁగనొప్పు | సీసమనుచక్రవర్తిని ♦ చిత్రభక్తి.

చం. అరుదుగసీతగాథమన ♦ యంబుగఁగూర్చెను దేటతెల్లనం
బురుషవరేణ్యుఁడీతఁడును ♦ పోషణతంజెలువొందుఁగావుతం
గరముగనీసుధీంద్రుకృతి ♦ క్రందుగనార్యులుయూనివర్సిటీ
సరసపరీక్షపాత్రముగఁ ♦ జయ్యనఁజేయుదురంచునెంచెదన్.

కం. శ్రీసీతామాహాత్మ్యం | బాసేతుహిమాద్రివఱకు ♦ నార్యాభినుతిన్
భాసిల్లిసూర్యచంద్రులు | భాసురముగనుండునట్లు ♦ ప్రబలుచునుండున్

14. వేంకటగిరి హైస్కూల్ పండితులగు

బ్రహ్మశ్రీ వెంపటి రామనాథశాస్త్రులుగారు కటాక్షించినది

కం. లలితంబులైనపదములఁ | గలితంబై పెద్దనార్య ♦ కవనముబోలుం
బలుచోట్లనవ్వపూర్వుని | పలుకులకైవయంచురీతిఁ ♦ బలుకఁగవచ్చున్.

తే. అద్భుతోత్తరరామాయ ♦ ణాంతమందు | నుత్తమస్థితిఁదగుచిత్ర ♦ వృత్తములను
జూచినంతనెనాహృది ♦ చోద్యమందె | హర్షసంపూర్ణనిష్కల్మ ♦ షాబ్ధిమునిఁగె.

వ. మఱియు శ్రీమతీవసంతర్తువర్ణనలు మిక్కిలిశ్లాఘాపాత్రములుగనున్నవి.

15. కాకినాడపురవాసులును ఆంధ్రమున బహుబహుమతులందిన
మ-రా-శ్రీ నండూరిమూర్తిరాజుపంతులు బి. ఏ గారుదయచేసినది.

అవ్యాజకరుణమీర మీరునాకంపిన యద్భుతోత్తరరామాయణముం కృతజ్ఞతాపూర్వకముగనంది యొకతీరుగఁజదివిచూచినాఁడ. తమవంటి పండితులగ్రంథములపై నాబోఁటి యల్పజ్ఞుల యభిప్రాయము లతిసాహసములయినను తమకుత్తరమీయకుండుట సరసముగాదనియెంచి నాతోఁచినయభిప్రాయ మీదిగువ వ్రాయుచున్నాఁడను.

తమయద్భుతోత్తరరామాయణము చిత్రబంధగర్భకవిత్వములచే నద్భుతమై యపూర్వపూర్వగాథలకిరవగుట లోకోత్తరమై మనోహరమైనశైలిగలిగి రామాయణమై సార్థకనామమున నొప్పుచున్నయది. అనువగునెల్లచోటుల నుచితరీతి నీతులుగ్గడింపబడినయవి. కవుల కిందలిగాథలు వివిధరూపకవస్తుయోగ్యములై బాగుగనుపకరించును. ఈగ్రంథము సర్వజనసమాదరణీయమై వెలయుఁగాక! లోకమాతయగు సీతపూతచారిత్రము రుచియింపనిహిందువు లుందురా?

16. తిరుపతి మిషన్ హైస్కూల్ పండితులైన
శ్రీమాన్ చక్రవర్తి రాఘవాచార్యులవారికై తత్పుత్రులు
రంగాచార్యులుగారు వ్రాసియంపినది.

I thank you very heartily for the pains you have taken in sending the copy. I have gone through it. The words are all very simple and the book is written in an easy and fluent style. It contains very beautiful and choice Vrittams, with full of morals. It is written according to the modern fashion. This ought to be read by every telugu student. The author has done much service for the telugu literature by bringing out such an excellent work as this. He deserves encouragement from the hands of the University.

17. కాంచీపురం మిషన్ హైస్కూల్ పండితులు
శ్రీమాన్ కవితార్కికసింహ వేంకటవరదచక్రవర్తి
ఆచార్యులుగా రనుగ్రహించినది.

శ్లో. శ్రీహస్తిశైలవిలసత్సకలామరేశ । సంస్తూయమానవిభవంప్రణతేషుశాంతం ।
శత్రుప్రదాహకమనంతసుపూజ్యమానం । బ్రహ్మాశ్వమేధభవమస్తుమహఃశ్రియైవః ॥

2. వృత్తాభిలాషిణోయేరమ్యాలంకారకాంక్షిణోయేచ ।
ఆంధ్రజ్ఞానవివృద్ధిం యేపేక్షంతేచ పద్యశైలీంచ ॥

3. వైషమ్యేనవినాయే పఠితుంవాంఛంతికంచనగ్రంథం ।
చిత్రంరామచరిత్రం పఠితుంవాంఛంతియేనరాభక్త్యా ॥

4. శ్రీనాదెళ్లకులీనశ్రీకవి పురుషోత్తమార్యకృతమేతత్ ।
అద్భుతముత్తరరామాయణమేవముదావలోకనీయంతైః ॥

5. శ్రీకవితార్కికసింహశ్రీవేంకటవరద చక్రవర్త్యార్యైః ।
పురుషోత్తమప్రణీతం సీతామాహాత్మ్యమాదరాదస్తౌత్ ॥

18. రాజమహేంద్రవరమున కవిరాజ బిరుదాంకితులును కళావతీ
వందేమాతరం పత్రికాధిపతులునగు,
బ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రులుగారు కృపతోఁబంచినది.

మ. వరనాదెళ్లకులాబ్ధిసోమ! సుకవీ ♦ వ్రాతాంచనాథామ! నీ
పరిపూర్ణప్రతిభన్రచింపఁబడివి ♦ శ్వవ్యాప్తమౌనద్భుతో
త్తరరామాయణకావ్యరత్నమదిమ ♦ త్కార్యాలయాలంక్రియా
గరిమంగైకొనెఁజూచిమాదృశులెవం ♦ గౌతూహలంబందఁగన్.

మ. పరికింపంబరమాద్భుతప్రకరమై ♦ భవ్యప్రబంధప్రథో
త్తరమైరామకథానిధానమయివి ♦ ద్వద్రాజసంవేద్యమై
గరిమంగాంచుటమీప్రబంధమదిలో ♦ కఖ్యాతిమైనద్భుతో
త్తరరామాయణమయ్యెసార్థకమునై ♦ తత్త్వార్థవృత్తంబునై.

కం. పురుషోత్తముఁడవు గానం । బురుషోత్తమునీకవిత్వ ♦ ము ప్రశస్తంబై
పురుషోత్తమసంస్తుతినై । పురుషోత్తములకునొసంగు ♦ ముదమును సుగతిన్

చ. వ్యసనదినంబులందుఁగడు ♦ భక్తిమెయిన్భగవంతు నెంచుచు
న్మసలక మీరు చేసిరను ♦ మాటయె కానిపరిశ్రమాధిక
ప్రసరమునందునైనబహు ♦ భంగులవర్ణనలిందు సత్కవు
ల్వసగలవంచు నెంచుగతి ♦ భాసిలునీదుకవిత్వమగ్రజా.

తే. నాతికఠినంబు మృగుమధు ♦ రాధికంబు । శాస్త్రబద్ధంబు నిర్దోష ♦ సన్నుతంబు
మీకవిత్వంబు సుకవిమనో ♦ దాకరమని । కృతులవర్ణింమ శ్రీపాద ♦ కృష్ణమూర్తి

19. విశాఖపట్టణము లండన్ మిషన్ హైస్కూల్ పండితులుగనుండిన

శ్రీమాన్ తిరుమల కల్లేరు మాడి రామస్వామి ఆచార్యులుగా

రనుగ్రహించినది.

మహారాజశ్రీ నాదెళ్లపురుషోత్తమ పండితులవారు రచియించిన శ్రీమత్ అద్భుతోత్తర రామాయణము ఇతిశ్రీగా చదివినాడను. ఇందు మహాప్రబంధమునకు ఉండదగిన వర్ణనాదులన్నియును నాకుమిగుల హృద్యములుగానున్నవి. అచ్చటచ్చట గొన్నికొన్ని యంశములు మనుచరిత్ర, వసుచరిత్ర, ఆముక్తమాల్యద, కవికర్ణరసాయనము మొదలగు ప్రబంధములను బోలియున్నయవి. గాన నాగ్రంథకర్తలశక్తి యొక్క నాదెళ్లపురుషోత్తమ పండితులవారియందే యున్నట్లుఘనొక్కి చెప్పగలను. ఈ గ్రంథము నాకుమిగుల సానందము కలుగ జేయుచున్నది.

20. గుంటూరు మిషన్ కాలేజ్ ఆంధ్రగీర్వాణోపాధ్యాయులగు

బ్రహ్మశ్రీ పెరవలి పార్వతీశ్వర శాస్త్రులుగారు కటాక్షించినది.

ఉ. కంకణముస్వాలుంగుమణిఁ ♦ గైకొనియమ్మణి వెల్గుదానిచేఁ
గంకణరత్నమొగవిలఁ ♦ గ్రాలుగదేకరసంశ్రయంబున
న్వంకయె? యట్లనీదుకృతి ♦ శస్తగుణంబులయూనివర్సిటీ
మంకసనాఁగళాఘ్యయన ♦ మొందెడుశాలలనుండనిమ్మగున్.

ఉ. భావరసార్థశాబ్ద్యగుణ ♦ పద్ధతిభవ్యవిచిత్రకృత్తము
ల్భావనసైతయూపరమ ♦ భాగవతార్థకథాప్రసక్తులుం
జేవఁదలిర్పఁజెప్పితిరి ♦ చేకొనరెందఱుభుక్తిముక్తులం?
గావునఁబాఠశాలలను ♦ గైకొమబాలురకేమిచెప్పెడిన్?

ఉ. ఇప్పటికాలమందిటుల ♦ నింపునహింపఁగవిత్వమెంతయో
యొప్పుగనబ్బురంపుఁగత ♦ లోలిని నీతివిభాగపుంగ్రియ
న్మెప్పుననొప్పఁజెప్పితిరి ♦ మేకొనబాలురకెల్లనీతులుం
గొప్పుగుతెల్వితేటలానఁ ♦ గూర్పవె తత్కృతకావ్యపద్యముల్!

తే. అద్భుతోత్తర రామాయ ♦ ణాఖ్యకృతిని । జిన్నపదములలంకృతిఁ ♦ జెన్నుమీఱ
నర్థవతిగానుజేసితి ♦ రరయనిట్లు । బుధజనవిగేయ నాదెళ్ల ♦ పురుషవర్య!

శ్లో. భవత్కృతిర్గాస్యతిధీప్రకర్షణాం । సదేహముక్తింపరతోఽనివార్యకాం ।
జనాయసత్యంఖలుసేవితాయసా । సుధారుచించామరతాంయథాముదా ॥

21. అమలాపురము హైస్కూలు పండితులు

బ్రహ్మశ్రీ మల్లాది సూర్యనారాయణ శాస్త్రులుగారు ప్రసాదించినది.

అయ్యా! నమస్కారములు. భవద్విరచితమై ప్రేషితమైన యద్భుతోత్తర రామాయణము వందన పూర్వకముగా నందుకొని పూర్ణమైన యవకాశము లేమిచే నందు 2 ఆశ్వాసములు మాత్రము ఇప్పటికిఁ జదివితిని. కథచదువరికి నభిరుచి కలిగించునదియైనను గవనము (గఠినపదములుగలది కాకపోయినను) శ్లిష్టాన్వయము గలదిగా నుంటనది. సర్వసామాన్యముగాఁ దొప్పర్యావ గాహనము కాదేమోయని తోఁచెడును. కామకని రసనోపన్యాసాదులు మిక్కిలి యనుభవ యుక్తములైన భావములతో మనసున నాటఁ దగియున్నవని చెప్పగలిగినందులకు నానందించుచున్నాను. అక్కడక్కడ ప్రయోగములు వ్యాకరణమునకు దూరములుగుచుం గనుపట్టుచున్నవి. చివరనున్న చిత్రకవనము శ్లాఘ్యము. తోచిన యభిప్రాయము నిజముగా వ్రాసితి. క్షమింపుడు.

22. చీపురుపల్లి సంస్కృతపాఠశాలోపాధ్యాయులును శతావధానులునగు
బ్రహ్మశ్రీ వేమూరి నృసింహశాస్త్రులుగారు సానుగ్రహులయి
వ్రాయించియంపినది.

శ్లో. కవ్యుత్తంస! సదద్భుతోత్తరమహా రామాయణం పశ్యతాం
భావత్కం బహుబంధచిత్రకవితా వృత్తప్రభేదోక్తితః
భక్తిజ్ఞానవిరాగధర్మకథనా దాముష్మికం చైహికం
జ్ఞానంస్యాదితిమన్మహే ధ్రువమతః కోపక్రియాఽన్యాఽధికా.

2. విజ్ఞప్తా భవతా యువత్ర లిఖితం సత్పండితాదీన్బహూం
స్తంబోధ్య ప్రథమం బహూపకరణా ద్దృశ్యత్వముత్యాదరాత్
తత్సర్వం ధ్రువమేవనో నిజకృతి ప్రాగల్భ్యసంస్థాపకం
మన్యే శ్రీపురుషోత్తమాహ్వయకవి శ్రేష్ఠ! ప్రతుష్టోస్మ్యహం.

3. ఇతి వేమూరివంశోత్థ । నరసింహాఖ్యశర్మణా ।
శతావధానినా దత్తా । ప్రశంసాపత్రికా కృతౌ.

23. పర్లాకిమిడీ శ్రీరాజావారి కాలేజీ పండితులు
బ్రహ్మశ్రీ పారునంది రామశాస్త్రులుగారు కరుణతో బంపినది.

అయ్యా! తమపుస్తకమును సావధానచిత్తముతో జూచినాడను. అందు స్థాలీపులాక న్యాయముగా జూచినవానిలో నాకుతోచిన యభిప్రాయమును విశదపఱచుచున్నాడను గ్రంథము నామమునకనుగుణముగానే కథకలిగియున్నది. శైలి సులభము రమ్యము అయియున్నది మొత్తముమీద నది యాధునిక కవిసమ్మతి ననుసరించి వ్యాకరణాది నిర్బంధమంతగాలేక లౌకికన్యాయయుక్తులు గలిగియున్నది. కథపాననమున్ను అగుటచే సహృదయాదరణీయమగుట కేమియును సందియములేదు నాయందలి యాదరముతో దాము పుస్తక మంపించినందుకు తమయెడల మిగుల కృతజ్ఞతతో వందనపూర్వకముగా దానింబరి గ్రహించినాడను పయనుందనేలయును.

24. విజయనగరము మహారాజావారి కాలేజీ ఉపాధ్యాయులు మహాంధ్ర
గీర్వాణభాషా పాండిత్యముచక్కగ గల
ఎమ్. శివరామయ్యగారు కృపాయత్తులయి పంపినది.
సగర్భమత్తేభ కందసీసము.

విరచితానేకన ♦ వీనకావ్యవినుత ♦ ప్రజ్ఞావిశేషప్ర ♦ భస్వాలంగు
సురుచిరానూనవి ♦ శుద్ధపూర్వనవచా ♦ రుప్రక్రియస్వేమ ♦ రుంజెలంగు
ప్రవచనీయోజ్జ్వల ♦ భాషితాంకితగుణ ♦ వ్యాపారధీరంబు ♦ లైమెలంగు
రసచమత్కారవి ♦ రాజమానములునీ ♦ సద్గ్రంథముల్బల్ప ♦ సందులంగు
కవిజనమనోజ్ఞవృత్తుల ♦ నవిరళముగ । మెరయఁజేయుదంతటనెల ♦ మిన్నవడినిడి
భువినిబురుషోత్తమార్యసు ♦ కవితవెలయు । దతులరీతిగౌరవమొన ♦ యందలిర్ప

ఇందలి మత్తేభ కందములు.

మ. రచితానేకనవీనకావ్యవినుత ♦ ప్రజ్ఞావిశేషప్రభ
స్సుచిరానూనవిశుద్ధపూర్వనవచా ♦ రుప్రక్రియస్వేమరు
స్వచనీయోజ్జ్వలభాషితాంకితగుణ ♦ వ్యాపారధీరంబులై
సచమత్కారవిరాజమానములునీ ♦ సద్గ్రంథముల్బల్పసన్.

కం. కవిజనమనోజ్ఞవృత్తుల । నవిరళముగమెరయఁజేయు ♦ దంతటనెలమి
న్భువినిబురుషోత్తమార్య!సు । కవితవెలయుదతులరీతి ♦ గౌరవమొనయన్

25. బెజవాడ మిషన్ హైస్కూల్ పండితులగు
బ్రహ్మశ్రీ జానపాటి కామయ్య శాస్త్రులుగారు కరుణతో నంపినది.

కం. శ్రీసీతామహాత్మ్యము । నాసంగనిచదినాఁడ ♦ నద్భుతచరితల్
దోసములుగానుపింపక । దేసరియాదీనికనఁగ ♦ నిదియుంపయ్యెన్.

26. బొబ్బిలి, శ్రీమండపాక పార్వతీశ్వరకవీంద్రుని మేనల్లుడు
బ్రహ్మశ్రీ, గుమ్మలూరి లక్ష్మీనృసింహశర్మగారు పంపినది.

ఆ. మాననీయనాకు ♦ మేనమామయునింక | మండపాకవంశ ♦ జుండునైన
పార్వతీంద్రకవికి ♦ బంపఁగఁబడినమీ | సీతమహితకథను ♦ స్వీకరించి.

తే. చదివియుంటినిసగమంత ♦ చదువలేదు | నాదిపైగ్రామమాటనై ♦ ననుజదివిన
యంతవఱకెంతమోదింతి ♦ నింతనిచ్చు | కల్యాణాంశంబులెన్నియో ♦ కలవు హెచ్చు.

తే. భళిర! భక్తులకొనఁగూర్చు ♦ భక్తిరసము | కవులకందఱికొనఁగూర్చుఁ ♦ గైతరసము
బాలురకుఁగూర్చువృద్ధనయ ♦ పదరసంబు | నరసిపొగడంగవశమె బ్ర ♦ హ్మకునుగూడ

27. నెల్లూరు శ్రీవేంకటగిరి రాజాగారి హైస్కూలుపండితులు
శ్రీమాన్, ఆసూరి నృసింహాచార్యులుగారు ప్రసాదించినది.

మీరు ప్రీతిచేననిచిన అద్భుతోత్తరరామాయణము నాకరంబుఁ గరంబలంకరించి నామనంబును నమందానందంబునొందించె. అందలి యపూర్వవృత్తాంతమును వృత్తములును తమ చతుర్విధ కవితాచాతురిం బ్రకటీకరించుచుఁ బూర్వపుఁ దెనాలి రామలింగాదులగు కవులకన్నా కులస్ఫురింపఁజేయుచున్నవి. అయినం గొన్ని యపూర్వప్రయోగంబు లగుపడెను. వానినిఁకఁ గవులంగీకరింతురుగాక.

28. విశాఖపట్టణము మిషన్ హైస్కూల్ పండితులు
బ్రహ్మశ్రీ, మారేపల్లి రామచంద్రశాస్త్రులుగారు కటాక్షించినది.

తే. మీరుపంపినపొత్తంబు ♦ మిగులవేడ్క | జదివినాఁడనుమిక్కిలి ♦ సంతసంబు
చెందినాఁడనుదేసెలు ♦ చిలుకునుడుల | రసములొలుకఁగవెలసెడు ♦ రమ్యశైలి.

తే. బంధగర్భకవిత్వస ♦ త్ప్రౌఢిఁగాంచి | యద్భుతకథాప్రకల్పన ♦ నలరెడుభవ
దద్భుతోత్తరరామాయ ♦ ణాఖ్యకావ్య | మొప్పుఁగావుతలోకంబు ♦ మెప్పునొంది.

తే. కవితచెప్పసమర్థత ♦ గలుగుఫలము | జనులకుపకృతిచేయుట ♦ యనియెఱింగి
గ్రంథములువ్రాయుచుండెడి ♦ ఘనులనెన్న | వలెనెవారలమేల్గోర ♦ వలయుఁగాక.

29. చిత్తూరు బోర్డుహైస్కూలు పండితులగు
బ్రహ్మశ్రీ చావలి వేంకటశాస్త్రులుగారు కరుణతోఁబంపినది.

యుష్మత్ప్రేషితంబగు నద్భుతోత్తరరామాయణంబను గ్రంథాలోకనంబుచే నామనంబమందానందసందోహతుందిలంబయ్యె. ఇమ్మహాగ్రంథం బద్భుతంబగు శ్రీరామకథాప్రతిపాదకత్వముచేతనే యత్యాశ్చర్యసంపాదక మగుటయేకాక భవదీయ రచనానైపుణ్యముచే నత్యద్భుతాపూర్వవృత్తాది గ్రథితంబయి యత్యద్భుతత్వవిశిష్టంబై నన్నయభట్టారకాది పూర్వకవికృతితుల్యంబయి సకలసూరిజనాదరణీయంబయి యున్నయది. ఇప్పొత్తంబీవర్తమానకాలమం దాంగ్లేయభాషాధ్యేతలగుబాలురకు మెట్రిక్యులేషన్ మొదలు ఎమ్. ఏ. పరీక్షలవఱకు నధ్యేతవ్యంబైయుండెడు నని తోఁచెడిని.

30. కడప భీమానందప్రకాశికా లేఖకులును, వివేకచూడామణీ ముఖానేక
గ్రంథకర్తలునగు
మ-రా-శ్రీ కోవూరి పట్టాభిరామయ్యగారు కృపతోఁ బనిచినది.

శా. అన్నా నన్నొకపెద్దఁజేసిభవదీ ♦ యంబైనసద్గ్రంథమం
పన్నాపైఁగలనీదుకూరిమియన ♦ ల్పంబంచునాకంతకు
న్మున్నేయున్నముదంబువొంగెనపుడే ♦ పొత్తంబునీక్షించితిం
గన్నారన్మతిమాఱువ్రాయరుజచేఁ ♦ గాకుండెమన్నింపవే!

తే. కొన్నినాళ్లూతలేమిని ♦ గొంతతడవు | పనులఁదీరకయునుజ్వర ♦ భాధవలన
నప్పుడే వ్రాయననువుగా ♦ దయ్యెజాబు | గానమన్నింపుతమ్ముఁడఁ ♦ గానినీవు!

కం. వ్రాసితిఁబద్యమిదిగో | వాసిగనీకృతినిఁ గొంత ♦ వర్ణించిననా
యాసకుఁజాలవదేమో | వ్రాసెదనకచిత్తగింపు ♦ ప్రార్థనసేతున్.

సీ. పోతనపోకలఁ ♦ బోయియొక్కకచోటఁ ♦ దిక్కనజాడలఁ ♦ దెలిసియొకఁట
తిమ్మనవైఖరిఁ ♦ దీరిచియొకచోటఁ ♦ బెద్దనమున్యాదఁ ♦ బెంచియొకఁట

సూరననిపుణతఁ ♦ జూపియొక్కొకచోటఁ ♦ నారనతీరున ♦ నడచియొకఁట
సింగనభంగిని ♦ జృంభించియొకచోఁట ♦ మల్లనపోలిక ♦ నల్లియొకఁట
లలితనియమితసముచితా ♦ శ్లథగభీర | విపులసంఫుల్లసారస్య ♦ వివిధగతుల
నరసినాదెళ్లపురుషోత్త ♦ మార్యసుకవి | యద్భుతోత్తరరామాయ ♦ ణాఖ్యఁజేసె.

31 నర్సాపురము టెంపులర్ హైస్కూల్ పండితులగు

బ్రహ్మశ్రీ దర్భా జగన్నాథ శాస్త్రులుగారు దయచేసినది.

కవివర్యా! తాముదయతోనంపిన శ్రీసీతామాహాత్మ్యంబను నామాంతరముగల శ్రీమదద్భుతోత్తర రామాయణంబను ప్రబంధంబు నందియత్యంతానంద జలధిని మగ్నుండనైతి. తామురచియించిన యీగ్రంథ రాజంబు మృదుమధుర పదఘటితమై రసవంతంబై నాతికఠినంబగుచుఁ జదువరులకు హృదయరంజకంబై విరాజిల్లుచున్నయది.

ఈ కావ్యతిలకమును జదువు విద్వద్బృందములకెల్లఁ దమనిరుపమానవైదుష్యంబును చిత్రబంధాది కవిత్వ పటుత్వ సంపదయు నపారమగు పరమేశ్వర భక్తియు సర్వమత సమాదరంబును దెల్లముగాక యుండనేరవు.

ఇట్టి గుణరత్నాకరులగుటంజేసి నాదెళ్లకులపయోరాశి శీతకిరులగు తమ పురుషోత్తమాభిధానం బన్వర్థమై యొప్పుచున్నయది.

తామురచియించిన గ్రంథములనెల్లం బరమేశ్వరుని కంకితంబుగా సమర్పించి యశోవిహారులగు తమకృతకృత్యతను వర్ణింప మముబోంట్లకు శక్యంబుగానేర్చునే?

తే. వరరసప్రసాదసమృద్ధి ♦ వన్నెకెక్కి | సకలకవులకునానంద ♦ సమితిఁగూర్చు
తమప్రబంధతరంగిణి ♦ ధ్వనులమెఱసి | ధరణివర్ధిల్లునాచంద్ర ♦ తారకముగ.

తే. ఎన్నవిర్దుష్టకవితను ♦ నన్నపార్యుఁ | దెనుఁగుపదగుంభనంబునఁ ♦ దిక్కయజ్వఁ
దేటమాటలకల్మని ♦ దిమ్మకవిని | బోలియుండితివయ్యయో ♦ పురుషవర్య!

32. చల్లపల్లి సంస్థానపండితులును తర్కవ్యాకరణసాహిత్యములందప్రతిమానులగు

బ్రహ్మశ్రీ అద్దేపల్లి సోమనాథశాస్త్రులుగారు సదయులై యంపినది.

మీసీతామాహాత్మ్యము మహదానందముతోఁజూచితిని. శ్రీవాల్మీకమహర్షి దానికింగథాచమత్కృతిమాత్రముననే అద్భుతోత్తరరామాయణమని పేరుంచెను. అది దైవయోగమున మీరుతెనిగింపబూనినందున మఱియొదువిధములఁ దన్నామమును సార్థకపఱచితిరి. ముద్దుపదములయమకమెక్కడఁజూచినను బ్రబలియున్నది. అంత్యనియమఘటితములుగ నఖిలవృత్తములును శోభిల్లుచునున్నవి. స్వభావోక్తిప్రధానముగాఁ బ్రబంధానుకూలవర్ణనలన్నియుంజేయఁబడియున్నవి. అనుభవమునకును శాస్త్రమునకు ననుకూలముగా విధాయకధర్మములన్నియు విరజిమ్మితిరి. ఇంతవఱకుగల యాంధ్రగ్రంథములందింతగనెచ్చటను లేదన్నంతగా గర్భకవిత్వమును మఱియు చిత్రబంధకవిత్వములునుగుప్పితిరి. వర్ణనీయులగు పూర్వకవివరుల సామ్యమునొందదగిన యోగ్యతతో మీపురుషోత్తమనామము సార్థకపఱచికొంటిరి.

బహుపండిత జనాభివర్ణితమై భారతభాగవత రామాయణములట్లు జగద్విఖ్యాతినొందగల యింతటిమహాకావ్యమును శ్రీపరమేశ్వరార్పణము చేసినందున నాచంద్రార్కముగ నిష్కల్మషయశస్సును పొందగలవారైతిరి.

33. కాకినాడ ఆర్యమతబోధినీ పత్రికావిలేఖకులు బహుసమర్థులగు

బ్రహ్మశ్రీ కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రులుగారు కరుణంబంపినది.

మీ యద్భుతోత్తరరామాయణ మద్భుతముగనేయున్నది. కవిత్వము మృదుమధురధారకలిగి చక్కఁగానడచుచున్నది. ఊహలు మనోహరముగానున్నవి. ప్రస్తుతకాలపు రుచికనుకూలముగనేయున్నది. పెక్కేల? మీగ్రంథము విద్వాంసులకును విద్యార్థులకును గొనదగినదియుముగానున్నది.

34. చెన్నపట్టణము విద్యావతీ పత్రికాధిపతులును విచారసాగరాద్యనేక
గ్రంథకర్తలునగు
శ్రీమాన్ ఓ. వై. శ్రీ. దొరసామయ్యగారు కృపతో నొసంగినది.

చ. వివిధవిచిత్రబంధముగ ♦ విజ్ఞులు మెచ్చ రచించినట్టిమీ
కవితను గాంచినంతబహు ♦ కావ్యపరిశ్రమబోధమౌ మహా
కవులకు రామచంద్రుకథ ♦ కావునభక్తులకిష్టసిద్ధియౌ
నవరసకల్పనాకలిత ♦ నాదెళ శ్రీపురుషోత్తమాహ్వయా.

కం. ఉత్తర రామాయణముల్ | ఉత్తదిగాఁజెప్పనద్భు ♦ తోత్తరమగునే?
ఉత్తములప్పుచ్ఛలకుఁదగు | నుత్తరములనొసఁగితిపురు ♦ షోత్తమనామా!

35. చెన్నపట్టణము తొండమండలము హైస్కూలు పండితులును
భగవద్గీతా భాష్యార్థచంద్రికా నిర్మాతలునగు
బ్రహ్మశ్రీ నోరి గురులింగశాస్త్రులుగారు కృపచేసినది.

శ్రీమదద్భుతోత్తరరామాయణమనియెడు నవీనాంధ్రమహాకావ్యమును నాశక్తికిఁ దగినటులఁ బరిశీలించిచూడఁగా నీమహాకావ్యమునందు నాకుఁగలిగిన యభిప్రాయము నీవిధముగా వెల్లడి చేసికొనుచున్నాఁడను. వాస్తవముగ నీమహాకావ్యము సకలవిషయములందును కవిత్రయమువారి గ్రంథములతోఁ బోల్పఁదగినదికాకున్నను ప్రకృతకాలీనాంధ్రకవులచేతఁజేయఁబడి యాధునికపండితవర్యులచేత శ్లాఘింపఁబడుచున్న నవీనగ్రంథములకంటెఁ మెండుగ నిందలిపదలాలిత్యపాకశయ్యాగుణాలంకారాదులచేత శ్లాఘింపఁదగినదిగా నామనంబునకుఁ బొడకట్టినది. ఇంతయుకాక యీమహాకావ్యమునందలి పద్యములు శ్రీమదాంధ్ర మహాభాగవత పద్యములవలె నర్థజ్ఞానరహితులకుఁగూడ వినవిన నత్యంతాసక్తింబుట్టించుచున్నట్లు నేనునమ్ముచున్నాఁడను మఱియునిందలి శబ్దాలంకారాంతర్భూత రథబంధాదిబోధక చిత్రకవిత్వమే యీగ్రంథకర్తృపాటవాద్భుత మహిమంజూపుచు నీమహాకావ్యమున కీయంబడిన యద్భుతవిశేషణమత్యంత సమాదరణీయమైయున్నదని యేరికిని నొప్పుకొననీక తప్పదని నిశ్చయించుచున్నాఁడను.

36. మచిలీపట్టణము నోబుల్ కాలేజీ పండితులగు
బ్రహ్మశ్రీ కోరాడ దుర్గానాగేశ్వర శాస్త్రులుగారనుగ్రహించినది.

తే. తామురచియించిప్రకటన ♦ ధాత్రిఁజేసి | నట్టిసీతామహాత్మత ♦ నమరుదాని
నద్భుతోత్తర రామాయ ♦ ణాద్భుతకృతి | సంతసమ్మునఁజూచితి ♦ సాధుమతిని.

కం. అందలిచిత్రమునందున | మందగతింజెప్పినట్టి ♦ మాన్యపురీతిన్
బొందుగనమరినగర్భపు | టందపుఁగబ్బములనెన్న ♦ నానందమగున్.

కం. కబ్బమదెంతనియననగు | నిబ్బరముగఁగవితసేయ ♦ నెవ్వగసేరుం
జెబ్బరలెంచకలేనివి | యబ్బురమందుచునుజదువ ♦ నాకృతిసతియౌ.

37 బందరు హిందూహైస్కూలు పండితులును శతావధానులునగు
బ్రహ్మశ్రీ చెళ్లపిళ్ల వేంకటశాస్త్రులుగారు కటాక్షించినది.

అయ్యా! తమగ్రంథము చాలభాగము చదివితిని. రమణీయముగనున్నయది. సంస్కృతాంధ్రమ్ములయందుఁ గొన్నియపూర్వ ప్రయోగములున్నవి. కాని వానికన్నిటికిని దాము తగిన యాధారములను జూచుకొనియే యుందురని తలఁచెదను. అదిగాక భగవత్కథ కట్టి ప్రశంస యక్కరనేలేదని యనేకులు వ్రాసియున్నారు. మీరింకను నిట్టిసద్గ్రంథములను వ్రాయు పూనికను పరమాత్ముఁడు వృద్ధినందించి లోకోపకార మొనరించుగాక.

38 రాయవేలూరు శ్రీమహంతు హిందూ హైస్కూల్ పండితులు జ్యోతిష్కులు
బ్రహ్మశ్రీ పాకాల ఆలూరు వాసుదేవశాస్త్రులుగారు కరుణించినది.

కం. వరనాదెళవంశార్ణవ | పరిపూర్ణమృగాంక! సుజన ♦ పద్మాకరభా
స్కర! సద్గుణరత్నాకర! | పురుషోత్తమనామధేయ! ♦ బుధజనగేయా!

ప్రణామపూర్వకవిజ్ఞాపనంబులు.

వ. తాము దయాపూర్వకంబుగాఁబంచిన సీతామాహాత్మ్యమను నామాంతరముగల శ్రీమదద్భుతోత్తరరామాయణంబంతయు నామూలాగ్రంబుగం జదివి సంతోషాయత్త చిత్తుండనైతి. ఇందు బహువిధరగడ కందగర్భితబంధవృత్తాదినిరవద్యపద్యంబులు హృద్యంబుగఁ దుఱంగలింపుచు, సందర్భసముదిత సరసపదప్రయోగ వైచిత్ర్యముగల్గి మృదుమధురశైలితో సుభోధముగాఁబట్టి పరీక్షవఱకుఁబఠనీయగ్రంథమై బహునీతులొప్పాఱుచు శబ్దాలంకారాదులతో విలసిల్లుచున్నది. ఇందలి కొన్నిపద్యంబులకుమాత్రము తాముదయచేసి టిప్పణము వ్రాసిచేర్చినచో మిగులబాగనితోఁచెడిని.

ఆ. మున్నుతాముకొన్ని ♦ చిన్నపొత్తంబులు | వ్రాసియున్నవారు ♦ వానికంటెఁ
బరగడీనిఁజూడ ♦ బాగుగనున్నది | [illegible]గుచు ♦ సూరివర్య!

కం. నూతనపదాళిఁగూర్చుపు | రాతనగ్రంథములువోలె ♦ రమణీయమ్ముగా
వీతిరుపరచియించుట | భూతలమునవింతగాదె? ♦ బుధజనమిత్రా!

తే. సకలశాస్త్రంబులెల్లైనఁ ♦ జదువవచ్చుఁ | గానికవితాచమత్కృతి ♦ కల్గుటరుదు
కల్గికావ్యంబురచియించు ♦ కవికిగరిమ | తనరకుండునెవుకవులే ♦ మనినవ్వాని?

39 అమలాపురము బోర్డుహైస్కూల్ పండితులగు
బ్రహ్మశ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రులుగారు దయతోనంపినది.

బ్రహ్మశ్రీ నాదెళ్ల పురుషోత్తమ కవిగారిచే రచింపఁబడి ముద్రింపఁబడిన యద్భుతోత్తర రామాయణమును జదివితిని. కథసుప్రసిద్ధమగుటచే రసవంతముగానున్నదని వేఱె చెప్పనక్కఱలేదు. సందర్భానుసారముగాఁ గథనుబెంచి చిత్రవృత్తబంధాదులతో నింతపెద్ద గ్రంథమును వ్రాయుటలోఁ గవిగారికిఁ గలిగినకష్టము చదువరులకేవిశదము. వీరింకను సరసాన్వయసముపేతముగా గ్రంథరచనకుఁ దొడంగుటకు వీరికవితాచరమేనిజర్మనము.

(పరా-నెం 21 రున వీరియభిప్రాయమనియున్నది పొరపాటు.)
అది రాజమహేంద్రవర రాజకీయోపాధ్యాయ
శిక్షాపాఠశాలోపాధ్యాయులగు
మ. రా. శ్రీ. వడ్డాది సుబ్బారాయుడు పంతులుగారు దయచేసినది.

40 వేలూరు కలాశాలాంధ్రోపాధ్యాయులును కావ్యకంఠబిరుదాంకితులునౌ
బ్రహ్మశ్రీ ఏ. గణపతి శాస్త్రులుగారనుగ్రహించినది.

శ్లో. యన్న్యబంధిపురుషోత్తమత్వయా | జానకీచరితమాంధ్రభాషయా |
చిత్రచారుమధురేవిపశ్చిత | శ్చిత్తమత్రనరమేతకస్యవా ||

శ్లో. మతిమండనపండితమాళిమణే | పురుషోత్తమతేలలితాకవితా |
సరసాసగుణాసదలంకరణా | దయితేవసతీవిదధాతిముదం ||

41. ప్రొద్దుటూరు డిస్ట్రిక్ట్ మున్సిఫ్‌గారును శ్రీవిద్యారణ్య చరిత్రాది గ్రంథకర్తలునగు
బ్రహ్మశ్రీ మ-రా-రా-శ్రీ వావిలాల వేంకట శివావధానులు
పంతులు బి ఏ గారు దయాపూర్వకముగా బంపినది.

I sent herewith my neice's opinion of your work of Sree Ramachendra's life. I agree with her opinion. I am glad that you have written an able work and enriched our poetical literature.

కం. శ్రీరామచరితయందెను | సారపురాణంపుఫక్కి ♦ సంతసమయ్యెం
బ్రారంభముకాదిదిశై | లీరమ్యతయచ్చుబాటు ♦ లీలచెలంగెన్.

ఆ. మేటిరామచరిత ♦ మేల్మివంటిదియౌట | నెన్నిరూపులైన ♦ నేమికొదువ?
యంతకంతకధిక ♦ మైవన్నెమీఱదే | భక్తిసత్కృతిత్వ ♦ పటిమమెఱయ?

తే. మొదటిసప్తశృంతములుచాల ♦ ముదమొనర్చె | శంకరునిభక్తినేనోళ్లఁ ♦ జాటుచుంట
జివరసీసంబుమదికిన ♦ చ్చెరువొనర్చె | వివిధవృత్తంబులందునా ♦ విర్భవిలుటఁ.

42. బురంపురము కల్లికోటకాలేజ్ సంస్కృతాంధ్ర పండితులు అష్టావధానులునగు
బ్రహ్మశ్రీ కాకరపర్తి సూర్యనారాయణ శాస్త్రులుగారు
సానుగ్రహులై యంచినది.

అయ్యా! తాముపంపించిన యద్భుతోత్తరరామాయణముంజూచి యానందించితిని. ఇయ్యది మృదుమధుర పదగుంభనగలిగి పెక్కులనీతులం దెల్పుచు నానందమొసఁగుచున్నది. ఇందలికొన్ని నీతిపద్యములు ముఖ్యముగా హూణభాషా పాఠశాలలలోఁ జదువుబాలురు చదువుటకుఁ దగినవియని నాయభిప్రాయము. ఆధునికులు పెక్కులు గ్రంథములురచించి నాయందలి దయచే నాదరికిఁ బంపిరికాని నానావిధవృత్తములను జిత్రకవిత్వము నింత తఱచుగాఁ బ్రకటించిన వారెవ్వరునులేరు.

ఉ. పెక్కులలంకృతుల్ శ్రవణ ♦ పేయములైతగుసత్కథావళు
ల్చక్కనికబ్బపుంబటిమ ♦ సాధుపదప్రకరంబుఁగల్గు నీ
ఫక్కికయెల్లఁజూచితిన ♦ పారముదంబును జెందుచుంటి నా
తిక్కనకింతకాలునకు ♦ ధిక్కృతికల్గెనటంచు నెంచితిన్.

ఉ. భారతమాదిగాఁగలుగు ♦ ఫక్కికలెంతయునీతిరీతులం
జేరిచిచెప్పుటంగదవి ♦ శేషముగౌరవమొందెడిన్బ్రసా
దారపదార్థచిత్రకవి ♦ తాసునయాద్భుతవృత్తజాతికా
ధారముగావి రాజిలెడు ♦ త్వత్కృతి సోబుధమాన్యయెయ్యెడన్.

విషయసూచిక.

పుట. విషయము.

ప్రథమాశ్వాసము.

1. ఇష్టదేవతా గురుప్రార్థనము.
3. కవివంశానుక్రమణిక.
5. గ్రంథసంప్రాప్త్యాది వివరణము.
6. షష్ఠ్యంతములు—ఉత్సాహములు.
7. కథానుబంధము—వాల్మీకమహాముని వర్ణనము.
8. భరద్వాజాదుల సంప్రశ్నము.
9. వాల్మీకమహాముని ప్రత్యుత్తరము.
11. కథాప్రారంభము, అయోధ్యాపురవర్ణనము.
14. అంబరీషమాతృ మాహాత్మ్యము.
16. అంబరీషు జన్మకర్మవివరణము.
17. భక్తికర్మనిష్ఠలు యుక్తములనునీతి.
19. శ్రీమత్యవతారాభి వృద్ధ్యాదులు.
20. పర్వతనారదులంబరీషుంగనవచ్చుట.
22. వర్ణాశ్రమ ధర్మనిర్ణయము.
24. ఆమునులుశ్రీమతి నభివర్ణించుట.
29. పర్వతనారదులు శ్రీమతిందమకిమ్మని రాజునడుగుట.
30. శ్రీమతికిమునులాసింగోరినట్లొకచెలిచెప్పుట.
32. నారదపర్వతులొండొరులు హరిచేవానరముఖములు గల్గించుకొనుట.
35. అలమునులు శ్రీమతిచే వరింపబడనరుగుట.
36. శ్రీమతిస్వయంవరమున తిరోహితయగుట.

ద్వితీయాశ్వాసము.

38. రాజుమూర్ఛిల్ల సభాకలకలంబున మునులుపారుట.
,, మంత్రియంబరీషునికి శోకాపనోదవిధులెఱింగించుట.
40. పర్వతనారదులు వైకుంఠమునకేగుట.
41. అలమునులు విష్ణునిదూలనాడుట.
42. ద్రోహిపరమపాపుడని మునులునిరూపించుట.
43. విష్ణుండువారికి తనసుధర్మంబు వారియధర్మంబుందెలుపుట.
44. శ్రీమన్నారాయణుని కాముకనిరసనోపన్యాసము.
46. పర్వతనారదు లంబరీషునకు శాపమీనరుగుట.
47. సుదర్శనచక్రంబలమునులవెంబడించుట.
48. మునులుహరిని శరణుజొచ్చి చక్రంబుబారిదొలగుట.
50. వసంతకాలాభి వర్ణనము.
53. పర్వతనారదుల కామోద్రేకోన్మాదములు.
56. నారదపర్వతులు శ్రీమతీవిష్ణుల శపించుట.
,, అలమునుల పశ్చాత్తాపము.
57. మిత్రానుకూల్యాభి వర్ణనము.
59. కన్యాదానమహిమ వర్ణన.
60. శ్రీమతి శ్రీరమయందైక్యమగుట.

తృతీయాశ్వాసము.

62. చతుర్యుగ వర్ణనము.
,, కళింగదేశాంచిత కుశస్థలీగ్రామాభి వర్ణనము.
65. కౌశికుడనుభక్తునివృత్తాంతము.
66. అలభక్తుని పద్మాక్షుండను విప్రుడాదరించినిలుపుట.
,, మాలతీపతియా కౌశికుడుశిష్యులతో హరిభజించుట.
68. కళింగరాజు కౌశికుం దనయాస్థానగాయకుగమ్మనుట.
,, భక్తుడు సంపదలువివరించి గర్వింపగూడదని తగవుదెలుపుట.
70. భక్తుడు తనవిద్వత్తును రాజునకమ్మకొననుట.
,, వందిమాగధులు రాజకీర్తనబాడ భక్తులు చెవుల మేకులుగొట్టుకొనుట.

71. భటులు రాజనామముబాడింప బీడింప భక్తుడు నాల్కగోసికొనుట.
72. మాలతీకౌశికపద్మాక్షాదులు రాజ్యమువెడలగొట్టబడుట.
,, ఆభక్తజనులనెల్ల బ్రహ్మదేవుడు సమ్మానించుట.
73. బ్రహ్మపనుపున కౌశికునకు శ్రీవిష్ణుసందర్శనప్రాప్తి.
,, శ్రీహరి కౌశికాదులను వైకుంఠమున నిలిపికొనుట.
74. కౌశికప్రీతికై లక్ష్మియాజమాన్యమున గానసభజరుగుట.
75. మునులు సురలుందరుమబడి తుంబురుడు గౌరవింపబడుట.
,, ఈయంతకు నారదుడుకోపించి లక్ష్మిని శపించుట.
76. గానము తనకు ప్రియతరమని శ్రీహరితెలుపుట.
77. నారదుండొకఘూకమువొద్ద సంగీతమునేర్చుకొనబోవుట.
,, ఆఘూకముయొక్క పూర్వజన్మవృత్తాంతము.
78. సాధుసంతాపకర్త మహాపాపియని యముడుచెప్పుట.
80. గానవిద్యాభ్యాసకులకు వలసినలక్షణములు.
81. వినయములేనివిద్య విఫలమనునీతి.
82. నారదుడు గాయకుడై గర్వించిననైనపరాభవము.
84. నారదుండు శ్రీకృష్ణభక్తుండైన విధము.

చతుర్థాశ్వాసము.

86. సీతారామావతార నిరూపణము.
87. ఎండవానలకెదురొత్తగు రావణుతపము.
88. రావణుడు బ్రహ్మను నుతించుట.
89. తనకుమర్త్యునివలననే తాజచ్చునట్లు రావణుడువరముగొనుట.
,, రావణుండు ముల్లోకములు జయించినవిధము.
90. రావణుండు మునులమేనిరక్తము గిజికొనదొప్పించుట.
91. గృత్సమదుడు లక్ష్మినావహించినకలశమున వాడానెత్తురుపోసికైకొనుట.
92. దుడుకువాండ్ర యాగడపుపనులు.
,, అది విషకలశమని రావణుడు సతికిజెప్పి దాపనిచ్చుట.
93. రావణుడు స్వర్గమునుండి దేవతాస్త్రీల చెఱగొనిపోవుట.
94. ఆకలశవిషము మందోదరిత్రాగగా లక్ష్మిగర్భమునబడుట.
95. మందోదరి కనిపూడ్చిన సీతయై జనకునికిదొరకుట.

96. దేవతలఁగూడి బ్రహ్మ శ్రీహరిని బ్రార్థించుట.
97. శ్రీరామావతారఘట్టము.
98. దశరథుడు బిడ్డలతో గాలక్షేపము చేయుట.
99. రామలక్ష్మణులు విశ్వామిత్రు వెంటఁజనుట.
100. శ్రీరాముడు హరువిల్లువిరచి సీతనువరించుట.
101. రాముడు భార్గవుభంగపరచి యయోధ్యఁజేరుట.
102. మాతాపితృగురుభక్తినరమని చిత్రకూటమున శ్రీరామోపన్యాసము.
103. సీతారామలక్ష్మణుల యరణ్యవాసము.
104. శ్రీరామువిశ్వరూపము హనుమంతుడు నుతించుట.
106. రాముడుసుగ్రీవాప్తత వాలింద్రుంచుట.
,, హనుమసీతంగాంచి రామునకు దెలుపుట.
107. లక్ష్మణుండబ్ధిదండింప రాముడువారించి సేతువుకట్టించుట.
,, రాముడువిభీషణు నాదరించుట.
108. రావణాదిసింహళ క్రూరాసుర సంహారము.
,, సీతనుపరిశీలించికొని. రాముడుపురిజేరి రాజగుట.

పంచమాశ్వాసము.

110. శ్రీరామపరిపాలనాభివర్ణనము.
111. మునులుశ్రీరాముగనవచ్చి స్తుతియించుట.
113. సీతామహాదేవి సహస్రముఖరావణు కథచెప్పుట.
114. కైకశీవిశ్రవసుల సంతతివివరము.
,, సత్సంతతికిసద్వివాహములె విధాయకమనునీతి.
115. బ్రహ్మదేవుడు సహస్రముఖుని పుష్కరంబుననిలుపుట.
117. మాధవమార్గతారతమ్యములు మునులుచెప్పుట.
118. శ్రీరాముడు సహస్రముఖుపై దండెత్త నిర్ణయించుట.
119. సూర్యాస్తమయవర్ణనము.
121. చంద్రోదయాస్తమయవర్ణనము.
122. సూర్యోదయవర్ణనము.
123. శ్రీరామాదులు పుష్పకారూఢులై దండువెడలుట.
124. శ్రీరాముడుపుష్కర ద్వీపమును వర్ణించుట.

127. గుణహీనత వినాశహేతువను రామోపన్యాసము.
128. యుద్ధరంగయోధాది నిరూపణ రాముడుచేయుట.
129. సహస్రముఖరావణ విలాసాభివర్ణనము.
130. పౌరులురావణునకు విలయమువుసన్న దెలుపుట.
131. సహస్రముఖుడు కొలువుతీరు నేర్పాటు.
132. కతిపయపద్యగర్భితసరసిజవృత్త - రథబంధకందములు.

షష్ఠాశ్వాసము.

134. సహస్రముఖ సభాభివర్ణనము.
136. అలరాక్షసుల గర్వాతిశయము.
137. దండయాత్రవేళల మంత్రిముఖ్యులు రావణునడుగుట.
139. రావణుండుతన బ్రహ్మవాక్యనిష్ఠ దెలుపుట.
,, పుత్రులురావణు నెగతాళిచేసి తల్లక్రిందుధర్మములుపల్కుట.
142. వనపాలకులుసభకుజేరి శ్రీరాముడు దండు విడిసినదిచెప్పుట.
143. రాక్షసబలమర్బుదమును రాము నెదిరించుట.
144. రావణజ్యేష్ఠపుత్రుడు రామునితో ప్రేలి యాతనిచేమడియుట.
145. హనుమంతునియుద్ధప్రకారము.
146. లక్ష్మణుండునంగదుండును రాక్షసుల జంపినవిధము.
147. భరతశత్రుఘ్నులు రాక్షససంహారమున జూపిన నేర్పు.
148. జాంబవంతుని యుద్ధప్రకారము.
149. సుగ్రీవుని యుద్ధప్రకారము.
,, విభీషణుయుద్ధప్రకారము.
150. మాయాయుద్ధ చమత్కారవర్ణనము.
151. అర్బుదసంఖ్యరాక్షసులుంజచ్చిన రాముడుపొగడబడుట.
152. సహస్రముఖుడు యుద్ధమునకు వెడలుట.
153. రావణుడువిరాగమునఁజెప్పిన పరమధర్మములు.
155. రావణుడు బ్రహ్మవాక్యముస్మరించుట.
156. రామరావణప్రసంగము.
,, వాయుప్రళయమారుతాస్త్రమున రామసేనల నయోధ్యబడసేయుట.

157. నలువదిగర్భితములుగల భాస్కరవిలసితము.
161. గోమూత్రికాబంధ కందము.

సప్తమాశ్వాసము.

162. రామరావణుల పునఃప్రసంగము.
163. రాముడుగుటియోగ్యతను వర్ణించుట.
164. రామరావణుల యస్త్రయుద్ధవివరణము.
165. సహస్రముఖునిఘోర యుద్ధము.
166. రావణురథహయసహస్రమునుసారథిని రాముడుచంపుట.
167. సంశయాత్మాభివర్ణనము.
,, రాముని దేవదత్తబాణమును రావణుడు విఱిచివేయుట.
168. శ్రీరాముడు రావణుశక్తిని గతప్రాణుడగుట.
168. దేవతలు సీతాంబనుదూషించుట.
169. సీతమహాకాళిస్వరూపిణియగుట.
170. సహస్రముఖుని సీతాదేవి వధించుట.
171. బ్రహ్మదేవుడు సీతాపరాశక్తినిస్తుతించుట.
,, రాముని బ్రతికింపుమనుచు బ్రహ్మతో సీత పతివ్రతాధర్మములుచెప్పుట.
173 దేవతలు తమ్ముక్షమింపనమ్మహాదేవిని బ్రార్థించుట.
174. బ్రహ్మదేవుడు శ్రీరాముని బ్రదికించుట.
,, బ్రహ్మ రాముస్తుతించి భ్రాంతిదీర్చి దేవింజూపుట.
176. శ్రీరాముడు సీతాదేవీతాండవమును వింశతివృత్తములవర్ణించుట.
179. కతిపయవృత్తకందద్వయరగడ గర్భితసరసిజము.
180. కతిపయవృత్తకందరగడగర్భితమత్తాక్రీడ.
182. బహువృత్తబహుకంద బహురగడగర్భితక్రౌంచపదము.
187. సగర్భకందగీతి చంపకమాలోత్పలమాలలు
,, సగర్భమత్తేభకందసీసము.
188. మణిగణనికరగర్భితషోడశముఖీకంద రాజేంద్రము.
189. పాదగోపనగోపురరథపంజరచక్రరథపదనాగపాశఫణిరాజగోమూత్రికా

,, పుష్పమాలికాగోమూత్రికాచతుష్కందవినుతి.
192. మహాదేవిప్రసన్నయైసీతారూపముతోరాముని దరిజేరుట.
193. సీతారాములబ్రహ్మస్తుతియించుట.
194. హనుమంతుడయోధ్యనుండి సీతారాముల వెదక వెడలుట.
195. సీతారాములుమరలి రాగహనుమకలిసికొనుట.
196. మునివరులు సీతామహాదేవిని నుతించుట.
,, గ్రంథఫలితార్థమునుమునులు ముద్దుగవర్ణించుట.
197. సీతారాములుమునులను నుతించిబహుధర్మార్థములుచేయుట.
198. శ్రీరామరక్ష.
199. కవికృతిపతితో జేసికొనుమనవి.
,, పుష్పమాలికాగోమూత్రికాది బహుబంధాంచిత కందరాజరాజము
,, అనేకసహస్రపద్యగర్భితాద్భుతసీస చక్రవర్తిని.

శుద్ధపత్రిక.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు	పుట	పంక్తి	తప్పు	ఒప్పు
4	14	సూన	చూవ	,,	20	షాంక	ఖాండ
7	20	వేని	శేని	122	16	బూని	బూన
14	1	నగు	నమ	123	9	సెమ్మ	నెమ్మ
15	14	దార్డ్య	దార్ఢ్య	126	11	ఉందు	అందు
18	9	వంద	నంద	129	6	రార్కుట	రాక్కుట
21	2	గతి	సంగతి	130	5	జట్టు	జుట్టు
22	27	విణ	విణ్ణ	,,	17	ఆట్ల	ఆట్ల
28	1	తమట	యుదకు	131	4	మిుసు	మింతు
,,	10	దొదెన	దొన	135	28	నుక్కుడి	మక్కుడి
50	19	దరల	వరల	140	11	బెల	బెద్దల
60	20	చను	చమ	141	20	దయు	దద్దయు
71	6	సంతస	సంతన	157	1	సీతా	సీత
94	2	తలంపు	తలఁపు	,,	22	బైరవ	భైరవ
105	14	ఁటిఁజే	ల్మిఁగాం	168	12	రక	రక్త
114	8	బుట్ట	బుట్టి	176	15	కంబో	కంజో
,,	23	జగతి	జగతి	,,	24	మునికీ	ముకీ
117	3	మాధు	మూధు	177	14	రోర్ఛ	రోద్ఛ
119	1	యొగ్న	యొన్న	179	14	ఛవి	భువి
,,	14	కంఔ	కంటె	201	15	నుడెద	డెదను
120	8	డన	దన	204	19	నుత	నుతి
,,	11	పటిను	పటిమ	208	17	నడుమునున్నదరహాతీసి ముందువేసిచదువవలెను.	
,,	17	స్వచ్చ	స్వచ్ఛ				

శ్రీమేధాపతిదక్షిణామూర్తయేనమః.

శ్రీమదద్భుతోత్తరరామాయణము.

ప్రథమాశ్వాసము.

ఇష్టదేవతాగురుప్రార్థనము.

శా. శ్రీమంతున్నిజపక్షిణాంకగతునా ♦ సేనాని యాసూనుని
న్స్వామాంకస్థసతీగళాచ్ఛనవర ♦ త్నస్థాపితాలంకృతి
న్సామోదంబుగఁగాంచియెన్నఁ జపసం ♦ ఖ్యాశీర్షాస్యముల్గన్పడం
బ్రేమన్ముగ్ధులుఁదోఁచునొప్పుశివుఁడా ♦ ప్రీతిన్నమ్ముంగాచుతన్. ౧.

ఉ. తోరపుబొజ్జవేలుపల ♦ దొడ్డమహాత్ముఁడుబిడ్డయాత్మవా
మోరువునన్వసించిమహి ♦ మోన్నతనల్లిభహారనాగము
ల్వారిజనాళపంక్తియని ♦ వానిఁగరంబునన్నంటియాడఁగా
నారసికేళిసల్పుమద ♦ నుండడిశాంకరుమమ్ముఁబ్రోచుతన్. ౨.

ఉ. నల్లనిగడ్డమ్ముల్లలుగు ♦ నారదముఖ్యులుపాత్రులైకథుం
దెల్లనిగడ్డమొక్కవిధి ♦ దేవరపుత్రకుఁడైయొసంగసం
ఫుల్లసరోజనేత్రరమ ♦ భూపతినీళలుఁదానుఁజూడరం
జిల్లువిలాసపుందరుణ ♦ చిహ్నలనొప్పుహరిన్నుతించెదన్. ౩.

చం. తలఁచినభక్తరక్షణకుఁ ♦ దామునువెల్వడివారివారియిం
డులఁగలమూలమూలలఁగ ♦ ఘుంజోరవంపగియాంధ్రబిడ్డల
న్వేలయునలంకరించిపలు ♦ భృత్యసుహృద్వరబంధుయుక్తులై
యలరఁగఁజేయుపద్మము ♦ నాధరభావముతోడఁజూచుతన్. ౪.

చం. తపతపశబ్దమొందువిని ♦ తానొకవేయమరాబ్దముల్తపో
త్తపమొనరించిసార్థకతఁ ♦ దావఁగనుగ్గోనిసృష్టికర్తయై

విపులమహత్త్వమొప్పునల ♦ వేదమనారతబోధనంబునం
దపసులకిచ్చుదాతముని ♦ తాతవిధాతకు నమ్ముఁగృపన్. ౫.

మ. శుకరాజంబుసుపుస్తకంబులరుచే ♦ జోడొప్పఁగావల్లకిం
బ్రకటించున్నిజభక్తవిద్యమహిమా ♦ ప్రాగల్భ్యమొప్పారఁగా
సుకవీంద్రస్ఫుటవాక్కులన్నటనము ♦ లొప్పెదవ్యంబుగాఁజేయుచు
న్వికచాంభోరుహనేత్రభారతిమము ♦ న్విద్వాంసులంజేయుతన్. ౬.

మ. గిరికెల్లప్రియమున్మడ్గకంపచివురు ♦ ల్గాటాకులుంగుప్పియుం
దొరబాబాయనిమ్రొక్కఁబ్రీతిపడునే ♦ దొడ్డప్పవిఘ్నేశుఁడే
బరువేసెత్తకమోద్తుఁగేల్కిరమునం ♦ బ్రార్థింతునవ్వారిగా
నిరతంబున్నముఁబెంపుసేయుశుభము ♦ ల్నిర్విఘ్నతంజెందఁగన్. ౭.

మ. వరనాదెళ్లకులాబ్ధిపూర్ణశశిసు ♦ బ్రహ్మణ్యబ్రహ్మణ్యమ
ద్గురునినోస్దరునన్నపూర్ణపతిఁబా ♦ థోరాశిగంభీరునిం
గరుణాసాగరుసాదరున్విమలులో ♦ కస్తవ్యులోకాప్తుని
న్నిరతాన్నప్రదునిత్యమోదుమహితు ♦ న్నిష్ఠన్మదిన్నిల్పెదన్. ౮.

కం. త్వరఁదారకమంత్రమునా । కరయఁగనుపదేశమొసఁగు ♦ నసమున్లోకో
త్తరుఁడగుమల్లావఝ్ఝుల । వరవేంకటగురునిహృదిని ♦ వర్ణింతుసదా. ౯.

తే. చిఱుతప్రాయంపునాటలఁ ♦ జెవియటొడ్డి । చెప్పుమంత్రము నాకునో ♦ యప్పనాఁగ ।
దీపికాంబికనుపదేశ ♦ మోపికనిడెఁ । జెఱుకునరసింహగురుమది ♦ గుఱుతుపఱతు. ౧౦.

కం. ఒకపూఁటఁగవితసేర్పిన । సుకరుంగస్తూరిగోప ♦ సుకవిఁదలఁతునే
నిఁకనేరికడను నేరమి । నకళంకుఁడుదక్షిణాంగుఁ ♦ డాదరునగుటన్. ౧౧.

ఉ. తిన్నగరానిఫార్సియును ♦ దిండికిఁజాలినయింగిలీషునే
కొన్నినెలల్లతింపుఁగనఁ ♦ గొందఱుసెప్పిరిజ్యోతిషంబునీ
వన్నెస్వభాషఁజెప్పుగురు ♦ వర్యులుశేరిఁకనేరిమెంతునం
విన్ననిప్రేమఁగాంచెడిసు ♦ ధీమణులన్గురులంచుమ్రొక్కెదన్. ౧౨.

కం. ఈశకవితవిద్యభువిలో । శ్రీకరమైరంజిలంగఁ ♦ జేసినయావా
ల్మీకింబ్రాజ్ఞాసోకా । నేకాలోకిన్వివేకి ♦ నేవాణినుదున్. ౧౩.

కం. ఘననిగమార్థముభువన । మ్మునఁబదునెనిమిదిపురాణ ♦ ములుసేసినయ
మ్మునిరుచకృష్ణద్వైపా । యనమునిస్మరియించుచుండు ♦ ననిశముఁబ్రీతిన్. ౧౪.

తే. దండిభవభూతిఁగాళికా ♦ దాసుమాఘుఁ । జోరుశంకరుశ్రీహర్షు ♦ భారవిశివ [౧౫.
భద్రుజయదేవుభోజభూ ♦ పాలుబాణు । ఘనమురారాదిగీర్వాణ ♦ కవులఁదలతు.

తే. నన్నయార్యునిభీముఁది ♦ క్కన్నశంభు । దాసుశ్రీనాథుమాన్యఁబో ♦ తన్నభాస్క
రకవిఁబెద్దన్నభట్టుమూ ♦ ర్తికవిఁదిమ్మ । నాదితెలుఁగుకవీంద్రుల ♦ నాత్మఁదలఁతు.

సీ. చూతఫలంబొండు ♦ చేతఁగొంచుభుజింపఁ ♦ బైతోలులోకొంకి ♦ పారవైచి
రసమింతయేఁగ్రోలి ♦ పసనెన్నుచుంద్రుస ♦ జ్జనఘర్మమిద్దియై ♦ వినుతిఁగాంచు
నట్టిమత్కృతములో ♦ చిట్టికబ్బంబులు ♦ పండితుల్గనియెల్ల ♦ బెండులందుఁ
గొంచెమురసమున్నఁ ♦ గొంచెచ్చరింత్రున ♦ స్మించఁగనదివారి ♦ మంచితనమె
కానితత్ప్రదసేవకు ♦ నైనఁదగని । వాఁడనేనేడఁదన్నుతి ♦ జాడఁథేడ
అలదయామతులేలొరస ♦ జ్ఞులసహనము । జెప్పికొందురువేయేండ్లు ♦ మెప్పిదెశద. [౧౬

సీ. సరసావయవములు ♦ సదలంకృతంబులై ♦ యాపాదమస్తక ♦ మందునున్న
గజ్జిపొక్కొటనైనఁ ♦ గలదొక్కొయనిరోసి ♦ దొరకిననటఁజేరఁ ♦ దుంటరీగ
అట్టెసన్నుతిపాత్ర ♦ మాకృతిఁగన్నను ♦ శమమార్చికొనిప్రమా ♦ దమునఁబడ్డ
దోసమింతైనను ♦ దూసిగింతేసియు ♦ రోసముల్వల్కెదు ♦ రీసడింపు
గాంద్రునీచప్పుఁబుట్టువు ♦ ఘనతమాప । నేమముక్కలునల్లైన ♦ నాచదువునఁ
బరువుమాలిసరస్వతోఁ ♦ బురువువారి । తప్పిదమ్ములువేయేండ్లు ♦ చెప్పికొంద్రు.

కం. అనియిష్టదేవతాప్రా । ర్థనమును గురువినుతిసంస్కృ ♦ తకవులమతియుం
దెనుఁగుకవులఁబేర్కొనుటయు । ఘనభూషణనీచనిరదఁ ♦ గావించితినేన్. ౧౭.

కవివంశానుక్రమణిక.

సీ. ఇక్ష్వాకుకులమునం ♦ దెన్నికమునుగాంచి ♦ కీర్తికెక్కినచక్ర ♦ వర్తియైయ
నంగిరసుండను ♦ నన్యనామముఁగన్న ♦ మాంధాతమావంశ ♦ మహితుఁడరయ
నాతనిపుత్రుఁడై ♦ యంబరీషుండొప్పు ♦ హరిభక్తిమేటిప్ర ♦ ఖ్యాతిఁగనియె
నాస్మజుండతనికి ♦ యౌవనాశ్వుండగు ♦ హరితుఁడాతనిపట్టి ♦ యశులనిష్ఠ

నతఁడుయతులకుగతిసూవె ◆ సాత్త్వికభోగ | ప్రాకృతగీతలనర్థరఁ ◆ బరగునవివేక
అధికతపమునవరఁడుబ్రే ◆ ష్మాక్షియగుటఁ | గుంభినీదేవతలనుత ◆ గోత్రజాలము. ౨౦.

కం. వైదికులాపస్తంబులు | నాదెళ్లయనంగఁబరగు ◆ నగరీమువార
ల్మిదవలసీటివారనఁ | గాఁదగుతెగలేరుపడియెఁ ◆ గాలమువలసన్. ౨౧.

సీ. నరసింహభట్టోడ్డు ◆ నాదెళ్లవెలుఁగడి ◆ చేరఁగృష్ణానదీ ◆ తీరమునను
దగినసీతారామ ◆ నగరాగ్రహారంబు ◆ నాక్రంచెభూభాగ ◆ మందుఁగొంత
నాగేశ్వరుండుతఁ ◆ న్నందనుండతనికి ◆ వేంకటసిద్ధాంతి ◆ విదితయశుఁడు
సుతుఁడాతనికిజ్యేష్ఠ ◆ సూనుఁడౌసుబ్బయా ◆ ర్యాయుఁడుప్రపితామహుఁ ◆ డగునుమాకు
ఘనికుఁడైనెఱదాతవా ◆ వినుతిఁబడసె | నేగనిరుమార్ల్యకాశిరా ◆ మేశ్వరముల
కామహాలక్ష్మిసరిఁయించి ◆ కామయార్యుఁ | గొమరుఁగాంచెనుమాజనకుండతండె.

నాకిమ్మటంచును ♦ నాకిమ్మటంచును ♦ మేముభయులమును ♦ బ్రేమనడుగ
నరపుఁడంతటఁదాస్వయం ♦ వరముఁగూర్తు । రండునాఁటికటంచని ♦ యుండెమమ్ము
మరలవేగమపోవలె ♦ మానినిఁగొన । సాయమిావొనరింపంగ ♦ సాగునద్ది. ౧౫౯.

కం. ఏమదినావానింగన । వామకునెబ్బేటికమొదవ ♦ వానరముఖుఁగా
నామాపర్వతుఁజేయుమ । యామానినినాకదక్కు ♦ నానందింతుల్. ౧౬౦.

ఆ. అనుచునారదుండు ♦ వినుతులొనర్చుచు । విడువకున్నఁగాంచి ♦ విష్ణుఁడపుడు
పర్వతాననంబు ♦ ప్లవగాస్యమౌనట్టు । లనఁగమునియుఁదనిసె ♦ మొఱయఁజనియె.

చం. మునువిడిపర్వతుండరిగి ♦ మోహవిశేషమదేరిఁగూడనీ
యనిపరితాపమినఁగజ ♦ లాశయతీరమొకండుచేరియో
చనఁగనియొక్కమేలనువు ♦ సాగిననేద్దిబలేయింకేమటం
చునుదనచేర్పుమెచ్చుచును ♦ జాడఁగవచ్చె విహంగనాథగుల్. ౧౬౧.

ఆ. నారదాగమంబుఁ ♦ గోరికచోద్యంబుఁ । జెప్పికొనుచునగుచు ♦ సిరియుహరియు
నూరకున్నసడ్డ ♦ యుత్తరక్షణమున । బర్వతుండుసేరి ♦ ప్రభునిఁగాంచి. ౧౬౨.

తర్వి. సాధుజనోత్సాహదమడికదనీ ♦ చక్రమొనర్చెడిపనులరయంగా
బాసకదైత్యాసశిరములువే ♦ ద్రక్కలుసేసెడిహేతులుగిరఁగా
శ్రీధరదీనావనవరవరదా ♦ సేవకచాతకఘనఘనదేహా
మాధవశైలేంద్రజపతివినుతా ♦ మానిజనావరణీహోపవాహా. ౧౬౩.

కం. హరియింతుహితులతాపము । హరియింతుదయారసంబుఁ ♦ గోర్కులుదీర
న్హరియింతువారిసెల్లెడఁ । జరియింతుగదయ్యనిగమ ♦ సత్పథములలోన్. ౧౬౪.

వ. అనిబహుప్రకారంబులఁ బ్రస్తుతించి ప్రసన్నుఁజేసికొని నారదునట్ల వృత్తాంతంబంతయు నివేశదీక్షరించి యక్కమలనాభుండు నెక్కొను నక్కటికంబునఁ దన్నుంజక్కఁ జూచినఁగాని తనకక్కన్యాలాభంబుకలుగదనితలంచి యప్పురమపూరుషునిదర్శింప వచ్చినట్లు విన్నవించుచు నిట్లనియె. ౧౬౫.

కం. శ్రీలోలామానారదు । గోలాంగూలాస్యుఁజేయు ♦ కుదిరినదియా
బాలయుతనిరోసియునను । శీలన్వరియించుదాన ♦ లెస్సానాకున్. ౧౬౬.

చం. అనుచుఘనంబుగావినుతు ♦ లల్లనఁజేయుచుదీనుఁడైనయా
తనిఁగనినారదేచ్ఛయును ♦ దన్మనివాంఛయునేకమాటకు
న్మనమునమెచ్చియట్లయగు ♦ మానదుపొమ్మనఁబర్వతుండువేఁ
జనియెనులాభమబ్బుననుఁ ♦ సంతసమెంతయుభ్రాంతిపుచ్చఁగన్, ౧౬౭.

అలమునులు శ్రీమతిచేవరింపబడనరుగుట.

చం. ఒకదెసనుండినారదుఁడు ♦ నొండొకచక్కటినుండిపర్వతుం
డుకడుముదంబుతోమరలు ♦ దుంబురబాహ్యవనాంతరమ్ములం
దొకఁడొకనింగనంబరము ♦ ఖోదితవైకృతిలక్షణంపుపొం
దికకెదమెచ్చునైజముఖ ♦ దృశ్యముఁగానఁగనెంచడొక్కఁడున్. ౧౬౮.

కం. తనమనవివిజనార్దనుఁ । డొనరించెన్వనచరాస్య ♦ మొరుసకనుచున
మ్మినవారురహస్యముగాఁ । బనిపడుటనువేఱుచింత ♦ పొఱదుగాదే. ౧౬౯.

ఆ. పనికిఁగానొనర్చి ♦ కొనిరుపాయంబులు । తెలియకుండనెవరి ♦ బలిమివారు
ఇంకవారికేల ♦ నీర్ష్యమనంబుల । నెఱుఁగనట్లహితము ♦ నెఱపికొనిరి. ౧౭౦.

కం. వచ్చితివారానారద । వచ్చితివాపర్వతాఖ్య ♦ వడిరమ్మంచు
న్నచ్చికఁబరస్పరాహ్వ । నోచ్చయములఁగేలుగేల ♦ నూన్చుచుఁజనియున్. ౧౭౧.

వ. రాజమార్గంబుఁదఱియంజొచ్చినడచి సభామండపప్రాంతంబునకరిగి నిజాగమనం బెఱుకపఱుపుడు నంబరీషుండభ్యర్థానాభివందనార్ఘ్యపాద్యాదిసత్కారంబులఁ దని యంజేసి వారలంగొంపోయి యగ్ర్యాసనంబుల సుఖాసీనులంజేసి వారియానన వైకృతులు పలక్షించి మంతనంబున నెంతయున్వింతగదురఁగనిట్లనికొనియె. ౧౭౨.

కం. అన్నన్నయిద్దియేమిర । కన్నన్నగవొదవనైన ♦ కపిరూపములే
మున్నున్నచక్కఁదనమున । కెన్నన్నగవెట్టినట్టు ♦ లేర్పఱచిరొకో. ౧౭౩.

కం. ఐనన్మహనీయులుపీ । రేనికినెట్లొప్పునట్ల ♦ హేవాకమునం
గానంబడుదురుగాదే । మానినికేరూపములను ♦ మహితులగుదురో. ౧౭౪.

తే. అనుచుమనమునఁదలఁచుచు ♦ నదరుడుగుచు । నంబరీషుండుతనయత్న ♦ మరయుచుండ
నంతలోననెజాగాయె ♦ ననుచురోసి । మానవాధీశుఁబల్కిరి ♦ మానివరులు. ౧౭౫.

కం. ఏమయ్యా భూమీశ్వర | మామాటేమాయెఁ బలుక ♦ మానితి వేమా
భామామణి రామానెనె | మేమొకసామాన్యులమగు ♦ మెఱకరులమె నాఁ. ౨౬.

వ. దద్దరిల్లి యద్దినసనాధవంశదీపకుండు తనముద్దుపట్టియగు నమ్ముద్దియన్నాలంకృతం జేయించి తోడితేర నిద్దతింబనిచి మున్గలంగల రంగస్థలంబు మెఱుంగి డంగిడంగనా సంగతింగనం గొందటి నియమించి యందున్న యున్నతాసనంబుల నన్నారదపర్వతుల మన్నన కధిష్ఠింప విన్నవించి విన్నాణులై విన్ననఁగన్న యా విన్నాణులు విన్నఁబోక విన్నను వెరాయన్న యెన్నిక నెన్నికొనన్నిఖిలోపచారంబులొనర్చుచున్నంత. ౨౭

సీ. సంపంగినూనెతో ♦ నింపుగాఁ దలయంటి ♦ చక్కనిపన్నీఁట ♦ జలకమార్చి
తలమావితిలకంబు ♦ సలలితంబుగ నిడి ♦ నవరత్నమణిభూష ♦ ణములమర్చి
మేల్పనపట్టుదు ♦ కూలంబుఁ గట్టించి ♦ బిగికంచుకంబుఁదొ ♦ డుగఁగఁజేసి
పసపుకజ్జలములుఁ ♦ బరిమళద్రవ్యము ♦ ల్వసతిగా నెమ్మేనఁ ♦ బూసఁగఁజేసి
ముందుఁగొందఱు వెన్కమ ♦ ఱెందరో యయి | వందలకొలంది సుందరు ♦ లక్కఁదికొనుచు
శ్రీమతీదేవి నారాజ ♦ శేఖరునకుఁ | దెచ్చికాన్పించిరానంద ♦ మెచ్చికనఁగ. ౨౮.

వ. ఇట్లువచ్చి నిలిచిన కుమారీరత్నంబుం గాంచి ప్రమోదంబందుచు క్ష్మాకాంతుండు సమీపంబునఁగల సమావిష్టవరసమాజమందిరంబున సమాగతులం జూపి యందొక్కని సమీహితు వరియింపుమనుచు నిట్లనియె. ౨౯.

కం. ఈ రంగంబునఁ గనుఁగొని | కోరందగువానిఁ గోరి ♦ కొమ్మా యమ్మా
ఆరమ్యాంగున కావల | నారీమణి వీవు కన్మ ♦ నాయము సుమ్మా. ౩౦.

శ్రీమతి స్వయంవరమునతి రోహితయగుట.

కం. ఆతన్వి నియోగించిన | జనకుని వాక్యంబు హృదయ ♦ సమ్మతమగుడుం
గనకేరిమున్న మదిలోఁ | గనుఁగొని హరిరూపమదియె ♦ కాంక్షించియనెఁ. ౩౧.

కవిరాజ. సరసిజలోచన ♦ చంద్రసమానన శార్ఙ్గగదాధర ♦ చక్రకరా
వరదసుకౌస్తుభ ♦ వారిధిజాంచిత ♦ పక్షిసుభూషణ ♦ వారధరా
వరగుణకాంచన ♦ వస్త్రధరావిధి ♦ వందితభూధర ♦ వాసహితా
నిరుపమదేవవి ♦ నిర్మలభావము ♦ నిప్రభుసన్నుత ♦ స్నేహయుతా. ౩౨.

వ. అనుచు మనంబున ననిశంబుం దాఁదలంచు ఘనమూర్తిన్నిలిపి తదేకధ్యాన పరాయత్త చిత్తయై పుష్పమాలికాంచిత హస్తయగుచు నా స్వయంవరమండపంబుఁ బ్రవేశించి

యావరాసనంబుల కభిముఖయై యంతయుంగని స్వాంతంబున నెంతయు సంతసించి యందఱు విన నిట్లనియె. ౩౩.

కం. ఈరంగంబున నొక్కఁడు | దారుఁడు మద్హృదయహరుఁడు ♦ దారాజిల్లుం
గోరెదనాతని సెలవా | యారసినాకతఁడు పతిగ ♦ నానతియీరే. ౩౪.

చం. అనియనుకల్కి పల్కునకు ♦ నాదరభావములుప్పతిల్లఁద
న్ననికొని నారదుండుఁదను ♦ నౌనని పర్వతుఁడందు నేనినో
మునినొకనింగదాయనుచు ♦ ముఖ్యుఁడు తండ్రియు 'నూ' యటంచు వేఁ
బనివడఁ సైగఁ దెల్పుడును ♦ భామిని యామునిభూమిపుల్వినన్. ౩౫.

ఆ. కోఁతియొక్కటెందుఁ ♦ గొండముచ్చొక్కటి | వీరునాకునేల ♦ వీరినడుమఁ
దేజరిల్లునొక్క ♦ దివ్యస్వరూపంబు | కాంతునద్దియేవ ♦ రింతునంచు. ౩౬.

కం. మానిని చేవిరిసరమా | కానంగారానివాని ♦ గళమున నేయం
గా నేతానట్లంత | ర్ధానమునొందెన్వినుండి ♦ తాపసులారా. ౩౭.

తే. అనుచు వల్మీకభవుఁడల్ల ♦ మునుల కెఱుక | పఱపవారలు విస్మయ ♦ పడుచు నింత
వింతవృత్తాంతమెన్నఁడు ♦ వినమటంచు | నవలికథఁ జెప్పుమని వేడ్క ♦ నడుగుటయును.

అలసగతి. సురమునిజనాదరణ ♦ శుద్ధసువిచారా
వరగుణగణాభరణ ♦ వారిధిగభీరా
మురదితిజసంహరణ ♦ మూర్తిశరధారీ
పురదితిజసంహరణ ♦ భూధరవిహారీ. ౩౮.

స్రగ్విణి. దక్షిణామూర్తిబా ♦ ధక్షయాభిక్షుకా | దక్షయాగాంతకా ♦ దక్షసంరక్షకా
అక్షయానూనశో ♦ భాకరాశ్రీకరా | శిక్షితానేకదో ♦ షీఖరాస్త్రాకరా.

కుమారలలిత. సరోజరిపుమాళీ | పరాజితఖలాళీ
గిరీంద్రతనయేశా | ధరాధరనివేశా. ౩౯.

గద్య. ఇది శ్రీమన్మేధాదక్షిణామూర్తీశ్వరాక్షీణవరప్రసాదలబ్ధకవిత్వాభి
ధేయ నాదెళ్ళపురుషోత్తమ నామధేయబుధవిధేయప్రణీతం
బయిన యద్భుతోత్తరరామాయణంబునందుఁ ... ...
ప్రథమాశ్వాసము.

శ్రీదక్షిణామూర్తయేనమః.

ద్వితీయాశ్వాసము.

కం. శ్రీకరహీరాకారా । ప్రాకటరణవీరమేరు ♦ పర్వతధీరా
లోకాధారాభక్తవ । శీకరవ్యాళేశహార ♦ సింధుగభీరా. ౧.

వ. అవధరింపు మమ్మహర్షిసత్తముం డమ్మునివరులకిట్లనియె. ౨.

రాజమూర్ఛిల్ల సభాకలకలంబున మునులుపాఱుట.

కం. శ్రీమతియామెయినచ్చోటఁ । దామాయంబగుడుసభను ♦ దండడిపుట్టె
న్స్వామిశుఁడుహాహాయని । భూమిన్మూర్ఛిల్లెమునుల ♦ పొంగుఁదొలంగెన్. ౩.

కం. పొక్కుచునక్కాంతాసఖు । లక్కటికముమాలిపెక్కు ♦ లక్రమభాష
ల్మిక్కిలిగిననఁగఁబడియె । చక్కనొపడియసువుదక్క ♦ సాగిరిమానుల్. ౪.

ఆ. కొంతవడికనంత ♦ కాంతుఁడుతెలిసియా । శ్చర్యమోహశోకి ♦ సంయుతుఁడయి
కూర్మిపట్టిఁదలఁచి ♦ గుణవర్ణనమొనర్చి । యురముమోదికొనుచుఁ ♦ బొరలియేడ్చె. ౫.

ఉ. ఓతనుకాంతిభూషణమ ♦ హోన్నతసద్గుణరత్నరోహణా
ప్రీతినిగార్యసంఘటనఁ ♦ బెద్దహెుయుల్లనుపట్టసల్పునో
పూతచరిత్రనోములును ♦ బూజలిఁకెవ్వరుచేయఁజూతునే
కూతురకూతురాయనుచుఁ ♦ గూయిడఁజొచ్చెనరేంద్రుఁడచ్చటన్. ౬.

మంత్రియంబరీషునికి శోకాపనోదవిధు లెఱింగించుట.

ఉ. అంతటమంత్రివర్యుఁడుబృ ♦ హస్పతియంతటిబుద్ధిశాలిభూ
కాంతునిఁజేరియిట్టులనుఁ ♦ గాంతకునైవగపొందనేలనీ
యంతటిమేరుధీరునకు ♦ న్యాయమెప్రాకృతలక్షణంబులీ
వంతలుమోహపాశమది ♦ వాయఁగఁజేయుముదుఃఖమారెడిన్. ౭.

ఉ. ఏరికినేనొసంగిమతి ♦ యెక్కడకేని దొలంగఁ బంపనే
కూరిచితింతకార్యమును ♦ గూడనిదేమిది యెల్లవారలుం
గూరిమిఁబుత్రికామణులఁ ♦ గూడిననాథులఁగూర్చియంపరే
వారలమైఘటిల్లెనిఁక ♦ వంతరవంతయునుంతెచెప్పుమా. ౮.

చం. అదనమదొక్కటిందుఁదగు ♦ నమ్ముని నాథుఁడె నాథుఁడైననా
పదలు వడంగఁదా నునికి ♦ పట్టెయెఱుంగికబాపనమ్మపైఁ
గిదలుచుభర్తవెంటఁజనఁ ♦ గావలెనట్టులఁగాకతా సుఖా
స్పదమగు నున్కిపట్టుఁగని ♦ భాసిలుచుండెడిఁజింతలేటికిన్. ౯.

మ. మనమెల్లన్సతివాక్కువింటిమిగదా ♦ మాయాస్వరూపంబున
న్ఘనుఁడొక్కండబలాశిరోమణికిఁదాఁ ♦ గాన్పించె నన్నట్టి లా
ఘనుఁడౌ నెన్నఘనాభదేహుఁడయెడం ♦ గాంక్షించునీపట్టియా
తని నెల్లప్పుడుఁ దధ్యమిద్దియెఁకనీ ♦ తబ్బిబ్బులన్మానుమీ. ౧౦.

శా. నీయత్నంబున నేనికీవొసఁగిన ♦ న్నీకెన్నియూర్చ్చిన
న్నీవైశ్వర్యముకొల్లవెట్టిగరిమ ♦ న్నితోత్సవోద్వాహముం
జేయంజూచినఁదాసుటిల్లెడినొకో ♦ శ్రీదేవిసాపత్న్యమా
శ్రేయోధిక్యతపూర్వజన్మఫలమాఁ ♦ జింతింతు వేదీనికిన్? ౧౧.

శా. ఏనేనొక్కనిప్రేమాలనిల్పికొనియ ♦ క్షేశుండువిష్ణుండుగా
వానిన్నమ్ముచుఁగన్యనిత్తురుకదా ♦ వైకుంఠుఁడేనీసుతం
దానైవచ్చివరించెఁబున్నెమిదియే ♦ దానంబులుంధర్మము
ల్వేనూటొండ్లుపొనర్చినంగలుగునే ♦ వింతౌనుజింతింపఁగాన్ ౧౨.

కం. ఏదొరకినవరునకొక । న్యాదానముజేయఁబుణ్య ♦ మపరిమితమటే
శ్రీదయితునకేయిచ్చిన । నీదగుపుణ్యంబుపొగడ ♦ నిరుపమమనఁగన్. ౧౩.

ఆ. మంత్రిమాళినీదు ♦ మాటదుఃఖమువాసె । హరిపరించెననుచు ♦ నాత్మఁదెలిసెఁ
జేతనీయనైతిఁ ♦ జేకూఱునేఫల । మననమాత్యుఁడధిపుఁ ♦ గనిపలికెడి. ౧౪.

చం. అధిపవిచారమీవుడిగి ♦ యాదరభావముఁ గంటిచాలునీ
కధికఫలంబుమున్నెతగ ♦ నద్దిలభించెడినెట్టులందువే
నధికధనప్రదానమున ♦ హర్షమదెంతొ ఫలంబునంత కా
నఘముఁడుదానమిచ్చినవ్యథ ♦ నందినఁదత్ఫలమందనేర్చునే? ౧౫.

ఆ. చేతనీసెపున్నె ♦ మేతక్కునదికాదె । సిద్ధపఱుచునీవి ♦ శ్రేష్ఠతరము
నీరుపండ్లుచేతి ♦ కేరెత్తురుతటాక । వనములమరఁజేయ ♦ ఘనమటనరె. ౧౬.

కం. ఇఁకనీవుసుతకుహారికిని । సకలాప్తులతోడఁగూడి ♦ సన్మానమునం
బ్రకటనపఱచుచుఁబెండిలి । యొకటేర్పడఁజేయనైతి ♦ న్యూనమదన్నన్. ౧౭.

ఆ. కూడినరుసలాడ ♦ లేఁడువియ్యంకుఁడు | పాటపాడివావి ♦ మాటలాడి
యేదోచేయనెన్న ♦ లేదువియ్యపురాలు | కన్నెసుతులున్న ♦ దన్నమిన్న. ౧౯.

సీ. వరదక్షిణయిడంగ ♦ వాంఛింతువేమొయా ♦ లక్ష్మినేలెడివాఁడ ♦ లక్ష్యమేయిది?
దాసులనీయంగ ♦ నాసింతొనరదేవ ♦ మనులెల్లనుండనే ♦ ఘనులువీరు?
ఊరులిత్తమటంచుఁ ♦ గోరదేనిరేడు ♦ లోకంబులుండనే ♦ వేకొలఁదివి?
ఇంటఁబెట్టుకొనంగ ♦ నిచ్చగింతేఁబ్రపం ♦ చంబునిండెడివాఁడు ♦ చాలునెయిది?
కడుపునిండంగవిందులు ♦ గుడువఁబెట్టఁ | దలఁతువేనాడబ్రహ్మాండ ♦ తతులెసంగ
మెదుకులెక్కానెయీమన ♦ బ్రదుకుఁదెరువు? గానినీదానమేదానఁ ♦ గానవీన.

కం. కావునఁగన్యాదానం | బావిష్ణునకీసమర్ప ♦ నయ్యేనటంచు
న్భావించిమోదమందుము | శ్రీవైకుంఠంబునందు ♦ శ్రీమతియలరున్. ౨౦.

కం. వ్యామోహపీడితంబై | నీమానసముంటనీకు ♦ నేనింతగనే
మేమోవిన్నపమొనరుప | నౌమహితుఁడవీవెఱుంగ ♦ నట్టిదిగలదే. ౨౧.

ఆ. జన్మవితతిఫలము ♦ సంచయమునఁబేరె | కొనఁగఁగొనఁగనొకఁడి ♦ ఘనతగలుగు
నట్టిపేర్మిఁగన్న ♦ దైయుండుశ్రీమతి | యాఫెతాత్వగుట ♦ నేనుపముఁడవు. ౨౨.

వ. అనిపలుకు ప్రధానశేఖరు మృదుమధురాలాపంబులకు నాహ్లాదపయోనిధి నోలలా
డుచు మనంబునఁ దద్వనతన్నెచ్చుచు నతనింగాంచి. ౨౩.

ఆ. అద్రిప్రదానసమయ ♦ మందుద్భవించుట | నధికయనుటకరుదె ♦ యయ్యెఁగాదె
అబలబాలయజ్ఞ ♦ రైయిమహావిష్ణువుఁ | జేరమీరెటాని ♦ తీరవేఱు. ౨౪.

వ. అనిపలికి లేచియుంత నంతఃపురంబునకరిగి దురంతచింతాక్రాంతయై వంతనొందుచున్న
కాంతంగని చెంతకుంజని యంతరంగంబునఁగల వింతవృత్తాంతంబంతయు సంతసపడన్విశ
దీకరించి యాయింతిచింతమానిపి యుండిరంత. ౨౫.

పర్వతనారదులు వైకుంఠమునకేగుట.

చం. అటఁజనినారదుండుతన ♦ యాస్యమువానరమంటయేమదం
చటులనెపర్వతుండనుచు ♦ హాళినెఱింగియథార్థమాటనా
విటకరివిష్ణుఁడేమనల ♦ వెఱ్ఱులఁగాఁబొనరించి యిట్టిసం
ఘటనమొనర్చితానయల ♦ కన్నియదొంగిలెమోసకారియై. ౨౬.

చం. అనికృతనిశ్చయత్వమున ♦ నప్పటికైననుస్వీయకృత్యము
ల్లనఁబడనీకభ్రాంతిఁగొను ♦ కట్టడినుంటఁదడేకచింతతోఁ

జనిరిరమాధినాయకుని ♦ సన్నిధికొక్కఁట జంటగూడియా
తనిఁగనికాఱులాడిబెడి ♦ దంబగు శాప మొసంగనెంచుచున్. ౨౭.

వ. ఇట్లామునిసింహద్వితయంబు ససంభ్రమసన్నాహంబులఁ జేరనరుగుడు. ౨౮.

సీ. కోట్లకొలందిగాఁ ♦ గూడినదేవత ♦ ల్జయజయధ్వనులతో ♦ జరగుచుండ
వేనవేలుగనున్న ♦ మానిశేఖరులెల్ల ♦ మానసంబునధ్యాన ♦ మూనియుండ
వసురుద్రదిక్పాల ♦ కసమాజములవెల్ల ♦ స్వాగమవిజ్ఞప్తి ♦ జరుపుచుండ
జయవిజయాదులా ♦ సకలసేవకతతి ♦ నిజకార్యనిర్వాహ ♦ నియతినుండ
శ్రీధరానీళలునువారి ♦ చెంతనల్ల | శ్రీమతీదేవిబలుకూర్మిఁ ♦ జెలఁగుచుండ
వ్యాళనాయకపర్యంక ♦ మందునొప్పు | దేవదేవుఁడుగనుపట్టెఁ♦దేజమెసఁగ. ౨౯

కం. నారదపర్వతులచటికిఁ | జేరంగనెయవ్వికార ♦ చిత్రముఖముల
న్వారంబఱుఁగనినగినను | జీరికిఁగొనరైరియన్య ♦ చింతన్బడుటన్. 30.

కం. అందొటినతిక్రమించుచు | మందరధరుమ్రోలనిలిచి ♦ మదిఁగలవ్యథచేఁ
గ్రిందునుమీఁదెఱుంగని | చందంబునవాకొనంగ ♦ సాగిరిమానుల్. 3౧.

అలమునులు విష్ణునిదూలనాడుట.

కం. ఏమోయీనారాయణ | మామోములనిట్లొనర్చి ♦ మతకముతోనీ
వీమానినిఁగైకొంటివి | నీమాయలవెప్పుడిట్లె ♦ సెగడుచునుండున్. 3౨.

ఆ. మూర్తినగుదునన్నుఁ ♦ గీర్తింతురందఱుఁ | గూర్తురనెడిగర్వ ♦ పూర్తియేమొ
ఆర్తిఁగొన్నఁగినవు ♦ హర్తవైపేర్తువు | కర్తవయిననేమి ♦ భర్తవయిన. 33.

సీ. సిరినీకునిల్లాలు ♦ పరగెడునందేమొ ♦ యురమెక్కిత్రొక్కనీ ♦ యురుమడంగ
పరమేశ్వరుఁడునీకుఁ ♦ బరమాప్తుఁడందేమొ ♦ కూల్చెనీకొమరునిఁ ♦ గుఱుతడంగ
దైత్యులనందఱ ♦ దండింతునందేమొ ♦ యెత్తింత్రుజన్మము ♦ లెత్తడంగ
భక్తులందఱునిన్ను ♦ భజియింతురందేమొ ♦ కొన్నాళ్లకెంతురు ♦ గుణరహితుఁగ
పద్మములభాతినేత్రము ♦ ల్ప్రబలునందొ | యేనుగంతదినల్లని ♦ మేనెఱుఁగవె
ఎఱుఁగకుండినవారుని♦న్నేమనరని|యపకృతినిగన్నమాబోంట్ల♦మనవిమతుమెుపై? 3౪.

సీ. నీయాలిచందము ♦ నీకేమియందమో ♦ కలవారియిలుదూరు ♦ కదలిరాదు
పెదకొమరునిఁజూచి ♦ ముదమేమిపొందుదో ♦ తలఁపరుపిలువరే ♦ కొలదివారు
చినకుమారునిఁజూడఁ♦గనుమహోత్సవమేమొ♦కడకాడువాండ్రయి♦సదులువడును
బిడ్డదొడ్డతనంబు ♦ గడ్డనుకొందువో ♦ మగనివిడిచివేఱు ♦ మగనిఁజేరు

నీదుసంసారఛిద్రము ♦ ల్విర్ణయింప । నిట్టులైయుండుమాబోంట్ల ♦ గుట్టుబయటఁ
బెట్టినపుడైననొకకూతి ♦ పట్టివిడమె । మమ్ముఁగనిపెట్టుకుంటనా ♦ యమ్మెనీకు? ౩౫.

సీ. ఎక్కవార్వముఁగొన♦రొక్కంబులేకొక్క♦పక్కినెక్కుచునుండి♦నిక్కిపడుదు
పండఁబానుపులేక ♦ బండపామొక్కటి ♦ యండగానటనుండి ♦ మెండిచఱతు
నిలువనీడయెలేమి ♦ నెప్పేదిచిక్కిన ♦ గొప్పకొద్దులనక ♦ కుదురుదండు
కలవారలేమినే ♦ కొలఁదులుతలఁచిన ♦ ముందుందుదొరకెన ♦ న్మరిపమునను
నీదుభాగ్యమదిట్టిది ♦ నీకెవరొకొ । పెట్టికట్టిరినగలును ♦ బుట్టములును
చెదరకుండంగఁగాపాడు ♦ నదియెవింత । దీనికేకాదెగర్వంబ ♦ నూనమరయ? ౩౬.

సీ. బాగోగులెంచుచు ♦ నీగతిఁగుదురుపఁ ♦ దండ్రియాతల్లియా ♦ రెండులేదు
బుద్ధిచక్కఁగఁజేసి ♦ రద్దినిబడమాన్పఁ ♦ బెద్దలాగురువులా ♦ యెద్దిలేదు
తగదనిచెప్పుచుఁ ♦ దగవుబోధింపంగ ♦ నన్నలాతమ్ములా ♦ యెన్నలేరు
చక్కటులెప్పుచుఁ ♦ జక్కఁగాఁదీర్పంగ ♦ నక్కలాచెల్లెండ్రె ♦ దిక్కులేదు
నీకనీవౌదురాజవు ♦ నీవమంత్రి । వగుచుఁదోచినమైఁజేసి ♦ యవ్వగచుట
నెవ్వరేమైననన్నన ♦ ద్దెంతొలేదొ । దూరమెంచినమాపని ♦ దూరఁదగునె? ౩౭.

సీ. కొడుకన్నఁగాస్వీయ ♦ కులజులనేనీకుఁ ♦ బరమశత్రులఁజేసి ♦ పరగఁజేయు
అల్లుఁడన్ననొనీకు ♦ నరులైనవారికి ♦ నండయైతానిల్చు ♦ చుండుఁదెలియ
మామనీదువిరోధి ♦ సామాజికులలోన ♦ మాటుచునుండెడి ♦ మర్మమెఱుఁగ
మరదిగోహంతలా ♦ తురకలుగొలువంగఁ ♦ దానిశాచరుఁడయ్యె ♦ కానఁబడును
ఇన్నియిట్టులనున్ననే ♦ నిన్నుఁబట్టఁ । దరముగాకుండునవుగాఁ ♦ దగిననన్ని
యింకనెంతలుసేసెదొ ♦ మంకుపనులు । సాధులముమమ్ముఁజెరుపుదే ♦ మాధవుండ?

ద్రోహిపరమపాపుడని మునులునిరూపించుట.

ఆ. నమ్మకముగవచ్చి ♦ నమ్మినెమ్మనమునఁ । గలుగుమాటఁజెప్పఁ ♦ దలఁచుహితునిఁ
జేరఁదీసివాని ♦ మాఱుమొగముఁబూన్చి । మాటఫలముఁగొనుట ♦ పాఁటియగునె?

కం. మిత్రద్రోహముకాదే । పాత్రంబదియానెదానఁ ♦ బరువెడఁబోదే
గాత్రంబెటియఁగరాదే । నేత్రములనపాత్రుఁగన్న ♦ నీకదిలేదే? ౪౦.

ఉ. ద్రోహమెదోషభాజకము ♦ తోడెముగొప్పలిఁకెన్నస్వామిని
ద్రోహముచేతయజ్ఞతయ ♦ దూకొనునల్పముదానమిత్రుని
ద్రోహముచేతదుష్టతయ ♦ ద్యోతమదొఘునమాచుభృత్యుని
ద్రోహముచేతనిర్దయత ♦ దొడ్డమతింపునగడ్డుదాననొ. ౪౧.

కం. సాధులుసత్త్వాధ్యులునయ । బోధకులునుజేరమోస ♦ పుచ్చెదువాఁడా
బాధకనారకవహ్నికి । నాధేయుండగుననంగ ♦ నబ్బురమానే? ౪౨.

ఉ. ద్రోహపుఁబాతకంబఖిల ♦ దుఃఖదమౌఁదనకొప్పనెల్లను
త్సాహములార్చుచుండెడిని ♦ ధన్యతమాన్పెడివంశవృద్ధికి
న్డాహకమద్దగుందెలియఁ ♦ దప్పునిముప్పుఘటిల్లఁజేయువే
యాహయమేఘముల్సలిపి ♦ నప్పటికైననుమాసిపోవునే? ౪౩.

కం. ఇంతటిద్రోహముమాయెడఁ । జింతింపకచేసితేము ♦ చేసినయెగ్గా
వంతైనలేదెనీకుమ । గాంతకునైబుధులవలసి ♦ గారింతేనాఁ. ౪౪.

విష్ణుండువారికి తనసుధర్మంబువారియధర్మంబుం దెలుపుట.

కం. హరిపకపకనగియనియెడి । వరమౌనులుమీరలేడ ♦ వ్యామోహంబు
ల్దూరకొను టేడనుమీఱిన । పరితాపంబొండకాక ♦ పరమెఱుఁగుదురే? ౪౫.

కం. కారణములేనికార్యం । బీరేడుజగంబులందు ♦ నేర్పడఁగలదే
యూరకయేనొనరింతునె । మీరందొకకొంతలెటిఁగి ♦ మీఱుటలేలో! ౪౬.

ఉ. నారదనీవెకాదెనిను ♦ నమ్మినపర్వతువానరాస్యుఁగాఁ
గోరకఁజేసిపుచ్చితివి ♦ గూఢమదేఁటికినింకఁబర్వతా
నారదునీదుమిత్రమును ♦ నాఁడెల్లవాననుఁగానొనర్చితీ
నారికినైసబంధులును ♦ నమ్మినమిత్రులుద్రోహులైతిరే! ౪౭.

కం. ఏనట్లుకాదువినుఁడా । నానాయమొనర్తునన్ను ♦ నమ్మినవార
ల్మానసమునవెదితలఁచిన । నేనదిఘటియింతువారి ♦ నిచ్చలుఁబ్రోవఁ. ౪౮.

ఆ. మీరలడుగునీహ ♦ మీకుఁగూడినయట్లె । తరుణివాంఛితంబు ♦ దానికమరె
హితులకీప్సితంబు ♦ లీగిమద్ధర్మంబు । దీనిభ్రాంతులీరు ♦ తెలియరిపుడు. ౪౯.

కం. ద్రోహంబేఁటిదిమీమీ । యూహలకేసడ్డపడుట ♦ యేఁటిదివెఱ్ఱు
ల్మోహావేశతఁగలిగిన । యూహలతెరవుననపలుక ♦ నొప్పునెచనుడా. ౫౦.

వ. అనియాఫుల్లాంభోరుహలోచనుండు వెల్లడింపనెల్లరకుఁ దల్లక్షణంబెల్లం దెల్లంబగుడు నంతటిఘునులంత కాలంబునకు నొక్కకాంతంగని నితాంతకామోద్రేకచింతాక్రాంతు లగుటకును బరస్పరానుబంధ బంధులట్లనోన్యద్రోహకారకులగుటకు నసాధ్యఫలా ప్రాప్తినైన న్యూనంబున మేనెఱుంగమిస్వీయపరకీయమానాభిమానజ్ఞాన రాహి

త్యంబు పిక్కటిల్లఁ దమటక్కరితనంబులు మూలగ్రుక్కియక్కమలాధిప్రునెదుటి చక్కని నెక్కొనిపెక్కులక్కరణి చక్కటులు వాక్రుచ్చుటకును దగుముచ్చటల మూగుమందచ్చనలాడుచుఁ గుచ్చితంబులెన్నుచు నచ్చటగల మునివియచ్చరులెల్లందమ పిచ్చులెచ్చరించుమచ్చునఁ గ్రచ్చఱగ్రచ్చనంతకు మున్నంబరీషాస్థానంబునఁ దమయెడ నడచిన శ్రీమతీసఖులవలని పరిహాసతిరస్కారంబులె మేలనిపించుడునటుఁగదలి పటు రయంబునమరలియెటకేనింబోననట నిటలాక్షుప్రియుండగు నమ్మాయానటుండుజటి దేవపటలింగాంచి యిటులనియె. ౫౧.

శ్రీమన్నారాయణుని కాముకనిరసనోపన్యాసము.

కం. నారదపర్వతులనఁగాఁ । దీరిన దేవర్షులగుటఁ ♦ దెలియుదుముకదా
వారలఁగామము మోహము । భూరిమహాభూతములనఁ ♦ బూనఁగనితిరే. ౫౨.

తే. కామికాఁగనెదుస్పృహ ♦ గామియగును । గామితము నెంచుఁదనకది ♦ గామిఁగనఁడు
కామిగులపట్టుదలలనా ♦ గామిఁజెఱుచుఁ । గామితముఁదప్పివర్తించుఁ ♦ గామినిఁగని.

ఉ. పెద్దలమంచుఁదద్వ్యసన ♦ పీడితులైనఁదదాయితుల్గదా
పెద్దసుపర్వస్మణుల్త్తమకుఁ ♦ బెద్దతికంబదివాండ్రఁగాంచు నే
రొద్దనుదాముపొందుదురు ♦ హోరలనెల్లడబుద్ధిపీడకా
సుద్దులనేచెలంగునది ♦ చూచినమేటులురారుమూడఁగన్. ౫౪.

ఆ. కామిమద్యపాయి ♦ కంటెనుహీనుండు । వీఁడుకొంతనడికి ♦ వీడమదము
జగమెఱుంగనేర్చుఁ ♦ దగదదివానికి । పరువముడుగుదాఁక ♦ వగలఁబుచ్చు. ౫౫.

ఆ. మోహియంధుపగిది ♦ ముందెఱుఁగకయుండు । కానడెగ్గులగ్గుఁ ♦ గామియట్ల
కామిప్రాయముడుగఁ ♦ గడబట్టిమోహియా । దేహముండుదనుకఁ ♦ దెప్పరిలఁడు.

ఉ. కాముకుఁడైనవాఁడెపుడుఁ ♦ గామినులొప్పెడిజాడలందగుం
దీమసమెద్దొతోఁపఁగనె ♦ తృప్తుఁడుతానయిమాటపాటులం
బ్రేముడిఁబెంపుసేయసతి ♦ ప్రేక్షణముంగననెంతలేనిమే
ల్గాములొనర్చునేరయినఁ ♦ గందురొవిందురొనాకనిచ్చలున్. ౫౭.

తే. యోగినిష్ఠనుబరవస్తు ♦ వొక్కటికను । లాగుననుగామికాంతనే ♦ బాగుగఁగను
మతిభ్రమించెడినేమొయం ♦ చతఁడునొచ్చు । మతియెలేకున్కినొప్పిలే ♦ దితనికెచ్చు.

ఉ. జప్వనితానుగాకపెర ♦ సంగతులంపనిధ్యాసబల్కిచే
నిప్పటిలంగఁగాముకుఁడు ♦ నింధలుపొందులనెగ్గులగ్గులే
మెన్వరొనర్చినం దెలియఁ ♦ డెంతటికార్యముఁదానపూనెడి
న్టివ్వియులేకచీకటులఁ ♦ ద్రిమ్మరుఁగ్రుమ్మరుసందుగొందులన్. ౫౯.

ఆ. పిన్నపెద్దలనెడి ♦ సన్నయెఱుంగఁడు । యుక్తమునునయుక్త ♦ మొకటఁబలుకు
అపుశొనర్చుపనులు ♦ నంతకువెన్కవి । యున్నితెలియఁగలను ♦ గిన్నమూడ్కి.

ఆ. అన్యలాభదాయు ♦ కార్థంబులైనను । జూడఁబోఁడుతలఁపఁ ♦ గూడఁబోఁడు
ఎవ్వరైననద్ది ♦ యెచ్చరింపఁగవారి । నీసడింపుఁబలుకు ♦ లెన్నొపలుకు. ౬౧.

మ. మహనీయుల్తనుఁగానవచ్చిరనఁగా ♦ మాటాడఁగారోయుచే
యహమందైనసుషుప్త్యవస్థఁదగునం ♦ చాడంగఁగార్యాంతర
స్పృహనెందేఁజనెనంచనంగఁదగున ♦ క్లేర్పాటుచేయించియా
కుహనాపద్ధతిడాగికాంచుసుఖము ♦ న్గొగ్గింతలేకుండఁగన్. ౬౨.

కం. వావిఁదలంపఁడుకన్నియ । దేవతసమయైనఁగనఁడు ♦ దెంపరితనదో
లావాచేసయుఁగాఁగల । భావిఫలంబునుగణింపఁ ♦ బ్రాల్మాలిచెడున్. ౬3.

ఉ. చీమచిటుక్కనంబటిమ ♦ చింపరవందరలాడుగుండియ
ల్తామొగిజల్లనుంబెదరు ♦ లావగుదేహమువెల్లవారెడి
న్గోమునదైన్యమేర్పడెడి ♦ మూర్ఖముప్రాలెడినిట్టిజారతం
దామొనగాఁడగుం దెలిసి ♦ తద్గతులాపదఁబెట్టఁబాల్పడున్. ౬౪.

శా. ఏయొక్కింతయుఁదానుగూర్పకయము ♦ న్నేనాఁడొపెద్దల్మహా
పాయంబుల్వడిసేకరించినదియా ♦ భ్రష్టార్థజిజ్ఞాసనే
పాయంజేసిబుణంబుఁబెర్చియితరో ♦ పాయంబులందీర్పకా
స్తేయంబున్ఘటియించుఁగాముకుఁడుతా ♦ దృప్తుండుధీహీనుఁడై. ౬౫.

తే. ఇంటనలరెడునిల్లాలిఁ ♦ గంటఁగనఁడు । పెద్దలితవునమతిచెప్ప ♦ రద్దివెట్టుఁ
గన్నవారున్నవారనే ♦ నెన్నఁజనఁడు । కడమబంధులుతెక్కయా ♦ జడమతికిని?

కం. బద్ధకమనిచోరఁడేపని । నిద్ధనియామకములెల్ల ♦ నేఁటంగలుపు
న్వృద్ధిచెడునటులఁబోవును । శ్రద్ధయొకింతయును లేక ♦ శ్రాద్ధముఁదీర్చున్. ౬౭.

కం. ఈయంతయునిటులొప్పుట । నాయంబెటులన్నమనకు ♦ నమ్మకముగనే
చాయందగునాయెడవిడి । పోయెడినేయాత్మసిద్ధిఁ ♦ బొందిననచటన్? ౬౮.

కం. ఇదియల్పానందదమును । దుదిహానిఁబొసంగఁజేయు ♦ తుచ్ఛంబనుచు
న్మదినంటనీకసదమల । పదవికినీపాట్లువడిన ♦ బ్రహ్మణ్యుఁడగున్. ౬౯.

ఉ. బాలుఁడువిద్యమాలిమతిఁ ♦ బారినయాటలనాడికొన్నముం
గాలముకష్టజీవియయి ♦ గాసిలునట్టులెదేహిమోహియై
యీలఘుసౌఖ్యవాంఛఁదగ ♦ నెంతయొముందరికాలమంతయుం
జాలభయానహంబులగు ♦ జన్మపరంపరదుఃఖముల్వడున్. ౭౦.

తే. కానఁగొఱగానికామాది ♦ కములఁబడక । ధర్మమార్గప్రవర్తన ♦ నిర్మలుఁడయి
శుద్ధసువిచారమాత్మసం ♦ సిద్ధిఁజేయ । నపుడుముందునుసుఖమెఁప్పు ♦ నపరిమితము.

వ. అని శ్రీమన్నారాయణుండు ప్రసాదించిన యుపన్యాసగర్భితమగు కాముక నిరస నంబు తమకుఁగడునాదరణీయంబగుటంజేసి యపారాహ్లాదామృతసారభరితమానసులై మునులును దేశదేశతాపసులు నమ్ముకుందుదెందంబులఁ బొందుపఱిచి తద్భక్తిపేర్మి నేర్పడురక్తిని బహువిధస్తుతు లొనరించుచుండి రచ్చట. ౭౨.

పర్వతనారదులంబరీషునకు శాపమీనరుగుట.

కం. నారదపర్వతులరిగియు । దారుణమహాదటవినొక్క ♦ తటినీతటముం
జేరివిచారముపెంపున । నూరకయొక్కింతసేఁప ♦ టుండినయంతన్. ౭౩.

కం. నారదుఁడిట్లనుబర్వత । తీరెడిమనవ్యథలవెట్లు ♦ తెలుపుమునాఁగా
నారీమణి చిక్కమినీ । యారూఢముదిగునెయనుచు ♦ నాతండనఁగాన్. ౭౪.

ఉ. అట్టులఁగాదుభూరమణుఁ ♦ డప్పుడుతామనలంగుమారిఁజే
పట్టఁగరండటంచనుటఁ ♦ బట్టికిదామనమాడకేగుట
ల్కట్టడినాతఁడుండకల ♦ కాంతమఱొక్కనికిచ్చెశాపముం
బెట్టినఁదీరుఁగొంతవ్యథ ♦ ప్రీతియెనీకనఁబర్వతుండనున్. ౭౫.

ఆ. బాగుబాగుమంచి ♦ పద్ధతియిదెయగు । బుద్ధిశాలివగుటఁ ♦ బొడమెనీకుఁ
బదిముతేఁగఁజన్న ♦ నదమునఁబడునది । ముదమెసంగుడాన ♦ వ్యథతొలంగు. ౭౬.

కం. అనికృతనిశ్చయులగుచును । వనజనపదములనుగడచి ♦ వడిగనయోధ్యం
గనుఁగొనుచుఁజేరవచ్చిరి । మునులప్పుడుప్రళయరుద్ర ♦ మూర్తులభంగిన్. ౭౭.

తే. వారికపుడొప్పభీకరా ♦ కారములను । గన్నవారలు కోపపు ♦ సన్నయదని
అంబరీషావనీశున ♦ కపుడెచెప్ప । విష్ణుచక్రస్మరణచేసె ♦ వికలముడుప. ౭౮.

శా. ఓహోచక్రమసాధుపోషణమనీ ♦ కుత్సాహదంబొఁగవా
వ్యూహంబుల్గొనియెండఱున్నరిపుల ♦ న్ఖండించివికందార్చుట
న్సాహస్రంబవునీసహాయమున నా ♦ సంకర్షణుండొప్పెడు
న్సాహప్రాభిమకాతఁడిచ్చెనినునా ♦ భాగ్యంబునన్రక్షకై. ౭౯.

పంచ. నిదానభావదానమిచ్చి ♦ నీవుప్రేమసాకనే । కదాసదాముదంబునందఁ ♦ గాంచినట్టి వాఁడనే, నెదందదాశయంబునొంది ♦ యెంతుఁజింతమానుప । న్సుదర్శనాఖ్యచక్ర మూర్తి ♦ చూడుమన్నుసత్కృపన్. ౮౦.

కం. ఊంతుఁగదనిన్నుగద్దియ । నెంతుఁగదారక్షకతకు ♦ నీవేయనుచు
న్నింతుఁగదహృదిని ధీరతఁ । గాంతుఁగదాహారివినీవ ♦ కాసద్భక్తిన్. ౮౧.

కం. ఆమానులుమహనీయులు । సామాన్యులుగారు మిగుల ♦ సాహసులగుచుం
దామేమెకోపమూనుచు । నీమెయిఁజనుదెంతురంటె ♦ హితమతిఁగనుమన్. ౮౨.

వ. అనియిష్టదేవతాప్రార్థనంబున మనంబుఁ బుష్టిపఱచుకొని బెదరుడిగి యెదురు చూచు చుండఁగనారదపర్వతులారాజభవనాంగణమునకుంజేరఁగనిరి. ౮౩.

తే. అర్ఘ్యపాద్యంబులాతఁడీ ♦ నందఁగనక । యుగ్రశిఖలొప్పశిఖులట్టు ♦ లాగ్రహమున
నూర్పులెగయంగరేగుచు ♦ నోర్పుమాలి । చూడునిన్నేమొనర్తుమో ♦ శుంఠయనుచు.

చం. పటపటపండ్లుకిట్టించున ♦ భంబదరంగలఱంకెలెచ్చునా
ర్భటములుకొన్నిచేసియల ♦ పార్థివుఁడారటమందిదీనుఁడై
కటకటయిద్దియేమిననుఁ ♦ గావరహీనుఁడఁబాదసేవకుం
గుటిలతఁగాంతురేయనుడుఁ ♦ గోపమిఁకెచ్చఁగరాజుఁగాంచుచున్. ౮౫.

తే. కుటిలుఁడవునీవుమమ్మువా ♦ కిటికిఁబిలిచి । కూతునిఁకొక్కనికిఁగట్ట ♦ జూతెమఱియు
మమ్ముఁగుటిలులమందె నీ ♦ దిమ్మదిగుప । నిపుడశపియింతుమనిదాని ♦ కేర్పడంగ.

సుదర్శన చక్రంబలమునుల వెంబడించుట.

ఉ. ఎక్కడఁగాంచెనోవినెనో ♦ యెవ్వరిచేసిరితానలేచిన
ల్దిక్కులు మాఱుమ్రోయఁగను ♦ దిమ్మనుభీకరరావమొప్పఁగా
మిక్కిలికాంతిభాస్కరుని ♦ మించుచుఁగన్నులుమిర్లుఁగొల్పుచా
చక్కిసుదర్శనాహ్వయము ♦ చక్రమవక్రపరాక్రమంబునన్. ౮౬.

తే. మీఁదఁబడరాగశాపమే ♦ మీఁదఁజనెనొ | కోపమేమయ్యెనోదాని ♦ కోపలేని
పందలౌచునునారద ♦ పర్వతులటు | విడిచిపాఱిరిజడియవె ♦ న్వడియెనదియు.

కం. వనములకేఁగఁగనటకును | వెను వెంటనపడి యదేగె ♦ వీఁకసరసిలో
వనములమారఁగనదియును | మునిగియె వెలుగొందఁజూచి ♦ మునులు వెడలియున్.

ఆ. పర్వతంబులెక్కఁ ♦ బ్రాకెనద్దియు వెంట | గుహనుదూరనల్ల ♦ గొందిఁజేర
భూరుహంబులెక్క ♦ మీఁ జెనద్దియుఁగూడఁ | బొదలడాఁగనటను ♦ బొదునఁజొచ్చె.

కం. జనపదములువనవాటులు | ఘననగములు గహ్వరములు ♦ గట్టులుపుట్ట
ల్మునిపల్లెలుపట్టణములు | మునులెటఁజేరినను వారి ♦ ముసరుచు నెసఁగెన్. ౯౧.

ఉ. భూగతసర్వదేశముల ♦ భూరుహభూధరభీకరాటవు
ల్లాగఁగవీలుమాలినను ♦ డస్సిమహాబ్ధులమారనాడకు
న్వేగమవెగ్గలంబయిన ♦ వేంద్రమునీనుచువెన్నడింపనా
భోగినివాసలోకమును ♦ బొందిరి మానులువోయెఁజక్రమున్. ౯౨.

సీ. లోతుననొప్పిన ♦ ప్పాతాళలోకాంత ♦ రాళంబుఁదిరిగియు ♦ రహాటకనిరి
ఒగిభూమికేతెంచి ♦ యూర్ధ్వలోకములకుఁ ♦ బ్రాకఁగానదియును ♦ వీఁకవెడలె.
స్వర్గలోకంబున ♦ దుర్గమస్థలములం ♦ దెటఁజేర వెన్నంటి ♦ యటనెనిలిచె
సత్యలోకాదుల ♦ నిత్యంబువీడక ♦ యెడవారేగివె ♦ న్నాడియాగె
దేవనాథుండుకన్గొని ♦ కీవిఁడప్పె | బ్రహ్మయదికాంచితానడ్డ ♦ బన్మెరపడె
శంభుఁడెపమెచ్చెదానిసం ♦ రంభమునకు | మునులువనటనుగొనదాని ♦ మొనలుగనలు

కం. మునెవెట్టి మద్యమానం | గనువృశ్చికదష్టమైన ♦ కరణిఁగనఁగనా
మునులకుఁగామార్తులకును | ఘనకోపులకిట్టి చక్ర ♦ ఘష్షణమొదవెన్. ౯౪.

తే. తెన్నుఁగానకజగములు ♦ తిరిగి తిరిగి | వెన్నుఁదవిలినచక్రంబు ♦ వీడకున్న
మున్నుకలయీసదంతయు ♦ మాలఁద్రోసి | వెన్నసొపన్నులైచేరి ♦ యెన్నఁదొడగి.

మునులుహరినిశరణుజొచ్చిచక్రంబువారిదొలఁగుట.

శా. అయ్యోరక్షక యోగిలోకవరదా ♦ యంభోజరుట్సన్నుతా
వెయ్యారుల్విను తింపలేమడలుట ♦ న్వేమమ్ముఁగాపాడవే
యియ్యార్భాటముముందుమాన్పఁగదవే ♦ యేమైననోరాడెడిం
గుయ్యోయంపమటన్నఁజక్రమువడుం ♦ గోపించిమాపైహరీ. ౯౬.

తోటక. అదెగాయదిగో ♦ యలచక్రమయా | పదమాకొదవం ♦ బడవెంటనయా
పదమాపొదవం ♦ బుయిలోడపయా | గదనీపదమా ♦ గతిప్రోవుమయా. ౯౭.

కం. మానుపుముముందురాయిడిఁ | గానుపుముదయాబ్ధిసీదు ♦ కరుణాదృష్టిం
బూనుపుముదానినీచే | నానుపుమీమాకుశ్రాంతి ♦ యలసటబలిసెన్. ౯౮.

కం. అనుదీనాలాపంబులు | వినిహరిచక్రంబుఁబట్టి ♦ విశ్రాంతిఁగన
న్మునులటరోజుచుఁగూలిరి | వినయంబునవారిఁజూచి ♦ వెన్నుఁడువలికెన్. ౯౯.

కం. ఎన్నఁడుమీతెరవునఁజన | నెన్నదె యీచక్రమిట్టు ♦ లేర్పడె నేలో
మన్ననగలమిన్నలుమీ | మున్నిదియెంతటిదిపట్టి ♦ ముట్టడివెట్టెన్. ౧౦౦.

తే. అట్లుహరియనమునులుదా ♦ మంబరీష | జనపునకుశాపమీనెంచి ♦ మినుకఁబోవ
నద్దివెన్నంటుముచ్చట ♦ యంతతెలిపి | యింకమమ్మునురక్షింప ♦ వేయటనఁగ. ౧౦౧.

కం. భూపునియెడఁగోపంబును | శాపంబీఁదలఁపుమాని ♦ సంశ్రుతభక్తుం
డాపతియునినమ్మినమీ | యాపదయొనీసుదర్శ ♦ నావృతియుమగున్. ౧౦౨.

కం. అనిహరియనమునివరులిం | కనుగోపముశాపములును ♦ గానంబడునే
మను పేయన్నియునుడిగెను | ఘనుఁడనిమేమంబరీషుఁ ♦ గంటిమనవుడున్. ౧౦౩

మ. అలచక్రంబుపుడంబుజాక్షుఁడుపడ ♦ న్హాదస్వభావంబురం
జిలుకీవిన్గనుపట్టుచున్వెడలెఁదా ♦ శీర్ణప్రతాపంబు న
న్జలజాతాప్తసమానతేజమునసం ♦ చారప్రశాంతిన్స్మమా
తలనాధార్చనలందు చుండఁగనయో ♦ ధ్యారాజధానిఁజొరన్. ౧౦౪.

కం. అదియట్టులువోమోదము | గదురఁగనమ్మునులులేచి ♦ కదలిరిగుండె
ల్కుదిరికఁగనదడయుడుగఁగఁ | జెదరినచిత్తంబుమరలఁ ♦ జేరికొనంగన్. ౧౦౫.

ఆ. అట్టులచటువాసి ♦ యామానులిద్దఱు | సరగఁదొంటిసరసి ♦ సరసకరిగి
స్నానమాచరించి ♦ జలకమానినమానె | దప్పివిశ్రమింప ♦ నొప్పులుడిగె. ౧౦౬.

చం. ఇదియొకయాపధాభమయి ♦ యెచ్చుడుపంగనుబూర్వమట్టులే
దవటుముఖాకృతుల్గనిన ♦ హాస్యముచేయుదురంచునేడకుం
గదలకనానసెక్కొనుటఁ ♦ గాదదికాదిదియంచునేమియో
మొదలిఁటికాముకత్వమున ♦ ముక్కునువాక్కులెపల్కుచుంద్రటన్. ౧౦౭.

ఆ. కాలకర్మగతులు ♦ కల్పించుమార్పుల | వెంతవార్కైన ♦ వింతపుట్టఁ
బ్రకృతిలక్షణంబు ♦ పరిపాటిఁదెలియంగ | నస్త్రవారుఁబ్రహ్మ ♦ నేత్తలేరు. ౧౦౮.

వసంతకాలాభివర్ణనము.

కం. శిశిరము చనుటను సంతము । విశదంబుగ నేరుపడుట ♦ విస్పష్టముగా
దశదిశలం దద్వితాయక । వశగిత విషయములు వెలఁగ ♦ వర్ణింపంగన్. ౧౦౯.

సీ. ఏర్పాటులోదవిన ♦ యెచ్చునమునుముందు ♦ సదలంకృతోచ్చను ♦ జరగఁగఁగని
తీవ్రంపు ధాటివి ♦ దీఁడ్ర మెచ్చింపంగ ♦ నడలుచు జడియుచు ♦ పడలుచదర
ఘనతకుఁ బుష్టిగాఁ ♦ గనిదయారసవృష్టి ♦ భ్రమింపమెత్తన ♦ మాఱులీన
పడివిసరుడు వెట్టి ♦ జడియుమినడకించి ♦ తుదకు శోభలుమాన్పి ♦ త్రోవఁబట్టు
వరుసనధికారిహృన్నాధ ♦ వత్సరములు । తగిలి ప్రజలను సతులను ♦ జగతినెల్ల
షడ్గుణంబులబుూతు ధర్మ ♦ షట్కములను । జేతలెల్లను గాలంబు ♦ రీతికాదె. ౧౧౦.

ఉ. రాజటవృద్ధుఁ డౌడుఁ బెర ♦ రాజొకఁ డేర్పడునన్న సన్నా
భూజనులా సువర్ణముల ♦ భూగతమాగతిఁ జేసిరిత్తలా
నోజనువత్సరంబు తుది ♦ నొండొకహాయనమాదిగాకము
న్భూజనులా సుపర్ణముల ♦ భూగతమాగతిఁ జేసిరిత్తలా. ౧౧౧.

ఉ. జీవనమిచ్చె నర్షమిది ♦ జీవితనాథుని మాడ్కినంచు సం
భావనఁ జేసి యద్దితముఁ ♦ బావెడి జాడఁగనంగ వన్నెగ
స్త్రీవిని నిల్వరాదనుచు ♦ డెందములందుఁ దలంచి వృక్షము
ల్పావిరిఁ దీయుభాండముల ♦ వైఖరి రాలెడి నాకులెల్లెడన్. ౧౧౨.

తే. నూతనాబ్దేశ్వరుఁడు రాఁగఁ ♦ బ్రీతిమెఱిని । నడిగి ధరియించు రతనాల ♦ తొడవులనఁగఁ
జివురువుట్టెను జెట్లరం ♦ జిల్లుచపుడు । వైభవంబునఁ దలలెత్తి ♦ దరలసాగె. ౧౧౩.

కం. వింతవసంతమనంతర । మెంతయు వంతుఁగ నవచ్చు ♦ నేఁటను మొగినా
పొంతఁ దగి సంతసంబును । సంతనవింతంతనాక ♦ జంతువులకిడన్. ౧౧౪.

తే. బడుగుతనమున సర్వస్వ ♦ ముడిగిపోయి । యొద్దునడియున్న భూజని ♦ ముద్దుగులుకఁ
జేసఁ బైకొనరంజిలఁ ♦ జేసినిలుపుఁ । గాలమహిమంబు వర్ణింపఁ ♦ గాఁదరంబె. ౧౧౫.

కం. అసలదివసంతమాయెను । బసరంగు సరింపవిడిచెఁ ♦ బడఁజల్లినయ
ట్లసదాయసలారుఁగదా । విసవిసననస్పృశములయ్యె ♦ మేదినివనముల్. ౧౧౬.

ఆ. ఏడుపుచ్చియేమి ♦ కూడలేకున్నట్టి । షట్పలెల్ల మెఱుఁగు ♦ గట్టలట్టు
లింతలోనె చేసె ♦ వింతవసంతుఁడు । ముందుపడెడి వారి ♦ పొందికయిదె. ౧౧౭.

ఉ. నూతనవర్షరాజునకు ♦ నూలుకొనందగు ముఖ్యసాధనం
బీతని ప్రీతిఁ గందుమిఁక ♦ నీప్రభు వొప్పెడి కాలమంతయు
న్భూతలజంతుసంతతికి ♦ భూరిసుఖానహసంపదల్లగుం
గాతమటంచు నుత్సవముఁ ♦ గాంక్షనొనర్తురు లోకులెల్లెడన్. ౧౧౮.

కం. మాధవపురస్కృతమని । ర్బాధకము గునను చుఁడనదు ♦ పరిపాటికినై
నీధరణికిఁ బ్రత్యబ్దము । సాధనము దికాఁగ డిగ్గు ♦ జగదిష్టముగన్. ౧౧౯.

ఆ. మాధవుండటంచు ♦ మాధవుఁడనుచును । సకలవృక్షజంతు ♦ సంతతులును
వరలుఁ గెరలు మెరయు ♦ మురియును జెల్లదే । మాధవాప్తిఁ గన్న ♦ మహిమ నెన్న.

ఆ. పెద్దలీల్గుచున్కి ♦ పిన్న లేర్పడుచున్కి । సుద్దిజగతి నిద్దె ♦ తద్దయునని
యుద్దిఁ జూపునట్టి ♦ యొద్దికఁ బ్రాతాకు । రాలుఁ బల్లవాళి ♦ క్రాలుఁ గనఁగ. ౧౨౧.

సీ. మున్నెన్నికకుఁ గాని ♦ వన్నియుడులుపుచుఁ ♦ దిన్నని వెల్లెడ ♦ వన్నియనిడ
నంతస్థులన్నింటి ♦ వింతగా మెఱపించి ♦ పైపట్టులంతటఁ ♦ బరగఁజేయఁ
బల్లవాధరలస ♦ త్ప్రసవగంధముఁ గూడఁ ♦ గొమ్మలవెల్లెడఁ ♦ గుదురుపఱుపఁ
బైకేగఁ గల్గుసా ♦ ఫల్యంబునిక్కమ ♦ న్ఫక్కినిగనుపట్టు ♦ ఫలములునుప
వలవసంతాగమోత్సవ ♦ ములరుపంగ । గహనపురవరరాజాధి ♦ కారులెల్ల
మెఱుఁగులిడు నొంటికంబపు ♦ మేఁడలనఁగ । వెలయుచుండెడిఁ దరుపంక్తి ♦ కలసొబగున.

కం. కలవారు కలిగినంతగ । వెలయంగాఁ జేసికొంద్రు ♦ విన్నాణమునం
గలదిదికద పొదరిండ్లును । నలరింపంబడియె వాని ♦ కైనకొలందిన్. ౧౨౩.

సీ. మాధవుండన్నట్టి ♦ మాటనిక్కమెయైన ♦ మమ్మేలఁగనకుండు ♦ మహితుఁడతఁడు
సౌధాంతరావనీ ♦ నాధసుతేశుఁడై ♦ గుడిసెలప్రేఁతలఁ ♦ గూడనేలు
పల్లవపాణులై ♦ సల్లలితాంగులై ♦ కొమ్మలా సౌధాంత ♦ రమ్యులెక్క
కుసుమగంధుల మేము ♦ పసమాలియుందుమే ♦ కనమిద్దె లేమెక్కఁ ♦ గలమటంచు
ఆలతాంగులు పొదరిండ్ల ♦ కట్టిఁ పాక । మాధవుండననెంతటి ♦ మాయలాఁడొ
యందటికి నన్నిరూపులఁ ♦ బొందికపడి । యలరుఫలములనందఁగా ♦ మెలపుచుండు.

కం. వనలక్ష్మియు మాధవుఁడును । నను రాగంబుప్పతిల్ల ♦ ననువుగఁదగు చో
నొనరిన సుమపరిమళములు । ఘనముగరాఁబట్టునాడఁ ♦ గలనానినొగిన్. ౧౨౫.

సీ. వనరమామాధవు ♦ లనువుగాఁ బవళింప ♦ జోలపాటలుపాడు ♦ చోద్యమొక్కొ
సామగానవినోదు ♦ లామహోత్సులటంచు ♦ గానంబుచేసెడి ♦ గరిమ తొక్కొ

సరసులున్నాకేళి ♦ సద్దుమానుఁడటంచు ♦ లీలగాఁదెలిపెడి ♦ యాలలొక్క
ప్రసవరమ్యస్తన్య ♦ పానేచ్ఛనవులాట ♦ జాలిపుట్టఁగనేడ్చు ♦ సరణియొక్క
నాఁగమూఁగుచుఁజెలరేఁగి ♦ యాగుటుఁడిగి | పాడుచుండెడినాడుచు ♦ భ్రమరపంక్తి
ప్రాపకులబల్మికల్మికిఁ ♦ బ్రాపునందు | వారలిట్లుంటనాయమె ♦ వ్వారికైన. ౧౨౮.

తే. వెంద్రుకలబోలకుండెడి ♦ వెంగలులకుఁ | గలిమికలిగినఁబట్టఁబ ♦ గ్గములుకలవె
చూచుఁడీదొంగతుమ్మెద ♦ లుస్సుమమువఁజిగి | ఫలవతులఁగాంచియెగతాళి ♦ పాటఁబాడు.

సీ. కోతులుపైబడ్డఁ ♦ గొమ్మలొప్పనదీడఁ ♦ జూడరమ్మనిచెప్పు ♦ సుద్దులకునొ
తపసులురంభల ♦ దాకొననీచాయఁ ♦ గానఁగారమ్మను ♦ కథరులకునొ
పున్నాగములఁజుట్టి ♦ పొనరులతాంగుల ♦ వీడమిఁగనుఁడన్న ♦ వింతలకునొ
సరసులనడుమనే ♦ జలకమాడెడివారి ♦ వీక్షింపుఁడనితెల్పు ♦ వేడ్కలకునొ
ఎత్తునకునెక్కిబిగ్గగొం ♦ తెత్తియొత్తి | కోయటంచునఁబికములు ♦ కూతవెట్టి
గేలిసేయుదుభూచర ♦ ఖేచరాళి | మించువేడ్కలఁగనిసంత ♦ సించఁదగదె?

కం. పనిగలయపుడేపలుకుచుఁ | బనిలేమినిమానికోలు ♦ పటిచుమొసంగు
న్ఘనపికరవమాధుర్యం | బునకిదెకారణముసుండి ♦ బుద్ధిందెలియన్. ౧౨౯.

సీ. ఫలహారములువెట్టి ♦ పనివడిపోషించు ♦ తరుపంక్తులనుతించు ♦ తరబడికినొ
వరసుఖదంబులౌ ♦ వానిమున్నొలపించి ♦ నారినిస్తుతియించు ♦ నడనడికినొ
సారవంతములవ్వి ♦ గారహిఁజేసెడి ♦ భూమిబల్మిఁబొగడఁ ♦ బూనుటకునొ
భాగ్యభోగ్యంబగు ♦ పదమిచ్చినవసంత ♦ కాలంబువినుతించు ♦ మేలిమికినొ
పలువిధంబులఁబలుకులు ♦ పలుకుచుండుఁ | జిలుకలవియెన్న వేదవా ♦ క్కులుగఁజెలఁగు
మెలఁకువంగనితెలియుంగఁ ♦ గలుగునెడల | ఫలముఁగన్నారుకీర్తింపఁ ♦ బాడిగాదె.

కం. తిన్ననివెన్నెఁటిఁగన్నను | మన్ననఁజనిగంట్లువెట్ట ♦ మానవుచిలుక
ల్కన్నులనన్యులకొప్పెడి | వన్నియఁగన్నంతరగులు ♦ వారలునిట్లే. ౧౩౧.

సీ. పిందెలైయొత్తిడిఁ ♦ గ్రిందరాలఁగఁగొని ♦ ముందువిఁగులఁగంద్రు ♦ కొందఱవ్వి
కాయలౌచాయలఁ ♦ బాయనితమినూరు ♦ గాయలువైతురు ♦ పాయమునను
పండులైయుండంగ ♦ నిండారుకోర్కెల ♦ దండిగభుజియించు ♦ చుండెదరట
అవిపాయుననితెప్ర ♦ సావతీర్ణంబున ♦ నొనరిచిభక్ష్యంబు ♦ ననిచితింద్రు
ఉద్భవించుటయాదిగా ♦ నున్నయపుడుఁ | బోయియునుగూడనుపయుక్త ♦ మీయసదృశ
చూతఫలములటంచను ♦ ఖ్యాతిమిగులఁ | దగెడినుపయోగిమృతజీవు ♦ లగునటులనె.

సీ. బాలురుబాలిక ♦ లుపతులుఁబ్రౌఢులు ♦ బంతులమర్చుచు ♦ బట్టకొంద్రు
సర్వాంగిసౌష్టవ ♦ సమ్భాషణావిశేష ♦ ములుఁగలవెలఁదులుఁ ♦ దలధరింత్రు
బంధులహితులను ♦ బ్రాహ్మణశ్రేష్ఠులఁ ♦ గంధహారములేసి ♦ గౌరవింత్రు
దేవతాలయముల ♦ దీపసములుమీఱ ♦ బహ్వలంకృతులను ♦ బరికరింత్రు
తెల్లఁదనమునవిమీఱు ♦ నెల్లతీరు | నలసువాసనయెటలేదు ♦ గలుగఁబోదు
వన్నెయెన్నంగఁగలవన్న ♦ వాసిమిన్న | కొల్లగానెల్లెడలఁగ్రాలు ♦ మల్లెపూలు.

కం. ఇటులలరువిరివిసంపదఁ | బటుతరచతురంగబలము ♦ ప్రబలమరుఁడుదీ
రుటలేకటుఁలిటుఁలిటులటు | నటనముఁజేయించువిరహ ♦ నటులనయారే! ౧౩౪.

పర్వతనారదుల కామోద్రేకోన్మాదములు.

తే. పాపమాప్రాంతమునమన ♦ తాపసులగు | నారదుఁడుఁబర్వతుండును ♦ న్నారుగాడ
తీరికగనివ్వియవ్వియుఁ ♦ జేరిచూడఁ | గోఁతులకువెఱ్ఱియెత్తిన ♦ రీతియయ్యె.

తే. ఎండిపోయినమొండులే ♦ మండితములు | కాఁగలట్టిదికాలంబు ♦ గాదెయెదల
మొదలుమున్నుండియడ్డపు ♦ కదలమెదల | నదియెపూరించెఁగామంపు ♦ మదమునించె.

సీ. ఏకాంకఁగనుఁగొన్న ♦ నేర్పడ్డతమిదీరఁ ♦ బెంటులుంబోతులుఁ ♦ బెనఁగుచుండు
నేచక్కఁగాంచిన ♦ నెసఁగినమోహాన ♦ రత్యుపరతియుక్త ♦ రమణముండు
నేజాడవీక్షింప ♦ నెచ్చుప్రావీణ్యత ♦ బంధవిశేషము ♦ లుఁరగుచుండు
నేతట్టుచూచిన ♦ నెనయుసుహృత్తోష ♦ సరసకృత్యంబులు ♦ జరగుచుండు
సకలజంతువులిట్టుల ♦ సంతసపడఁ | దాముమాత్రమవ్యగ్రులై ♦ కాముబారిఁ
బడ్డఁదెలియనీహృద్వ్యథ ♦ పట్టితివియు | నేరిగనలేనిమోహాంధ ♦ కారమొదవ. ౧౩౬.

కం. ఓరీశిష్యాయనునొకఁ | డౌరాశిష్యాయటంచు ♦ ననునింకొకఁడు
న్నారాజారాయనఁగా | మారాజారాయటనుచు ♦ మాఱువలికెడిన్. ౧౩౭.

కం. మనమిపుడేడంగలమన | జనపదమునననునోయారి ♦ జరగెడిఁగానా
మునుదగువెనుదగునదెయన | ననుఁగొనుననుఁగొనునటంచు ♦ నలిబిలిపడుచున్. ౧౩౮.

సీ. అటుపాటియొకలత ♦ యలరంగఁగన్గొని ♦ చిక్కరాయనిపట్టి ♦ సీయనివిడు
నిటుపాటిపల్లవ ♦ మ్మేర్పడఁగనిపాణి ♦ గ్రహణంబొనర్పఁగాఁ ♦ గడఁగిరోయు
ఇంకటుపడిపాటి ♦ యిదియధరంబని ♦ బింబఫలమునొక్కి ♦ పిసరునుమియు
ఇంకటైపడిపాటి ♦ యిదెలికుచస్తని ♦ యనికాఁగిలించిమంఁ ♦ డ్లంటనొచ్చు
తెన్నుతెలియకయేజాడ ♦ దేనిఁగన్న | సాదృశంబుగనద్దియే ♦ సతిగనెంచి
ముందుతమకించిగమకించి ♦ మందగించు | పడుచుతాతలుపడరాని ♦ పాట్లుపడుచు.

చం. సరసులఁ బద్మపత్రములు ♦ సక్కఁగఁ గన్పడఁ గాంచి యవ్వియా
సరసిజగంధి మోములని ♦ చయ్యనఁ బాఱుచు ముద్దువెట్టుకో
బిరబిర నేఁగ నీటఁ బడి ♦ బెగ్గలమందము నింగి లేచియా
నరుసమ మెన్ని సాల్గొయదె ♦ వావిరిఁ జేసె రజ్ఞప్తి లేమిచేన్. ౧౪౧.

ఉ. ఎప్పటి కప్పుడిద్దఱును ♦ స్వేచ్ఛల నేగుచునుండి యుండిమె
క్కప్పటి కేడ నేనొకఁట ♦ సార్థసమీహితులైన వైరము
ల్మెప్పిరిగొంచుఁ బుట్టఁగను ♦ మూపులపీఁపుల బాదికొంచు నే
చొప్పున నో వెసం గలిసి ♦ చూడుమ దేయని చెప్పికొంద్రటన్. ౧౪౨.

తే. నన్ను రక్షించుచున్న దా ♦ యన్న యన్న | నిన్నుఁ గాదు రనన్నని ♦ తన్నుఁ బలుఁడు
వడిగఁ దన్నుచుఁ దన్నులు ♦ వడుచుఁ బోయి | మావి చివురాడుటఁ దెలిసి ♦ మానికొంద్రు.

కం. ఒకపట్టున నగి మొదలిడఁ | బకపకపకపక యటంచుఁ ♦ బట్టువదలరిం
కొకపట్టున నేడుఃగని | యిఁకనదియే చాలసేపు ♦ హెచ్చింత్రు సదా. ౧౪౪.

కం. కౌపీన మేదిరోరీ | బాపఁడ యన బాపఁడనుచుఁ ♦ బల్కుఁ దెనన్నున్
నీపలుకాపడతి విన | న్నా పయి నీ సొందుననుచు ♦ నసఁగని గ్రుద్దిన్. ౧౪౫.

కం. కటిసూత్రం బెటుఁ బోయెర | జటి నా జటి యుందెనన్న ♦ సకియ వినంగాఁ
గుటిలపడి కూడరోయును | వటుకాయని చెంపపెట్టు ♦ వడిగా నేయున్ ౧౪౬.

కం. ఏయెడ నోపిలుమట విని | యోయనుచును బరువులెత్తి ♦ యొక కేకియటం
గూయుట యదియని తెలయఁగఁ | బోయకన గిరింత సేపు ♦ భ్రమపాటునకున్. ౧౪౭.

ఆ. గోలయేర యిద్ది ♦ కూయుఁ ఝుమ్మని నాఁగ | బాలవచ్చు నన్న ♦ యీల రయని
తాము నిలువరాదు ♦ దాగుదమనుకొని | పోయి మరలి రామిఁ ♦ బొక్కుచుంద్రు.

చం. పికరవముల్వినంబడఁగ ♦ భీతిలిపాటి యెటింగి మానెబా
ధక మిఁక నాకుఁ బెండ్లియగు ♦ దానికె మంగళతూర్యఘోషము
ల్సకలజనుల్వినంగనఁ ♦ జయ్యన నాకన నీకు నందు వే
సికబరకాయటంచెగిరి ♦ శీర్షజముల్వడిఁ బట్టి కూలనా. ౧౪౯..

చం. శుకములపల్కులట్టె విని ♦ చూడఁగ నప్పటి శ్రీమతీసఖు
ల్సకియనురోయవత్తునొకొ ♦ సవ్వడిఁ గన్న నదే యిటుంటి మేఁ
దికమక పెట్టఁ జూతురల ♦ ధీరలు వారలమున్నె యుంగుపో
లికననఁ గొంత మత్తుడిగె ♦ లేమల వెన్క టిరద్దియాదితాన్. ౧౫౦

చం. ఇదిని శిచంద్రుఁ డుండకిపు ♦ డేఁటికి భాస్కరుఁడొప్పుఁ దాపమి
ప్పుడనున నున్నె కాదదిగొ ♦ పద్దదిరామన వెంటఁ జక్రమా
మొదలిటి మాడ్కి నంచనుడు ♦ మున్నల చక్రపుధాటిపాటు జ్ఞ
ప్తిఁదవులఁ జిల్కమత్తుడిగెఁ ♦ దేరఁగఁ జిత్తములప్పుడెట్లనన్. ౧౫౧.

వ. అట్లు కామోద్రేకసంజనిత మదోన్మత్తులై యొడలెఱుంగక యెన్నేఁబాటులు వడంగడకాశుకారావంబుల నెపంబునఁ దొల్లి యంబరీషాస్థానంబున శ్రీమతీతిరోభావావిర్భూతావేశసమాయుక్త మహారోషంబు నందప్సఖీజనంబులు తమ్మాడిన దుర్భాషలుంగావించిన యార్భాటంబులును జ్ఞప్తిందవులుడు నప్పుడొప్పిన యాగొప్పభయోద్రేకంబు మఱలఁగప్పుకొనుసప్పటికెల్ల నప్పట్టునఁ జొప్పడి ముప్పిరిగొని ముప్పత్రిప్పులంబెట్టుచున్న చెప్పరాని యాచొప్పునుండి యొక్కింతతెప్పరిల్లుచు నప్పట్టుడిగ్గి కొంతమట్టు నెట్టుకొని పోవుటయునట్టి యెడనట్టుల విరహాగ్ని వేదనాభరులగు గుట్టుమాలిన చెట్టల మట్టుఁగనిపెట్టి పుట్టి ముంపనుట్టిపడునట్టి జ్యోత్స్నాప్రభాధ్ధతి మట్టడిగొనంగిట్టడి నడియంతకు మున్నయిట్టిట్టనరాని గట్టివాయి చట్టముల ఘట్టములు వట్టములై బెట్టుడిపి గుట్టుమానిపి దిట్టఁదనంబు మట్టుపఱచి యొకచెట్టుచెట్టను బట్టి యుంచుటంబట్టి ముట్టలెత్తి యట్టికనుడు సుధాంశుబింబంబు దృగ్గోచరంబగుటయు నయ్యది తమ్ముంభోరుకొలిపిన యయ్యంభోరుహాక్షు నాయుధంబకాఁదలంచి యత్తింద్రంబు దానియెత్తిన వేంద్రంబయని నిశ్చయించి యద్దికొద్దికాలంబు మున్న పెద్దగద్దటికంబూనిరద్దినుచు గద్దింపుచు నిద్దంపు పెద్దపద్దున హద్దుమిగిలి కొద్దివికాని సద్దుల తమయొద్దికఁబాపి బుద్ధిచెఱిపిన సుద్దులెల్లం దద్దయుం బద్దరిపాటుద్ధరింపుచు స్ఫురింపఁడు నమ్మదోన్మాదోద్ధృతు లేయెడఁ బోయెనో ప్రపంచంబు కానిపింపనైన మత్తుడిగిన మర్త్యపాయులచందంబున కగుపొందికంబొందునడి తమయందంబులుగనుడు డెందంబులఁ గొందలంబు సందడి వడ. ౧౫౨.

కం. మేనెల్లనొప్పులునుగా | పీనంబులు లేక దూళి ♦ పెరిగియుగంటు
ల్కానఁగ వచ్చెడి చొప్పులు | నానారదపర్వతులకు ♦ నననుతినించెన్. ౧౫౩.

తే. సరగ సటలేచి చనికృత ♦ స్నాతులగుచు | నౌరయీరీతి మనలనో ♦ య్యారముడిపి
చెఱుచునట్టిది శ్రీమతీ ♦ చింతనంబె | దాని హేతువు విష్ణువు ♦ కానసాట. ౧౫౪.

తే. ఏ మొనర్తుమ మనమని ♦ యోరియుహృదులఁ | దలఁపనొక్కింతవడికొండు ♦ తలఁపుగదుర
నారదుండనుబర్వతు ♦ నకుఁవినంగ | దర్పము ప్పొంగఁ జేయంగఁ ♦ దలపడంగ ౧౫౫.

ఉ. పోవను ఘనసన్నిధికిఁ ♦ బోయిరి యొకానొకఘోరశాపమా
శ్రీదయితుండు శ్రీమతియుఁ ♦ జెందఁగని త్తము పుత్తమంతనీ
ఖేదపకామచింతనముఁ ♦ గేసలనిస్థ దపంబుఁ జేసియా
మోదముఖాకృతుల్మరల ♦ మేలగు వైఖరిఁ జెందఁగందమే. ౧౫౬.

చం. అనవుడుఁ బర్వతుండ నెడి ♦ నచ్చపు మేల్మితలంపుడీ నికిం
బనినడజాగొనర్పకుము ♦ పట్టుదలం బనమాడకేగునా
పనిమును దీర్చియంతటను ♦ పాయము చొప్పునఁ జూతమన్న వేఁ
జనిరి మునీశ్వరుల్దనుజ ♦ సంహరుఁ జేరఁగ భీషణంబుగన్. ౧౫౭.

తే. పోగనేరెండరున్నన ♦ ప్పాలుపుఁగనక । శ్రీమతీదేవికడఁ దగఁ ♦ జెలఁగుటకు నె
మ్మడిపడునట్లు తమ మేను ♦ లుండఁగఁ జని । దండిమగఁటిమి హరినార ♦ దుండిటనియె.

నారదపర్వతులు శ్రీమతీవిష్ణుల శపించుట.

కం. ఔరా దామోదరమ । మ్మీరీతి నిన్యథలఁ బుచ్చి ♦ యెచ్చిన తమితో
నారీమణి సహవర్తిని । గా రాజిల్లుదువు నీదు ♦ గర్వము పేర్మిన్. ౧౫౯.

సీ. కుమ్మిట్టి వ్యథఁ బెట్టి ♦ సమ్మతినున్నదో ♦ పమ్ముమిమ్మం దెడి ♦ సుమ్ము నమ్ము
మాయంబరీషుని ♦ యన్వయంబందీవు ♦ రాజవై పుట్టుదు ♦ తేజమెసఁగ
శ్రీమతి తానప్డు ♦ భూమీకుమారియై ♦ నిన్నుఁ జేపట్టియు ♦ వన్నెఁగనడు
నపుడు మీరు వియోగ ♦ మందమాయిప్పటి ♦ దుఃఖంబుఁ దెలియనౌ ♦ దోసగుపాసఁగు
మాయ నీయట్లు టసురుఁడీ ♦ మానినిఁ గొన । నందు భయమెడఁబడ వ్యథ ♦ యందుఁ గాత
మనుచు నారదుఁడపుడీర్ష్య ♦ ననఁగ నొగిన । పలికె నుపధాస్తటించును ♦ బర్వతుండు.

కం. ఆమానుల శాపమునకు । సామజవరదుండ దరక ♦ సర్వజ్ఞుండై
ద్వైమెయి నేయదిపలయునొ । యామెయి నద్దౌనటంచు ♦ ననికొనుచలరెన్. ౧౬౧.

తే. తాము వచ్చిన పని యాడఁ ♦ దత్క్షణంబ । తీర్చికొని రేలనట నిల్వఁ ♦ దీవ్రముగనె
లేచి మదిఁ గలయట్టి యా ♦ లేమయి యూహ । పాయఁదత్ప్రతికూలము ♦ ల్వలికికొనుచు.

అలమునుల పశ్చాత్తాపము.

సీ. ఏలఁ బోయితిమి రా ♦ జేంద్రుని చెంతకుఁ ♦ బోతిమి వోధర్మ ♦ పుంజములటఁ
బలుకుచుఁ గులుకుల ♦ పలుగాకి యకాంతఁ ♦ గాంచితి మేఁటికిఁ ♦ గంటిమి సరి
దానిచర్మపుఁ దిత్తిఁ ♦ బూని వర్ణించుచు ♦ మించి కామించిన ♦ ముంచె మోహ
మేఁటికి ద్దంతయు ♦ నేఁటఁ బడ్డట్టయ్యె ♦ సాటివారలు నూటి ♦ పోటులం ద్రు

మేను లెఱుఁగక యంతటఁ ♦ బూనరాని । కృత్యములనెల్లఁ బడియప ♦ కీర్తిపాలఁ
బడితిమి మాఁట జగముల ♦ నడుగ దెపుడుఁ । గాలమిట్లి ద్వేమనలఁదాఁ ♦ గాలమాచు

సీ. ఇది సరిగదమన ♦ మింతయాపుత్తలమయి ♦ పాల్పడితిమి పర ♦ స్వరమఁ జెఱుప
నిష్కారణంబవ ♦ నీనాథు శపియింపఁ ♦ గని చక్రమడలింప ♦ గాసిలితిమి
అడవిలోఁ బడి వెత్తి ♦ జడులమై పడరాని ♦ పాటుల వడితిమి ♦ పాఁటికెక్కె
చిలుకున జగదీశు ♦ శ్రీనాథు మహనీయుఁ ♦ విక్రము శపియించి ♦ వెతఁబడితిమి
ఇంతకును కారణంబయ్యె ♦ నింతి చింతె । మనలయంత టిమునులమీ ♦ పనులు నేయఁ
గన్ను గంమ తెసామాన్య ♦ కాముకులిలఁ । గానఁ బగవాండ్రకునువద్దు ♦ చానతగులు.

కం. మన మేయుపయశమందిన । జనులీమునచరిత మెఱిఁగి ♦ సతులభ్రమ లెదం
గనకయుఁ గోఱగాములకును । జనకయువర్తింత్రు గాత ♦ సర్వంసహపై. ౧౬౫.

తే. ఇంక మనకున్న దురవస్థ ♦ యీ వికృతియ । పాయనీయది తగినయు ♦ పాయమెఱుఁగ
వలయు నేమాతఁ లుండను ♦ వావి నీవు । నాకు స్వస్త్రీయుఁడవు నట్లె ♦ కాక వినుము.

వ. అనుచు మును నారదుండు మొదలిడనది హృదయరంజకంబగుడుఁ బర్వతుండుం దదను
కూలసందర్భంబుల పలుకుటయుఁ బరస్పరాహ్లాదోత్సవకారణంబుగనుండె నట్లన.

మిత్రానుకూల్యాభివర్ణనము.

కం. మిత్రులమై యొండొరులము । పాత్రులమై హృదులనొండుఁ ♦ బల్కుటికొండా
శాత్రవధర్మము నెఱపుట । మాత్రమున నయిష్టి యఱయ్యె ♦ మన్నఁగతి తెలియఁగన్. ౧౬౭.

ఉ. మిత్రుఁడు నైజమానసస ♦ మీహితసర్వశుభార్థభూమి రు
చ్చైత్రుఁడు సాపదోద్ధరణ ♦ శత్రుభయాపహశౌర్యసీశక్తి
నైత్రుఁడు సార్వకాలికవి ♦ చారవిషాదము హాతహాంటురు
ణ్మిత్రుఁడుఁ బాత్రుఁడు న్విమల ♦ మేధఁ బవిత్రుఁడు సచ్చరిత్రుఁడౌ. ౧౬౯.

మ. తనకార్యంబుఁ బరిత్యజించి హితస ♦ త్కార్యంబుఁ గావించెడిం
దనయాహ్లాదముకంటె నెచ్చని సుహృ ♦ ద్ధర్షంబుఁ దానొందెడిం
దనశోకంబెడఁ బాపియాప్తుఁ డెటబా ♦ ధంబడ్డఁ దానొచ్చెడిం
దనకంటెన్దమినాప్తు నెచ్చుగఁ గనుం ♦ దా మిత్రుఁడీ ధాత్రిలోన్. ౧౭౦.

మ. తనకే దేశాక మెల్పుదార్థమమరం ♦ దానందొకింతేనియుం
గొని ముందాప్తుఁ డెటున్న నేగియిడఁ గాఁ ♦ గూర్మిం బడున్వన్నెగాఁ

ధనకుష్ఠాస్వరమేర్పడంగ హితున్నిం ♦ దాఁ దెచ్చి కాన్పింపమిం
గనఁడాళిభ్యము పొందికేరుగనినం ♦ గైకోఁడు మిత్రుండిలన్. ౧౭౧.

మ. తమయింటన్ శుభకార్యమైననునా ♦ తెండుండఁగా వించెడిం
దమకిక్కట్టొకవేళ రాఁ దొలుత నే ♦ తావానికిం దెల్పెడి
న్నత్తిమనాకపుడు తండు పిల్వమనుదా ♦ సాహాయ్యముం జేకుడిం
బ్రముదంబందెడి బ్రాలుమాలఁడు పనిం ♦ బాటింపమిత్రంబనా. ౧౭౨.

తే. మిత్రమనువస్తువీభూమి ♦ మేలిమిగను | గూర్చినట్టి విధాతృని ♦ కుశలతకును
మెచ్చుకొనవచ్చు సన్మార్గ ♦ మిచ్చునద్ది | యెచ్చు దశవచ్చు పనులకు ♦ నేచ్చరించి. ౧౭౩.

కం. కనఁబడని నిత్యవస్తువు | ఘనులకు మూర్తుల నెపానఁ ♦ గనవచ్చున టే
కనబడని సత్యవస్తువు | ఘనులకు మిత్రుల నెపానఁ ♦ గనవచ్చునిటే. ౧౭౪.

ఉ. మిత్రుఁడు సామకాలమున ♦ మిత్రుణకార్యము తాన చేసియే
యాత్రకొ పోవనైనఁ దగి ♦ నంతటి చల్లనియండ గూర్చి తా
నాత్రము జీవనప్రదుల ♦ నారసి వారల నెచ్చరించియే
మాత్రము రోగియైనఁ దన ♦ మన్ననఁ దీర్చుచునుండు మిత్రుమైన్. ౧౭౫.

ఉ. బందుగులెందరైనఁ దగఁ ♦ బంక్తులు దీర్చి రుభోజనంబుల
న్విందులు సక్కగానిడమి ♦ పెల్లడికీడ్తురు గుట్టు సాయముం
బొందఁగడం గిరాటిలుసఁ ♦ బోవరు ప్రోవరు తాము సేవ రా
బ్బందులనందుచున్నటుల ♦ బల్కు దురట్టులె మిత్రులెన్నఁగన్? ౧౭౬.

ఉ. చుట్టలు పెండ్లిపందిరులఁ ♦ జోఁకొడ లేమిగఁ జుట్టి కొందురే
పట్టున నైన నార్తిఁ గనఁ ♦ బల్కరి దేమనియందు రమ్మఁడా
మిట్టెయొకప్పుడు ట్టిపడి ♦ యేగెద రేడకొ వంతుతీరెనం
చట్టిదె మిత్రరత్నమిల ♦ నాపదఁ బ్రాపయి తాపమాపడే? ౧౭౭.

ఉ. జ్ఞాతులఁ జెప్ప నేచనదు ♦ జ్ఞానులు నజ్ఞులుఁ గ్గారు వారలే
ప్రీతిని గొల్పనొల్లమిని ♦ బేవగనుండిన వీస్యడింతురే
రీతి నొయర్థవంతులుగ ♦ రెక్కొన దప్పుదురిల్లఁ బుట్టవా
రాతఁ జీఁదిట్టుచుఁ ద్రక్కుచి ♦ యంట్లఁగ మిత్రు నెవారు వోలనా? ౧౭౮.

కం. చిన్నప్పుడు తలిదండ్రులు | నున్నప్పుడు సతియుఁ బుట్టి ♦ యొప్పెడి బిడ్డ
ల్లన్నప్పుడప్పుడ నెదరు | మన్ననఁ గన్న నేమనందు ♦ మహిమిత్రుఁడనా. ౧౭౯.

తే. తల్లిమైఁ బోషణము చేయుఁ ♦ జతిగలిగినఁ | జంద్రిమాడ్కి నిబోధించుఁ ♦ దగివులెల్ల
బిడ్డలట్టులఁ బనులెల్లఁ ♦ బ్రీతిఁ జేయు | మిత్రరత్నము సరి రారు ♦ ధాత్రి నేరు. ౧౮౦.

కం. అంతటి మిత్రుల మైమన | మింతలు సేసికొనఁగనఁగ ♦ నేమనవచ్చు
న్నింతగు నెవ్వరు విన్నను | జింతింపఁగ నేమి ఫలము ♦ చేనేతలకై. ౧౮౧.

ఆమునులు సమయము చేసి తపమున ముఖవికృతులు పాయుట.

తే. ఇంక మన మెప్డు మర్మము ♦ ల్హృదయములను | దాఁపకుండఁగఁ జెప్పికోఁ ♦ దలపడనగు
సమయమిదిదీని మీఱదో ♦ పములు గందు | మని ప్రమాణీకరించిరి ♦ మునులిరువురు.

సీ. ఆత్మశుద్ధిమనల ♦ కయ్యె నిప్పుడు దీన ♦ మదిఁ గలుపము మాని ♦ మనఁగనుట నె
ప్రేరకులగు వార ♦ లీరీతినైనంతఁ ♦ గర్తయుత్సాహంబు ♦ కలవరపడు
బిగిచెడియా చేత ♦ పెనకువమాలిన ♦ నైసర్గ్యమదె పోవు ♦ వచ్చినగతి
సంశయాత్ముఁడు చెడు ♦ సత్యనిష్ఠునకెందుఁ ♦ గారాములో దవుట ♦ గలుగఁబోదు
గాననిష్కల్మషాత్ములఁ ♦ గడువిహీంతులఁ | దానకృపఁ గాంచి తొల్లిఁటి ♦ యాననములు
మనకుదయ సేయమానఁడు ♦ మాధవుఁడని | యుపశమించిరి మానులు ♦ తపము సేయ.

వ. అల్లది కృతయుగంబుగావునఁ దత్తపంబొక్క సహస్రవర్షపరిమితంబుగా నొప్పునప్ప
టికి నప్పద్మలోచనుం డెప్పటియట్ల యొప్పిదంబులగు తమ దేవర్షి శ్వరాస్యంబులు
చొప్పడఁ బ్రసాదింపుడుఁ జరితార్థులగుట నప్పుడు వారటు విడిచి లేచి; సృష్టిస్థితి
ప్రళయకర్తలగు త్రిమూర్తుల సేవించుచు, వర్ణాశ్రమాచారపాలనకర్తలగు చక్రవర్తుల
దీవించుచు, జగదుపకారక క్రియాకర్తలగు స్మృతికర్తల సంభావించుచు, యధేచ్ఛా
విహారంబులఁ జతుర్దశభువనసంచారంబు గావించుచు, నుండ నయ్యె. ౧౮౪.

కన్యాదానమహిమ వర్ణన.

కం. ఆయంబరీషభూపతి | శ్రీయుతునకు నర్పణముగఁ ♦ జేసిన తపమిం
కాయెన్న రానిజన్నము | లేయెన్ని కవబలహరికి ♦ నిచ్చిన దేచ్చన్. ౧౮౫.

తే. తపము జపమును జేసినఁ ♦ దానొకండ | పుణ్యపదవిని జొరఁగాంచుఁ ♦ బూతుఁడగుచుఁ
గన్యకాదాన మొనరించు ♦ ఘనుఁడ తండు | మును వెనుకఁ జెరిపదుగురఁ ♦ దననుజొనుపు.

వ. కన్నియ తాత్కాలిక మనోహారిణియ కాక సార్వకాలికోపయోగకర ప్రజావృద్ధికార
ణభూతయగుటం బూరుషులకెల్లరకును సోత్సాహగ్రాహ్యయ యగు కన్యాశ్రేష్ఠ
విచారణంబున సద్భ్రాతృకతఁ బరిగ్రహానుకూలగను సౌకులీన్యంబునఁ బోవనసత్త్వవ

ర్తివిగను సారూప్యంబున మానసోత్సాహకారిణిగను సౌగుణ్యంబున నైహికాముష్మి కాఖిల సత్సంపత్సమృద్ధిసంధాయినిగను గనుట తల్లక్షణవేత్తలకెల్లరకుం దెల్లంబ. శ్రీమతీసతీరత్నంబు నెడ నిన్నిగొనంబులు వన్నియ కెక్కి మిన్నగానున్నవగుట నవ్వర్ణనీయయయ్యె సాధారణ కన్యాదానఫలవిమర్శనంబున దాతనిజవంశపూర్వదశకంబునుం బరదశకంబునుం దానుంగూడ నిర్వదొకరు పురుషులకుఁ దరింపను బుణ్యలోకంబునఁ జరింపను ఫలమార్జించునాఁ బ్రసిద్ధంబయితగును. అమ్మహాపురుషునకొసంగిన యిమ్మహిత కన్యాప్రదానంబు మహనీయంబై యహీనానారత పరసుఖావహం బల వంశజులకెల్లరకు నెల్లెడలంగాఁ జెల్లునన్న నొల్లబాటుసంభవిల్లునె? అల్లదియె కారణంబుగ నటఁ బ్రభవిల్లిన రాజన్యులెల్లను దల్లక్ష్మీకాంతసాయుజ్యంబు నందగలవారలయిరందు. ౧౮౭.

ఉ. అప్పటికంబరీషనృపుఁ ♦ డల్లన రాజ్య సుఖంబులందిపెం
పొప్పిన యాత్మనాశ్వనల ♦ యుత్తమసద్గుణ రత్నరోహణు
న్నెప్పుగ్గనంగఁ దీర్చితగ ♦ మేదినిఁగూర్చి విధాయకంబులం
జెప్పిము రాసు రారికడఁ ♦ జెందెను ముందుగనంత నైక్యముల్ ౧౮౮.

శ్రీమతి శ్రీరమయం దైక్యమగుట.

కం. శ్రీమతియనశ్రీ సతియన । శ్యామలభారతులనంగ ♦ జరగెడునాయా
శ్రీమహిళరూపము లఁగిన । నామెజలిఁటి ప్రకృతికాంచు ♦ నాకృతులెకదా ౧౮౯.

తే. అవతరించిన పనియయ్యె ♦ నరయఁగాన । శ్రీమతీతేజమొక్కటఁ ♦ జిత్రముగను
శ్రీసతీ తేజమునఁ జేరెఁ ♦ జెల్వమీఱ । గారడిగనుండుఁ దెలియని ♦ వారికిద్ది ౧౯౦.

సీ. అరయఁ బ్రపంచను ♦ ద్దంతయునయ్యెడి ♦ నొక్కటఁదుదిఁ జేరు ♦ నొక్కటనది
కార్యసందర్భంబు ♦ గలిగినయపుడెల్లఁ ♦ బుట్టెడినందొండు ♦ పొలియునాడఁ
గార్యాంతమైనను ♦ గాదెన్నఁబిది ♦ కార్యసంఘటనకుఁ ♦ గారణమది
దానికారణమును ♦ తలఁచినఁదోపమి ♦ నదియెల్లలీలయం ♦ చంద్రుఁబుధులు
మాయయ్యాయ దెలుఁగను ♦ పాయమెట్లు । తెలియఁనదియేడమన మేడఁ ♦ దివురుచేడ
నెట్లుతానుబిపీలిక ♦ రహిఁ బుఁగఁగలదు । గ్రామసృష్ట్యాదులంతయే ♦ కాదమనకు ౧౯౧.

కం. అనివామలూరుతనయుఁడు । మునివరులకుఁ జెప్పువారు ♦ మోదముఁ గనుచుం
దనియని మదినవ్వలికథ । వినఁగోరుచు నిట్టులనిరి ♦ వేడుకమీఱన్ ౧౯౨.

ఉ. ఓమునిచంద్రవింటిమిమ ♦ హోత్తమధర్మములట్టివింతలు
స్త్రీమసమొప్పునీపలుకు ♦ దీటునుబాటికి నెక్కఁజేయుశ్రీ
రాముసునారదుం డెపుడు ♦ రాయిడిగా శపియించెఁజెప్పవే
యామునిగానవేత్తయయి ♦ యాపత్తెఁగవ్వవిధంబు కూడఁగన్ ౧౯౩.

వ. అని సవినయంబుగా నడుగుటయు ౧౯౪.

మందాక్రాంత. శ్రీరామేశాంబుజజవినుతా ♦ చిన్మయాలోకనేతా
మారప్రాణాంతకగిరిసుతా ♦ మంజువాణీసమేతా
ధీరానేకాసురశరహరా ♦ దీప్తనాగేంద్రహారా
సూరేంద్వగ్నీక్షణశుభకరా ♦ సూక్తివీధీవిహారా ౧౯౫.

భుజంగ. పురక్రవ్యభుక్పార ♦ భూభృద్విహారా
శరచ్చంద్రికాకార ♦ సత్కీర్తిపూరా
సురానీకమందార ♦ శుద్ధప్రచారా
సరిన్నాథగంభీర ♦ స్వర్ణాద్రిధీరా ౧౯౬.

పంచ. హీరాకారయ ♦ హితసంహారా । హేరంబాంకసు ♦ హితమందారా
సారాధారవి ♦ సయదాశూరా । కారుణ్యామృత ♦ కలితోదారా ౧౯౭.

ఇది శ్రీమన్మేధా దక్షిణామూర్తీశ్వరాక్షీణ వరప్రసాద లబ్ధకవితా భాగధేయ
న్యాపల్లి పురుషోత్తమ నామధేయ బుధవిధేయ ప్రణీతంబైన
శ్రీమదద్భుతోత్తర రామాయణంబున
ద్వితీయాశ్వాసము.

శ్రీ మేధాదక్షిణామూర్తయేనమః.

తృతీయాశ్వాసము.

కం. శ్రీమహితగానలోలా । సామజవనుజేంద్రకాల ♦ సత్యసుశీలా
సోమేశ్వరదిక్పేలా । ధీమజ్జనకల్పసాల ♦ త్రిభువనపాలా.

వ. అవధరింపుము మహనీయతేజోవిభవగరిష్ఠుండగు సావాల్మీకమహర్షి శ్రేష్ఠుండు కోరంబడిన కథావిధానంబు సాకల్యంబుగఁ జెప్పఁబూని యామునులకిట్లనియె. ౨.

చతుర్యుగ వర్ణనము.

తే. ధర్మమారయనాల్గుపా ♦ దములనడవ । సత్యమొక్కండపరిపూర్తి ♦ జరగుచుండ
విపులతమమయి వెలసిన ♦ విప్రయుగము । కృతముగీర్వాణమానిమ ♦ హితముకడచె.

తే. ధర్మమంతటఁబాదోన ♦ దశనుబొంద । సత్యరాజసములుగూడి ♦ సరణిఁయొప్పఁ
గలిగిదీర్ఘంబుగాఁదగు ♦ క్షాత్రయుగము । త్రేతయనవనీశతాపసో ♦ పేతయిదియ.

తే. ధర్మమర్థమతగునాయ ♦ ధర్మమర్ధ । రాజసంబునుదమమును ♦ దేజమొసఁగ
నద్భుప్రహస్వంబయగుచును ♦ వైశ్యయుగము । ద్వాపరమునరతద్వర ♦ ప్రాపకమయి.

తే. ధర్మమొకపాదమేకాన ♦ ధర్మమెచ్చఁ । దమమకేవలమైసర్వ ♦ సమతమీఱఁ
జూడఁగడుప్రహస్వమేయగు ♦ శూద్రయుగము । కలిమదోద్ధతమర్త్యసం ♦ కలితమవల.

తే. తలఁగొఁగృతమునఁబూర్వన్న ♦ త్రాంతమెల్లఁ । ద్రేతయేతెంచియొకకొంత ♦ తీరఁబిదప
నొక్కటఁబొసంగినైనట్టి ♦ చక్కటియిది । దీనిఁదెలిపెదవినుఁడుసం ♦ దేహముడుగ.

కళింగ దేశాంచిత కుశస్థలీగ్రామాభివర్ణనము.

చం. కలదుకళింగదేశమనఁ ♦ గానొకరాష్ట్రముసౌఖ్యమోదసం
కలితములౌమహానదులు ♦ కాననమున్సరసుల్ప్రలంబులు
న్ఫలదములైనవృక్షములుఁ ♦ బాడికిఁబాటునకైనజంతువు
ల్కలకలలాడుమర్త్యతతి ♦ క్రాలెడిపల్లెలుపట్టణంబులున్. ౮.

శా. విస్తీర్ణంబయియొప్పుదేశమదియా ♦ విధ్యుక్తకాలంబుల
న్విస్తారంబుగఁగాల్యలక్షణములు ♦ ద్వేగాపనోదంబులై

నిస్తంద్రంబులుషాడ్గుపంటలిడఁగ ♦ న్నిస్త్యాముసౌమానవుల్
స్వస్తప్రాభవమొప్పఁదప్పతియుస్వే ♦ చ్ఛానువృత్తివర్తింపనౌ.

చం. కలదుకుశస్థలంబనఁ ♦ గానొకపల్లెకళింగదేశమం
దెలమినిదప్పుదేశమున ♦ నేర్పడుజంతుతతుల్ప్రహింపఁగా
వలనగునట్టియొప్పిదము ♦ నావిరిగాఁగలదాడఁజూడవం
దలకొలఁదుల్లదాతేరులు ♦ దార్ఢ్యములౌగృహముల్వసింపఁగన్. ౧౦.

చం. అటఁగలతాళభూజములు ♦ హాళిఁగనుంగొనమున్న శంకరుం
డెటులనులింగమూర్తియయి ♦ యేపునముజ్జగము ల్తరించెనో
యటులనెపోవమించెదుగ ♦ నాపనెఖేచరపంక్తినాన్నిబ
ల్పిటముగఁద్రొక్కికావలికిఁ ♦ దరికరేలవసించువానిపై. ౧౧.

ఉ. చూడఁగనారికేళములు ♦ చొచ్చుకొనుంగదమేఘమండలిం
దోడుగఁదాళవృక్షముల ♦ దొడ్డతనంబునహింతమంఘనా
కూడికదట్టులున్ననొన ♦ గూఢుజలంబుఫలంబులందటం
గూడునెమబ్బులంజోరమిఁ ♦ గోఅడమానిదియేసుకాదనన్.

ఉ. పూరకులైసిగ్గుల్విలియఁ ♦ బోసియొనర్తురున్నినిత్యమం
భారఘుఖండవానలన ♦ హాయివెమేనులుడిప్పలేర్పడె
న్వీరుదిగంబరుల్నిలిచి ♦ వెట్టులమైఁగనుపింత్రునాఁగఖ
ర్జూరములీతలుంగలవు ♦ చూపఱులెంతయుఁజోద్యమందఁగన్. ౧౩.

చం. తగునటఁదింత్రిణీతరువి ♦ తానముమేఘసముహాహాద్యు గుం చి ం లో
పుగమతిపెంపుగానెదిగి ♦ భూరిభయాస్పదమరతరంబుగా
నొగిదిగతాల్చుచిమ్ముల ♦ నొక్కటఁజరాలెదీ యాకులొప్పుఁబొం
దుఁగన్నఁగసారవంతముల ♦ తుల్యతనొఘనముల్వచింపఁగాన్. ౧౪.

సీ. అచటిన్యగ్రోధంబు ♦ లమరినయూపల ♦ నొక్కొక్కటియచెక్కు ♦ తెక్కఁగుఁదగు
అశ్వత్థవృక్షము ♦ లవనీయసమినల ♦ నిచ్చుఁగానఁబొగత్త ♦ నెచ్చుగఁదగు
నింబలౌనారోగ్య ♦ దంబులుతూచము ♦ త్పెద్దపూవన్నెల ♦ యొద్దికఁదగు
చూతకపిత్థాదు ♦ లాతీన్నతరబడి ♦ ఫలవృక్షములుచాల ♦ బలిమిగఁదగు
ఎపుడుకాంచినసస్యంబు ♦ లెవ్వియైన । జాలనుపయుక్తములునుద్యా ♦ త్కాలికములు
చెలఁగుచుండెడిపంటభూ ♦ ములునుదనరు । వన్నెకెక్కినయానేల ♦ వానిచ్చాల౧౫.

ఆ. అచటనొప్పుచుండు ♦ సాజలాశయములు। వాసులీకనుగాను ♦ వలుదటాక
ములునలోనిసికత ♦ ఘనునక్షీరసవృశంబు। నమలజలమునిండ ♦ నమరియుండ ౧౬.

కం. వానితటంబులనలరుచుఁ। గ్రోనల్లఁదళుకొప్పుచుండఁ ♦ గుశీయసవృశమా
దానంజేసియుకాదే। దానిఁగుశస్థలియటంద్రు ♦ ధాత్రీజనముల్. ౧౭.

కం. అల గ్రామసదనములువ। న్నెలఁజిన్నెలఁదీర్చియుండు ♦ నిత్యోత్సాహం
బులుగనువసతినోసంగుచుఁ। జలతృణసస్యాప్తినిఁబశు ♦ సమితియమితమా. ౧౮.

చం. అమరెనయింద్లయావరణ ♦ లక్కడఁజూచినఁజూఁపు మీరగాఁ
గమ్మమ్మగోడలాపుదల ♦ కైయటనేర్పడలో ప్రదేశమం
దమితమనోహరంబులుగ ♦ నయ్యయితీవెలకాలవాలము
ల్క్కమ్మగఁబందిరుల్కుఁగురఁ ♦ గాయలుశాకములీనుమాలముల్.

ఉ. బోదెలుకట్టినీరిడఁగఁ ♦ బూచెడికాచెడిమోకలన్నియు
న్స్వాదుఫలప్రదంబులును ♦ స్వస్తికరప్రసవప్రదంబులా
మాదిరిఁజూడమోహపడి ♦ మక్కువనక్కడనిల్చువారికి
న్సాదమునీరుఁదోఁపదల ♦ చక్కఁదనంబునఁదన్వితీర్పటన్. ౨౦.

తే. అల్లుగప్పినయిండ్లురం ♦ జిల్లునొకఁటఁ। దాళపర్ణాన్వితములయ ♦ తనరుఁగొన్ని
ముంగిఁటంగలతిన్నెల ♦ ముగ్గులలరఁ। బసులకొట్టంబులేమటను ♦ బ్రబలియుండు. ౨౧.

ఉ. తిన్నని శృంగముల్గలిగి ♦ తీరినరంగు మెఱుంగులీనఁగా
నున్ననిమేనులొప్పఁగమ ♦ హోపకృతింగను నేలుసామురా
మన్ననఁదమ్ముఁబ్రోవఁగను ♦ మాఱ్కొనకేరినిగర్వమంపదం
గన్నవిగోగణంబులటఁ ♦ గ్రాలుఁబెరల్గ గ్రామ్యజంతువుల్. ౨౨.

కం. అదియగ్రహారమగుటను। సవయులు షట్ఛాస్త్రవిదులు ♦ తమ్మాగిర్వాణు
ల్మదమునఁబెక్కండ్రుందురు। కొదువకులంబులజనంబు ♦ కొఱతగనుండున్. ౨౩.

చం. అటఁగలవిప్రులెల్లెడల ♦ హాళిఁబఠింపఁగవిన్కిగల్గన
చ్చటఁగలకీరశారికలు ♦ సామములుఋక్కుయజుస్సుసూత్రముల్
దిటముగు శాస్త్రచర్చలను ♦ దీటగులక్షణ తర్కవాక్యముల్
స్ఫుటతరధారణించలుకు ♦ సూరులువారలపోల్కియేమనన్. ౨౪.

చం. ఇఁకనటఁగలసర్వవర్ణముల ♦ యెల్లరువారికి భృత్యశాటసా
త్త్వికులయిధర్మముల్విడఁగఁ ♦ దల్విరయుసంగుటనైజకర్మము

ల్సకరముగానొనర్చుచును ♦ శోభిలుచుంద్రుసమస్తసంపద
ల్సకలసుఖావహంబులయి ♦ సంతసపుచ్చఁగవింతయేచ్చఁగన్. ౨౫.

ఉ. ఊరనుజూడవేడుకగు ♦ నోరిమిధాతుణికీడువచ్చుసా
ధ్వీరమణీమణుల్మహిత ♦ దేహవిలాసములంబరంబుల
న్దూటిచిమోముతెత్తకయ ♦ దుస్వజభర్తృవిధేయతేసదా
చారముగావహింత్రువినఁ ♦ జాలనువాక్కులవెట్టొయెన్నఁగన్. ౨౬.

కౌశికుడనుహరిభక్తుని వృత్తాంతము.

తే. ఇట్టిపొందికలమరిన ♦ యట్టియూరఁ। గలఁడొకానొకవిప్రుండు ♦ కౌశికుఁడన
సత్త్వసంపన్నుఁడాతండు ♦ సత్యవాది। పరమభక్తుఁడుహితుండు ♦ బ్రహ్మవేది.

సీ. చిన్ననాఁటంగోలె ♦ శ్రీనాథపదపద్మ ♦ చింతనఁబలుమాఱు ♦ చేయుచుండు
ఆడఁగాగూడిన ♦ యర్భకులనుజేర్చి ♦ పాడించుఁదాఁబాడుఁ ♦ బలుపదములు
గూడొండమర్చియా ♦ గూఁటదివ్వెఁదనర్చి ♦ భజనచేయుచునూర ♦ బయలువెడలు
భయములజ్జయులేక ♦ భక్తిచేనలవడ ♦ నెంతెంతలయినను ♦ వింతఁబాడు
ఋగ్యజుస్సులునేర్చె ♦ ఋజువిధమున। సామవేదంబుఁదనపాట ♦ సరణినేర్చి
బహువిధంబులనెల్లెడఁ ♦ బాడునదియు। వింతలయలనుజెలువొందు ♦ స్తృత్తములును.

ఆ. చిన్ననాఁడెతన్నుఁ ♦ గన్నవారలుతీఱ। నెన్నదిక్కుమాలి ♦ యున్ననతని
కన్నిపన్నియలను ♦ దిన్నఁదనంబున। మిన్నలగుచుఁబ్రబలె ♦ వెన్నునిదయ. ౨౮.

కం. భిక్షాశ్రమముననటఁదగి। భిక్షించుచుదొరకినంత ♦ భిక్షయెచట్టనో
భక్షించుచునట్టిటులఁ। గుక్షింభరణంబుఁజేసి ♦ కొనుచుండునటన్. ౩౦.

కం. ఆయెడనిలులేదతనికి। మాయింటికిరమ్మురమ్ము ♦ మాయింటికటం
చాయూరివారలందఱుఁ। జేయుఁగనాహ్వానమతఁడు ♦ చేరుచునుండున్. ౩౧.

తే. పాడఁబాడంగగానంబు ♦ పటిమఁజెందు। నన్నలోకోక్తికీతండు ♦ వన్నెపెట్టె
నేర్చినారలలేకట్లొ ♦ నేర్పుతీర్పయి। తీర్పుతాఁజేయఁజేర్వడ్డ ♦ తీర్పరులన. ౩౨.

కం. గానంబుకవిత్వంబును। దానంబునుశూరతయును ♦ దత్తత్కర్మో
చ్ఛానఫలంబునఁబ్రాప్తము। లౌనైసర్గికములగుచు ♦ నలవడదగునే. ౩౩.

ఆ. మిగులగట్టసాధ్య ♦ మగునెల్లరకువేద్య ♦ మింతొయంతొదాని ♦ కంతులేమి
కవులువైద్యులింక ♦ గాయకుల్వేదాంతు। లెందఱుంద్రులెక్క ♦ కెందుఁగంద్రు?

కం. ఆతఁడు గాయకుఁడనఁగా । ఖ్యాతిని బడ్డాఁడె కాని ♦ కల తెలిఁగుఁగన
న్గో తెలిఁగిన భక్తుండయి । యాతర బడి పొందికఁదగ ♦ నాసక్తుఁడగుచ్. ౩౫.

సీ. కాననాథుఁడు మస్త ♦ కంబు నాడింపఁడు ♦ ఫాలంబు ముడుతలు ♦ పడఁగనీఁడు
వదనమందింతయు ♦ వైవర్ణ్యమొందింపఁ ♦ డెడమ చేఁజెవి మూఁత ♦ కిడఁగఁబోఁడు
ఇట్టట్టు కుదులుచు ♦ నిట్టిట్టు చిపడండు ♦ గేలు సాఁచుచు నేదొ ♦ తోలఁబోఁడు
వన్నె వారలఁగన్న ♦ మిన్న గాఁగులుకఁడు ♦ మెచ్చుకోఁబడఁగోరి ♦ పెచ్చువోఁడు
వలయుగమనికలెల్లనా ♦ గళమె కనెడిఁ । జేతులా తాళ నాదంబె ♦ ప్రీతిపడెడి
ఆననంబల్లయానంద ♦ మాదుకొనెడిఁ । జిత్తమా హరిపాదంబు ♦ చెంతఁదగెడి. ౩౬.

అలభక్తుని పద్మాక్షుండను విప్రుఁడాదరించి నిలుపుట.

కం. ఆతని పాటయు భక్తియు । భాతిఁగన మెచ్చికొనుచుఁ ♦ బద్మాక్షుండన్
ఖ్యాతల దేవుండొక్కఁడు । చేతస్సంప్రీతి నింటఁ ♦ జేరిచికొనియెన్. ౩౭.

తే. తగిన మర్యాద నాతనిఁ ♦ దనుపుచుండి । భజన మందిర మొక్కఁడు ♦ పరగఁజేయ
వచ్చుటందగి యెంతేని ♦ మచ్చటపడి । గానమొనరించుఁ బద్మాక్షు ♦ వీనులలర. ౩౮.

చం. కనియది యంత బ్రాహ్మణుఁడొ ♦ కండు ముదంబునఁగన్నె మిన్ననిఁ
చ్చిన నుగ్రహస్థుఁడైతనదు ♦ చింతెమ తింతగ సంతరింపన్నా
వనజదళాక్షి మాలతిల ♦ వంబును వీడని విన్కి కల్మిఁదాఁ
బనుపడి భక్త సైగ్రుహము ♦ బాగొనరించి యలంకరించుచున్. ౩౯.

ఉ. చాలఁ జమత్కృతుల్పనినె ♦ సంగఘటించుచు విగ్రహంబుల
న్లీలనలంకరించికడు ♦ లెస్స పెలుచుల్లను పట్టఁజేయనా
లోలత భక్తుఁడుబ్బుగొన ♦ లోకులు మెచ్చుచుఁ బల్కుచుందురీ
మాలతిఁ గౌశికాఖ్యునకు ♦ మానినిసైన దెవోద్యమంచటన్. ౪౦.

తే. బ్రాహ్మణాద్యర్భకులు భక్తి ♦ పటిమఁదెలియ । గానకాంతుసుశుశ్రూషఁ ♦ బూనిచేయ
వచ్చిరితరస్థలంబుల ♦ వారుడాయ । నెల్లరకుఁ బెట్టుఁ బద్మాక్షు ♦ డల్లచాయ. ౪౧.

మాలతీపతియా కౌశికుఁడు శిష్యులతో హరిభజించుట.

సీ. కౌశికుండెల్లెడ ♦ ఘనగానమొనరించు ♦ భక్తి నెల్లరుఁజొక్కఁ ♦ బరవశులుగ
మాలతీపీఠంబు ♦ సాలంకృతముఁజేసి ♦ యాలించుఁబతివాడ ♦ లోలతఁగను
శిష్యులౌనరతీవ ♦ శిష్టగౌతమముఖు ♦ లురిబోడుచుందురు ♦ గురుఁడు మురియ
ఆకుశస్థలవాసు ♦ లానందమగ్నులై ♦ యన్నపానంబుల ♦ యాస్థఁగనరు

ఆదిరియె వైకుంఠముగను బ ♦ ద్మాక్షుఁడల్లరి । కనుచు వినుచుఁ బ్రహ్మర్షాబ్ధి ♦ మునుకలిడుచు
నెల్లసముకూర్చి రేవగ ♦ ల్గిందలకును । షడ్రసోపేత భోజన ♦ సౌఖ్యమొసఁగు. ౪౨.

మ. ఒకమాఁ బచ్చట వైష్ణవ వ్రతదినం ♦ బొడ్డెదొరాఁగాంచియె
న్నికగా నెల్లరుఁ గానవత్తుధనిత ♦ న్నిష్ఠందదాగారసా
ధక శిష్యావళిగానముల్పలుపఁగాఁ ♦ దాబాడుచున్వొంచుఁగౌ
శిక భక్తుండతి మోదసంభరితుఁడై ♦ శిష్యాళిఁబల్కించుచున్. ౪౩.

మానిని. శ్రీరమణీయమనోహర విగ్రహ ♦ శ్రీరమణీహృదయాంతరగా
సారసమిత్రసుధాకర లోచన ♦ సారసనాభఖగేశ్వరగా
భూరిమదోద్యమదానవసంహర ♦ భూరిమహీధరధీరహరీ
కారణమూర్తిచరాచరసృడ్జన ♦ కారణవైరిమదేభహరీ. ౪౪.

భాస్కర. కామజనక బుధకల్పక రారా ♦ కామితమొసఁగుచుగల్గిఁగనఁగోరా
సామజబహుళవిషాదనివారా ♦ సాధుభయదదితితనయవిదారా
పామరహితజవపాపవిదూరా ♦ పావనశుభకరజలధిగభీరా
నామముఁబల్కెదనన్గనవేరా ♦ నమ్మినదయగనునగసమధీరా. ౪౫.

తురగ్వజ. సదమలపరిపూర్ణ ♦ సత్కృపాధామ ♦ సదృశఘనీకేది ♦ జగదభిరామ
పదభవగంగాంబు ♦ పరిపూతభూమ ♦ పదగులుదిక్పతు ♦ ల్పవిమలనామ
మదనకోటివిలాస ♦ మణిమాలలామ ♦ మధుకైటభాదిదు ♦ ర్మత్తవిరామ
సుదకునీవేగతి ♦ సూరిసుత్రామ ♦ సుఘస్థురాళికిడితి ♦ సూపరంధామ. ౪౬.

లయగ్రాహి. నిక్కముగనీవెతగు ♦ దిక్కనుచునమ్మితిమి ♦
తక్కువగఁజూడకుము ♦ దక్కితిమటంచు ।
న్నక్కథమతిక్కడను ♦ జక్కనిపురాణములఁ ♦
బెక్కుకథలన్వినఁగఁ ♦ జొక్కరహిమించు ।
న్మక్కువభవేత్పదము ♦ చిక్కహృదిమధ్యమున ♦
నెక్కొలుపుచుండుమట ♦ దృక్కులువసించు ।
న్వాక్కులనునీస్మరణె ♦ తక్కకొనరించుమము ♦
నక్కటికమాధఁగను ♦ చిక్కులునశించున్. ౪౭.

మంగళమహాశ్రీ. మంగళముగైకొనుము ♦ మందరనగోద్ధరణ ♦ మాహృదయపారసనివాసా
శ్రీరంగదసమాచ్ఛమణి ♦ రమ్యకనకాంగదవి ♦ రాజితభుజాంచితసువాసా

సంగరపటిష్ఠశివ ♦ సమ్మతజయాంకనిజ ♦ చక్రహతదైత్యబహుదాసా
మంగళముమాళొసఁగీ ♦ మమ్ముదయ నేలగదె ♦ మాన్యశశికాంతిసమహాసా. ౪౮.

కం. అనియిట్లు భజనసేయఁగ । వినసైనకళింగరాజు ♦ విస్మితుఁడగుచా
షనితా నెన్నడుఁగినమిని । మనమునఁ నఖిలాష పొడమ ♦ మాటగననియెన్. ౪౯.

కళింగరాజు కోశికుం దనయాస్థానగాయకుగమ్మనుట.

వ. అట్లు నిత్యనియామక భజనంబుసలుపుచుండ నానాఁటికావీఁటికివిచ్చేసిన కళింగదేశాధీశ్వరుండు గ్రామస్థగ్రామణుల ప్రోత్సాహంబున నాభజనమందిరాలంకారంబుఁగ నునుదద్భక్తజనగానసైై పుణ్యంబువినను దద్దేవాగారాంగణంబునవిడిసియు నద్దేవసంకీర్తనశ్రవణంబున నానందంబువడసియు నల్లజగన్నాథునట్ల జననాథుండగుతానును హృద్యంబులగు నృత్తవైచిత్ర్యంబులఁ గీర్తింపఁబడనపేక్షించి తదర్థంబవారినెల్లరం దన యాస్థానగాయకులుగ నేలకొనుండనియుఁ దనపోష్యంబున నెగడుండనియుఁ దమ్ముఁ బాడుండనియు నె యెచ్చరింపఁగనిట్లనియె. ౫౦.

ఉ. మీరలు గాయకోత్తములు ♦ మేటులుపాటికినెక్కు భక్తినీ
యూరనుబర్ణశాలఁదగ ♦ నొద్దిక దేరికిఁగానుపించువే
సారపరంతయోదొరకు ♦ సాదముమాత్రమెకా డెయిచ్చుట
న్భూరిమయాలయంబులును ♦ భూపలాసరిగుదునన్నుఁజేరరే. ౫౧.

శా. మాయాస్థానమునందు గాయకులరై ♦ మాకీర్తనణ్ణింపుచుం
బాయత్రానిమహాసుఖంబుఁగనఁగాఁ ♦ బాటింత్రుగా దేసదా
మీయీనేర్పులువన్నె కెక్కఁగరిమ ♦ న్మిన్నుంద యాత్రప్పుడీ
హేయంబౌగతిపాయువేగనిపుడే ♦ యేతీరనాతోననన్. ౫౨.

భక్తుడు సంపదలువివరించి గర్వింపఁగూడని తగవుఁ దెలుపుట.

ఆ. నగుచుఁగౌశికుండు ♦ నరనాథుతోననుఁ । రాజనీవు మేము ♦ భూజనులము
మేముకోరికోఁగ ♦ నీమాటలాపైవి । స్వామిలేమికామి ♦ రామసేము. ౫౩.

కం. వందలకోట్లకొలంబిగ । నుందురుధరజనులు లెక్కఁ ♦ గొక్కఁడనసే
నందనుకొననుత్తముఁడగు । వందనములువానికిడఁగ ♦ వచ్చుఁబెరనరుల్. ౫౪.

తే. ఎద్దియేనొక్కసంపదఁ ♦ బెద్దఁడనముఁ । గన్నమాత్రానమితిమీఱు ♦ ఁ నన్నె కగుణ
అఖినేలినజగిమేలఁ ♦ జాలునెకట । కోరఁగా రాదుకొలగాని ♦ కొక్కలెపుడు. ౫౫.

కం. కొదుకంగనకే దేసం । షదఁగొంచినవారిఁగూడఁగ ♦ బాత్రిలపకసం
పదతన దేహనమనుకొన । మ్మద్దుఁడందఁరువాని నేరు ♦ మన్నింపరిలన్.

సీ. పూర్వకృతంబగు ♦ పుణ్యంబులెక్కను ♦ దగినసంపదకల్గు ♦ ధరజనులకు
సుందరులగుచును ♦ జూడసొంపుగనుందు ♦ రారోగ్యవంతులై ♦ యలరుచుంద్రు
బలమెసంగశరీర ♦ పాటవంబునుగంద్రు ♦ విరివిగాఁజగుషకు ♦ వృద్ధిఁగంద్రు
సంతతమలరారు ♦ సంతతిఁగందురు ♦ బహుధాన్యసంపత్తిఁ ♦ బ్రబలియుంద్రు
సుందరాంగుల ధర్మికొన్న ♦ సుఖముగంద్రు । అన్నిరొమనగుర్చుబలఁగము ♦ నమరియుంద్రు
తనరఁగాఁజేసికొనఁగల్గు ♦ ధనముగంద్రు । పరగఁజేసెడిధారుణీ ♦ శ్వరతఁగంద్రు. ౫౭.

సీ. అలపూర్వపుణ్యమే ♦ యతిశయించినదానఁ ♦ జదువరులగుదురు ♦ గదఘరణిని
భాషలెన్నియొ నేచి ♦ పలుకఁచుం డెదరవి ♦ పదములఁదప్పదిఁ ♦ ద్దరువలుక
కాదన్న దానవ ♦ వాదంబు నేతురు ♦ కానున్నదియఁచెల్పఁ ♦ గల్గుచుంద్రు
శారీరతత్త్వము ♦ ల్సక్క సేయఁగగంద్రు ♦ కులశ్రుత్తివిద్యలం ♦ గుదురుగంద్రు
గాననిపుణతఁగందురు ♦ కవులగుదురు । బహ్వలంకారశబ్దార్థ ♦ పటిమఁగంద్రు
అలరసంబులఁగంద్రుర ♦ హాస్యములన్ను । ఫలితమెఱుఁగుచుజ్ఞానులౌ ♦ పథముఁగంద్రు.

కం. మొదటివిసామాన్యంబులు । బిదపవియెన్నికపటంచుఁ ♦ బేర్కొనఁబడఁగా
నొదవెడితరబడిఁదలిసెడిఁ । గదరొఖించుటయెఱియఁ ♦ గాదెమపీతా... ౫౯.

కం. ఘనకాంక్షఁగొండటిందుల । ఘనవంతులభూమిపతుల ♦ దగ్గరఁదగిలీ
ఘని కావనీశులుబ్బుచు । మనమేబలుమగలమనుట ♦ మర్యాదానే ? ౬౦.

కం. ఏసంపదఁదాఁగోరిన । నాసంపదకల్గువాని ♦ యాచించుఁగదా
ఏసంపదఁదాఁగోరమి । నాసంపదలిచ్చువాని ♦ యాచించుసదా. ౬౧.

తే. తనకుఁగలిగినసంపద ♦ ధర్మనియతి । ననుభవించుచుఁదారక ♦ మందెకనఁగఁ
గోరువారలకద్దితా ♦ నూరకిచ్చి । మాఱుఁగోరమిఁబైజన్మ ♦ మహితుఁడగును ౬౨.

ఉ. అట్టులఁగాక సంపదల ♦ నమ్మినయట్టులొకళ్లకిచ్చితా
మట్టులెవారివందుకొన ♦ హాయిజగంబునఁగాంచునింతఁబో
గొట్టుకొనుఁగదాపరము ♦ కోరినరాదిఁక నెన్ని భంగులం
బట్టదికేమిసంపదయు ♦ భావిభవంబునఁబున్నె మొప్పమిన్. ౬౩.

భక్తుఁడు తనవిద్వత్తును రాజునకమ్ముకొననుట.

ఉ. పోయినఁబోవనీయనుచు ♦ భోగములబ్బుఁగదాయటంచు నీ
చాయకుఁజేరియమ్ముకొన ♦ సంపదకొద్దిదికాదుతొల్లి నా
కేయెడఁజిక్కనినదియొ ♦ యిఁకదితుచ్చపుడబ్బునాసకై
పాయఁగఁజేసియూర్ధ్వగతిఁ ♦ బాడుగఁజేసికొనంగఁజూతునే. ౬౪.

కం. నీకిచ్చినధనమిత్తువు । గాకుండినమూరలిత్తు ♦ కాదేయనియే
మాకొదిదేవనసుచుఁగుడునఁగ | నీకుంభినినుందుమెన్ని ♦ యేడులుచెపుమా. ౬౫.

కం. హరికీసంపదనొసఁగుచు | స్థిరమతినాతనిభజింపఁ ♦ జేతఃప్రీతిం
జిరసుఖములుఘటియించెడిఁ | దిరమేవానికినిబోల్ప ♦ ధరభోగంబుల్. ౬౬.

ఆ. జ్ఞానులైనవారు ♦ తానసేయిద్ధర | నేరనేమికోర ♦ కూరకతగు
నీతిబోధఁజేయు ♦ నియతిగనస్వారి | తానొకంగుసన్ని ♦ ధానముపుడు. ౬౭.

ఉ. ఇట్టులనమ్మియుండఁగనను ♦ నేఁడ్తికినీకడఁబెట్టికొలునా
కట్టడివిందుశ్రీహరిది ♦ గాకిఁకనేతనినామమైననేఁ
బట్టమనోఁటఁబల్కఁగను ♦ బాడినవన్యులువిన్కఁగేఁజెవీం
బెట్టనుడబ్బుముట్టనికఁ ♦ బెట్టులుబోతల్పవేలభూవరా. ౬౮.

కం. నాశిష్యులనేరేనిక । నాళంగన్నారలున్న ♦ నరయుమటంచుం
దాశాలఁగలయఁగనఁగజ | నేశునిఁబోడగాంచివార ♦ లిట్లనిరపుడే. ౬౯.

కం. హరినామమెపాడుదుమల | హరినామమెవిందుమింక ♦ నరయముమేమే
నరనామంబులనవిన | గురువుగతిఁజరింతుమనుచు ♦ గుతితెల్పిరటన్. ౭౦.

ఆ. అపుడుభూమిపతికి ♦ నాశ్చర్యమటులుండ | లజ్జముట్టడించె ♦ లావదియయి
ఆమహానుభావు ♦ లటుతృణీకరణము | చేయవారికెగ్గు ♦ చేయనెంచె. ౭౧.

వందిమాగధులు రాజకీర్తనఁబాడ భక్తులు చెవుల మేకులు కొట్టుకొనుట.

ఆ. పోయెనచటువాని ♦ పొరుగుగ్రామమునకు | వందిమాగధులను ♦ వరభటులను
పిలిచిబోధపఱచి ♦ ప్రేరణమొనరింప | వడిఁగుశస్థలంబు ♦ వారుచేరి. ౭౨.

కం. అలభజనాగారంబున | బలిసికళింగాధినాథు ♦ ప్రస్తుతిపదము
ల్పెలరేగిపాడఁదొడఁగిరి | కలవారలువింతపడఁగఁ ♦ గట్టడిచెడఁగన్. ౭౩.

చం. అటులనువారలేగిమను ♦ జాధిపకీర్తనలొక్కపెట్టునం
గుటిలతఁబాడఁగానయినఁ ♦ గుంభినినాయకునానపద్ధటం
జెటులనొవేద్యమాడుమది ♦ నేవ్వసహింపమిఁగ్గొశకుండుముం
బటుతరకాష్టశంకువుల ♦ బాగుగఁబూడిచెఁగర్ణరంధ్రముల్. ౭౪.

కం. వింతగనాతనిశిష్యులు | పంతంబునసతియువినని ♦ పట్టుదలకునై
సంతసపఱచిరిమేకుల | నంతందమకర్ణబిలము ♦ లందరుదార్చన్. ౭౫.

తే. వినఁగనబ్బురమగునిది ♦ వినియురాజు । మత్సరంబునసాత్త్వికు ♦ మదముక్రోలద్రి
వారిగారించియెటులైన ♦ వారిచేతఁ । దనముసామంబుఁబాడింప ♦ దరిక్రోలుపుడు, ౭౬.

భటులు రాజనామముఁబాడింప బీడింప భక్తుఁడు నాల్కగోసికొనుట.

చం. భటులుసరోషులైకదిసి ♦ భక్తునిఁదత్ప్రతిశిష్యసంఘముం
గుటిలతవారికృత్యములు ♦ గూర్పఁగనడ్డుచుభీతిఁబుచ్చుచుం
బటిమముపాయఁజేయుచును ♦ బాడుఁడిభూపతినంచునిచ్చలుం
దిటమునగాముఁలంబఱప ♦ దీనుఁడతండుమహోగ్రముగ్నుఁడై. ౭౭.

మ. అకటాశ్రీహరిమాకిదేమిగతియే ♦ మన్యాయమీదుష్టులీ
వికటంబుల్ఘటియింపనేలవిభుఁడా ♦ విభ్రాంతిపాటొందుటేఁ
టికిమమ్మిక్కడఁగాతుగేరుసదయా ♦ డెందమ్ములన్నీదిన
వ్విక గానంటిమీనిల్వనీరభటులీ ♦ మేఁటుల్పతిప్రేరణన్. ౭౮.

కం. తలఁపవుగదమాగతిహరి | మెలపవుగదదిక్కుమాకు ♦ మిసిమింతులమే
నిలుపవుగదయీయెడ్డమి | కొలుపవుగదవీరివేళ ♦ కొఅమిట్టాడన్ ౭౯.

కం. నిత్యుండవుపరిపాలిత । భృత్యుండవుదళితభువన ♦ భీకరదుష్క
ర్దైత్యుండవుదయఁగనుకృత | కృత్యుండవునీవగుదువు ♦ కేశవదేవా. ౮౦.

తే. నిన్నుఁబలికెడినానోఁట ♦ నెన్నఁగను । తెన్నుమాలినవరులను ♦ దేబెనగుచు
మదిఁదలఁతుఁగదభటులున ♦ న్వదలనృపతి | భ్రాంతియెడుగఁగఁజెల్లనా ♦ శంతమిలను.

కం. నాజిహ్వాగ్రముఖండము । గాఁజేసెదనాసయుడిగి ♦ కదలియుమీరా
రాజునకుఁదెల్పనాతఁడు | మాజిజ్ఞాసంబునింక ♦ మానకయున్నే. ౮౧.

తే. మోటుబారలకెప్పుడు ♦ మోటుపనియ | సూటిగాఁగానిపెరపరి ♦ పాటిగాదు
వాటముగనంచుఛురికచే ♦ దూటికొనిరొ | వీఁటివారెల్లభటులపై ♦ దూటుకొనఁగ.

మాలతీకౌశికపద్మాక్షాదులు రాజ్యము వెడల గొట్టబడుట.

మ. భటులంతంజనిరాజుతోడఁ దెలుపం ♦ బాపంబునా కాతఁడా
రటముల్వారలవెన్నఁబోకతనదౌ ♦ రాజత్వగర్వంబుచే
నటవాఁడందనరాష్ట్రమున్విడిచిపో ♦ నంపించిపద్మాక్షుని
ల్కుటిలత్వంబునఁజూరఁబుచ్చియతనిం ♦ గూర్పించెనక్కౌశికుల్. ౮౪.

వ. ఇట్లు కాళింగుండీర్ష్యఁగొని రాజ్యమదాంధకారంబునఁ గన్నుగానక తెన్నుమాలిన యాపన్నుగడలవారల నాపన్నులఁజేసి విడుచుటయు మాలతీకౌశికాదులు పద్మాక్షుం గూడి శిష్యసహితులై యెటకేనియుంబోనొల్లమిగమ్యస్థానంబును నిరూపింప నేరక కర్తవ్యంబెఱుంగంజాలక హృదులఁజెదరకొదవియున్నమధుసూదనపదభక్తిచే నన్నపానభ్రాంతి నెన్నఁబోక యాచిదానందునిపదంబులె ముదంబుగ సదాపాడికొనుచు నుత్తరాభిముఖులై యేడహోరాత్రంబులేక దీక్షన్నడవనడవనట్టియెడ. ౮౫.

ఆభక్తజనులనెల్ల బ్రహ్మదేవుడు సన్మానించుట.

సీ. నిత్యశోభాంచిత ♦ సత్యలోకంబున ♦ మహితసభాస్థాన ♦ మండపమున
దేవర్షులోకచక్కి ♦ దేదీప్యమగనుండ ♦ బ్రహ్మర్షులోకచెంతఁ ♦ బరగుచుండ
రాజర్షులోకచాయ ♦ రహినొందుచుండంగ ♦ సాధులింకొకప్రక్క ♦ సంతసపడ
గరుడగంధర్వకి ♦ న్నరులుఁగింపురుషులు ♦ సిద్ధచారణులును ♦ జెలఁగుచుండ
బుండరీకాసనమునగూ ♦ ర్చుండితనదు | చెలువపలుకులవెలఁదుక ♦ చేయుగాన
మునకునానందమందెడి ♦ ఘనుఁడునలువ | తానవయ్యనుభక్తుల ♦ ధ్యానదృష్టి.

కం. తనచెంగటఁగలనిర్జర | ఘనులనుబోడఁగాంచియల్ల ♦ కౌశికముఖ్యు
ల్వనజోదరసద్భక్తులు | గొనిరండిచటికనఁబోయి ♦ కొనితేరంగాన్. ౮౭.

చం. అలపరమేష్ఠివారలను ♦ హాదిరభావముతోడఁజేరఁగాఁ
బిలిచిసుఖాసనంబులిడి ♦ ప్రేమడిపేరిమిఁగారవింపఁగాఁ
దొలఁగెనుబాధకంబులిఁక ♦ దుఃఖముఁగానమటన్నధైర్యపుం
బలములునబ్జసూతిఁగను ♦ భాగ్యము పెంపునసొమ్మసిల్లుచున్ ౮౮.

చం. తెలిసియొకానొకప్పటికి ♦ దేవమునీంద్రులదేవతావళిం
గలియఁగఁగాంచివారికడఁ ♦ గిల్గిననిల్కడనిక్కసంబొకో
కలయమునోయటంచరసి ♦ కట్టకడన్నిజమన్ననమ్మిక
కలిగిమహోత్తమస్థితికి ♦ గ్రక్కునఁజేర్పఁగ నెంచిరామహారిన్. ౮౯

బ్రహ్మపనుపున కౌశికునకు శ్రీవిష్ణుసందర్శనప్రాప్తి.

కం. వారలఁగౌశికముఖరిఁ | జేరుపనియమించియంత ♦ శేషించినత
న్నారిపద్మాక్షాదులఁ | దీరికనటనిలుపుఁడనుచుఁ ♦ దెలిపెనజుఁడిట్లన్. ౯౦.

సీ. సర్వలోకోత్తమ ♦ శైత్యాకరంబయి ♦ తగుమహామహిమచేఁ ♦ దనరుచున్న
స్వీయదీధితితృప్తి ♦ చెలువుననప్పద్మ ♦ బాంధవప్రతిభంబు ♦ బాపుచున్న
బహువిధదేవతా ♦ ప్రముఖులుసన్మను ♦ ల్బలిసియుండఁగఁవిఁ ♦ బరగుచున్న
పద్మాలయాసతీ ♦ పరిచారికాబలా ♦ మణిమనోజ్ఞతలచే ♦ మసఁగుచున్న
దివ్యవైకుంఠపురమునఁ ♦ దేజరిల్లు | రత్ననిర్మితమండప ♦ రాజమందు
వైభవంబుననలరారు ♦ వాసుదేవు | ప్రోలఁగౌశికునిలుపంగ ♦ మ్రొక్కిలేచి.

కం. పడఁగాములెన్నియోపడఁ | గడుఁగోటులుజన్మలెత్తి ♦ గాసిలుచెట్లో
యెడనీయడుగలఁబొడఁగన | విడెనేఁటికిఁగష్టమెల్ల ♦ విడనిటనింకన్. ౯౧.

సీ. కన్నులునాహృది ♦ గహ్వరంబునమాధ్య ♦ తమమునసీరూపుఁ ♦ దడవికొనుచు
మిన్కుమిన్కనుజ్యోతి ♦ మెయినొప్పనాతెల్వి ♦ చాలిచాలనివెలు ♦ గైలభింపఁ
గనఁదికమకపడుఁ ♦ గాదెయొట్టెదుటను ♦ నిర్మలమైయొప్పు ♦ నీస్వరూప
మునుబొడఁగనఁదగు ♦ ఘనతేజమిద్దందె ♦ నవితాల్చునీదేహ ♦ మట్టె వెలిగె
అంతదీనఁదగిది ♦ వాంఛంబులట్లున్న | క్షామముక్షములెల్లఁ ♦ గడలఁబట్టె
శమదమాదులరయ ♦ స్వచ్ఛంబులయ్యెనా | కములభావమొదవె ♦ నతురతఁగన ౯౩.

కం. సుందరుఁడవుబహుభోగపు | రందరుఁడవునిఖిలదేవ ♦ రక్షోద్ధృతిస
న్నందరుఁడవుక్షీరోదధి | మందిరుఁడవుసర్వలోక ♦ మహితుఁడవభవా. ౯౪.

దోదక. సాదరపాలిత ♦ సర్వసురౌఘా | పాదరజశ్శరి ♦ పాతకపూతాఘా
మోదదరాక్షస ♦ ముఖ్యవినాశా | శ్రీదయితాముని ♦ సేవితయీశా. ౯౫.

శ్రీహరి కౌశికాదులను వైకుంఠముననిలిపికొనుట.

చం. అనివినుతించుకౌశికున ♦ కాదరభావముతోడఁగాంచియా
సనమిడఁజేసినిల్పిహరి ♦ పారససంభవుఁబిల్వఁబుచ్చియా
తనిసతిమాలతిన్మతియుఁ ♦ దక్కినభక్తులఁబంపుదుంచున
య్యనువుకుశస్థలాంఛితుల ♦ కందటికిందగునంచుఁబల్కుడున్. ౯౬.

కం. అప్పుడభక్తార్థాంగి | నప్పద్మాక్షుండుశిష్య ♦ లందఱుర్వాఁగా
నొప్పెనుగౌశికుముఖమునఁ | జెప్పఁగరానట్టిశోభ ♦ శ్రీహరికనఁగన్. ౯౭.

వ. అప్పుడు వారందఱు ముందు పరస్పరాలోకనకౌతుకంబు నెక్కొననున్న తమ యుత్కృష్ట తమపవనివాస సంప్రాప్తికుప్పొంగుచు నుత్తరానుకూల్యగతనిత్యనిష్కళంకసంతోష సూచకంబగుననినమ్మి యుత్సాహంబుగనున్న నల త్రివిక్రమదేవుండు నిరుపాధికులగు వారలనందఱింగాంచి యిట్లనియె. ౯౮.

ఆ. చాలసుఖులుమీరు ♦ సరిపడి యొనగూడ । స్వేచ్ఛనుండుఁడయ్య ♦ చాలఁగుతుక
(నేనుగలుగుటనుక) ♦ నిత్యంబు మీభక్తి । దనియుచుందుమిమ్ముఁ ♦ దనుపుచుందు. ౯౯.

కం. ఓపూలతీన న్నెప్పుడుఁ । క్షేమనలంకరణఁ జేయఁ ♦ బ్రియపడితిగదే
నీమానసేశ్వరునితో । క్షేమంబుగనుండుమిచట ♦ సిరులొనగూర్తు౯ ౧౦౦.

కం. పద్మాక్షా నామైనీ । సద్మంబున నాదుభక్త ♦ సమితిఁ గుడిపితే
ఛద్మము లేకీడను నా । సద్మంబునఁ గోశపతిగ ♦ జరగుమియింక౯. ౧౦౧.

ఆ. ఛాత్రులార మీరు ♦ పాత్రులరింతకు । నాత్రముడిగి గురవు ♦ ననుసరించి
యింక మీరువోలె ♦ నెసఁగుసద్భక్తులఁ । గలిపి మోదములను ♦ బలిసితగుడు. ౧౦౨.

కం. కౌశికనా భక్తులకీ । ప్రవీణుఁడవై వీరినెల్ల ♦ నేలుచు సతిని
న్నాశింపసుఖమ్ముగను మీ । నీశుకవాగ్బంధురగాన ♦ నియతిన్నె భక్త్తా. ౧౦౩.

వ. అనియాదరంబుకపించి యందఱికన్ని నియమించి యింకందమిమించిన మంతినంబున నెంచి తరాతిరించిఁ బోడగాంచి హరియిట్లనియె. ౧౦౪.

కౌశికప్రీత్యర్థ లక్ష్మియాజమాన్యమున గానసభ జరుగుట.

కం. విధివీరలుభక్తులున । న్నధకమునః ప్రీతిఁగందు ♦ రక్షేఁజేయ
న్మధురాక్షర పేశలమనఁ । గథితంబగు గానసభను ♦ గల్పింతునిట౯. ౧౦౫.

ఆ. అల్లసభను ప్రీతి ♦ నఖిలపించెడిలక్ష్మి । గానఁదన్ని మిత్ర ♦ మానదియనఁ
జేయువందఱిటకుఁ ♦ జేరంగఁ జేయుముం । చనుడు ధాత ప్రీతి ♦ నట్లొనరుప. ౧౦౬.

సీ. హైమవతింగూడి ♦ యుభవుఁడేతెంచెను ♦ గీరమణియుఁదాను ♦ జేరధాత
శచిఁగూడి శక్రుండు ♦ సతులతోనెల్లరు ♦ దిక్పతుల్సేరిరి ♦ తృప్తిపడఁగ
దేవతలందఱు ♦ దేవయోనులుఁగూడ ♦ రాజిల్లిరచ్చట ♦ రథసముగను
సనకనారదముఖ్యు ♦ లనుపమదేవర్షి ♦ సంఘము బ్రహ్మర్షి ♦ సమితిచేర
ఏమునచోటికప్పు ♦ డేగితిమ్మటిల । మీరుఁ గొందఱటకుఁ ♦ జేరినార
గానమునకుమాత్ర ♦ మానందపడితిరి । కానిజరిగినట్టి ♦ కథవినుండు. ౧౦౭.

ఆ. అప్పుగిదినిమనము ♦ ముప్పిరిగొనిమూఁగ । గొప్పసభయడయ్యెఁ ♦ జెప్పఁబడఁగ
నప్పుడటకు లక్ష్మి ♦ యప్పడతులఁగూడి । యొప్పవచ్చి కట్టి ♦ చొప్పెఱుఁగరె. ౧౦౮.

మునులు సురలుందరుమబడి తుంబురుఁడు గౌరవింపబడుట.

కం. కోటులకొలఁదిగనొప్పిన । చేటులుకొలువంగనటకు ♦ శ్రీసతిరానా
బోటులుమనలంబురుషుల । బేటికిజరుగంగఁదలుము ♦ ఫక్కినెఱుఁగరే. ౧౦౯.

ఆ. క్షేత్రపాణులగుచు ♦ నాత్రంబ ర్తావార । లందు మేఁటి యోర్తె ♦ యందిపురిము
నాడనున్నవారి ♦ నందఱినెడముగ । జరుప రాజ్ఞితాము ♦ జరగిరాడ. ౧౧౦.

కం. ఆయాడంబరమునుబడ । నైయున్ననటుంగలార ♦ లాగానంబా
ప్యాయతవినిచోక్కిరికద । యాయెడనపుడున్నతుంబు ♦ రాహ్వయువారల్. ౧౧౧.

కం. రమయనుమతిరాఁ బిలువఁగ । సమయోచితరాగములను ♦ సంచారవిధిం
గ్రమమెఱిఁగిపాడవింటిమి । రమణీయంబయ్యెనాఁటి ♦ రహియెల్లరకు౯. ౧౧౨.

ఉ. అప్పుడు మోదమందిజల ♦ జాక్షుఁడు తుంబురుఁగాయకోత్తముం
గప్పె సుభూషణంబులను ♦ గాంచనవస్త్రసుపుష్పమాలల
న్మెప్పటఁ లాతఁడుఁ గుటయు. ♦ మేఁటులుదూరగులోటఁజ్ఞాడఁగాఁ
జెప్పెడిదేమి నారదుని ♦ చిత్తముతత్తరపాటునొత్తిడి౯. ౧౧౩.

కం. పడియుండఁగ షార్థవిధులున్న । గడమవిబుధవరులునింకఁ ♦ గలవారలమా
యెడవిడిచివచ్చినను దాఁ । దడసియ్యు శ్రీదేవియందు ♦ దంభము వెదక౯. ౧౧౪.

ఈయంతకు నారదుడు కోపించి లక్ష్మిని శపించుట.

సీ. ఈరమతనదాసు ♦ లిందొఱఁబురికొల్పి ♦ ప్రబలులమన్నెల్ల ♦ బయటఁదోలి
తుంటరి కూనల్ల ♦ తుంబురుమన్నించి ♦ పతిచేతనిప్పించె ♦ బహుమతులను
గరిమకులఘిమంబు ♦ ఘనుఁగననకఁజేత ♦ వివరింపరాక్షస ♦ విధులుగాన
తానురాక్షసయోని ♦ ధరఁబుట్టుఁగావుతఁ ♦ బుట్టిబహిర్భూమిఁ ♦ బూడ్పఁబడుత
మనుచు నారదమౌనీంద్రుఁ ♦ డాగ్రహమున । శ్రీమహాదేవి శపియించె ♦ నేమిచెప్ప
నఖిలదిశలప్ప హాహాయ ♦ టంచుమ్రోగె । లక్ష్మిచింతిల్లి శ్రీవిష్ణు ♦ రక్షఁ గోరె. ౧౧౫.

ఉ. అంతటవిష్ణుఁడారమయు ♦ నమ్మునిపుంగవుఁజేరి మ్రొక్కి ర్థెం
త్యైంతగనోర్మతించిమది ♦ నేచుకళంకము బాపియయ్యమీ

యంతటివారలెంతలన ♦ నంతయుఁగాఁదగ్గువిం తేమంత్రమా
చింతనుఁడీర్చుమార్గ్వేకిటి. ♦ చేర్పుముదానశమించుఁగొంతయే. ౧౧౬.

కం. మునినాథులశోణితమున । దనుజస్త్రీగర్భమందు ♦ ధరఁబుట్టంగా
ననుమింతెచాలుననన । మ్మునిశేఖరుఁడనుమతించి ♦ మఱపరికనియెన్. ౧౧౭.

తే. లేమప్రియమందునదెచాలు ♦ లెమ్మటనియె । పోలకేరాతఁడేయెచ్చు ♦ పొమ్మటనియె
తుంబురునికట్టిసభలోనఁ ♦ దొడిగితేమె । వెక్కసముఁబొందరేయటఁ ♦ దక్కనారుఁ? ౧౧౮.

కం. అనినారదుఁడనగావిని । మనమునఁదనకొప్పునట్టి ♦ మక్కముఁదెలుపం
గనువైనతేయగమునం । డనియెనిఁకెప్పుడునులోకు ♦ లందఱుఁగనన్. ౧౧౯.

గానము తనకుఁబ్రియతరమని శ్రీహరి తెలుపుట.

సీ. వేదవేదాంతము ♦ లీవ్విధులునాకగు ♦ నందునేఁదిరుగుదు ♦ నందురుగద
మీబోటిమానులు ♦ మేటులుమీహృదు ♦ లందునేనుందునం ♦ చందురుగద
రవిత్రిమూర్త్యాత్మక ♦ రమణీయతేజమా ♦ నందుఁబ్రకాశింతు ♦ నందురుగద
పుణ్యస్థలంబులఁ ♦ బుణ్యతీర్థంబుల ♦ నందందునంగాంతు ♦ మందురుగద
ఇంతయుహుళక్కియెట్టులో ♦ యెన్నొకలుగు । నేడనేరైనఁగూడినం ♦ బాడుచున్న
పీడకేనాడఁదమితోడ ♦ వినుచునుందు । గూర్తువారికిదానికేఁ ♦ గూర్మిఁగందు. ౧౨౦.

కం. తపములమహాధ్వరంబుల । జపములబహుదానములను ♦ సంతృప్తుఁడనై
కృపఁగనుటయెంతగానం । బపరిమితప్రీతినాకు ♦ నందునమెత్తున్. ౧౨౧.

కం. కానసెకాదేకౌశికు । నేనిట్టులనుహితుఁజేసి ♦ తెలుఁగనెవాని
న్మానియెయమరుఁడెనరుఁడగు । గానఁబునవాద ప్రీతి ♦ గిరిమనదల్లో. ౧౨౨.

తే. నరులుసామాన్యులేయిట్టు ♦ లరయఁబడఁగ । గాయకాగ్రణితుంబురుఁ ♦ డేయధికులఁ
బోలకుండెడినఁదువా ♦ లీలనీకు । వలయునందేనిగానంబు ♦ నేలపడఁగను. ౧౨౩.

కం. అనిపలుకయనఁగ నారద । మునియనవోయయ్యయింత ♦ ముచ్చటనీబో
జ్జనుడాఁచిమమ్ముఁదికమకఁ । జొనుపుదెయనువింకఁజూపు ♦ చొచ్చెదఁబనినాన్.

వ. ఎట్టులైనం దనదట్టఁడనంబు రట్టు చేసికొని యట్టిపరువందినట్టి తుంబురుగిట్టితనంబు మట్టుపరుపఁ బట్టుదలందలపట్టిన యామునిజెట్టి మఱిగుట్టుగనిపట్టి యాగుట్టిపట్టిన దిట్టయిట్టులనియె. ౧౨౫.

తే. మానససరోవరోత్తర ♦ మహితశృంగ । మందులూకాధిపతిగాన ♦ బంధుఁడనఁగ
గాయకోత్తముఁడుండునా ♦ చాయకీవు । పొమ్మునీఁకటఁదగినలా ♦ భమ్ముకలుగు.

నారదుండులూకమునొద్ద సంగీతము నేర్చుకొనఁబోవుట.

కం. అనిహరియనవెనువెంటనె । చనియెన్నారదుఁడుసరసి ♦ సరసశిఖరమం
దునుగంధర్వాప్సరసల । కునునేరుపుచున్నగాన ♦ కోవిదుఁగనియెన్. ౧౨౬.

ఆ. అయ్యులూకనాథుఁ ♦ డాతిథ్యగౌరవ । మపుడునారదునకు ♦ నాచరించి
ప్రస్తుతించియతని ♦ భగవత్సమానుఁగ । నాగమార్థమడుగ ♦ నతఁడిటనియె. ౧౨౭.

సీ. విహగేశవినుమయ్య ♦ విష్ణుఁడీనడుమను ♦ గల్పించెసతికాంక్ష ♦ గాయకసభ
హరవిధాత్రాదులు ♦ నమరులెల్లనునేము ♦ మునులమందఱమాడ ♦ ముసరుకొనఁగ
రమదాసులంపఱు ♦ మముదూఱముగఁదోలి ♦ తామధిష్ఠించిరి ♦ దగ్గరగను
అంతఁదుంబురుమేటి ♦ యనిచేరఁగాఁగొని ♦ పాడించియొసఁగిరి ♦ బహుమతులను
ఏనుగోపించిరమశపి ♦ యించినాఁడఁ । జేరిబారేమొకోరంగఁ ♦ జేసినాఁడ
నంతహరితెల్పగానంబు ♦ నధికతవిన । దానినేనేరఁదలఁచితి ♦ మానసమున. ౧౨౯.

కం. హరియేనినుఁదెల్పియుని । దరిఁజేరుమటంచుఁబనిచె ♦ దానన్నీకేఁ
బరగితిశిష్యుండనునం । గిఱపుముగానంబునాఁగ ♦ ఖగమిట్లనియెన్. ౧౩౦.

ఆఘూకముయొక్క పూర్వజన్మవృత్తాంతము.

కం. నీకేఁగనవైనఁదగని । కాకవినైయుండిలోక ♦ గౌరవగుఁడవా
నీకుంగురుఁడనుగాఁగల । నాకోటికినైనకార ♦ ణముమ్మునువినుమా. ౧౩౧.

సీ. భువనేశ్వరుండను ♦ భూనాయకుండొండు ♦ మహితుఁడైయొప్పెభూ ♦ మండలమున
బహుయాగములుసేసి ♦ ప్రతిభంబుగాంచెభూ ♦ సురులకుగోదాన ♦ సరణిఁదనిపె
నిత్యాన్నదానము ♦ ల్నిరుపమంబుగఁజేసె ♦ సప్తసంతానమ్ము ♦ ల్సరవిఁదీర్చె
పరమసౌఖ్యంబందఁ ♦ బ్రజలనుబాలించె ♦ భూపురందరుఁడన ♦ భోగమందె
తనదురాజ్యంబునంగల ♦ ధరణిసురుల । వేదశాస్త్రంబులన్నాని ♦ విపులముగను
వినదుపేరిమినన్నించి ♦ దానిఁబొడఁ । గానొనర్చుచుఁదానుబ్బు ♦ దానికలికి. ౧౩౨.

తే. గిరిజుఁడనయుదివ్యంబించి ♦ కవులుకీర్త । నములుసేయంగనెల్లరుఁ ♦ దమినిబాడు
చుండనియమించెనెల్లెడ ♦ నొప్పఁగఁబతి । గానమెచ్చెనుదేవతా ♦ ధ్యానమడిగె.

మ. హరిమిత్రుండనవొక్కవిప్రసుతుఁడా ♦ యావర్తనల్సేయకా
హరిలోకేశ్వరుఁబాడికోఁదలఁచితా ♦ నాయూరడంబొసిస
త్వరుఁడైయొక్కనదీతటంబునలీయ ♦ స్థానమ్ములున్వర్ణము
ల్సరిగాఁజూచుఁడదేకనిష్ఠహరిదా ♦ సంప్రీతితోఁబాడుచున్. ౧౩౪.

కం. కీర్తనములధ్యాపించుచుఁ | గీర్తనములనర్చనములు ♦ గీలింపుచు నా
కీర్తనలెనివేదించుచుఁ | గీర్తించుం దేవదేవుఁ ♦ గేశవు నభవున్. ౧౩౫.

కం. పొరలుచును త్సాహంబున | హరిహరియనియెగురుచుండు ♦ నపుడొకఁటద్దిగం
బరుఁడైననెఱుఁగనేరక | పరమానందముననిట్లు ♦ పాడుచునుండన్. ౧౩౬.

చం. అతఁడటనట్టులుంటిని ♦ యాంభువనేశమహీశుఁడీసునం
బ్రతిమను జూండ్లునిల్చియునఁ ♦ బ్రస్తుతిసేవ్యములు ప్రమానట్లం
చితరులభీతిఫుచ్చుటకు ♦ నేర్పడనాతనియిల్లుదోఁపస
మ్మతిఁదగువారిఁబంపెనిజ ♦ మందిరమాతఁడు సేరరాదనెన్. ౧౩౭.

కం. ఆపతియేమేఁజేసిన | నాపదలేమిడీనెఱుఁగఁ ♦ డాహరిమిత్రుం
డేపునఁ శేవగలనికర | మాపతిపదగానమోద ♦ మానసుఁడగుటన్. ౧౩౮.

ఆ. అంతమరణకాల ♦ మాసన్నమగుడును | రాజుభూమివిడిచి ♦ రహిందొలంగ
జేయుపుణ్యమెల్లఁ ♦ జెల్లచేదరుగాఁగ | నయ్యెఘూకమనఘ ♦ యదియెనేను.

కం. అంతకుధార్తుఁడనగుచ్చేఁ | జింతాక్రాంతుండనగుడుఁ ♦ జెంతఁదగినయా
యంతకుఁడుగానుపించెను | ఘుంతవ్యుండతఁడకాన ♦ మనవిగనంటిన్.

ఉ. ధారుణిధర్మరాజబహు ♦ ధార్మికుఁడన్న ప్రసిద్ధిఁగంటినే
ధారుణిదేవవర్యులకు ♦ దానములెన్నియొజేసిజీవనా
ధారము జంతుసంతతికిఁ ♦ దద్దయుఁగల్పనఁజేసియుంటినా
కారటమేటినిట్టుకిహ ♦ గాకృతిరాఁగతమెద్దియొయనన్. ౧౪౧.

సాధుసంతాపకర్త మహాపాపియనియముడు చెప్పుట.

ఉ. చేయఁగరానిదొక్కపని ♦ చేసితిమోసముఁగంటిదానన
న్యాయము గామహోద్ధతికి ♦ నైహరిమిత్రధనాపహర్తవై
తాయెడఁబున్నెమున్నదియు ♦ హైన్యమునొందవిపత్తునచ్చెనీ
కీరొయెడ్డనింతవీడదిది ♦ యేచ్చెడినింకనుముందువిందువే. ౧౪౨.

కం. తొఱఁగిననీయామేన్కడ | మఱిగిరియెషలలంబుఁదిన్నుచు ♦ మన్వంతరమి
ట్లరుగుడుశ్వానంబయ్యెదు | నరజన్మముపిదపఁగలుగు ♦ నమ్ముములూకా. ౧౪౩.

కం. భక్తులుజ్ఞానులుసాధుల | శక్తులుగానెంచిలిప్త ♦ సంతాపములా
సక్తినొనర్చెడునఘముఁడు | రక్తుండైదేనఁగూడ ♦ రక్కానకచెడున్. ౧౪౪.

సీ. వినుము నీయంతటి ♦ విపులపుణ్యాత్ముండె ♦ హరిమిత్రభక్తుండ ♦ టాత్మఁగనవి
చెడుగాతనికిఁజేయఁ ♦ జేసినపుణ్యంబు ♦ హాసియిట్లింతటి ♦ గావికలిగె
తామేమిపుణ్యంబు ♦ ధరఁజేయుకప్రమత్తు ♦ లైసాధులకునెగ్గుఁ ♦ జేసివారు
సంతాపపడఁజూచి ♦ సంతసించెడివారి ♦ దుర్గతియెంతగు ♦ దూరదృష్టి
నెంచుమన్వంతరంబుల ♦ వెన్నిహీన | జంతుజన్మఁబులెత్తుచుఁ ♦ జచ్చుచెట్టి
దొసఁగులనుబొందవలయునో ♦ దోసమెంత | ఘన మొభయద మొగర్వులు ♦ గనరుగాదె?

వృ. పకిహాసంబులనీసడింపులనొగి ♦ న్భక్తాళిచిత్తంబులం
బరితాపంబులుబొందఁజేయునఘము ♦ ల్బ్రహ్మోత్తరుల్గాఁగమే
త్తరఫుంబున్నెములెన్నిచేసిననుద ♦ త్తాపాగ్నిదగ్ధంబుతా
వరుసన్వంశవినాశనంబగునుసూ ♦ వాఁహొందుపాట్లుండఁగన్. ౧౪౬.

ఆ. అనుచుఁదెలియఁబలక ♦ యంతటసమవర్తి | తానగోచరుండు ♦ గానవలను
తు క్రతిశయమతుడు ♦ క్షోభించుచేఁగంటిఁ | దొంటిమేనిఁకేది ♦ కపటంబడదె!

మ. అటనేనెంతవిషాదమందమతియెం ♦ తల్లాడమల్లాడనా
కటఁట్రసుక్కంగనుటొడ్డెపెచ్చుభల్లను ♦ కాన్పించెఁగాణాచియే
కటనాదేహమెయెట్లుఁతిందునిదియొఁ ♦ గాకృత్యమంచేమిచే
యుటకుందోఁపమిఁగొంతకాలమటిగె ♦ నొక్కగానసంధానతన్ ౧౪౮.

మ. పరమామోదకగానమూలసమయ ♦ ప్రాప్తంబునాకప్డుగా
హరిమిత్రుండట్టుఖొవిమానగతుఁడై ♦ యారాట్పరీరంబుతా
నెఱుఁగుంగావునడిగ్గినన్నడుగఁగా ♦ నేనెల్లపూర్వోత్తరం
బెఱుఁగంజేసియమ్మోక్షుభష్టిడనుచే ♦ నేడ్వౌగ్రపాయత్తుఁడై. ౧౪౯.

ఆ. అపలక్షుండుమింక ♦ హరిమిత్రుఁడను నేన | నీవుచెప్పునంత ♦ నిక్కమైనఁ
గష్టముడిగినీకు ♦ గతిగలుగఁగఁజూతు | హరికృపంగనంగ ♦ దొరకుమేల్మి. ౧౫౦.

సీ. సంతాపమింతనా ♦ మంతనఁటుననలేదు ♦ నీవొనర్చినయోగ్గ ♦ మేదలఁపమి
నద్దానరింగుఁగనతిగ ♦ నేదయమదిఁగఁటి ♦ నిక్కల్మషత్వంబు ♦ నీకొదవెడి
పాయుందీశవమును ♦ భావికుర్కరజన్మ ♦ కలుషదీభవమందె ♦ ఫలముఁగందు
గానమేనేర్పుదు ♦ ఘనభక్తిహరినెంచు ♦ దేవయోన్ములకాదు ♦ నీవుగురుఁడ
వనుచుఁగరుణించివరమిచ్చి ♦ యనువుఁదెలిపి | గాయకున్జేయహరినామ ♦ గానమహిమ
జెప్పినంతకునిట్లయ్యె ♦ యెుప్పుడుఁగద | గావనమ్మమునారద ♦ మానిచంద్ర. ౧౫౧.

కం. హరిగానలోలుఁడగుటను । హరిపదగాయకులఁజేయు ♦ నాత్మోపకులు
ద్ధరవారునోవ నెగ్గఁగఁ । గరుణింపన్లగుకభూగఁ ♦ గడువడిసుమ్మీ. ౧౫౨.

కం. ఈనాపూర్వచరిత్రం । బేనరుఁడెఱిఁగినను భక్తి ♦ నెల్లెడభక్తిం
గానంగలిగియుండాసిన । మానంబగుపరమపదము ♦ నొందెడుఁగాతక్. ౧౫౩.

వ. అని యిట్లుగాన విద్యాప్రాగ్భారంబును దానననుసంధానంబై యొప్పు భగవద్భక్తి ప్రావీణ్యంబును దీననయ్యెడి మహోత్కృష్టావస్థోద్గమన ప్రాగల్భ్యంబును దత్తిర స్కారణంబునఁ బ్రాప్తించుమహాదాపత్పరంపరాభివృద్ధియును విశదీకరించు ననువున నన్నియుందిన్ననగానున్న యెన్నికరగన్న తనయుపాఖ్యానంబుమున్న తెల్పియాగా నబంధుండా మౌనిసింధునకిట్లనియె. ౧౫౪.

గానవిద్యాభ్యాసకులకు వలసినలక్షణములు.

కం. క్షమసద్వశమగానొప్పదు । క్షమనీవుతపస్వివగుటఁ ♦ జాలప్రలయుసూ
శమముకొలఁదిశ్రమపడిననె । క్రమముగఁ రాఁజెల్లుసుమ్మి ♦ గానము నెమ్మిక్. ౧౫౫.

సీ. సరసవినోదినీ ♦ సంసర్గవేళను ♦ గానవిద్యాభ్యాస ♦ కాలమందు
భోజనంబుతినిని ♦ బాలుపుగాగోప్యార్థ ♦ సంగ్రహంబొనరించు ♦ సమయమందు
ధనధాన్యములటీయఁ ♦ దాఁగొనుచుండ్నంగ ♦ నాయవ్యయంబులు ♦ సేయునపుడు
వైపరీత్యపురాక ♦ వాయమానసికముఁ ♦ దాఁబయలుప్పచ్చెడి ♦ తరుణమందు
లజ్జయేర్పడియుండిన ♦ జజ్జుకొనును । లజ్జవీడినసుఖమబ్బు ♦ లాభమొదవు
గాననారదమౌనీంద్ర ♦ గాయకునకు । నాదికుంబిడకట్టడి ♦ గాఁదెలియుము. ౧౫౬.

సీ. కుంఠితంబుగఁగాని ♦ గూఢంబుగాఁగాని ♦ పరవర్ణములఁగాని ♦ పాడఁదగదు
హస్తవిక్షేపణ ♦ వ్యాదితాస్యంబును ♦ నిర్యాతజిహ్వయు ♦ నీఁటుఁజెలుచు
నూర్ధ్వబాహుతయట్టె ♦ యూర్ధ్వదిగ్దృష్టత ♦ తగవొరఁగనమిమ ♦ స్తకమువంపు
నగుచేష్టచుస్ఫీతిఁ ♦ దగుచుండరాదట్లు ♦ పాడువారలఁగూడి ♦ పాడరాదు
ఆకఁటంబడఁజప్పిఁగో ♦ న్నప్పుడుజియు । భ్రమనుబడియేనివంగకా ♦ రమునెపుడు
తగదుపాడంగనొకచేరఁ ♦ దాళమట్టె । గానమురకిట్టినీతులు ♦ ల్గలవెఱుఁగు. ౧౫౭.

చం. అనితెలియంగఁబల్కుచున ♦ హస్రసురాబ్జములాడనేమహో
న్నమగొనినేరనేరిపెను ♦ దక్షయుఁబ్రీతినులూకసాధుఁడ
మ్మునిపతిగీతవర్ణములు ♦ ముద్దుగఁబాడుచునంతనొవిపం
చినిబహుసాధనంబుఁగొనెఁ ♦ జెప్పెడిదేమికమేటినాఁబడిక్. ౧౫౮.

ఆ. అట్టిలటటకచా ♦ పట్టుపలంగొని । పదియుమూఁడువేల ♦ పరువనుపది
సురుచిరంబులైన ♦ సుస్వరభేదము । ల్నారదుండుగాన ♦ పారగుండు. ౧౫౯.

ఆ. ఎంతసేర్చియేమి ♦ యంతులుందీరికె । లింతెతుభబురుఫిజ ♦ యింతునన్నిద్దు
అంతరస్థితునా ♦ చింతనఁదమిఁగోరఁ । డింతయ్యేనిచదువు ♦ సంతకొక్కొ. ౧౬౦.

వినయములేని విద్యవిఫలమనునీతి.

సీ. మేఁటులైయెటితేంత ♦ ధాటిగాఁజదివిన ♦ విద్వాంసులైనను ♦ వివరమెఱుఁగ
లేకున్నలమూఢు ♦ లేమెఱుఁగననగు ♦ వర్తనంబులనుఁగ్రు ♦ ప్పనటఁగంగ్రమ్మ
అల్లమూఢులకెవ్వ ♦ రైనఁజెప్పఁగవచ్చుఁ ♦ జదివినకుంఠలఁ ♦ గదియలేరు
చదువఁగాఁగల్గెడిఁ ♦ జక్కనిజ్ఞానంబు ♦ దాననొక్కెడిన్నిని ♦ ధానముపుడ
అట్టిశాంతినిఖూజ్యుఁడౌ ♦ నట్టిఘనత । నంది వెలుగొందఁదనరయందు ♦ నపుడుముందు
కంటెఁదాఁజనఁజేరొప్పు ♦ కాలమందు । నతఁడెమృతజీవుఁడిల మూర్ఖ ♦ గలనిఘనుఁడు.

సీ. చదివినసార్థక్య ♦ మొదవనివారికిఁ ♦ జిహ్వ సుజ్ఞానంబు ♦ జెందకునికి
అదిలేనిచదువట్టు ♦ వదరుడెచ్చుయ్యేడి ♦ వదరుటమాటెడి ♦ మదమెదిగెడి
పెద్దలందటీకంటెఁ ♦ బెద్దలుతామన్న ♦ బుద్ధియొక్కటిరేఁగి ♦ బొద్దుగనును
తోఁచినక్లెల్లడ ♦ నాచెంతనీచెంప ♦ నాచాట్లులైకొంత్ర ♦ వాచరచుచు
నేరువినకున్ననంతయుఁ ♦ దారువినుచుఁ । దారసిల్లియుద్ధమదూత ♦ లోరిఘూర్ణ
నీకుశాస్త్రాభియోగత ♦ లోకముచెడు । రారయుంచీద్రురిద్దియే ♦ వారికిగ్గతి. ౧౬౨.

కం. ఎక్కువచదివినకొలఁదిని । మిక్కిలియడఁకువనుగన్న ♦ మేఁటియనఁగనా
నొక్కడదుడుకుగనున్నను । ప్రక్కంబడెదారితప్పి ♦ ఫలమునకననా. ౧౬౩.

కం. నిజముఖసౌందర్యముఁగనఁ । గన్జెలంగెడిముకుర మెప్పు ♦ కరణిందగునా
సుజనులతెల్వినిదేఁటగ । నఁజదివినదొనరనదపుడు ♦ నాయపుఁజదువౌ. ౧౬౪.

ఆ. చదువువానికల్మి ♦ సత్ప్రవర్తనపేర్మి । యద్దిలేకయున్న ♦ రద్దిమిన్న
అదియుఁగలుఁగధాటి ♦ యొదవుడునగుమేఁటి । పరగునిహమునందుఁ ♦ బరమునందు.

సీ. వేఱుకీటకమట్టు ♦ చేరుఁదాఁదొలఁదొల్లఁ ♦ జగువంగమొదలిడ్డ ♦ మదపెంకొండు
దానిఁబాపినఁగాని ♦ తానరంజిల్లదు ♦ ఫలదాయిగాఁదరు ♦ వలచదువును
మెుండిచెట్టట్టుల ♦ దండిగాఁగుదిరిన ♦ నిష్ఫలంబనుటది ♦ నిజమటుండ
కోటరంబదిచేయు ♦ సాటినడంకువ ♦ లేమిలోనేర్పడ్డ ♦ నేమిపనికి
గాకమ్రాకైచెడిపొంది ♦ కకుముగిన । వస్నెఁగూర్పఁగిలార్నలే ♦ తన్నఁగనమి
నీచులంజేరియాకూర్పు ♦ నేర్పువఁబడ । గానఁగ్రారాకపేర్మాధు ♦ నానదెగతి. ౧౬౬

ఆ. చదువవచ్చుఁ దాను ♦ జదివినంతయుఁ జెప్పు | వదరవచ్చుఁ దనకు ♦ ముదము హెచ్చు
కుమరవచ్చునొక్క ♦ కుదిరిక నేర్పుచ్చు | సదస్సు గచ్చువారి ♦ యనుము మెచ్చు. ౧౬౮.

తే. తెలియనట్టులఁ జదువంగ ♦ వలయుఁగాని | తెలిసినట్టున్న నింకేమి ♦ తెలియఁబోదు
తెలియఁగోరంగ దెలిసెడిఁ ♦ బాలియుదనుక | కోలఁదియుప్పటికింకను ♦ గలదెనునది.

తే. పూర్వపుణ్యంబుతోడ్పడి ♦ పూనికొన్న | ముందెయనువందునొకవేళ ♦ నందకున్నఁ
జక్కనేసెడి వెనువెంటఁ ♦ జక్కఁగఁదగి | నారదునికట్లు గూడిన ♦ తీరువినుఁడు. ౧౬౯.

నారదుడు గాయకుఁడై గర్వించిన వైనపరాభవము.

సీ. వరుసగంధర్వకి ♦ న్నరులు విద్యాధరు ♦ లచ్చరల్లన్నెప్డు ♦ మెచ్చుకొనఁగ
బాగుబాగని తన్నుఁ ♦ బరిపాటి పలుకుల ♦ గురుఁడు ఘూకేశుఁడె ♦ చ్చరికఁ దెలుప
ఆడనేతుంబురు ♦ నోడించివైచిన ♦ ట్లతిశయపడఁగల్గు ♦ కుతుకమొప్ప
మేనెఱుంగక రాగ ♦ తానపల్లవులన్న ♦ నభ్యాసపటిమచే ♦ నఖిలసరిగమ
కంఠకల్లనాదము విపంచిఁ ♦ గలసునాద | మంచులీనము గావించి ♦ మందతాను
మందరంబుల నెన్నని ♦ పొందికలను ♦ బాడవినిగానబంధుఁడు ♦ పలికెనిట్లు. ౧౭౦.

ఉ. నేరితిచాలకాలమిట ♦ నిష్ఠవసించి మహాస్త్రీగానముం
దేరితి పెద్దపేరుగొన ♦ దేవమునీంద్రుఁడవైన నీకునీ
తీరుపునబ్బుచున్నఁ గను ♦ తింగను స్వర్ణము తావిఁ జెందిన
ట్లౌరహి నింక నీవరుగ ♦ నౌమహిమోన్నతినొందనోసదా. ౧౭౧

కం. గురుఁడిట్లన నారదుఁడనుఁ | బరమామోదంబుతోడ ♦ భాసిల్లంగాఁ
గలిపితివిద్యను నీకే | గురుదక్షిణయేమియిత్తుఁ ♦ గుమురుపుమనియెన్. ౧౭౨.

చం. అనవిని గానబంధుఁడనె ♦ నయ్యమహాత్ముఁడవీవు గాననా
కనువగు దక్షిణేయిడఁగ ♦ నావినుమంబుజసూతికీపవ
ల్చని ప్రళయంబటౌదనుక ♦ సమ్మతినేహరిసంస్మరించుచున
ట్లనుము వరమ్ము నాకదియు ♦ దావహదక్షిణ యొందరించెదన్. ౧౭౩.

ఉ. నావుడు నారదుండనియె ♦ నక్కలినీవటుకోరు టెంతనీ
చేవకుఁ జిత్తశుద్ధికిని ♦ జెందిన భక్తికినట్లు కూడఁగా
లావెయు జాహ్నమచ్యుతుని ♦ లావరిగాథ జియింతు ఋప్పుడా
దేవునియందు తైక్యమును ♦ దృఢము గాలభియించుఁబోయెదన్ ౧౭౪.

వ. అని గురుదక్షిణగాఁ దిన్మనోభీష్టవరప్రదానంబొనరించి నారదుండు స్పర్ధచేఁగాని విద్యవర్ధిల్లదు తుంబురునతిక్రమింపనూనిన మత్సరంబునఁగదా యేనింత మేటిపాటకుండనైతినని కొనుచు సాటిలేనినీటునం బాటికెక్కుధాటి నాకు వాటంబుగ్గా వాటిల్లెనని యుబ్బుచు మార్గంబుగడచుచు స్వర్గపురంబుఁ జేరి యరుగునెడం దుంబురుమందిరాంగణంబునఁ గరంబులు తునిగియుఁ జరణంబులు విరిగియు జంఘలు లేకయు జానువులు గనరాకయు వక్షంబులు మాసియుఁ గుక్షులంబాసియు స్కంధంబులడఁగియు మూర్ధంబులుడిగియుఁ గన్నులుపూడియుఁ గర్ణంబులూడియు నాసంబులు వొఱగియు నాలుకలు చిరిగియు నిట్లనేకభయంకర వికారాకారంబుల బహు శతసంఖ్యాకంబుల భిన్న స్త్రీపురుషకళేబరంబుల హాహానాదవిషాదసంయుతంబులం బొడగాంచి యచ్చెరువంది వివరంబెఱుంగంగోరి వానితో నమ్మునివరుండిట్లనియె. ౧౭౫.

ఉ. ఎవ్వరు మీరలీగతికి ♦ నెట్టులువచ్చితిరేడు నేసెమీ
కివ్వికృతాకృతుల్దెలియ ♦ నేర్పడఁజెప్పుడిజాలిపుట్టునే
చివ్వలనైననిట్లయినఁ ♦ జేరితిరీడకు నెట్టులేఁటికి
న్నివ్వటిలంగ నేకిచోట ♦ నేర్తురు చేయననంగనవ్వియున్. ౧౭౬.

కం. రాగములము రాగిణులము | నీగానంబున నభిన్న ♦ నిజసంధులమై
యీగతికివచ్చినారము | బాగుగఁ దుంబురుఁడువాడొ ♦ బాగొదుమిటన్. ౧౭౭.

కం. నారదనీగానముచేఁ | గ్రూరావస్థలను బొంద ♦ గుతిఁదుంబురుఁడొ
నేరుపునఁదీరుపంగా | నీరీతిని జెడిబ్రదికెద ♦ మేమనునంతన్. ౧౭౮.

వ. పెద్దకాలంబెల్లర నెడఁబాసి విద్యావ్యాసంగంబుఁ జేసి యందుం గృతార్థతఁబడసినట్లు మదికి రూఢికలుగఁ జేసికొనియున్న యాతపసి వెన్నుండు తన్ను వెన్నంటియె యున్నాఁడనియు నన్నెలవునఁ గాన్పించుచిన్నెల్లె నాయన్నపన్నుగడలెయనియుఁ దోఁపనెల్లోపు నోపఁదుగావున నోపికకు లోపంబు తొరసిల్లుటయు. ౧౭౯

ఆ. అడఁగెగర్వమంత ♦ యయ్యగారికిఁ జింత | పొడమెనేమితోఁప ♦ కడలుచల్ల
నల్లనయ్యఁజేరి ♦ యెల్లకృత్యముఁ జెప్పె | వేయుయేఁడ్లడేతుద ♦ కీయదయును. ౧౮౦.

ఆ. ఘనుఁడు నారదుండు ♦ గంధర్వుఁడగు మున్న | మునులయాగమునకుఁ ♦ జనియటఁ గల
స్త్రీలమోహదృష్టిఁ ♦ దేరిచూడఁగమును | ల్యాసమీఁగిదాస ♦ జన్మమెత్తె. ౧౮౧.

తే. పూర్వపుణ్యపుఁబటిమనే ♦ పూనితపము | చేసికడతేరి దేవర్షి ♦ రైయెసాలయని
శీవినొప్పారుననితప్ప ♦ భావమెఱుఁగు | గాననేర్పిష్ణుఁడాతని ♦ గర్వముడుప. ౧౮౨.

ఆ. తలఁచెనట్టివాని ♦ దర్పోద్ధతినిబూని | జరగనీఁగఁమన్నె ♦ జగతివన్నె
కావనొక్కకంటఁ ♦ గనిపట్టియేయుంట | జియ్యతనముపాయఁ ♦ జేసెమాయ. ౧౮౩.

కం. అదటుంచుపాడుమనిదిని | మదముడుగవిభుండుహస్తి ♦ మశకాంతరమౌఁ
గడతుంబురునకునీకనెఁ | బదఁపడిమునిఠక్కుపోఁగఁ ♦ బలికెనతండే. ౧౮౪.

సీ. వత్సరంబునకేమి ♦ మహితగానంబబ్బెఁ ♦ బ్రాప్తానుసారిగా ♦ ఫలితమగును
తుంబురుతెరువేలఁ ♦ దోఁచినమైనీవు ♦ గంధర్వగానము ♦ లడఁగివినుచు
విద్యపెంపొందఁగా ♦ వెలయుచునిట్లుండు ♦ మిప్పటికినిబది ♦ యెనిమిదవది
ద్వాపరంబందునే ♦ ద్వారకఁగృష్ణావ ♦ తారంబుఁదాల్తునా ♦ తరుణమందు
నీవురమ్ముప్పునాకొప్పు ♦ నెలఁతచేతఁ | జక్కసేయింతునీగాన ♦ సరణినంత
తుంబురుఁగూడిపాడఁగాఁ ♦ దోడగుదువు | పెంపులకుఁబోయిమర్యాదఁ ♦ ద్రెంపఁగనకు.

నారదుండు శ్రీకృష్ణభక్తుండయ్యినవిధము.

చం. అనిహరినాఁగనుబ్బుడిగె ♦ వ్యాకులమానఁగనట్టిపట్టిమే
లనువగుఁగానభక్తితగె ♦ నంతట్ఁగానపుపొందికల్లఁదం
దనలనుమానిశ్రీహరిప ♦ దంబుతెయొల్లెడఁబాడుచుండఁగై
కొనియట్లుసత్యలోకమున ♦ కుంజనెనొక్కఁటధాతఁగానఁగన్. ౧౮౬.

ఆ. తాతకల్లఁదెలిపి ♦ తాఁగానమొనర్పింపఁ | బ్రీతుఁడగుచునతఁడు ♦ ప్రియముఁజూపి
విష్ణుమాయఁదెలిపి ♦ వెల్లడిచేయక | చూపెదారియతని ♦ కాపగిదిన్. ౧౮౭.

కం. హాహాహూహూలనఁగా | మాహాత్మ్యముగానమందు ♦ మసఁగినవారి
స్సాహాయ్యంబొనగూర్చి | సాహిత్యముపెంపుగాఁగ ♦ జరగుమటనియెన్. ౧౮౮.

ఉ. అట్టులవేఁటిపాటకుఁడు ♦ నైయుఁరమేశ్వరుమాయపెంపున
న్గట్టిలుఁగంగలేకబలు ♦ కూరిమివిష్ణునికీర్తనంబులే
పట్టునఁబాడుచుండిబహు ♦ భక్తివిశేషతనొప్పితుంబురు
న్మట్టడివైతమన్నయల ♦ మూర్ఖతఁబాసెఁగ్రమక్రమంబుగన్. ౧౮౯.

కం. కృష్ణావతారమందు | న్విష్ణుడుతనుదీర్చుననఁగ ♦ వేడ్యంబగుడుం
గృష్ణాకృష్ణాయనుచునె | కృష్ణునకచ్చెరికచేయఁ ♦ గీర్తనఁబాడున్. ౧౯౦.

కం. పాడుచునానందంబున | నాడంగాఁదొడగుఁజూప ♦ అచ్చెరువందం
గూడండెవ్వరివల్లకి | వీడఁడుమదిలోనభక్తి ♦ వీడండల్లెం. ౧౯౧.

ఆ. నారదుండుమిన్న ♦ నారాయణునిభక్త | వాతఁడుండటున్న ♦ వాసిఁగాంచె
రాగరుచినిభక్తి ♦ రామణీయకమగు | రీతికుదురదింక ♦ నేతపములు. ౧౯౨.

కం. నారదగానాభ్యాసం | బేరెటిఁగినదుడుకుగూర్చు ♦ నేపుడుగంగా
దీరుదురుభక్తులగుటకు | ధారుణిగానంబొకింత ♦ తమకలవడఁగాన్. ౧౯౩.

కం. అనివాల్మీకమహాముని | వినుపింపఁగమానులకిది ♦ విశదంబగుడు
న్వనసీతాజననముహరి | యనుబుట్టఁగనైనదంత ♦ యుఁదెలుపవేనాన్. ౧౯౪.

తన్వి. భూధరజాంభోరుహదినకరశం ♦ భూధరణీధరధరశరదేవా
భూధరచాపాహరదళితమనో ♦ భూధరణీరథసదమలభావా
వేధితపాపాకృతనిగమహయా ♦ విశ్రుతభీకరపురహరవీరా
బోధితమానీంద్రపటలసదయా ♦ పుష్కరకేశకనకనగధీరా.

మదనదర్పణము. సాధసభవసారసాక్షవా ♦ స్వాదిపూజితా
చారుబహుమణిప్రభాఢ్యశే ♦ షహారరాజితా
వారిజరిపుపుష్పమాలికే ♦ సమానివందితా
నారదముఖవేద్యనందిగా ♦ నతాననందితా.

ప్రహరణకలిత. కరధృతకలశా ♦ గళభృతగరళా
తరళితసుయశా ♦ తనుగితబగళా
సురవరసరదా ♦ సురుచిరకరుణా
విరళితపదదా ♦ విధుముఖహరణా.

ఇది శ్రీమన్మేధాదక్షిణామూర్తీశ్వరాక్షీణకరప్రసాదలబ్ధకవితాభాగధేయ
నాదెళ్లపురుషోత్తమ నామధేయబుధవిధేయప్రణీతంబైన
అద్భుతోత్తరరామాయణంబున
తృతీయాశ్వాసము.

శ్రీ శ్రీమేధాదక్షిణామూర్తయేనమః.

చతుర్థాశ్వాసము.

కం. హృతమదనదళితశమనా । సతతాసురవీరకదన ♦ జయశశివదనా
సుతరదనాంచితమండన । హితకైలాసాద్రిసదన ♦ హితసౌఖ్యదనా.

వ. అవధరింపుము వాల్మీకిమహర్షి మునిప్రవరప్రకరంబు నాలోకించి సీతారామావతారవిధానప్రకరణంబు సాకల్యంబుగను బూర్వరామాయణకథా ప్రశంసనంబు సంగ్రహంబుగను జెప్పంబూనియిట్లనియె. ౨.

సీతారామావతారనిరూపణము.

మ. ఒకకార్యంబుఘటింపనైనవిసరం ♦ బూహింపనేమేమిగో
ప్రకటింపంబడనొకతంబులచట ♦ వ్యాసిల్లుసామాన్యమం
దికలోకాధిపులంతవారలిపైపై ♦ నెత్తంగనౌజన్మకె
న్నికకన్నెనియొకారణంబులరయ ♦ న్నిగ్గైనవిట్లొప్పవే? 3.

ఉ. నారదమౌనిశ్రీమతికి ♦ నాడిడుశాపమునింకనిప్పుడీ
శ్రీరమకిచ్చినట్టిదియు ♦ జేరియిటుండఁగనొక్కమౌనిపెం
పారినభక్తిలక్ష్మిసుత ♦ యాటకొనర్చినదీక్షకూడశ్రీ
ధారుణిజాతరాక్షసిజ ♦ తన్మునిపుత్రియునయ్యెసీతనాఁ. ౪.

సీ. సనకసనందను ♦ లసంచారవశమున ♦ వైకుంఠపురిఁజేర ♦ వచ్చిరొకట
కాలవశంబున ♦ ఘనజయవిజయులు ♦ వారినడ్డగింపించి ♦ నారలైరి
ఘోరరాక్షసులయి ♦ కుంభినిజన్మించి ♦ హరిచేతమువ్వారు ♦ హతులుగాఁగ
వారట్లుపుట్టిపెం ♦ పారుతపముఁజేయఁ ♦ దగువీరలునసాధింపఁ ♦ దానుహరియు
నవతరింపంగవలసిన ♦ యదియుఁగూడఁ । దొంటినారదుశాపంబు ♦ జంటచేసి
పూర్వపుణ్యప్రదశరథ ♦ భూమివిభుని । పుత్రకామేష్టిరాముఁడ ♦ న్పుత్రుఁడయ్యె.

కం. సనకసనందనులట్లనఁ । గనెగాంగేయాత్మకీనక ♦ కశిపులనంగా
మునుజయవిజయులుపుట్టిన । ఘనకిటినృహరియునయిహరి ♦ కడతేర్చుటగాఁ. ౬.

సీ. నారాయణోదర ♦ నాళీకసంభవ ♦ ధాతృదేవునియొక ♦ తనయుఁడైన
ఘనపులస్త్యబ్రహ్మ ♦ కనురాగపుత్రుండు ♦ దగువిశ్రవస్సను ♦ ధన్యుఁడొండు

ఆతనితోయముల ♦ యందోర్తుకైకసి ♦ యాపెకుఁబ్రభవించి ♦ రాత్మజులయి
రావణకుంభకర్ణ ♦ రావతారములిట్లు ♦ జయవిజయులమరు ♦ జన్మలరయ
కులమునఘనతైనఁగొఱగాని ♦ గొనకులమర । గరళమబ్ధిపయోరాశిఁ ♦ గలిగినట్టు
లయ్యెమార్పునఘనుడగు ♦ నసమకుశలుఁడు । వినమెప్రహ్లాదుపుట్టువు ♦ వింతగాదె!

తే. కానసెప్పుడుగుణమెన్న ♦ నానుగాని । కులమునసేదానిఘనతకుఁ ♦ గొఱతికన్న
నాతురింపంగరావందు ♦ హానిపొందు । వైపరీత్యంబునేకుజాలి ♦ ఫలమువెతగు. ౮.

కం. అట్టులఁబుట్టినరావణుఁ । డెట్టిమహావైభవముల ♦ నేసఁగెనొయాచొ
ప్పిట్టిదనిమున్నె తెలిపితి । నట్టిదిమతిచెప్పనేల ♦ నధికమువినుఁడా. ౯.

ఎండవానలకెదురెత్తగు రావణుతపము.

ఆ. అతఁడుచేసెఁదపము ♦ నధికనిష్ఠనుబూని । శీఘ్రముగనువరముఁ ♦ జెందఁగోరి
మోటుతనమునాక ♦ పాటులువడిరేయిను । జాచిఘనులెమిగులఁ ♦ జోద్యమంద.

సీ. ఒక్కనాఁటికెయుల్ల ♦ బక్కచర్మపుమేని ♦ జంతువుల్మొకలు ♦ సమసిపోవ
మఱునాఁడిఁకంగొన్ని ♦ చిఱుతతిర్యక్కులుఁ ♦ గుమిలినయాకులుఁ ♦ గూలిపడఁగ
అంతటనొగినిజ ♦ లాశయంబులవెల్ల ♦ నింకఁదద్గతజీవు ♦ లీల్గియడఁగ
అపుడపుమార్గస్థు ♦ లలగృహస్థార్భకు ♦ లుఁగూడనేఁపుతో ♦ లంగిచాఁగ
తీక్ష్ణతరదీప్తిఘృష్టులు ♦ తేజరిల్లె । నాదినట్లయిలలోలోన ♦ నాదరగొన
వేడిగాడుపుచెలరేగి ♦ మాడుపంగ । భువనమంతయ్యుసంతాప ♦ పూరితమ్ముగ. ౧౧.

కం. ఇలనిట్టులఁదపతాపడ । నలనలుదిశలందునాతఁ ♦ డగ్నిజ్వాల
ల్కొలుపుకొనినడుమనెలకొని । బలునియతిందపమొనర్చెఁ ♦ బటిమఁగనితిరే. ౧౨.

సీ. క్రాఁగియుండిననేల ♦ మ్రాగంగనమవగు ♦ వలనునకుసుమును ♦ దొలుకరించి
వనములూర్జనకభు ♦ వనమెల్లవనమయ ♦ మననొనరించియం ♦ తనువిడువక
భోగంబులంబాసి ♦ రోగులైనరులేడ్వ ♦ నేగతిఁదాఁబూనె ♦ నాగుఱిఁబడి
యుఱుముచుమెఱయుచు ♦ వెఱపుగనుసరుచు ♦ నలిగొనిమాషణ ♦ ములనుజేయ
బడుచునైననుపీడని ♦ గదుసువాన । పైనఁబడుచుండఁబ్రక్కపో ♦ టూనఁగొండ
లెక్కపడివడివచ్చున ♦ మ్మక్కయనఁగ । వెల్లువలువాఱునెల్లరుఁ ♦ దల్లడపడ. ౧౩.

కం. అలవర్షకాలమందు । న్సొలయేఱులక్రిందనిల్చి ♦ చేకొఁదపంబా
యలఘుఁడురావణుఁడెంతటి । బలియుండోతెలియుఁడనని ♦ పటిమమునిూరల్. ౧౪.

సీ. బక్కవారలనెల్లఁ ♦ బట్టిపీడించెడి ♦ నెక్కుడిదిదియన ♦ నేకాలవిడి
దుష్టులందును ♦ దూలుచున్నదె యని ♦ త్రుప్పుతుగుడ్డలఁ ♦ గప్పికొన్న
మూలగొందులలోన ♦ వీలొనరుచుకోని ♦ యటదూతీవడకుచు ♦ నండజుండ
కొందుఱుగ్గులవలెఁ ♦ గూర్చుండఁగా నవ్వ ♦ జంతువుల్ముడుగుచు ♦ జడిసిపవఁగ
జరగజడిక్రియె కాఁబోలు ♦ జాగురాక । వేఁగఁబోక్కలఁదగుఁ బ్రొద్దు ♦ నాఁగదినము
లిట్టిశ్రేష్ఠస్వంబులై రాత్రు ♦ లట్టిపెలుఁగ । నెంతనిద్రింపలేవనీ ♦ నంతదిచలి. ౧౫.

కం. ఆశీతకాలమ్మందుజ । లాశయ్యములఁగొంతుబంటి ♦ యంబులఁదగ్గివా
ణీశుంగూర్చితపంబుమ । హాశ్యంబడిచేసెనాతఁ ♦ డాశ్చర్యముగాన్. ౧౬.

చం. పనివడి యాతఁడిట్టులఁద ♦ పంబొనరింపఁగ దానితీవ్రమే
ర్చినభువనంబులెల్లఁగడుఁ ♦ జింతిలసాగెఁ దదద్భుతంబుఁదాఁ
గనుఁగొని పారిజోద్భవుఁడు ♦ గానఁగనయ్యెను వానిమఃతిగలం
ఘనవగునీక్తియుక్తులకు ♦ ధాతరహింగనఁదానుతించెడిన్? ౧౭.

రావణుఁడు బ్రహ్మను నుతించుట.

ఉ. ఓకమలాసనా మునిజ ♦ నోత్తమసద్హృదయాబ్జభాస్కరా
శ్రీకర భారతీరమణ ♦ చిత్తసరోరుహమత్తబంధరా
లోకములన్ సృజించితగు ♦ లోటెఁతెంచియులొట్టవోవఁగాఁ
జేకొని చేసియాపనులె ♦ చేయుదువెల్లెడఁ జిత్రమెన్నఁగన్ ౧౮.

ఉ. అన్ని సృజించినందులకు ♦ నన్నిఁటికిన్ గ్రుఁ ప్రేమఁ జూతువీ
వన్నియు నిన్నెతఁ డిగడు ♦ హామహిమన్ గలవేల్పు మేఁటిగా
నెన్నికొనంగఁ జాతగవి ♦ దేయుగ నెప్పరమేష్టి కొంపతి
న్వన్నెగనింక గొందతిని ♦ వంచనఁ జానవుపూజ్యతేయిదే ౧౯.

ధ్రువకోకిల. కనుక నేనిను నమ్మినాఁడను ♦ గావఁగాదయఁ జూడఁగా
వినుతినీమహనీయకీర్తిని ♦ విడఁగాకొనియాడఁగా
ననుఁగృతార్థునిఁ జేయకుండిన ♦ నాయమా సముపాయమా ?
ఘనుఅదీనులఁ బ్రోవకుండఁగ ♦ గ్రాహ్యమాగణనీయమా? ౨౦.

శ్లో. వందే విశ్వసృజం జగత్స్థితిలయ ప్రఖ్యాతహేతుం ముదా
మౌనీశార్చితపాదపద్మయుగళం వేదార్థవేద్యం విధిం

హేమాద్రిప్రతిమానసుందరతనుం వాణీమనోహారిణం
సత్యాధిష్ఠితసర్వలోకపితరం లోకేశ్వరం శాశ్వతం. ౨౧.

శ్లో. లోకేశశాశ్వతదయాపరపుణ్యమూర్తే । మౌనీంద్రచంద్రవిబుధార్చితపాదపద్మ
కామాపహారిసమసత్వనిధే నమస్తే । వాణీమనఃకుముదపూర్ణశశిన్ ప్రభో హం. ౨౨.

కం. పుట్టింతువు భువనమ్ముల । నిట్టింతువు పెంచియవ్వి ♦ కృపఁగైకొన్న
న్మట్టింతువు సత్పదమును । బట్టింతువు భద్రదశను ♦ భక్తులకున్ జా. ౨౩.

కం. అని వినుతించెడి రావణు । వనజోద్భవుఁడపుడు కాంచి ♦ వాత్సల్యమునం
గని మెచ్చియో యిభక్తా । మనమునఁ దలచునది చెప్పు ♦ మాయనియతఁడుగన్ ౨౪.

తే. నాకునమరత్వమిమ్మని ♦ వీఁకతోడ । రావణుండనుపల్కఁ ♦ గావిధాత
నాకలేదట్టియే నెట్లు ♦ నీకునిత్తు । కోరుమింకొండొకండని ♦ తీఱనుండు ౨౫.

తనకుమార్తెను వలచిన నేతాజచ్చునట్లు రావణుఁడు వరముగొనుట.

కం. అనఁ దనమనమున నున్నది । యనకాచినఫలితమొప్ప ♦ దనియెంచుటచే
వినయమునమరల మ్రొక్కియు । వినుతించియు ననియె నిట్లు ♦ విధి వెలుఁగ గందన్. ౨౬.

ఉ. ఘనమగు కాముకత్వమెదఁ ♦ గ్రందుకొనుం గద నాకు నే నెటే
వనితనుగూడఁ బట్టిననుఁ ♦ బందురుపాటయి దానచాకనా
తనయను భ్రాంతిఁ గూడఁగనఁ ♦ దప్పక ముప్పు పుట్టునట్టులే
మనమున నాపయింగరుణ ♦ మక్కువఁ బెంచి వరంబొసంగవే. ౨౭.

ఆ. అట్టులైననన్ను ♦ నమరులుగిమరులు । చెనకలేరిఁకేమి ♦ మినుకలేరు
నిజకుమారిగవయ ♦ నేఁగోరునంతకు । నాకమరతె కల్గుఁ ♦ గాకిఁకేమి. ౨౮.

ఆ. పుట్టినప్పుడీవు ♦ పెట్టినదుండమే । ల్బల్మిఁగంటినీదు ♦ భక్తుఁడనయి
యైనఁగోరికొందు ♦ నమరాధిపులెవంద్రు । నన్ను మీఱరనుచు ♦ నెన్నికనను. ౨౯.

కం. అని రావణుఁ డడుగంగా । విని యావిధవిస్మయంబు ♦ వెలుపుఁ బెనఁగొనం
గను నీకోరినయాతీ । రున నానని పల్కి తాఁది ♦ రోహితుఁడయ్యెన్. ౩౦.

రావణుండు ముల్లోకములజయించినవిధము.

మ. కృతకృత్యుండయి రావణాసురుఁడు వే ♦ గేహంబు ముత్తేరిసం
తతలింగార్చన వేదపాఠకతలం ♦ దామేటి నానోప్పుచు
న్నృతదిక్పాలక సర్వసంపదుఁడుగా ♦ హేరాళ ధైర్యంబున
న్దితిజానీకముఁ గొంచుఁగాంచె జయము ♦ న్దేదీప్యమానంబుగన్. ౩౧.

సీ. దేవేంద్రుకీవెల్ల ♦ నావికిగానూది ♦ యగ్నిదేవునినిగ్గు ♦ నగ్గడంచి
దండధరుని మెండు ♦ గండగత్తెరనేసి ♦ నిరృతికిఁబరిణతి ♦ విరతిఁజూపి
వరుణునివరణమా ♦ వరణంబులనుబాపి ♦ వాయువునాయువు ♦ వ్రాయఁజేసి
ధనదునిమనుదగు ♦ పెనుదడఁగనదించి ♦ యీశానునినివేశ ♦ నాశనునిచి
గ్రహములన్నింటినొకమూఁక ♦ గృహముఁజేర్చి | ద్వాదశాదిత్యులకుఁబెద్ద ♦ యాదరలిడి
పేరిటులఁగొన్నయందఱి ♦ పేర్మిమాపి | రావణుం డేచ్చె భువనవి ♦ ద్రావణుఁడయి. ౩౨.

చం. భువిఁగలరాజులెల్లరను ♦ భుక్తికిమాకునొసంగుమయ్యయీ
యవనికి వేల్పుమేఁటులన్ ♦ టాచినవీరుఁడవీవువత్తెయూ
జవములుచాలవేయుచు ♦ సైనికరాక్షసులేగియేపుతం
దవిలిజయంబుఁగొన్నఁదన ♦ ధాటిదశాస్యుఁడునించెధాత్రిణిన్ 33.

కం. పాతాళనేతలెల్లరు | నాతాకుడు తెలిసిమున్నె ♦ యాతురపడుచుం
బ్రీతినిగప్పములొసఁగిమ్రు | కేతహతహలందకుండి ♦ రిఁక వివరింపన్. ౩౪.

కం. ముల్లోకంబులుగెలిచిన | యుల్లాసముదక్కనీని ♦ యొకకొంతకునై
యల్లదెదండకవనమునఁ | గొల్లలుగామునుంద్రుముని ♦ కుంజరులనుచున్. ౩౫.

వ. రావణుండేకతంబ నిర్భయంబుగా వెడలి దుర్భరతపోమహిమావిర్భూత సౌఖ్య సందర్భంబులనున్న యానిర్భేద్యులఁ దెలియరిగాన నాస్వర్భానుకోఘుండార్భాటంబులు సేయక సామంబున నిట్లనియె. ౩౬.

రావణుఁడు మునులను మేనిరక్తము గీఱికొన నొప్పించుట.

చం. మునులరటంచునమ్మితగు ♦ గౌరవమీయఁదలంచిమీకు నే
మనవియొనర్పఁబూనితిని ♦ మన్ననఁగైకొనవెంతురేనినా
ఘనతరశంకమొప్పమికిఁ ♦ గామిమునేనుజయించినట్టిలో
ననికొనఁజిహ్వమెద్దొయొక ♦ టారసిచేయసహింత్రెచెప్పుఁడీ. ౩౭.

ఆ. ఆత్మహస్తనఖము ♦ లానిచిమీమేను | లందురక్తమింతో ♦ యంతొకొనఁగ
దృప్తినాకుఁగల్గుఁ ♦ దెల్పరేయదిమీకు | నిష్టమేనొనర్తు ♦ నేమిచేయ. ౩౮.

శా. కాకున్నంబలుబాముతెన్నొపడఁగాఁ ♦ గల్పించుచున్మిమ్ము నే
లోకఘ్నబంధుపసింపనేగిననుమీ ♦ లోచూపులంబోవుచ
య్యోకుయ్యోయనియంగలార్వవినకే ♦ హుంకారముల్సల్పుచు
న్వీఁకన్నష్టములందఁజేయుదుఁగన ♦ నిక్కంపుండుగిన్నఁడనన్. ౩౯.

తే. పలుకకమునంగనెలోన్నశెం ♦ పలుకుగదుర | నీకునాసిరజయుఁడుదా ♦ నీకుఁగన్న
వంతలొనగూర్చునప్పుర ♦ వంతయైన | గతిగలుగఁబోదుశిన్నసం ♦ గతిఁగనంగ. ౪౦.

సీ. తాసమానులలోనఁ ♦ దక్కువదశగన ♦ నలసమానుఁడహాని ♦ సలుపనైన
నద్దివంచనయయి ♦ యుద్దియౌనుపఁగరే ♦ పగలనకల్లెడ ♦ పగలఁబుచ్చు
ఘనుఁడొకానొకవేళఁ ♦ గనలివంచింపంగ ♦ నొంటిగానోనైన ♦ గంటుపడును
అదియుఁబల్వురుగూడఁ ♦ దుదినదుఃఖంబహు ♦ భిన్నహయనగు ♦ బిమ్మిటిడదు
హీనుఁడెపుడున్నరేగుఁదా ♦ నెగ్గుచేయు | వంచనముసాధుఁడందును ♦ వర్తనమిది
యిందులనుగూడనందోల ♦ ముందుమెకద | వంతనాకొప్పఁదగుమన ♦ వంతమకొని. ౪౧.

చం. జయమునమేటినొదున్ని ♦ సత్తువపేర్మిఁదలంచిధీరత
న్వయనముసేసిలోకముల ♦ భాసిలువీరులనుగ్గడంచియే
భయమునులేనిశూరుఁడగు ♦ బ్రహ్మకులీనుఁడునద్వితీయుఁడే
నయమునవొక్కపంగనియె ♦ నర్మిలినొప్పినపర్మమెప్పునే. ౪౨.

కం. ఎద్దెటులనున్నమనమీ | సుద్దినెలోఁబడినమనలఁ ♦ జూచునెపుడుఁదా
ముద్దుగనిటుగాకున్నను | రద్దికిఁదెచ్చెడినిబ్రదుకు ♦ రాఘుడిఁబుచ్చున్. ౪౩.

ఆ. కానవొప్పికోలె ♦ కడుననుపనుచును | నిశ్చయించిమునులు ♦ నియతినీది
సెరపికొనుటెసూకు ♦ నిర్ధారణదశాస్య | పనిఁబడంగఁజూడు ♦ మనినవాఁడు. ౪౪.

కం. తనదక్షిణకరనఖముల | మునులశరీరంబులందు ♦ మెఁగినొకటొకఁటం
జొనిపియస్నగ్బిందువులను | గొనివామకరంబులందుఁ ♦ గూర్చికొనియటన్. ౪౫.

గృత్సమదుడు లక్ష్మినావహించిన కలశమున వాడా నెత్తురు
పోసికైకొనుట.

చం. కనుఁగొనియొక్కకుంభమును ♦ గ్రక్కుననందలరక్తమెల్లఁబో
యనయినఁగాంచిగృత్సమదుఁ ♦ డన్మునియల్లఘటాధినాథుఁడా
ర్చనవినిచీరికింగొనక ♦ శ్రీఘుమతక్కినవారిలోహితం
బునుగొనువానికార్యమునె ♦ పూనెనికేమియువాఁడెఱుంగమిన్. ౪౬.

సీ. అలగృత్సమదుఁడొక్క ♦ బలియుఁడౌకొమర్తుని ♦ మునుగాంచియంతకే ♦ మోదపడక
చిరతపోమహిమచేఁ ♦ జెందినపటిమను ♦ దానుసనూర్తిగాఁ ♦ దల్చికొనియు
దగుకడంకనొనర్పఁ ♦ దనయగాశ్రీదేవి ♦ తనకేర్పడెడివంచు ♦ ననుదినంబు
సాభిమంత్రంబుగా ♦ జలబిందువులపైదు ♦ క్షీరబిందువులైదుఁ ♦ జేర్చునదియె

ఫలముగనుకాలమాసన్న ♦ పడునటంచు । దలఁచికొనితన్నిరీక్షణ ♦ తత్పరుఁడయి
యుండనట్టిఘటంబున ♦ నుంభితమగు । నెత్తురేసియుఁగొనిపోఁగ ♦ నెత్తుదేవ. ౪౭.

కం. కావునగృత్స్నమదుండవు । డావురమతిసైనవాఁడ ♦ టాలించెడినే
వావిరిఁదనకార్యంబును । దావేఁజేసికొనిపోయెఁ ♦ దత్కలశముతోఁ. ౪౮.

దుడుకువాండ్రయాగడపుపనులు.

ఆ. దుడుకువాండ్రకెపుడు ♦ దూరపుయోచన । దూరమగునుగాని ♦ దూఱనగునె
యెన్నియెట్లుపోయి ♦ యేమెగ్గుపుట్టినఁ । దాముతలఁచినంత ♦ కామివిడరు. ౪౯.

కం. యుక్తాయుక్తములెఱుఁగరు । వ్యక్తియెఁకింతయెఘటిల్ల ♦ వాకొనఁజేయం
దవ్యక్తములెయందుచంద్రా । సక్తియెటోయటులెవేటు ♦ చక్కఁజోలమికిన్. ౫౦.

కం. అదియొడ్డిగిలఁగఁదన్నుదు । రిదిబోరగిలంగఁద్రొక్కు ♦ చెగుదురింకె
రెదురైననొదుగకటునిటు । సేదురుగనేనడతురన్న ♦ నేమెఱుఁగమిచేన్. ౫౧.

చం. శమమెదలేమినేరయినఁ ♦ జాలరెఱుంగఁబరాపదల్మహా
శ్రమపడివారలేడ్చినను ♦ జాలియుఁజెందరెఱుంగిలేమినే
తమకపుడెవ్వరేనిదరి ♦ దాకొనినెమ్మదిపుచ్చితెల్పఁగా
నమరినశాంతియప్పుడుమ ♦ హాత్రనినొచ్చుకొనంగఁజూడనో. ౫౨.

ఉ. తిన్ననిబుద్ధిమంతులకె ♦ తీరిదియోరిమిలేమినయ్యెడి
న్మన్నెదయావిహీనుఁడగు ♦ మూర్ఖుఁడురావణుఁడట్టివానికి
యెన్నఁగరానిగొప్పజయ ♦ మేర్పడియుండనిఁకేఁటియోర్పువో
మిన్నునుమన్నుగానకయ ♦ మీఱియుఁకేమెఱుఁగండుచెల్లదే. ౫౩.

తే. కానఁగొనరానికలశంబు ♦ గైకొనియును । జేతులంగఁరక్తమ ♦ టాతురముగఁ
బోయుటేతక్కఁదత్స్వామి ♦ పాగలవినక । కొఱతపనితీర్చిచేరని ♦ ల్కొనియదియును. ౫౪.

వ. ఇట్లుదశకంధరుండు మునిసింధురుల జయించి హారిక్షీరలోహితమిళిత చిత్రవర్ణయుత సారపూరితంబగు నక్కుంభంబుఁగొని నిజపురంబునకరిగి నగరుచొచ్చి సౌధాంతరంబున కక్కమనోహారిణి యగుమందోదరిఁజేరఁబిలిచి మిషగానిట్లనియె. ౫౫.

అదివిషకలశమని రావణుడు సతికిచెప్పి దాపనిచ్చుట.

మ. సనితోయిద్దిగరంబుదీనికొఱకే ♦ వాంఛించియేదీర్ఘకా
లనివాసంబటఁజేసికైకొనితిఁజా ♦ లంగార్యమిద్దానిచే
నొనగూడఁగలదీడలక్ష్యమనసీ ♦ వ్వంచఁగఁగాపాడఁగో
వనువానేపెరవారికీఁదగదటం ♦ చన్నన్భయభ్రాంతయై. ౫౬.

కం. అట్టిదిసురతతిఁతంబుగఁ । బెట్టఁగదాశ్రేయమగును ♦ భేరలకునీఁగా
గుట్టుచెడనింకపాయము । పుట్టంగాఁజెల్లునేలఁ ♦ బూనెదనేనే. ౫౭.

తే. అనుచుమందోదరియెకొని ♦ యద్దియొక్క । గూఢమగుచోటఁదాచియు ♦ గుఱుతుపెట్టి
కొనియటుండంగనాదశా ♦ ననుఁడొకప్డు । దాడివెడలైనుగీర్వాణ ♦ ధామమునకు. ౫౮.

కం మున్నదిజయించియాతఁడు । క్రన్ననమరలంజనంగఁ ♦ గారణమెవరుం
గన్నారుగారువేల్పుల । యన్నులఁజెరగొనసెసుండి ♦ యాశయమెదనో. ౫౯.

రావణుడుస్వర్గమునుండిదేవతాస్త్రీల చెఱగొనిపోవుట.

చం. కడినతఁడట్లువోసురలు ♦ వారిపురుషులెల్లఁగన్నసే
యడలుచుమొన్ననీనడుమ ♦ సాతనిబారినిబడ్డనాఁటియా
బడలికతీరకుండఁగనె ♦ పట్టఁగడంగెడిబమ్మరక్కసుం
డెడయునులేనిపోరులకు ♦ నెక్కుడఁజొత్తుమటంచునేడకో ౬౦.

ఆ. శూరుఁడాతఁడౌటఁ ♦ బోరవచ్చెనటంచు । నమ్మికొంద్రుకాని ♦ యమ్మగువలఁ
బట్టవచ్చినట్టి ♦ పలుగాకియనికొన్న । నిలిచిచత్తురటక ♦ బలలఁగొంద్రు. ౬౧.

తే. కానితమప్రాణధనముల ♦ నానెలవుల । నట్టులసహాయగతిఁబెట్టి ♦ యరుగుదురెటు
తామువోయినవిన్ననే ♦ తామరలెడి । శూరధర్మంబదేయని ♦ వారితలఁపు. ౬౨.

కం. వానిదురూహయెఱుంగక । పోనమరులుదండునల్ల ♦ పురినిల్పియుఁద
న్మానినులఁబట్టుకొనిచనెఁ । దానలసహ్యాద్రిఁజేరి ♦ తరుణులఁగవిసెన్. ౬౩.

వ. తానెత్తివచ్చినయాధాటిపోటెల్ల పాటిమాలినసీటుల సాబోటికోటులకూటమితో వాటంబడఁజేయఁదలంచిన్నగ. ౬౪.

సీ. తమిదీరవేర్వేరఁ ♦ దరుణీమణులనెల్ల ♦ గజిబిజిగొనబిగి ♦ కౌగిఁటనిడు
దశవిధచుంబన ♦ దశకంబులనుజుంబ ♦ శతకంబులయుపరి ♦ మితముగొనుచు
చౌశీతిబంధము ♦ ల్చాతుర్యముకొలంది ♦ వివిధకాంతలతోడ ♦ విరివిగఁగను
బహ్వాసరాస్వాద ♦ పానపుష్టినిమీఱు ♦ చెడమింతయునులేక ♦ యేపెనంగు
తనదుదంతనఖక్షత ♦ ఘట్టములను । పూవుబోండ్లశరీరము ♦ ల్పులిపులియయి
సొమ్మసిల్లినగనబోఁడు ♦ దిమ్మరీఁడు । ఇల్లురాజ్యమునిల్లాలి ♦ నెల్లమఱచి. ౬౫.

చం మునిఁగియదేసదాపనిగ ♦ మోహితుఁడుండటనున్న విన్నయా
తనిసతియల్లగర్హ్యమునఁ ♦ దప్పకముప్పుఘటిల్లువానికం
చనికొనిచింతిలందొడఁగె ♦ నట్లెటకోచనిదేవతావళు
ల్వనఁటనుబొందుచుండిరట ♦ వానిమహోద్ధతిఁజానలట్టులే. ౬౬.

కం. ఎడఁబాసిసురలటడలఁగ। నెఱమయిపతిజూగుగొనుట ♦ కింతియుఁదలఁగా
నెడమియమిసతులడలఁగ। కడనింకొకతలంపుగదుర ♦ నేవాఁడడలుకా. ౬౭.

ఆకలశవిషము మండోదరిత్రాగగా లక్ష్మిగర్భమునబడుట.

ఉ. ఇట్టులఁబెక్కుహారుఁనము ♦ లిల్సక్తరియింపమినచ్చు రాకయే
పట్టునఁగానరామిఁదన ♦ భర్తృనిరాశనుజీవితేచ్ఛపైఁ
బుట్టినరోతఁదద్రమణి ♦ పూర్వవిపాప్తిఘటస్పృహంబడ
గ్గట్టనవద్దిగైకొనను ♦ గొబ్బునఁగ్రోలనునయ్యెనట్లుగాన్. ౬౮.

వ. చిరకాలంబు మగనిఁబాసిన విరాగంబును మరలఁదద్దర్శనంబు లభించుట కల్లయను రూఢియుంబెనగొన భర్తనెడబాసియుఁడుబ్రదుకుకొరోసి యెవ్వరుఁనెఱుఁగకుండఁజత్తమని తననమ్మిన యాకలశ విషమెల్లంద్రాగగా. ౬౯.

శా. ఆమానీంద్రుఁడుచేసియుండినమహా ♦ హర్షప్రయత్నంబునం
దామాదేవియుఁజేరుపడ్డదగుటం ♦ దైత్యాంగనాగర్భమౌఁ
గామున్నందినశాపముంగలిసి తాఁ ♦ గానితమానీంద్రర
క్తామేయంబునదయ్యెనంచుఁజోరఁగా ♦ నందొప్పఁగాఁజొప్పడెన్. ౭౦.

మ. వెలుగొందెన్దిశలెల్లగర్భమునదా ♦ వేశించుశ్రీదేవితో
నలమందోదరిబైటరాఁగనెడివా ♦ రాశ్చర్యమునొందఁగా
ఫలమప్డేకనసైనచిహ్నలొదవం ♦ బ్రాప్తించుటల్గాంచియా
యలివేణీమణివెల్లవాలిమునుపే ♦ యావెల్లవాఱంగనన్. ౭౧.

ఆ. లోనఁజేరియున్న ♦ లోకనాయకిమాయ। మునిఁగియితరవిషముఁ ♦ గొనఁగఁబోక
గర్భమందువెల్గు ♦ ఘనపదార్థపుభార। మాపలేమిదేని ♦ కోపకుండె. ౭౨.

ఆ. దైవచిద్విలాస ♦ ధర్మంబదెట్టిట్టు। కలిసివచ్చుఁజూడుఁ ♦ డలగమనిక
తెలిసినంతరైన ♦ మెలపికోసేరము। కలుగఁగారణములు ♦ గనఁదలఁతుము. ౭౩.

ఆ. చూడఁడింకఁడీని ♦ చోద్యంబదేమానొ। లేరెభూమిదైత్య ♦ నారులింక
మరుగుపెట్టియల్ల ♦ మందోదరికిఁబుట్టఁ। గూఁతురసురపతికిఁ ♦ గోఁతఁగూల్ప. ౭౪.

కం. ఇఁకభూమిజాతఁదొట్టకుఁ। బ్రకరణమెట్లన్నఁదెలియఁ ♦ బలికెదవినుఁడా
యకలంకరావణాంగన। యొకటనికొనవేలోకండ ♦ టొప్పఁగభీతిన్. ౭౫.

శా. అయ్యో యేమి దురాసదంబిదికదా ♦ యన్యాయిఘ్నైనాథుఁడా
సయ్యాటల్గొనెనంచుఁజూఁదలఁచినే ♦ సంప్రీతినీళ్ళంపటం

బెయ్యావహ్యాతుతఁద్రాగియుంటినిదినా ♦ కక్లైనప్రారబ్ధమో
వెయ్యారుల్గనువారువల్కరినను ♦ న్వేద్యంబుగర్భంబుగాన్. ౭౬.

ఆ. తానొకండుతలఁప ♦ దైవమొండుతలంచు। నంద్రులోకులిట్లె ♦ యాటఁగాదె
వేగపడుచునొరుని ♦ వెఱపింపఁగాఁబోయి। వెఱచివచ్చునట్టి ♦ విధమిదయ్యె. ౭౭.

కం. తానెన్నిదుఃప్రవర్తన। లూనియొనర్చినఁబురుషుఁ ♦ డొప్పెడిఘనుఁడై
మానినికళంకిదైనను। హీనులచేఁగూడనింద్య ♦ యేడుగుఁగాదే. ౭౮.

ఉ. ఏనిఁక నేమెఱుంగవిభుఁ ♦ డిచ్చినకుంభగతంబుఁగ్రోలితిం
గాననెగర్భమాయెననఁ ♦ గావిననవ్వరెఁమెల్లవారలుం
దానిఁకనింటిజాడఁగనఁ ♦ దత్పతినన్నునుదన్నునట్టులే
పూనికనెంచియేఁగతికిఁ ♦ బూన్పఁగడంగునొయొందుఁజొత్తునే. ౭౯.

ఆ. కలశసారమతఁడు ♦ తెలిసినదైనను। దన్నువన్నెవెట్ట ♦ నన్నుఁజెనకు
అదిగరళమటంచు ♦ మదినమ్మియేయున్న। నాదుగతులుసెప్ప ♦ రాదుపిదప. ౮౦.

కం. కావునవనిక్కముచెప్పిన। నేవార్యనునమ్మఁబోవ ♦ రెట్లయువను నే
నీవిడుదలఁగనకుండిన। జేవచెడున్సుర్యశంబు ♦ చెందెడినన్నున్. ౮౧.

మందోదరి కనిపూడ్చిన సీతయై జనకునికి దొరకుట.

కం. అనినిశ్చయించియపుడొక। ఘనదివ్యవిమానమెక్కి ♦ గఁగురుక్షేత్రం
బునకేఁగఁగల్దెనటసుతఁ। గనిధారుణిఁబూడ్చిమరలెఁ ♦ గ్రమమెఱిఁగితిరే. ౮౨.

కం. అంబపుఁజందముఁగనమది। కంఠినఁ శ్రేమమునబ్రదుక ♦ ననువౌననుచు
న్మందసముననిడియుంచెను। మందోదరియేరెఱుఁగని ♦ మఱుఁగుననవరిగన్. ౮౩.

ఆ. అంతఁగొంతకాల ♦ మరుగుడునచ్చటు। జనకభూవిభుండు ♦ జన్నమునకు
బాగుగానొనర్ప ♦ సాగంటదున్నింత। బెట్టెదొరకెఁదాఱవ ♦ నట్టెమొఱసె. ౮౪.

సీ. పాపమైయపుడుట్టి ♦ పడ్డట్టినటనగాఁ ♦ గ్యావుక్యావురటంచుఁ ♦ గలిగనేడ్వ
ఎల్లలోఁగొనిచూపు ♦ ఫుల్లాంబుజేక్షణ ♦ మెల్లగాఁగనులప్పు ♦ డల్లఁదెఱచె
అఖిలలోకంబుల ♦ నరసిపోషించుతా ♦ నాహారకాంక్షణ ♦ మపుడుచూపె
భానుబింబోపమ ♦ ప్రతిభను వెలుగొంద ♦ జనకుండుముద్దాడ ♦ సరగఁగొనియె
అపుడుసూనవృష్టి ♦ యాప్రాంతములఁదగ। జనకుఁడెంతెనాప్తె ♦ ఘనతకొంత
తగుదునంచునాకుఁ ♦ దనయగానిదికూడె। బెనిచిఘనతఁగాంతు ♦ ననుచుఁగొనియె.

కం. జనకుఁడు గుణగణనంబున । వెనుకటి యంబరీషు ♦ వెనుబుధ్యుఁడు ప్రీ
గనుకనె యంతటి పుత్రికిఁ । దనయుఁడు నంబరగజగతిఁ ♦ దా సీతాఖ్యన్. ౮౬.

కం. సీత యనంగా నాఁగటి । చేతం బడు బాలకాదె ♦ శ్రీయందుండా
నాతిరునఁ బ్రభవిల్లుట । సీతా నామంబు గలిగి ♦ చెలఁగున రిత్రిన్. ౮౭.

చం. అటమును శ్రీమతీత్వమున ♦ నందినశాపము దానికం బెబ
ల్దిటముగ శ్రీసతీత్వమున ♦ దెప్పర మొప్పఁగ నందినట్టిదా
రటము డుగంగఁ బుట్టి వయి ♦ రంజిలు చింకఁ ద్రివిక్రమార్చన
ల్పటిమను జేయుచుండెఁ దన ♦ భర్తయు తండ్రి గుఁ గాత్మఁ జేదన్. ౮౮.

వ. ఈయవ్వనిస్సుజనకుండు కనుట కాకుండఁగ విశ్వంభరానిక్షిప్తయు మందోదరీగర్భప్రవిష్టయుం గాకయుమండి మహర్షీంద్రాసృక్పూరిత కలశాంతర్గతమాత్రయై రావణు నింటం దత్తలోదరివశంబున నున్న యట్టిసమయంబున. ౮౯.

దేవతలగూడి బ్రహ్మ శ్రీహరిని ప్రార్థించుట.

సీ. అటు రావణుండు స ♦ హ్యాద్రికైతమకాంత ♦ లను గొని పోవఁగాఁ ♦ జనిన సురలు
ఆడకాడకుఁ బాటి ♦ యందఱుం గూడిరి ♦ సత్యలోకాధీశు ♦ సమ్ముఖమున
అంత నాతని తోడ ♦ నంగలార్చిరి తమ ♦ క్షోభంబుఁ దెల్పుచా ♦ క్రూరగతికి
అతఁ డంతయు నెఱుంగు ♦ మతిమంతుఁ డే కాన ♦ నొక్కింత యోచించి ♦ చక్క నరిగి
సురుచిరంబగు వైకుంఠ ♦ పురమునందు । శేషతల్పంబునందువి ♦ శేషదీప్తి
రంజిలుచు నున్న లోకశ ♦ రణ్యుఁ గాంచి । భక్తిజోహారులొనరించి ♦ బ్రహ్మ యనియె.

మహాస్రగ్ధర. ఘనదేహా సర్వభోక్తా ♦ ఘతిమిరతరణీ ♦ కల్పితానేకలోకా
వినతాపుత్రాధిరూఢా ♦ విదళితసురరా ♦ డ్వైరవైరీడనీకా
వనజాతాప్తేందునేత్రా ♦ పరగుణపరదా ♦ వార్ధిగంభీరశూరా
జనకాసత్త్వాధినాథా ♦ సతతశివహితా ♦ స్వర్ణశైలాభధీరా. ౯౧.

కం. కలిగింతువు లోకంబులఁ । నిలఁగింతువ వెల్లమిగులఁ ♦ జేతఃప్రీతిం
దొలఁగింతువంతమునకును । మెలఁగింతువు వాని నీవు ♦ మెలఁగుచు నందున్. ౯౨.

ఉ. రావణుబాధ లోకములు ♦ రాయిడి నొందుచునున్న వక్కటా
యావిధ మేడమున్నెఱుఁగ ♦ నంతటి కాముకుఁ గానలేమెట
వైవర కేమి తెల్పవెస ♦ దివ్యదృగీక్షణఁ గాంచుమిప్డె వే
కావవె కాలవేయనుచుఁ ♦ గన్నదివిన్నదియొక్క చెప్పునన్. ౯౩.

తే. అయ్యకును దెల్పె నాప్రభుఁ ♦ డంతకమును । సతియరిగెఁ గావఁ దాసును ♦ జతపడవలె
నారదోక్తంబు జరిగెడి ♦ తీరుఁ జూడ । ననుచు నున్నాఁడ కావున ♦ నద్ది తెలిపి. ౯౪.

కం. ప్రియమున నిట్లని పలికెను । భయము డుగుఁడు మీర లల్ల ♦ బలియుని శాటు
న్నయమునఁ దునిమెద నిప్పుడ । పయనంబై రాముఁడనఁగఁ ♦ బ్రభవింతు భువిన్. ౯౫.

వ. అనియా పరమేష్ఠిపురస్కారులగు నిఖిలగీర్వాణులను సత్యలోకంబునన నెలవుకొన వెలయిచ్చి యప్పుడిప్పుడమింగల చొప్పరసిన. ౯౬.

శ్రీరామావతారఘట్టము.

సీ. అట్టులు హరి చూచు ♦ పట్టునఁ బట్టిన ♦ దశరథుండను మహా ♦ ధరణిధవుఁడు
పుత్రులఁ గనఁ గోరి ♦ పుత్రకామేష్టియ ♦ క్రతువొండు చేయంగ ♦ జతపడియెను
ఆతని గన్యత ♦ కంబరీషాన్వయ ♦ మందుద్భవించుట ♦ యనువిఁకొకటి
కాఁగ నానారద ♦ ఘనశాపము డుపంగఁ ♦ దగినయట్లుగ నున్నఁ ♦ దగవు నెఱప
పూనికఁ దగి ప్రాజాపత్య ♦ పురుషుఁ డొసఁగి । నట్టి పాయసమందొక్క ♦ యల్పకణము
దాను జేరుడు రాజల్ల ♦ తరుణులకది । పంచియీఁగాను గౌసల్య ♦ పాలదాయె. ౯౭.

కం. ఆగర్భము మహితంబై । బాగుగ వెలుగొందెనందు ♦ భాస్కరదీప్తి
న్నాగేంద్రశయనుఁ డొప్పుడు । యోగులు పతికెఱుకపఱచి ♦ యుత్సాహమునన్. ౯౮.

కం. కౌసల్యకనియె రాము । న్భాసురముఖవిజితసోము ♦ పావననాము
న్వాసరపకులలలాము । న్దాసఖగా రాము రాము ♦ దనుజవిరామున్. ౯౯.

ఆ. కుసుమవృష్టి సురలు ♦ కురిసిరప్పుడు భూమి । నమలమానసులకు ♦ హర్షమబ్బె
నసురవరులగుండె ♦ లవిసెడి విధమున । బలిసె దేవదుందు ♦ భులనినదము. ౧౦౦.

తే. కైకకనియెను భరతుని ♦ ఘనగుణఖని । లక్ష్మణాఖ్యుని భయభక్తి ♦ లక్ష్మణుమతి
యనుఁగుఁదమ్ముని శత్రుఘ్ను ♦ హతకృతఘ్నుఁ । దానుగనియె సుమిత్రయు ♦ తరబడిగల.

సీ. అన్నదమ్ములు వార ♦ లైపరస్పరమును ♦ ప్రేమానుబంధము ♦ ల్పెనయఁగనఁగ
నొకచోటనాడుచు ♦ నొక్కెడఁ బాడుచు ♦ నొక్కచక్కి నెమక్కు ♦ వెక్కువగను
గూడుచు విద్యలు ♦ గూరిమి నేర్చుచు ♦ విలువిద్య క్రమముగా ♦ నలవడఁగను
చిన్నకంబెంబెద్ద ♦ మిన్నయంచన్నట్టె ♦ పన్నియవారల ♦ నెన్నికగన
లేక లేకుండి చిరకాల ♦ మీకొమరులఁ । గొడఁగికన్నట్టి దశరథ ♦ పుడమిపతికి
ముదిమిముదమగుసరుపాయ ♦ మొదవెననఁగ । పదలకాతండ్రిబిడ్డల ♦ వలన మ్రోలఁగు.

దశరథుడు బిడ్డలతో కాలాక్షేపముచేయుట.

కం. వారాడినఁదానాడుచు । వారేయేరీతిఁబలుక ♦ వాకొనుచక్కే
వారలుగూరిమిఁగననౌ । తీరుగనుండెడివిమాపఁ ♦ ద్రిప్పందిరుగుచ్. ౧౦౩.

ఆ. చిన్ననాఁటిపనుల ♦ వన్నియువారల । గూడిచేయుచుండుఁ ♦ గూర్మికొలఁది
వింటివిద్యనేర్చు ♦ చుంటఁగనుంగొని । యలనిపుణతవేగ ♦ వలపరచెడి. ౧౦౪.

ఉ. ఒక్కొకపట్టులందుఁబని ♦ నూహలఁదన్నునుమించినట్టుపెం
పెక్కినబల్మినేఁటునన ♦ హీనపరాక్రమపుష్టిఁగన్నచో
నక్కునఁజేర్చిముద్దుగొని ♦ యంతనెనొచ్చెడిరాజదృష్టిచే
నెక్కుడనుక్కుతక్కునొయిఁ ♦ కేమిదోసంగగునోయటంచెదఁన్. ౧౦౫.

సీ. రాజకార్యంబులు ♦ తాఁజూచుచుండంగ ♦ నడుగుచుపాయము ♦ లున్నదుంవుచుండు
అనువుమాత్రమెకాక ♦ యదిగోప్యధర్మమై ♦ నైహికాముష్మిక ♦ హర్షదమగు
పనినండఁజేసికోఁ ♦ దనుమించుననినమ్మఁ ♦ దన్మతంబునఁబను ♦ ల్దానొనర్చు
గానివెల్లడిసేయఁ ♦ గనడందఱమ్మక్క ♦ యంద్రెడెబిడ్డకుహాని ♦ యౌనొయన్చు
పాలకుండట్టుపసిబిడ్డ ♦ మూలదాచి । కోలెనాయంబటంచునా ♦ లీలగాము
నతఁడుకనుగొంచునతిమోద ♦ మందియుండ । గాధిజుఁడువచ్చెనటకుఁద ♦ ద్భాగకముగ

కం. వచ్చినవిశ్వామిత్రుం । డిచ్చినయర్ఘ్యాదులంది ♦ యిలఁటేనిందా
ముచ్చటలముంచియిట్లను । మచ్చికనెచ్చతికపుచ్చు ♦ మాటగనాటన్. ౧౦౬.

కం ఉపకారకవస్తువుతన । కెపుడబ్బిననొరులకద్ది ♦ యీఁగఁగొనఁగఁదా
నుపకారియనఁగఁబరగెడి । నపవాదంబొరులకీయ ♦ నంటునఁగాంచున్. ౧౦౭.

కం తనవ్యామోహముకొలఁదిని । దనయొద్దనెనిలిపికొన్నఁ ♦ దదుపార్జనచేఁ
బనిఁగనుపొరలుచెడనగుఁ । బనిముట్టటనేచెడుఁదన ♦ పరువుంజెడెడున్. ౧౦౮.

కం. జనసామాన్యపదార్థమె । ఘనుఁడొక్కఁడుముందుఁగాంచుఁ ♦ గడమజనులఁకుం
బనికలిగినప్పుడందఁగ । నొనగూడెడిఁగాదెయన్న ♦ నూకొనుపతికిన్. ౧౦౯.

వ. విశ్వామిత్రుండు నిజాగమనార్థఫలసంధానానుకూల భావగర్భితంబులై పరమధర్మం
బులగు ననేక నయవాక్యంబులు సోదాహరణంబుగా వాకొన్న నూకొనుచు మంద
హాసంబుఁగనుచు మనోరంజకంబులనుచు మెచ్చుకొనుచుఁ దదంతరార్థం బెఱుంగ
కున్న దశరథ్యందనునితో విస్పష్టంబుగా నెఱుకపఱచువాఁడై యాకౌశికుండిట్లనియె.

ఉ. రాముఁడుసర్వలోకమును ♦ రక్షణచేయురమాధినాథుఁడౌ
మామునిలోకనిర్జరస ♦ మర్థకునీఘనుఁదెచ్చికొంటిమీ
భూమికిమార్గమధ్యమునఁ ♦ బుట్టువుఁగాంచితివీవుచాలుమా
కాములువాపికోలిఁకను ♦ గావలయున్విడుమింతనీతనిన్. ౧౧౨.

చం. అనవుడురాజుబెగ్గిలియ ♦ యాయతఁడెక్కుడఁజిన్నవాఁడునేఁ
బనిపడనత్తునంగొనుశు ♦ భంబగుమీకును నాకునన్ననో
జనపతినిన్నుమున్నెఱుగఁ ♦ జాలమొకోయవినిన్నుమమ్మువిం
చినపనులౌటనీతనిన ♦ చీరఁగనచ్చితిఁబంపుమీయిఁకన్. ౧౧౩.

కం. మానవనాయకవిష్ణుఁడు । కూనయునేనింకనీవు ♦ గొప్పనితలఁతే
నీనందనుఁడనికొనెదే । మానాయకుఁడాతఁడరయ ♦ మాపనికైయే. ౧౧౪.

కం. నీపూర్వపుణ్యవశమున । నీపుత్రుండనఁగఁబరగె ♦ నీకిదెఘనతౌ
మాపతిమాపనులకుఁగా । కాపఁగనీకొనెదాన ♦ నాపదమాకో. ౧౧౫.

రామలక్ష్మణులు విశ్వామిత్రువెంట జనుట.

ఆ. వలదనంగవలదు ♦ వడినంపుమనుచును । లక్ష్మణాన్వితునిగ ♦ రాముఁగొంచు
కౌశికుండువోవ ♦ ఘనులువారలుమార్గ । మధ్యముననుగబ్బి ♦ మతకరిఁగని. ౧౧౬.

కం. నాతియనిసంశయింపఁగ । నాతురమునచేయుమనుచు ♦ నమ్మునియనఁగా
నాతాటకవడిఁగూల్చెను । నైతేయాభ్జేభరామ ♦ ధరణిపుజుఁడటన్. ౧౧౭.

కం. విశ్వామిత్రుండీఁగా । విశ్వాసపుగరిమఁగొనిరి ♦ వివిధాస్త్రములా.
విశ్వజ్ఞుఁడైనఁబాస । ప్తాశ్వకులీనుండటగుచుఁ ♦ దగుమనుజుఁడుగాన్. ౧౧౮.

తే. అన్నదమ్ములసూరేందు ♦ లట్లునిలిపి । కొనియభీతిగనామౌని ♦ ఘననియతిని
యోగనిష్ఠనుగూర్చుండ ♦ నాగతిఁగని । దైత్యవీరులుచెలరేగఁ ♦ దక్షణంబ. ౧౧౯.

కం. మునియాగమురక్షింపఁగ । ఘనమారీచునిసుబాహు ♦ గాడఁగనేయ
న్వెనుకఁటిపీఁడపుడీల్గెను । జనిచనివాఁడల్లలంక ♦ చాయుంబడియెన్. ౧౨౦.

ఆ. తండ్రియంతలోనె ♦ తనయులఁగనఁబంపు । దూతలేగుదెంచి ♦ ప్రీతిమాని
చూపిచెప్పినట్టి ♦ యాపలుకులువారి । మీఱియున్కిఁదెల్పఁ ♦ గూరిమిఁగనె. ౧౨౧

కం. మునియప్పుడువినఁగానల । జనకమహీశుండుసీత ♦ సత్పతిఁగొనఁగా
ననువగునొక్కస్వయంవర । మునుమిథిలఘటించెనన్న ♦ ముచ్చటతెలిసెన్. ౧౨౨.

క. ఉపకారులయినవారికి | నుపకారముచేయనయిన ♦ యూహావెడలెనా
తపసియురాట్పుత్రులఁగొని | యపరిమితాహ్లాదమొదవ ♦ నగుడుమిథిలకున్. ౧౨౩.

చ. ఘనమగుభర్తృశాపమునఁ ♦ గల్లయికాలియనేకవర్షము
ల్చనఁజనశాపమోచనపు ♦ జాడకునైనగపొందుగౌతమాం
గనదగురాతిరూపమునఁ ♦ గాలిడెరాముఁడదాయెరామయా
తనిమహిమంబువన్నెగనఁ ♦ దాఁబయటంబడుడాగనేర్చునే. ౧౨౪.

క. అంతటమిథిలానగరికి | సంతసమునఁజేరిరాజ ♦ సన్నిధికిని జో
నంతయుమునిచెవిని రా | జెంతయుసంప్రీతినొంది ♦ యెచ్చుగఁగనియెన్. ౧౨౫.

తే. జరిపెఁదల్లికిశాపమో♦క్షంబటంచు | వినిశతానందుఁడుపొంగి ♦ విశ్వకుఁడయ్యె
గురునిజననికిగతులిచ్చు ♦ గురుఁడటన్న | రాజొనర్చెడిగౌరవ♦పూజఁగనుఁడి. ౧౨౬.

సీ. వడిజానకీస్వయం ♦ వరముఁగాంచెడివేడ్క ♦ బహురాజపుత్రులు ♦ వరగిరిదటా
బలియురుపదివేలు ♦ భటులెత్తితెచ్చిన ♦ హరువిల్లటంబెట్టి ♦ యద్దిచూపి
ఇదియెత్తిమోపెట్ట ♦ విదితవీరుండగు ♦ వతనికిచ్చెదసీత ♦ వనియెరాజు
కొండఱూరకచూడఁ ♦ గొందఱుచనిచూడఁ ♦ గొందఱెత్తఁగఁబోయి ♦ కొందలపడి

శ్రీరాముఁడు హరువిల్లువిరిచి సీతనువరించుట.

రాముఁడలగాధిసుతునిప్రే ♦ రణనులేచి | తొలిప్రదక్షిణనందన ♦ ములనొనర్చి
ధనువుడాకేలనవలీలఁ ♦ దాధరించి | యెక్కుడఁగలాఁగబలిమిని ♦ ముక్కలయ్యె.

ఉ. అందఱువింతనొందిరల ♦ యద్భుతకర్మముఁగాంచిరాజుతా
ముందెస్వయంవరంబనితి ♦ ముద్దుగనీతనికీయనైతియే
చందపుపూవులతోనయిన ♦ సాగెదుఁగాతమటంచుఁగోరుచా
నందమునొందెనాపనిపె ♦ నందనకాతఁడెనాథుఁడౌటచేన్. ౧౨౮.

సీ. శ్రీరామచంద్రుండు ♦ సీతఁజేపట్టెడు ♦ నప్పుడాతనితమ్ము ♦ లలముగురికిఁ
దనకూర్మిపట్టినిం ♦ కనుజునిబిడ్డల ♦ వరుసనిచ్చెదఁబ్రీతిఁ ♦ దరుణులుగను
దశరథాధీశుండు ♦ తరణికులీనుండు ♦ వియ్యమాతనితోడ ♦ వేడ్కఁగందు
ననినిశ్చయించియు ♦ య్యనువునజనకుండు ♦ శుభలేఖనంపుటఁ ♦ జూచిదానఁ
గూర్మిసుతుఁడగురాముని ♦ పేర్మిఁదెలిసి | యమితసంతోషమునమీఱి♦యాయజుఁడు
పెండ్లిపరిధనములతోడఁ ♦ బ్రీతివెడలి | మిథిలఁజేరిసుతులఁగని♦మిసిమికలర. ౧౨౯.

క. బహుతూర్యఘోషములతో | బహువిప్రాశీర్నినాద ♦ పటిమములతోడ
న్బహుమతులనేకములతో | బహువిభవోద్వాహములట ♦ భాసిల్లంగాన్. ౧౩౦.

ఆ. సురలువిరులవాన ♦ కురిసిరప్పట్టున | దేవదుందుభులును ♦ తీవ్రమోగె
ఆడిపాడిరాడ ♦ నచ్చరల్గంధర్వ | లీడసీతరాముఁ ♦ గూడుజాడ. ౧౩౧.

ఉ. బందుగులెందఱో ధరణి ♦ పాలురుఁగూడఁగనెల్లవారికా
నందమమందమైచెలఁగ ♦ నవ్యపదార్థములెన్నియేనితా
విందులఁగూర్చుచున్మతియు ♦ వీనులకింపగుగానమింకనా
పొందికలెన్నియోజనక ♦ భూవిభుఁడప్పుడుకూర్చిమెచ్చుచున్. ౧౩౨.

రాముడు భార్గవుభంగపరచి యయోధ్యజేరుట.

ఆ. కొన్నినాఁడులుండి ♦ కొమరులఁగోడండ్రఁ | గొంచుదశరథేశుఁ ♦ డంచితముగ
దానయోధ్యపురికిఁ ♦ బోనల్లపథమున | దోర్దపరశురాముఁ ♦ డడ్డగించె. ౧౩౩.

సీ. గజగజలాడుచు ♦ ఘనుఁడాదశరథుండు ♦ సంస్తుతింపఁగనుంత ♦ సరకుగొనక
పరగుమద్గురువళి ♦ హరశరాసనఖండ ♦ నోద్దండబాహుని ♦ యుద్ధతిఁగన
వచ్చితినని రాము ♦ నొచ్చునట్లాడుచుఁ ♦ దనవిల్లుమోపెట్టు ♦ మనియెసంగ
రందుండితనలోని ♦ యంశమాతనిఁజేర ♦ శక్తిహీనుండయి ♦ శరణుజొచ్చె
కాలమిట్లీడ్చికొన్పించుఁ ♦ గ్గానిపనుల | దశతొలంగఁగదుర్దశ ♦ వశపడంగ
నెంతవారలకైననీ ♦ వింతయ్యింతె | యట్లురాముండుభార్గవు ♦ నదరడంచె. ౧౩౪.

ఉ. చేరిరయోధ్యపట్టణము ♦ చిత్రితమైయదిమున్నెయొప్పఁగా
వారలవైభవంబునకు ♦ వాసిగనుండెనుపౌరభామిను
ల్హారతులిచ్చిపాడుచున ♦ టాచుచుఁజూచుచుమెచ్చుచుండుసా
తీరునలోనిహర్మ్యములఁ ♦ దేజరిలంగనిహాయినుండఁగన్. ౧౩౫.

ఉ. సీతనుఁగూడిరాముఁడెదఁ ♦ జెందినహర్షపుఁబేర్మితోడఁదా
నాతలిదండ్రులెంతయుమ ♦ హామదమందుచుఁగాంచుచుండఁగాఁ
బ్రీతినిదన్నుభక్తిఁగను ♦ పిన్నలఁదమ్ములఁజూచుచుండియా
భూతలమెల్లనేలఁగల ♦ పొందికలంగనుపట్టుచుండియున్. ౧౩౬.

చ. తముఁగనిసర్వసౌఖ్యమును ♦ ధాత్రినెపొందెడిఖ్యాతిటెత్తండ్రిచి
త్తమురహిఁబెంపుసేయఁగల ♦ తత్పరిపాలనకార్యపుంజము

ల్కృమమగుధర్మమార్గమునఁ ♦ గాఁగలరీతులుపన్యసించుచో
సమయముగానెఱింగిబుధ ♦ సమ్మతినీయువరాజ్యమెన్నఁగన్. ౧౩౭.

తే. అంతలోఁజిత్రమారాముఁ ♦ డంతఘనుఁడె | కాఁగలట్టిదోసంగుల ♦ కారణముగ
మేంథరనుగైకదాసిని ♦ మంకుఁదన్నె | నద్దితానేగిదొరసాని ♦ బుద్ధిచెఱుప. ౧౩౮.

సీ. పురముశృంగారించి ♦ పూర్ణప్రయత్నము ♦ త్తమిఁగూర్చినాథుండు ♦ తనకుఁజెప్పఁ
గాఁగైకపూర్వము ♦ తాఁగోరువరముల ♦ నప్పుడీఁగారాము ♦ నటవికనుప
భరతునాయువరాజ్య ♦ పట్టభద్రునిఁజేయఁ ♦ గోరుడు రాజాడఁ ♦ గూలెవినసె
రాముఁడుజనకవా ♦ గ్రక్షణకటవికి ♦ రామలక్ష్మణులతోఁ ♦ దామునుజనె
పుత్రశోకంబునసెరాజు ♦ పుడమివిడిచె | భరతశత్రుఘ్నులిలుసేరి ♦ పరితపింప
నయ్యెరాముఁడుచిత్రకూ ♦ టాద్రిఁజేర | నటకుభరతాదులెల్లరు ♦ నార్తినరుగ. ౧౩౯.

కం. దాకిగుహుఁడడ్డగింపఁగ | నారసితన్నీతిలజ్జ ♦ నంతతెలిపిపో
మీాతీనలక్ష్మణుశాంతిం | గూరుచునన్నన్భరతుఁడు ♦ గూడియొఱఁగినన్. ౧౪౦.

ఆ. గ్రుచ్చియెత్తిప్రేమఁ ♦ గూర్చిరాఁగతమెన్నఁ | దండ్రిమృతినిదెల్పి ♦ తన్నుఁబిలువ
పైతృకంబునాఁడ ♦ నేతెర్చియనుజుతో | రానటంచుఁదెల్ప ♦ రహినిటనియె. ౧౪౧.

మాతాపితృగురుభక్తివరిమని చిత్రకూటమునశ్రీరామునుపన్యాసము.

కం. ఘనదేవతలెటనోకల | రనికొనుజనులకునుగాన ♦ నయ్యెడివార
ల్జననీజనకులుగురువులె | యనయమువారలఁగనంగ ♦ నౌబహుభక్తిన్. ౧౪౨.

కం. సృష్టిస్థితిలయకర్తలు | నిష్టార్థములింకనెన్న ♦ హేయాఘఘ్నుల్.
స్పష్టముగఁదత్సమానులు | దృష్టింబడరితరులందు ♦ దివిభువులందున్. ౧౪౩.

కం. అతరబడివారేమన | నాతీరునఁజేయకున్న ♦ నఘముఁడకాఁడే
భీతిన్నె జననీజన | కాతీతుఁడఁగాకవార ♦ లన్నదొనర్తున్. ౧౪౪.

సీ. జననిసద్భక్తితోఁ ♦ గనకుండువాఁడును ♦ జనకునిబంధన ♦ ల్జరుపకుండి
యాతనికంటెఁదా ♦ నేతునెచ్చనికొను ♦ మూఢుఁడుస్వోగ్రహులు ♦ మోఘులరయ
గురులుబోధింపంగఁ ♦ బెరలర్థములెఱింగి ♦ యవిచేయునగములు ♦ నట్లెకార
మాతృపిత్రాచార్య ♦ మతములనడవంగ ♦ నుత్తరవృద్ధికి ♦ యుక్తపథము
అటులఁగాకున్ననంతక ♦ భటులుమీాతి | యింతకంటెనునుకారు ♦ లేరికోరి
తద్విరోధముఁగన్నకృ ♦ తఘ్నుఁడనని | సమ్మటలపోటులేయక ♦ డిమ్మకొనఁగ?

కం. ప్రాపంచకధర్మంబుల | నోపిసదాయనుభవించు ♦ నుత్తమ్ముడైత
న్నె పునఁబెట్టఁగఁజెప్పెడి | ప్రాపకులలవారిపల్కు ♦ పాటింపవలెన్. ౧౪౬.

ఆ. అపుడుకష్టమైన ♦ నపరిమితోత్సాహ | దాయియగునుముందు ♦ దానవొందు
నిహసుఖమ్ముకొంత ♦ యిఁకఁబరముమఱింత | తల్లిదండ్రిగురుల ♦ ధర్మమునన. ౧౪౭.

తే. కానమరలనటంచును ♦ దానుదాల్చు | పాదుకలనిచ్చి రాజ్యమా ♦ ప్లాదుకొనఁగ
భరతుఁబోఁగోరపుచ్చియా ♦ తరుణముందె | తల్లులంబరపెనట్టులే ♦ యెల్లవారి. ౧౪౮.

చం. జననిని దండ్రినిగ్గురునిఁ ♦ జక్కఁగఁగొల్చుచువారు వల్కుచో
ప్పునఁదగఁబున్నెముండఁగను ♦ బొందెడులాభములెన్నియేనినా
యనువటుజన్నమేల్తపము ♦ యాత్రలుసేల్పినరాదురాదిఁకే
ఘనతనహింపనైననను ♦ గాదెమహాత్ముఁడురాముఁడెల్లెడన్. ౧౪౯.

సీతారామలక్ష్మణుల యరణ్యవాసము.

ఉ. అచ్చటువాసియేగిరిఁక ♦ నన్నయుఁదమ్ముఁడునన్నుఁగూడియా
ముచ్చటలాడికొంచునట ♦ ముచ్చటగాఁదగునవ్వియివ్విబ
ల్మచ్చికఁజూచుచేఁగనెడ ♦ మానినికోరినవెల్లఁదెచ్చియం
దిచ్చుచునిచ్చలుందిరుగు ♦ చిచ్చటనచ్చటఁజొచ్చివచ్చుచున్. ౧౫౦.

కం. జనకజమునుగొనిడించియు | ననుజుందనునెత్తికొనఁగ ♦ నాదుర్గాఘు
ఘ్నునతరబాహువులనుబో | రునఁద్రుంచివధించెనలని ♦ రోధువిరాధున్. ౧౫౧.

తే. మునులయాశ్రమములుగాంచు ♦ చునుజనిచని | యలజటాయువుఁదమజన ♦ కాప్తుఁడెలిసి
యొక్కచోఁబర్ణశాలఁదా ♦ మొనరిచికొని | యుంచుసౌమిత్రిజంబుని ♦ ద్రుంచుటగుడు.

చం. అలదితిజగ్నిమాతయుద ♦ శాస్యునిచెల్లెలుచుప్పనాతిరా
జులఁగనిమోహముందెలుప ♦ శూరుఁడులక్ష్మణుఁడాకటారితో
నలసతికర్ణనాసికల ♦ నంటఁగఁగోసివిడంగనార్చుచుం
దొలిచనియాడనొప్పఖర ♦ దూషణముఖ్యులఁదోడబుట్టులన్. ౧౫౩.

కం. పదునాల్గువేలరధికుల | యధిపులఁబురికొల్పవారి ♦ నందరినపుడే
కదనమునసురుముచేసెం | గదశ్రీరాముండుజగము ♦ కడువెఱగువడన్. ౧౫౪

ఆ. పెద్దయన్నమిగుల ♦ గద్దటికాఁడౌట | లంకకేగితగిన ♦ లాగుననన
మాయలాఁడతండు ♦ మారీచమృగముగాఁ | బనుపదానివెంటఁ ♦ బడెవిభుండు. ౧౫౫

ఆ. తుదకురోసియేయ ♦ నదిరొదహాసీత | లక్ష్మణాయటన్న ♦ లక్ష్మణునటు
పుచ్చిసీతయుండ ♦ బిచ్చపువేసాన | రావణుండువెలసి ♦ రమణిఁగొనియె. ౧౫౬.

కం. త్రోవజటాయువటడ్డము | గావచ్చియనేకవిధులఁ ♦ గలవరపేఱప
న్రావణుఁడుమోసపఱుపను | లావరివాఁడగుచుఖగము ♦ లావుడిపిచనెన్. ౧౫౭.

ఆ. అంతఁబర్ణశాల ♦ కన్నదమ్ములువచ్చి | యింతిఁగానలేక ♦ చింతమునిఁగి
మూర్ఛవోయెఁబతియు♦మునుకొనియనుజుండు | నగచెఁదెలిసిరాముఁ♦డుగడుఁబొగలె.

కం. నారదపర్వతులొందిన | తీరునవిరహాగ్నిఁగ్రాఁగి ♦ తెలియుమినొప్పు
న్జేరెచెననుజుఁడుపంపా | తీరమునకుఁగొంతసేద ♦ దేరఁగనుటకున్. ౧౫౯.

అంతమరింతగా ♦ నార్భాటపడకుండ ♦ విరహమునడిత్రెంపు ♦ లూరయవలసె
ఆజటాయువుఁగన ♦ నంతయువివరించి ♦ కడకీల్గనగ్నిసం ♦ స్కారణజరిగె
అటుకబంధునిబారి ♦ నన్నదమ్ములువడి ♦ పట్టునవానిఁగూ ♦ ల్పంగనాయె
శబరియాశ్రమముత ♦ త్సతిచవిగనియిచ్చు ♦ ఫలములుగనుతిను ♦ పనులివాయె
ఇన్నియేఁటికిఁజేపట్టి ♦ యున్నవాఁడు | కూర్మితమ్ముఁడుపలుమేలు ♦గుదురుపఱుప
లోకసామాన్యవిరహమే ♦ తాకుడుగనె | గాకయుండినవారల ♦ పోకలెయగు. ౧౬౦.

కం. ఎట్టెట్టులొకట్టడిగని | నిట్టూరుపుమాత్రమొదవ ♦ నెలఁతఁదలఁచుచుం
బుట్టెడివిషయములెఱుఁగుచుఁ | బట్టినపనిచేయఁగల్గు ♦ పాటిగనుండన్. ౧౬౧.

ఉ. అంజనిగర్భశుక్తినగు ♦ నచ్చపుముత్తెమనంగస్వచ్ఛత
న్రంజిలుభానుమండలము ♦ రాసముచేసెడినన్నధీధితిం
గంజరుహాండభాండములఁ♦ గందుకకేళులుసల్పునన్నబ
ల్మింజనుదెంచెనచ్చటికి ♦ లీలఁబ్రభంజనపుత్రుఁడయ్యెడన్. ౧౬౨.

శ్రీరాముని విశ్వరూపము హనుమంతుడునుతించుట.

ఆ. కనఁగఁగల్గెహనుమ ♦ ఘనుఁడగురాముని | యందువిశ్వరూప ♦ మద్భుతముగ
పుట్టినప్డెతెలిసి ♦ పట్టుదలంగొని | భక్తినున్నయట్టి ♦ పటిమఁబట్టి. ౧౬౩.

కం. ఈతఁడెరాముండౌనాఁ | చేతోగోచరమిటయ్యెఁ ♦ జేయుదునుతులం
చీతీరునఁబల్కెడిఁదన | చేతులుజోడించిశిరసుఁ ♦ జేర్చిమహాస్థన్. ౧౬౪.

ఉ. ఏతఁడువిశ్వకర్తయుఁడ ♦ నేకవిధాయకభర్తహర్తయా
నేతఁడుబ్రహ్మవిష్ణులన ♦ నీశ్వరుఁడౌననొప్పునొక్కఁడై

యేతఁడుసర్వమందుఁదగి ♦ యెన్నసమస్తములోనడాచునో
యాతనిసర్వనేతనిను ♦ నద్భుతరూపుఁగనంగఁగంటినే. ౧౬౫.

ఉ. ఓమహిమావిశేషనిను ♦ నొక్కనిరెండవసాటిలేనిబ
ల్స్వామినినిర్వికారునఘు ♦ సంహరుసర్వచరాచరంబుల
న్నీమహనీయరూపమున ♦ నిల్పిభరించువిధంబుఁగందునా
నామహితప్రపంచగత ♦ నవ్యపదార్థములీడనొప్పెడిన్. ౧౬౬.

ఉ. జౌనవుదుస్తమోహస్తముఁడ ♦ వత్సరలక్షకదివ్యరూపసం
ధానముఁగంటిమంటిరఘుఁ ♦ దాపకభక్తుఁడనైఘరందగ
న్నేనిటుపుట్టినట్టువిని ♦ నిత్యమునిన్నెదనమ్మికొల్తుఁగా
నానియతంబుపెంపుగన ♦ నమ్మికనెమ్మదిఁగ్రమ్ముసమ్మిఁకన్. ౧౬౭.

పంచ. పరాత్పరామహాత్మనిన్నుఁ ♦ బ్రస్తుతించుపాటినే
దురాపతాపమ్ముల్హరించు ♦ దువ్వయైనసాటినే
తిరంబుగామదిన్నిసేఁడు ♦ తృప్తితోడనెంచిన
న్పిఱానవానిమేఁటిఁజేతు ♦ ప్రీతిగాఁదలంచినన్. ౧౬౮.

మత్తకో. ఓసనాతనశాశ్వతాజగ ♦ ముద్ధరింతుకదాసదా
భాసమానమచింత్యమవ్యయ ♦ భావరూపమిదొఁగదా
నీసమానమిఁకుండనేర్చునె ♦ నిండియుందువిటంతలో
వాసికెక్కుదుచిన్మయుండన ♦ వారువీరనునంతలో. ౧౬౯.

కం. కలుగుదుతలఁచినచొప్పున | మెలఁగుదుమహదణువులందు ♦ మీఱియొకగతిం
జెలఁగుదువెప్పుడునెచ్చటఁ | దొలఁగుదురేనిన్నుఁదెలియఁ ♦ దుష్టింబుష్టిన్? ౧౭౦.

కం. అనిసాగిలఁబడిధ్యానము | కొనసాగించుచుమ్మదంబుఁ ♦ గొనిలేవంగాఁ
గనిరామచంద్రుసానుజుఁ | దనుఁదెలిపియువారిఁదెలియు♦తత్కపివరుతోన్. ౧౭౧.

ఆ. రాముఁడనిరయోఁదనదు ♦ రమణిరావణహృత | యయ్యెనంచునతఁడు♦నంతఁబ్రభుఁడు
నవ్వికొనిరిదాని ♦ నాశెమొఱింగిన | మాయసీతకాని ♦ మావిడదని. ౧౭౨.

ఆ. మాయమానవుండు ♦ చేయనేయదిపూని | చేయుమన్నదల్లఁ ♦ జేయుదురహో
మేఁటిమంటనితని ♦ కొటకేమునుబుట్టి | యుంటిఁగానబల్కఁ♦గంటిదాన. ౧౭౩

శ్రీరాముడు సుగ్రీవార్థ్తతవాలిం ద్రుంచుట.

కం. హనుమంతుఁడిట్లులనుకొని । తనమూఁపులవారిఁగొంచుఁ ♦ దరణిజుతోడ
స్ఖనమైత్రిసెరపి రాముని । కనురక్తుండయ్యెఁ దెలియ ♦ ననుబంధముశక్. ౧౨౪.

ఉ. ఏరిని లెక్కసేయఁడత ♦ డెన్నికఁగన్నమహానుభావుఁడాఁ
దీరుపుఁగాంచె విద్యలను ♦ ధీరతశూరత బ్రహ్మవేత్తృతం
గూరిమినాంజనేయుఁ డెదఁ ♦ గూర్చిన దేవుఁడుకొంచెమానెయర
చారయఁబోరు రామమహి ♦ మాతిశయంబును నమ్మి యెల్లరుక్. ౧౨౫.

తే. తాళసప్తకమునుగూల్చు ♦ లీలఁజూపి । వాలినట్టులెయొక కోలఁ ♦ గూలనేసి
పరగసుగ్రీవునకు రాజ్య ♦ పదమునిచ్చి । వాయుజుని రాముఁడబలను ♦ రోయఁబనిచె. ౧౨౬.

ఆ. వాలిఁబాసి తార ♦ వడిశపించుట । మరలసీతభూమిఁ ♦ జేరఁగవిరహ
మద్భుతముగ రాముఁ ♦ డందెడిఁగంటిరే । యనుభవింత్రు ఘనులు ♦ నర్థఫలము. ౧౨౭.

కం. మునుజేసినకర్మంబుల । నొనగూడినమంచిచెడుగు ♦ లొందక విడువే
ఘనుసైననల్పునైనను । గనుగానకొనర్తురిట్టి ♦ కర్మములైనక్. ౧౨౮.

ఆ. అనుభవించునప్పు ♦ డా బ్రహ్మదేవునిఁ । దిట్టుచుంద్రు నరులు ♦ గుట్టెఱుఁగరొ
తొల్లిచేసినంత ♦ మొల్లలోముడిగిన । దట్టెపాలఁబడియె ♦ ననుకొనఁదగు. ౧౨౯.

హనుమంతుడు సీతంగాంచి రామునకు దెల్పుట.

చం. పనిచిన వాయుపుత్రుఁడల ♦ పంక్తిముఖాశ్రయమైన లంకకై
వననిధిదాటి యేగుడును ♦ వాలికకోఁటలనడ్డ వచ్చునా
ఘనబలలంఖిణింబొలిపి ♦ కాంచిమహీజనటక్షయాదులం
దునిమియులంకఁగాల్చి విభు ♦ తోడసమస్తము వచ్చి చెప్పినక్. ౧౩౦.

చం. తరుచరకోట్లఁగూర్చుకొని ♦ తద్రవిపుత్రుఁడుతోడు రాఁగనం
బరధరమగ్నగహ్వరము ♦ భ్రమ్మినధూళిమహానినాదము
ల్తఱుచుగనేమిగానవినఁ ♦ దాళవుకన్నెవులెంతవారికా
యురువడినేగి రాజలధి ♦ యుద్ధతిమించుమటొక్క వార్థినాక్. ౧౩౧.

ఆ. రాము నెత్తికొనియె ♦ రహిఁమరుతాత్మనుండు । అట్టెలక్ష్మణార్యు ♦ నంగదుండు
ఉబ్బిజలధిఁజేరఁ ♦ గొబ్బునబలమెల్ల । విడిసెనాడదిగిరి ♦ విభులుగూడ. ౧౩౨.

ఉ. తమ్ముని జూచి రాఘవుఁడు ♦ తావకశక్తిఁ గపీంద్రులబ్ధిఁదా
మిమ్ముగఁదాఁటఁగే యుపాయ ♦ నెంతయు సంతసమందియాతఁడా

త్రమ్మునభక్తితో జలధిఁ ♦ బ్రార్థనఁజేయఁదొడంగెనెంతకు
న్నెమ్మదిమాటలన్వినని ♦ నిశ్చయమేర్పడఁబుట్టునుగ్రతక్. ౧౩౩

లక్ష్మణుండబ్ధినిం కింపరాముడుపూరించి సేతువుకట్టించుట.

సీ. కోపించిసౌమిత్రి ♦ యాపట్టునఁబయోధిఁ ♦ దాడుముకంగాంచె ♦ తచ్ఛరీర
తాపంబజలమెల్లఁ ♦ ద్వరహరియింపంగ ♦ గుల్లలునాచులు ♦ వెల్లడివడె
అందుండుజంతువు ♦ లమితరత్నంబులు ♦ ధాగినదానవా ♦ ధములునట్లె
కాఁగవిస్మయమంది ♦ కడుబొబ్బలిడిరెల్ల ♦ వానరుల్లక్ష్మణు ♦ వన్నెనెన్న
దిశలుహాహాయటంచునే ♦ దిమ్ముగొనియె । దేవలోకంబువారెల్ల ♦ దిగులువడిరి
మానులొక్కడస్వస్తియ ♦ న్మంగళోక్తి । పలుకరాముండువినికొంత ♦ భయముదక్క

శా. అన్నా లక్ష్మణ యెంతచేసితివి నే ♦ నన్యాయినైపోయితే
యెన్నన్ స్వామిమహాపరాక్రమమునీ ♦ వీయబ్ధిపైఁజూపఁగాఁ
దన్నష్టంబదిపొందెలోకమునన ♦ న్నారావియోగార్తిచే
నెన్నెఁగూడనిట్లుచేసితినన ♦ న్నేయంబునాజన్మమా. ౧౩౫.

కం కాంతనుబాసితిదీనన । యెంతలొపుట్టెడినిఁకెట్టు ♦ లెడ్డేమానో
వింత బ్రదుకాయెనాదని । చింతించెం బ్రభుఁడుజలధి ♦ చేరఁగనశ్రుల్. ౧౩౬.

కం అనుజునిపనికచ్చెరువడు । వనచరుల భ్రమనమునుఁగ ♦ వడిన బ్రాశి
స్తొనదొనజేరినయశ్రులఁ । గనమునుపటిజలధనిండె ♦ గదయంతటితోన్. ౧౩౭.

కం పోకార్చిశోకమాపతి । వీఁకసముద్రోక్తవిధిని ♦ వివిధాద్రులతో
నాకంధబంధనంబును । వాకొననేచేసిరపుడు ♦ వానరవీరుల్. ౧౩౮.

చం. ఘనహనుమానుదేవుఁడని ♦ కల్గిననమ్మకమట్టులుండనీ
పనులనుగాంచివానరులు ♦ బాగుగవారియమానుషత్వముం
గనుఁగొనిభక్తిమీఱితమ ♦ కాయములైనఁదొఱంగియెంతయోఁ
బనినొనరింతమంచుఁదగు ♦ పట్టుదలంగొనియుండిరంతటక్. ౧౩౯.

శ్రీరాముడు విభీషణునాదరించుట.

వ. లంకాపురంబున రావణాసురుండు కొలువుతీర్చి చారులవలన వానర వీరులంగూర్చి కొని లక్ష్మణాన్వితుండగు శ్రీరామచంద్రుండు తమపైదాడి వెడలివచ్చుచుండు వార్తం దెలసి మంత్రులను సేనాధిపతుల రెచ్చరించి యుద్ధప్రయత్నంబుల నుండనియ మించునెడ. ౧౪౦.

కం. దోషమువిడుసీతనునా । దూషించియటన్నసేన్న ♦ దుడుకైయపుడా
రోషమునలంక వెడలువి । భీషణురాముండుసేర్చెఁ ♦ బ్రియమునవంతన్. ౧౯౧.

ఆ. జలధిదాఁటిలంక ♦ సరగఁబ్రవేశింప । మున్నురావణుండ ♦ టున్నజాడఁ
గన్నరవిజుఁడతని ♦ ఘనుఁడాతఁడాతని । బట్టియొక్కపెట్ట ♦ కొట్టికొనియె. ౧౯౨.

రావణాది సింహళక్రూరాసుర సంహారము.

తే. ఆమహాకాయునతికాయు ♦ నలనికుంభుఁ । గుంభుధూమ్రాక్షుమకరాక్షు ♦ గ్రూరదంష్ట్రు
నగ్నివర్ణునకంపను ♦ వ్యాళరోము । ఖడ్గవృశ్చికరోమాది ♦ ఘనులఁద్రుంచి. ౧౯౩.

ఉ. పేరుగలాఁడురావణుని ♦ పెద్దకుమారుఁడటింద్రజిత్తుతా
నేరుచుమాయలెన్నయిన ♦ నెవ్వగఁబుచ్చెనుమూఁడుమాఱులా
వీరులఁబోరలక్ష్మణుని ♦ వేడిశరంబులఁగ్రాగెదాననే
మీఱుటలారెరాక్షసుల ♦ మేటికినప్పుడెసామ్ముచావుగన్. ౧౯౪.

ఆ. కుంభకర్ణమేలు ♦ కొల్వనాతఁడువచ్చి ♦ కపులమ్రింగఁదొడఁగెఁ ♦ గానివారు
ముక్కురములఁజెవుల ♦ గ్రక్కునవెడలిరి । కడకురాముచేత ♦ మడిసెవాఁడు. ౧౯౫.

కం. ఇరుమార్లుకేసరిసుతుఁడు । ద్వరసంజీవనినలసిన ♦ వడిగొనితెచ్చెం
దరుచరులుబ్రదికిరొక్కట । వరలక్ష్మణుఁడొకఁటరాము ♦ వనఁటలుడుగఁగన్. ౧౯౬.

శా. ముమ్మాటెంతయుముమ్మరమ్మునమహా ♦ మోహభ్రమాభీతిదం
బమ్మాయాసమరప్రవీణతనుద ♦ మ్మాయాసపెట్టెంగదా
యమ్మర్త్యాళవవీరుఁడైంద్రదరగమం ♦ దారాముఁడప్పైక్కియొ
క్కమ్మైయందుదగూలెఁగాదెవిభుబ్ర ♦ హ్మాదుల్ప్రశంసింపఁగన్. ౧౯౭.

కం. అలలంకారాజ్యమునకు । బలియువిభీషణునిఁగట్టి ♦ పట్టంబనుచు
న్జలజాక్షుండనుపంగా । సలలితగతినద్దొనర్చె ♦ సౌమిత్రియటన్. ౧౯౮.

సీతనుబరీక్షించికొని రాముడయోధ్యజేరి రాజగుట.

ఉ. అంతవిభీషణుండునన ♦ జాక్షినిజానకిఁదెచ్చియీఁగభూ
కాంతుఁడురామచంద్రుఁడల ♦ కాంతఁబరీక్షకునగ్నికుండమం
దెంతయువింతనాఁడగల ♦ యెల్లరుసూడఁజొరంగఁజేసితా
సంతసమందికైకొనియె ♦ సర్వసురల్మునులున్నతింపఁగన్. ౧౯౯.

తే. పుష్పకంబందురాముండు ♦ బుధనుతుండు । కోట్లకోలఁదులనందొఱఁ ♦ గూడియెక్కి
భరతుఁడామోదభరితుఁ ♦ పరగుసరణి । నెదురుకొనికొనిపోవంగ ♦ నిల్లుసేరి.

తే. తల్లులకుమ్రొక్కితక్కిన ♦ యెల్లరదయఁ । గాంచితమ్ములఁబ్రేమించి ♦ కడఁకవారు
తన్నుఁదమిదీఱసేవింప ♦ ధన్యతఁగని । యున్నసుముహూర్తమారసి ♦ యుత్సహించి.

కం. శిష్టవరుఁడౌవశిష్ఠుఁడు । శిష్టినిబహునదులజలముఁ ♦ జేర్పించియుసం
తుష్టిగనభిషేచించెను । బుష్టినిరాముండురాజ ♦ పుంగవుఁడటఁగాన్. ౨౦౨.

ఆ. పారితోషికంబు ♦ లారయుచొనరించి । వారివారిమదులఁ ♦ గోరినట్లు
లుండువారలచట ♦ నుండంగఁజనువారు । వోయిరాగసెలవు ♦ లీయనాయె. ౨౦౩.

వ. అనియిట్లు వాల్మీకమౌనిసింధురుండు పలుక సీతాజననవివరణంబున కత్యాశ్చర్యం బునొంది యాయావిషయంబుల సమ్మేళనంబు నవ్వర్ణించుచు నీరామాయణ సంగ్రహం బున హనుమద్భక్తికి నశేష వానర వీరుల యనురక్తికినైన యనుబంధకారణద్వితయము నమ్మహారామాయణమ్మున విడిచితినని యామెఱుఁగు తఱుగుల నిందువివరించినందుల కామహనీయునభివర్ణించుచు నింకసహస్రముఖరావణ విజయంబెట్టిది చెప్పవేయని మహదాసక్తితో వినుచున్న మునివరులెల్ల నడుగుటయు. ౨౦౪.

వనమంజరి. పురహరశంకర ♦ భూధరచాపవి ♦ భూతిలేపనతత్పరా
స్మరహరమాధర ♦ సాయకయప్రతి ♦ మానదేవపరాత్పరా
గిరివరమందిర ♦ గీష్పతిసన్నుత ♦ కిల్బిషాపహరక్షకా
సురవరపోషక ♦ సోమకళాధర ♦ సుస్థిరాగరభక్షకా. ౨౦౫.

సుగంధి. పర్వతాత్మజామనోజ్ఞ ♦ భాస్కరామహేశ్వరా
నిర్వికారసత్వమూర్తి ♦ నిర్గుణాబుధేశ్వరా
సర్వలోకపోషణాని ♦ శాచరాబ్జవారణా
శర్వనిత్యబ్రహ్మగోళ ♦ జాలసృష్టికారణా. ౨౦౬.

దోదకము. దేవనదీద్యుతి ♦ దీప్తకిరీటా । యావసితాంబుజ ♦ జాండకృపీటా
భావజదాహక ♦ పాలితభక్తా । యావృతదీనజ ♦ నావనసక్తా. ౨౦౭.

ఇది శ్రీమన్మేధాదక్షిణామూర్తీశ్వరాక్షీణ వరప్రసాద[illegible] కవితా[illegible]
నాదెళ్ల పురుషోత్తమ నామధేయ బుధవి[illegible]య ప్రణీతంబయిన
శ్రీమదద్భుతోత్తర రామా[illegible]ంబునం
చతుర్థాశ్వాసము.

శ్రీమేధాదక్షిణామూర్తయెనమః.

పంచమాశ్వాసము.

కం. హరివిధిపూజితచరణా । గిరిరమణసదావిహరణ ♦ గిరిజాదరణా
కరిదానవసంహరణా । వరనాగాభరణవిజిత ♦ వైరిపటురణా. ౧.

తే. అవధరింపుముసంప్రీతి ♦ నాలకించు । చుండియుత్తరకథవివ ♦ నుత్సహించు
మునులఁగన్గొనివాల్మీక ♦ మునివరుండు । చెప్పఁదొడఁగెనుబైగాథ ♦ చిత్రముగను.

శ్రీరామ పరిపాలనాభివర్ణనము.

ఉ. రాముఁడుహీనకృత్పరతు ♦ రాముఁడుధారుణిదేవలోకసు
త్రాముఁడునిత్యసత్వగుణ ♦ ధాముఁడుభక్తమహాఘనాశకృ
న్నాముఁడువారితారిఖల ♦ నాముఁడుశాంతిదయాదిసద్గుణ
స్తోముఁడుజానకీకుముద ♦ సోముఁడురాజయియేలెనిద్ధరన్. 3.

చ. సకలసరోజజాండములు ♦ సక్కఁగఁబాలనచేయుశ్రీధవుం
డొకధరణిన్భరించుటది ♦ యొక్కవిశేషమెనేర్పుచెప్పఁబో
లికకెవరుండఁజాలుదురు ♦ లేములుగాములులేకభూప్రజ
ల్సుకరసుఖంబులెల్లెడల ♦ సొంపుగఁబొందిరిరాముపాలనన్. ౪.

ఉ. సర్వసమత్వమాతనికి ♦ సాజగొనంబుగదామహాత్ముఁడౌ
దుర్విషయంబులేయెడలఁ ♦ దోఁపఁగనీయఁడునిర్వికారని
ర్గర్వనిరార్తనిష్కలుష ♦ గాథులబౌగృహమేధులెల్లడం
బర్వినధర్మముత్తెలియు ♦ భక్తులుజ్ఞానులుధార్మికోత్తముల్. ౫.

ఉ. వైరముఁగోపమీషణము ♦ వంచనమోసమునీర్ష్యభావము
ద్దూఱువిషాదమజ్ఞతయు ♦ దూరములయ్యెనొకోనశించెనో
తీరరయంగఁజూడనొక ♦ దిక్కునసైనను గాన రావెయా
క్రూరగుణంబులెల్లనతఁ ♦ క్రూరనివారక రామరక్షణన్.

సీ. కుటిలతకతినత ♦ గూఢతమందత ♦ లేమివక్రతలింక ♦ నేమఱుఁగున
నిల్వఁదావేలేక ♦ పిల్వనిపేరఁట ♦ మేగియింతులనల్ల ♦ మేఁగికొంచు

సాటియుఁగచకుచ ♦ నాభియానములందుఁ ♦ గొనుననలకలఁ ♦ గానఁబడుచు
మీఱియేయుండెడి ♦ నారులరాముండు ♦ కనఁడెన్నఁడనునమ్మ ♦ కముగలుగుట
కానినిజకాంతయుండెడ్డా ♦ కాంచెనతఁడు । అబలలనుఁజేరనేపాటి ♦ ప్రబలమన్ను
నాడమాత్రమెచేలఁగంగ ♦ నానరొయుసఁగె । గాననింకేడవెదకినఁ ♦ గానఁబడవు. ౬.

చం. ఘనులెయసత్యవాదులిఁకఁ ♦ గానఁగఁజోరులుగానివేఱులే
రనయమువారిభక్తిఁదమ ♦ హైన్యమునజ్ఞతలేనిపంచుసా
చనువునఁజేరఁదీసితము ♦ జాలిగనారయుచుండఁబెట్టుసా
ధనమునరాముసత్కరుణఁ ♦ దస్కరణంబునుజేయుచుంద్రటన్. ౭.

ఆ. ఉగ్గుఁబాలఁబోసి ♦ యొజ్జ వింతురోయన । భక్తిరెల్లరకును ♦ బట్టువడెడిఁ
బెద్దలైననదియుఁ ♦ బెఱుగువారలతోడ । రామరాజ్యమహిమ ♦ మేమిచెప్ప. ౮.

సీ. ప్రక్కమక్కవనొప్పు ♦ భామసీతాదేవి ♦ వెనుకనులక్ష్మణుం ♦ డనువుగఁదగ
భరతశత్రుఘ్నులు ♦ పార్శ్వద్వయంబునఁ ♦ జామరమ్ములువీచు ♦ సరణిఁదనర
పాదసన్నిధిబహు ♦ భక్తిఁదత్పాదంబుఁ ♦ గొలుచుచుహనుమంతుఁ ♦ డలరుచుండ
అవిభీషణుఁడుసు ♦ గ్రీవుఁడంగదుఁడును ♦ జాంబవంతుఁడుదిశా ♦ సంధులఁదగ
మంత్రులవనీసురులునుసా ♦ మంతరాజు । లిష్టబంధులుసైన్యేశు ♦ లెదుటనుండ
గాయకులవందిమాగధ ♦ కవులవినుతి । నిండువేడుకతోఁగొలు ♦ వుండుతటిని. ౧౦.

మునులు శ్రీరామునిగనవచ్చి నుతించుట.

సీ. కశ్యపుండత్రియుఁ ♦ గణ్వుండుజాబాలి ♦ గాధిపుత్రుండును ♦ గౌతముండు
గర్గుండుజమదగ్ని ♦ ఘనవశిష్ఠుండును ♦ మాండకర్ణియునిట్టి ♦ మౌనివరులు
శిష్యసంఘంబులు ♦ సెలఁగుచుఁదోనుండఁ ♦ జిత్తంబులెంతేని ♦ స్థిరతనొప్ప
కందమూలంబులు ♦ ఘనపుష్పఫలములుఁ ♦ గలకొలందులఁగొంచుఁ ♦ గానుకలుగ
తామయోధ్యకుశ్రీరామ ♦ దర్శనార్థు । లగుచురావార్తతెలియంగ ♦ నగుడురాముఁ
డప్పుడెదురేగివారల ♦ నర్ఘ్యపాద్య । విధులఁబూజించిగద్దియ ♦ లెవ్వెట్టఁటయును ౧౧.

కం. వారందఱుఁగూర్చుండియుఁ । దీఱనిమోహమునరాము ♦ దివ్యాకృతిఁజెం
పారినతమితీఱఁగఁగను । దారులలోఁద్రావికొన్చుఁ ♦ దద్దయుఁబ్రీతిన్. ౧౨.

శా. శ్రీరామారవివంశజారఘుపతీ ♦ సీతామనోహారకా
కారుణ్యాలయునిధీబుధాళివరదా ♦ గాంగేయచేలాంచితా

క్రూరానేకనిశాచరాహిగరుడా ♦ ఘోరాపారగంభీరనీ
ధారాశాదరభాగ్యమబ్బెఁగదని ♦ ధాత్రీజనుల్ధన్యతన్. ౧౩.

తన్వి. రామమహోత్తారవికులభవధా ♦ రాధరసన్నిభమృదుతనురూపా
శ్రీమహితాసంతతమధురపదా ♦ సేవకసాధ్వశపరిస్ఫుతభూపా
సోమసమాస్యాపిస్పృతవచనధరా ♦ ఘోరనిశాచరపతిగణహర్తా
స్వామిసురస్తోమమునిశుభకరా ♦ సజ్జనకల్పకవరవరభర్తా. ౧౪.

కం. ధన్యుండవుపూతసేవక । దైన్యుండవుసార్వభౌమ ♦ దశరథరామా
మాన్యుండవెల్లయెడలను । హాన్యుండవుహానిసెల్ల ♦ వడబితిసుమ్మా. ౧౫.

ఆ. నిన్ననీవకొన్న ♦ కన్నవెన్నుండవు । మున్నునీవుగన్న ♦ యన్నకొన్ని
విన్నవించికొన్నఁ ♦ గన్నాఁడవిన్నరు । ల్విన్నవన్నవన్న ♦ తిన్ననెన్న. ౧౬.

సీ. మత్స్యరూపమవైయుస్తో ♦ మకునామకుఁజేసి ♦ వేదకిచ్చితికాద ♦ వేదచయము
కూర్మంబవైయుల్ల ♦ కుధరముకంధిలో ♦ మునుఁగనీకమరుల ♦ కనువొసఁగితి
ఆదివరాహమ ♦ వైక్షితిఁబోరలించు ♦ కనకాక్షుఁబరిమార్చి ♦ ఘనతఁగనితి
నారసింహుఁడవైయు ♦ ఘోరకశిపుఁద్రుంచి ♦ ప్రహ్లాదభక్తుని ♦ రహిమెలపితి
వామనుఁడవయిమూడడ్గు ♦ లీమదపడి । బలినిద్రొక్కితిపాతాళ ♦ తలముఁజేర
పరశురాముఁడవైభూమి♦పతులహతులఁ । జేసితాకార్తవీర్యునిఁ♦జెచ్చితియును. ౧౭.

ఉ. రాముఁడవైయిపేర్పడితి ♦ రావణుసానుజుసాత్మజున్మహో
ద్దామపరాక్రమాన్వితులఁ ♦ దద్హితమంత్రిచమూపులందఱి
న్భీములనాఖరత్రిశిర ♦ భీషణదూషణముఖ్యులెల్లర
న్నామమువెన్నిచెప్పనిల ♦ నాకపవైరులఁజంపితొక్కటన్. ౧౮.

మ. అయ్యోనేటికిఁగాదెమేమువిటిలో ♦ హాయిన్మైలంగస్సదా
యప్పైకక్ష్మలుకాలనిస్తజరుప ♦ స్ఫాన్యంబులస్వేల్పఁగా
నెయ్యేధక్ష్మములైననిర్భయముగా ♦ నెల్లిత్తిబోధింపఁగా
నియ్యాస్థానములట్టివిన్నిఁకఁగా ♦ నేర్పాటుకల్గెంగదా. ౧౯.

ఉ. నీమహిమావిశేషముల ♦ నిత్యములోకములన్భరింతుకా
దామహనీయరొక్కయెడఁ ♦ దామనమెచ్చిననద్దడంపఁగా
భూమినిఋట్టుచుందిటులఁ ♦ బూన్కినిసత్వముసెచ్చుచేసిన
న్నీమమగల్గిలోకులొగి ♦ నేతునవక్షమటంచునచ్యుతా. ౨౦.

కం. మనఁగలముముక్షుముగానిఁక । నవఁగలమెన్నాడలస్మృతుల ♦ నఖిలార్థంబు
ల్గనఁగలమేకళలనొకరము । చనఁగలమభయమునవెటుకు ♦ సాగిననటకున్. ౨౧.

తే. ఇద్దియంతయునీప్రాపు ♦ పెద్దతికము । బుద్ధినిల్పినవారమై ♦ యొద్దికఁదగ
ముద్దుగామాకుఁగల్గెనా ♦ బుద్ధమాలి । రద్దిఁగాంచినఁగాలుని ♦ యొద్దకగతి. ౨౨.

వ. అనియిట్లుపెక్కుతెఱంగుల నక్కాకుస్థతిలకుమక్కువనెక్కొలుప నొక్కపెట్టునఁ జక్కనివినుతులెక్కువగాఁజేయు నక్కాలంబున సీతామహాదేవి యల్లనమోమెత్తి యొల్లరంగాంచి యుల్లాసంబువెల్లివిరియందొల్లి పల్లవించుసల్లక్షణంబున మెల్లనఁదనవల్లభుతోఁబలుకం బల్లెత్తనంతనె వల్లువలేర్పడఁ గొల్లగాఁగురియు జల్లువాన చల్లారి నల్లు నిశ్శబ్దంబుగుటయు నమ్మానినీమణి యమ్మానవాధీశుసమ్మతిఁగొని యమ్మునిపతుల సయితము బన్నెరపుచ్చు కమ్మనివచనమ్ముల నిట్లనియె. ౨౩.

సీతామహాదేవి సహస్రముఖరావణుకథ చెప్పుట.

సీ. కన్నెప్రాయంబునఁ ♦ గడువేడ్కజనకుని ♦ వేశ్మంబునందేను ♦ వెలయుచుండ
నొకయతీంద్రుఁడురాఁగ ♦ నొద్దికమాయయ్య ♦ యాతిథ్యమొనరించి ♦ యారయంగ
నపుడుచాతుర్మాస్య ♦ మచ్చోటజరిపెకో ♦ నిచ్చగింతుననున్న ♦ నెడదఁబొంగి
తగినదెల్లంగూర్చి ♦ తత్పరిచర్యకు ♦ నన్నునేమించెను ♦ నాజనకుఁడు
అంతనేనుగొల్వ ♦ నాతఁడప్పుడు । చక్కనైనపెక్కు ♦ చక్కటులను
జెప్పియుండెనందుఁ ♦ జెప్పఁగానిపుడొప్పు । పెద్దముద్దుసుద్ది ♦ కద్దువినుఁడి. ౨౪.

కం. ఆతఁడునాకుంజెప్పిన । రీతిన్నేవిన్నవింతుఁ ♦ బ్రీతిఁదల్లియుండీ
లోతెఱుఁగువారికెఱుకగు । నీతక్కినవారుచరిత ♦ మేనమ్ముండీ. ౨౫.

వ. అని శ్రీరామచంద్రుఁడురామాలలామంబు తావిన్నపలుకులన్నియు నొక్కయక్కరమైనం దప్పకవపకుండఁ జెప్పఁబూనినచొప్పున నిట్లనియె. ౨౬.

కం. అమ్మాజానకియేమన । నిమ్మాయాజగములోన ♦ నెంతెంతలోచో
ద్యమ్ములుపెక్కులుగల్గును । సుమ్మాతెలియంగఁగాదు ♦ సులభమువినవే. ౨౭.

ఉ. వారిజరుట్పుత్రులగు ♦ వారలుక్రూరులుయాతుధానుల
న్వీరులులోకరావణులు ♦ వేయుగముల్పదిమోములొప్పవా
రారజనీచరేంద్రులును ♦ నైమిహికాభోగములెన్నొ యందుచు
న్నారవితమ్ముఁజెందుటకు ♦ నప్పుమలోకులఁగూర్తురొందఁగన్. ౨౮.

ఆ. అనుచు మొదలిడంగ ♦ నదికథకదయెన్ని | పదులమొకములైన ♦ నదుకవచ్చు
నంచువింతపడక ♦ వించుచున్నఁగనిపట్టి | యల్లయతియటనియె ♦ నెల్లఁదెలియ. ౨౯.

కైకసీవిశ్రవసులసంతతి వివరము.

సీ. భూసుతా వినుమమ్మ ♦ పొందవచ్చెరువింత ♦ కల్పనకథలివి ♦ గాఁదలఁపకు
నిక్కంపుమాటలౌ ♦ నీకతేఁగింపంగ ♦ వలసియే తెలుపంగఁ ♦ దలఁచినాఁడ
మహితసుమాలియ ♦ న్ననుజాశనేశుని ♦ కూఁతుఁగైకసినిసం ♦ ప్రీతితోడ
విశ్రవసర్షియ ♦ న్విధిపౌత్రుఁడువరింప ♦ నుభయధర్మంబుల ♦ యుద్ధతికిని
దగినలాగునఁబుట్టిన ♦ తనయులగుట | విప్రులైయునురాక్షస ♦ వికృతిఁగనిరి
పెచ్చుబలిమికిఁదగినంత ♦ పేర్మిరూప | ములనువారొందఁగాఁగల్గి ♦ రలరుఁబోడి. ౩౦.

తే. వింతగనుక నెనీకిది ♦ యింతగాను | దెలుపఁబూనితిముందివె ♦ తెలియఁగలవు
నమ్మఁగానవౌ నామాట ♦ నాఁటికైన | నిపుడనమ్మదు వేనిము ♦ న్నెఱిఁగియుందు. ౩౧.

మ. అలకైకేసికివిశ్రవస్సునకుఁదా ♦ నావిర్భవించెన్మహా
బలుఁడిట్టట్టనిచెప్పఁబోల్కొకటఁగ ♦ న్పట్టంగరాదేదియుం
దలలేవేయికరంబులెన్నివెఱువే ♦ త్తద్వ్యక్తదర్పంబునం
బొలిచూలైద్విసహస్రనేత్రుఁడలరు ♦ న్దోర్వీర్యధైర్యంబులన్. ౩౨.

ఉ. అట్టిభయావహాకృతుని ♦ శాత్మజువిశ్రవసుండుకాంచివీఁ
డెట్టులనేమిచేయఁగన ♦ నెగ్గుజగంబులకెంతయౌనో సా
పట్టియటంచునట్టులగు ♦ పట్టులనన్నుదిట్టసానొకో
కట్టడియిట్టిపుట్టుటకుఁ ♦ గర్మములేమియొనర్చినాఁడనో. ౩౩.

తే. మోహమునఁగొంటినిదితగు ♦ ముద్దియయని | దానియోగ్యతకొలఁదిని ♦ నూనుఁగనియె
తెచ్చికొన్నట్టిపనిఁగూడి ♦ వచ్చునట్టి | ఫలముకిననయ్యెననికొంచుఁ ♦ బలికెనిట్లు. ౩౪.

సత్సంతతికి సద్వివాహములు విధాయకములనునీతి.

తే. క్షేత్రబీజములనుదగు ♦ పాత్రతలనె | సంభవింతురుసంతతి ♦ జగతియందు
గానవైవాహికములని ♦ దానదృష్టి | దీర్ఘయోచనచేయవే ♦ దీఁటువడును. ౩౫.

కం. తనమోహావేశంబున | వనితనుబురుషుండుపురుషు ♦ వనితయుఁగోరం
గనువిపరీతంబదిగా | నొనగూడినఫలముజగతి ♦ కుత్పాతమహా. ౩౬.

తే. వన్నెకన్నమిన్నది ♦ వాసియద్ది | యున్నసేకదయోగ్యత ♦ తిన్ననఁదగు
బరిమళంబునసేకాదె ♦ పరువుగనెడి | మల్లెవిరియొండతెల్లని ♦ వెల్లటుండ. ౩౭.

కం. పరగెడురూపములేమిని | గొఱఁతేయనికోలెకొఱఁత ♦ గుణిగానదమే
ల్కొఱవేఱమృగమదంబును | బరగెడినేరూపమందుఁ ♦ బరువతులితమౌ. ౩౮.

తే. కానఁగంటికినింపైన ♦ దానివానిఁ | బురుషుఁడింతియుఁగోరంగఁ ♦ బూనకయిఁక
దల్లిదండ్రులయోగ్యత ♦ తరబడిగన | వంశమరయంగవలయును ♦ వాసితెలియ. ౩౯.

సీ. అననుకూలార్థంబు ♦ లాసక్తిపడువారు ♦ శిష్టధర్మంబులు ♦ చెఱచువారు
నిష్ఠురాలాపన ♦ నిరతినిగనువారు ♦ బహ్వాశనాపేక్షఁ ♦ బడెడివారు
తెంపరితనమునఁ ♦ దెగఁబడఁగనువారు ♦ వ్యభిచారలక్షణ ♦ మబ్బువారు
మానాభిమానము ♦ ల్గాననివారును ♦ భూతదయాహీన ♦ బుద్ధివారు
ఆలుమగలందునొకరైన ♦ నాగుణములు | బిడ్డలందునుగాన్పించుఁ ♦ బేర్మిఁగనుచు
అరయఁగైకసిరాక్షసే ♦ శాస్త్రజగద | కానరాకున్ననైజము ♦ ల్కడుపునఁగనె. ౪౦.

కం. వెత్తికివేముఖములుతగుఁ | గుత్తుకకటెవేముఖములు ♦ కుదిరినవింక
న్నెత్తికనన్లోకమ్ముల | మొత్తోయనిపించువిడఁడు ♦ ముమగతులెట్లో. ౪౧.

కం. అనిచింతించిపితామహు | మనమునధ్యానించికొనుడు ♦ మహనీయుఁడతం
డునుప్రత్యక్షంబైకనుఁ | గొనియెనుమునుమనుమనిఁదన ♦ గుండెలవియఁగన్. ౪౨.

బ్రహ్మదేవుడు సహస్రముఖునిపుష్కరంబున నిల్పుట.

ఆ. అంతవిశ్రవసుని ♦ యంగలార్పులువిని | యంతకంటెజగము ♦ లరయవలసి
కొంతచింతచేసి ♦ కుదిరినయోచన | వింతపాపఁగొంచు ♦ వేఁగనరిగి. ౪౩.

కం. భూమికిఁగడుదూరమ్మున | నామకరాలయమునడుమ ♦ నయిపుష్కరము
న్నామమునవెలయుదీవిని | సేమంబుగనిల్పిబుద్ధి ♦ సెప్పెఁదగుతఱిన్. ౪౪.

తే. పుష్కరద్వీపనాథుఁడై ♦ పొందికఁగను | గానిజపతపములులేవు ♦ జ్ఞానమల్లె
బ్రహ్మవాక్యానుసారియై ♦ పదవిగాంచు | వాఁడుకలఁడన్నదెఱుఁగర ♦ వ్వారుసీత. ౪౫.

కం. బహుపరిభవములుబలఁగము | బహువీర్యముభోగభాగ్య ♦ పటిమనుదనరు
న్సహనమ్ముచెడఁగసైనను | మహిదివిపాతాళములను ♦ ముడిచిముడిచెడిన్. ౪౬.

వ. ఆతండట్లు నిరంకుశవీర్యధైర్యగాంభీర్యంబులను దగుసౌకుమార్యంబు ననుదగుచుభూ
తలం బేతెఱంగునఁదగునో. స్వర్గంబునకు మార్గంబేయదియో పాతాళంబేతాళంబున

మాయఁబడెనో ; యెఱుంగక తాతనొక్కని మాత్రమాతలఁచి నవ్వు దెల్లంగనుఁగొనఁ
గల్గుచుండె నంతఁ జిక్కఁడు. ౪౮.

ఆ. మొదటిబల్మిచాల ♦ వదలుడుఁగైకసి । పదిమొగంబులున్న ♦ పట్టిఁగనిరొ
గుదురఁగాంచుజనకు ♦ కొన్నిగొనంబులు । చదువుపటిమమతియు ♦ జపతపములు.

మ. విపరీతాకృతియొక్కఁడే చెడుఁగిఁక ♦ నేవేఁటిమిలేదన్న మై,
జపములు పూజలు వేదశాస్త్రపఠన ♦ ల్సాగింపఁగాదండ్రిచే
యపవాదల్గొన్నఁడన్న నమ్మకమెపెం ♦ పయ్యెన్వయస్కుండుగాఁ
దపముల్సేసిపటిష్ఠుఁడైపరసతీ ♦ ద్రవ్యాపహర్తయ్యెసూ. ౪౯.

ఆ. ఇంకజవముతలఁగ ♦ నేకశిరస్కుని । ఘనశరీరుబల్మి ♦ గలుగుబీరు
గానిదీర్ఘనిద్రుఁ ♦ గనియెనుగైకసి । వానిహానియట్టె ♦ కాఁగిదయ్యె. ౫౦.

ఆ. కర్ణములనెతుంభ ♦ కర్ణుండనంగాను । సార్థకాఖ్యునతఁడు ♦ జరగునమ్మ
తిక్కనవయవముల ♦ యెక్కువతద్దేహ । దైర్ఘ్యమెఱుఁగలేవె ♦ దానిఁబట్టి? ౫౧.

కం. తుదకాయమసైజంబది । తుదముట్టఁగసత్కుమారు ♦ స్థూలోదారు
న్సదయువిభీషణనామకు । ముదురునఁగనెనమ్మతండ్రి ♦ ముదమందంగన్. ౫౨.

కం. పదిమొగములచినరావణుఁ । డదయుండయి కాముకతకు ♦ నారంభింపఁ
బద్ధిలముగహరుఁడునిలిపెం । గదసింహాళిమందునతనిఁ ♦ గఁలఁడిస్థచట్టన్. ౫౩.

చ. బలఁగము పెంపునొందుడును ♦ బల్మివిశేషముఁగాంచియంతఁదాఁ
జలమునదేవనాయకుల ♦ జజ్జరచేసిజయించివారికి
న్నిలువగనీడనింకనగు ♦ నిర్వృతియేదియుఁగల్గనీయఁడే
యిలఁగలవారువానివిన ♦ నేభయముందెదఁరెట్టిశూరులున్. ౫౪.

కం సుతులంతకంటెబలియురు । హితమంత్రులుబంధులెల్ల ♦ నెచ్చినధీరు
ల్జతపడిరికోట్లకొలఁదిగఁ । బతికంటెను గ్రూరమతులుఁ ♦ బాపులుసీతా. ౫౫.

కం. అనిభయదములగువింతలు । చనువునయతివర్యుఁడనఁగఁ ♦ జక్కఁగవింటిం
గమఁగొంటిఁజిన్నరావణు । ఘనులగుతద్ధితులఁబాప ♦ కర్మలనెల్లన్. ౫౬.

కం. అప్పుడతలఁచితినెదలో । నప్పరమేశాభయతివ ♦ రాలాపంబు
ల్చెప్పినయంతయుఁగన్నులఁ । గుప్పినయట్లయ్యెనెల్లఁ ♦ గొనము ట్టెఁగదా. ౫౭.

ఉ. ఇప్పుడునెమ్మనిందలఁతు ♦ నీచినరావణుఁడిద్ధవేదము
ల్గొప్పగనేచియీశ్వరునిఁ ♦ గూర్మిభజించుమనుండినైజమా

చొప్పునశిష్యనిర్దయుఁడు ♦ తుంతయునయ్యెసహస్రవక్త్రుఁడి
ట్లెప్పుడొరేగముజ్జగము ♦ లేమొనరించునొయంచునిత్యమున్ ౫౮

తే. ఆతఁడజ్ఞానిమూర్ఖుండు ♦ నంటనింటి । నట్టివానికిఁజెడుబుద్ధి ♦ యంటియెతగు
నేబునోసాగనున్నది ♦ యెసఁగనేని । షట్పదపరమానెనామ్మను ♦ ల్పలికెనిట్లు. ౫౯

మూఢమూర్ఖ తారతమ్యములు మునులు చెప్పుట.

చం. తెలియనివాని కెద్దయినఁ ♦ దెల్పఁగవచ్చునదేయొనర్పడిం
దెలిసినమూర్ఖునిందెలియఁ ♦ దేర్పఁగధాతకుధాత్రుత్రాతకుం
గొలఁదికిమీఱుఁజెప్పవినఁ ♦ గూడఁడుకూడినఁజేయఁడింకఁదా
బలునృతిరేకముల్వలుకుఁ ♦ బట్టినదేయొనగూర్చుచుండెఁడున్. ౬౦

కం. తెలిసినవినుఁదెలియమివినుఁ । దెలియకతెలిసినదనికొనఁ ♦ దివురువినకయే
మెలఁకువనిదురనుఁబలికెడిఁ । బలుకఁగఁదలఁచునిదురను ♦ బలుకునెపిలువన్. ౬౧.

ఆ. మూర్ఖుకంటెఁజాల ♦ మూఢుండుమెఱుగమ్ము । మొదటినుండికొంత ♦ కుదిరికఁగన
దెలియకున్నదేదొ ♦ తెలియునెతెలియదు । తెలియునెతఁగివంత ♦ తెల్లముగను. ౬౨.

ఆ. ముందుకొంత తెల్పిసి ♦ మూర్ఖుఁడుకాఁజెల్లు । వానిమొదలెఱుంగ ♦ వశముగాదు
వెనుకయత్నమెపుడు ♦ కొనసాగకుండున ♦ ట్లమవుగాదుబోధ ♦ వినకగొనుగు. ౬౩.

ఉ. కావుననావిధాతమును ♦ కైకొనిపోయియుఁ కేమెఱుంగనీ
కావలధూరదేశమున ♦ నల్లసహస్రముఖున్వసింపఁగాఁ
జేవయుభోగముల్మదముఁ ♦ జెందగనాడనెయానవెట్టితా
నావిధిపట్టినిల్పుట్టనె ♦ యంతటివాఁడునబాధకుండగున్ ౬౪.

తే. అట్టిధాతయెతానుద ♦ శాస్యుఁగనెడి । యప్పుటికెవాఁడుమితిమీఱి ♦ యయ్యెఁదపసి,
వానికోరినవెల్లను ♦ దానొసంగెఁ । గానితనపల్కువినఁడని ♦ మానెననె. ౬౫.

ఉ. దుష్టుఁడుధూర్తునాఁటెఱిఁగి ♦ దోర్బలమెల్లజగత్త్రయంబుల ♦
న్నష్టముఁగూర్చుచుండుటకె ♦ నాఁటికినాఁటికిఁ హెచ్చిచేర్చుమం
గష్టములంబుధుల్వడయఁ ♦ గానొనరించెదురాత్ముఁడంచునే
స్పష్టముగాజ్జగంబులనఁ ♦ జచ్చెనుబొచ్చెమెకాక్యతంబుగన్. ౬౬.

ఆ. అటవినుండువ్యాఘ్ర ♦ ముటనుండుచందాన । భయ్యుఁడైయుఁగంటఁ ♦ బడఁడువాఁడు
జననిమాంసమొకఁటఁ ♦ జవిగన్నవిడనిశా । ర్దూలమట్టిగడుసు ♦ దుడుకువీఁడు. ౬౭

కం. వాఁడైనఁ నొక్కమాటది | చూడంబడనైనవిడు నే ♦ చొన్ప్రియురాలిలో
వీడకపట్టినసింగము | జాడన్వాడుండునాడఁ ♦ జనరేరటకున్. ౧౮.

సీ. మునుబుష్కరద్వీపి ♦ మునవిశ్వకర్మతాఁ ♦ గల్పించెనాలుగు ♦ ఘనపురములు
సురపతిశమనులు ♦ వరుణకుబేరులు ♦ వరుసగానవికొని ♦ మురియుచుండ
దన్మగ్యశిఖరిపై ♦ ధాతవానిన్నిల్పఁ ♦ గనఁబడకవిడిచి ♦ చనిరివారు
కానవచ్చినవెంటఁ ♦ దానంటువాఁడని ♦ మేలయ్యెవాఁడవే ♦ యేలునిపుడు
వేఱజగముండునందుండ్రు ♦ వీరులనుచుఁ | దెలియనంతగవాఁడుండ ♦ మెలపెధాత
మాదృశులమైనఁగనబోము ♦ మర్షముడిగి | రేగునోరేగనెటకువాఁ ♦ డేగునోయని. ౧౯.

తే. బలిసిరిపుడటఁగోటుల ♦ కొలఁదివింత | తనువులొప్పెడిక్రూరులు ♦ దనుజవరులు
వానియానవెయటుపీడఁ ♦ గానఁడేఁడు | జగమునకునద్రిశేయమై ♦ నగతియయ్యె. ౨౦.

శ్రీరాముడు సహస్రముఖునిపై దండెత్త నిర్ణయించుట.

కం. అనివారువలుకఁగావిని | ఘనుఁడారాఘవుఁడుపలికెఁ ♦ గాలంబెల్లం
జనవలయునిట్లైనాఁగా | నొనగూడునెయొప్పదేమి ♦ యుద్ధృతియగునో. ౨౧.

ఆ. పాములింటనున్కి ♦ పట్టుఁగన్నమమాఁత | పెట్టిపాలువోసి ♦ పెనుచుచున్న
నెంతకాలమట్టు ♦ లేమరకుందురు | తప్పివచ్చెనేని ♦ ముప్పదిచ్చు. ౨౨.

కం. ఘనసాత్త్వికులకుఁగోపం | బొనగూడదుకూడనుండ ♦ దొకక్షణమైన
న్ఘనతామసులకుశాంతం | బొనగూడదుకూడనుండ ♦ దొకక్షణమైనన్. ౨౩.

ఆ. కానమ్మరాదు ♦ కల్మషాత్ములుదైత్యు | లట్టివారుమీఁతి ♦ యట్టులున్నఁ
బుట్టిముంపకుండ్రె ♦ యట్టెరేగినవెష్టా | యన్నభూతనూజ ♦ యనియెనిట్లు. ౨౪.

కం. పదివదనములయదయునా | పదలనుబడియుంటఁజేసి ♦ భయమొదవెడినా
పదిపదులపదులమొగముల | మదునెవఁదలఁపంగఁగాన ♦ మక్కువయుఁదగన్. ౨౫.

ఆ. మున్నువిన్నవన్ని ♦ విన్నవించితినని | సీతపలుకమిగులఁ ♦ బ్రీతినొంది
రామచంద్రవిభుఁడు ♦ రహిమెచ్చెజానకీ | దేవియట్టివీరుఁ ♦ దెల్పటకునె. ౨౬.

వ. అంతసభాసదులకెల్లరకుందనయుల్లాసంబువెల్లడించి యల్లది వారికినింబల్లవించి
యల్లనవెల్లివిరియఁగనఁదనశౌర్యగాంభీర్యౌదార్యంబులు తెలియనిట్లనియె. ౨౭.

చం. పటిమముఁగాంచియంతటిప్ర ♦ భావముగల్గుటవిజ్ఞవీగియా
కుటిలులటుండవానిహిత ♦ కోటులుమేటులునుండభూమికా

రటములునిత్యముల్కలుగు ♦ రాజులుస్వర్థులుకారయొగ్నఁగా
దిటపుఁగడంకతోనరులఁ ♦ దేర్చిననేజగముల్సుఖంపడున్. ౨౮.

ఆ. కావదాడివెడల ♦ నూనుటేయుక్తము | మానఁదగునెయంత ♦ వానివిన్న
సకటమనయుపేక్ష ♦ హానికల్గినదాన | సభుమమని దెప్పట్టు ♦ సఫలదమిఁక. ౨౯.

కం. అన్నాలక్ష్మణభరతా | పిన్నాశత్రుఘ్నహనుమ ♦ ప్రియసుగ్రీవా
విన్నారలేవిభీషణ | యన్నంతయుఁజాంబవంత ♦ యంగదసచివా. ౩౦.

కం. ఎల్లియకదనపుఁబయనం | బెల్లరకును దెలియనేయుఁ ♦ డేగెడిభేరు
ల్బల్లిదుఁడువాఁడుకావునఁ | గొల్లలుగాసాధనములఁ ♦ గూర్చికొనుండీ. ౩౧.

కం. వనితాదశముఖుతోసేఁ | బెనఁగుటఁగనవైతివిద్ది ♦ ప్రియపడినీవే
పనిఁబూన్పుదానవైతివి | ననుఁగూడియెరమ్మనుటయె ♦ న్యాయముకాదే? ౩౨.

ఆ. అనఁగననియెసీత ♦ యధిపయేరాకున్కి | కూడునెట్టులింత ♦ చూడిచెప్పి
ఫలముతుదకునంద్యఁ ♦ గలదాననేనైతి | వత్తుఁగాంతుసర్వ ♦ మత్తతినన. ౩౩.

వ. అల్లభావగర్భితవచనంబు దెలియుద్వ్యర్థమైనను దెలియవలనుగలుగమి నల్లయర్థాంతరం
బరయుకంటె నర్థాంతరంబరయఁబూని. ౩౪.

కం. మునులారమీయనుగ్రహ | మునవానిన్నిగ్రహింప ♦ మునుకొనసేఁతుం
గనులారఁగనఁగవత్తుర | యనికలిగియుఁ కెటకోపోవఁ ♦ బయనమగుదురే. ౩౫.

చం. అనియనురామచంద్రునకు ♦ నమ్మునివర్యులుసత్యవాక్యలి
ట్లనిరిమహాత్మమీరుతగు ♦ నప్పుడెనిర్భయతందదాహవం
బునఁగనకున్నవానినిఁక ♦ బొంతకుఁబోయికనంగనేర్తుమే
జనకజయేతగుంగొఱత ♦ సప్పుడియొప్పునెవత్తుమేమునాన్. ౩౬.

తే. అందఱుతోత్సాహులైమహా ♦ నందమంది | యెల్లియనిరేఁటికిప్పుడ ♦ యేగకనుచు
నిమిషమేడుగఁగడపుచుఁ ♦ దమకపడఁగ | నంతనానాఁడుభాస్కరుఁ ♦ డస్తమించె. ౩౭.

సూర్యాస్తమయ వర్ణనము.

తే. దూరదేశమునందున్న ♦ దుష్టశత్రు | నుక్కడంపంగఁగాల్చిన ♦ యుక్కుగుండు
గ్రక్కనసుపైచెరాఘురుఁ ♦ డెక్కువెట్టె | యనఁగనపరాబ్ధిలోఁబడె ♦ నర్కుఁడపుడు.

క౦. శాకులజులునాశిష్యుఁడు । నాకొమరుఁడునింకఁగలుగు ♦ నానాబాధ
ల్లోకద్రోహులఁద్రుంతురు । వీఁకఁగనుఁడనుచుదివినన ♦ వేరవిహారిన్. ౯౧.

సీ. భయమెఱుంగనిచిన్న ♦ ప్రాయంబునందన్న ♦ ఛాయమీఱినబాల్య ♦ సమయచిహ్న
తరుణత్వమంతకం ♦ తకుధాటిగానొప్పు ♦ నడుగులంటఁగవచ్చె ♦ నడఁగియడఁగి
అట్టిదేయంతలో ♦ నలుపెక్కిమీఱంగ ♦ మెల్లగాముదలిడి ♦ మిగిలెప్పుడిని
తానంతయున్నతిఁ ♦ గానంగఁదద్దశా ♦ హీనమై సేలంటి ♦ యేతగడిని
పైగనెదురెత్తఁగాఁబోవు ♦ బరపథమున । దనయకలుషతకోపని ♦ తామసమున
నిట్టిదిల్లాలుపెదఁడన ♦ ముట్టిపడిరి । బ్రదుకకోతనివార్ధిలోఁ ♦ బడెనినుండు.

సీ. ఎప్పుడుసెదుటనే ♦ యొప్పుచుండినసతి ♦ పరిచయమునఁజుల్కె ♦ పఱతురనిరొ
తనధాటిననిశంబుఁ ♦ గనకనత్రాగినఁ ♦ బులుకరించుటనంద్రుఁ ♦ కలతలనిరొ
ఘటినుఁగాంచినపర ♦ స్ఫురదహావశముల ♦ సాంద్రమునుమగలెగ్గు ♦ లందురనిరొ
ఒక్కటేతీయున ♦ నెక్కునమెఱసినఁ ♦ జొక్కఁడేదనఁటీవి ♦ తక్కుచనిరొ
ముప్పుత్రిప్పలఁబడ్డట్టు ♦ మునిఁగితేలి । పోయినచ్చుచునుండెడి ♦ మాయలాఁడు
సర్వకాలమునొకరీతి ♦ జరుపువాఁడు । నాఁడునట్టులెమునైడ్ ♦ జాఁడఁబోరు.

సీ. ప్రాగంగనసుజేరఁ ♦ బశ్చిమసతిఁజేరఁ ♦ బరికింపుఁడీవింత ♦ భానునంత
ఘనుఁడయారకయెఱ్ఱ ♦ గాఁగనుపించెడి ♦ నిరుమంతయేధాటి ♦ యొసఁగదరయ
జగములేలంగను ♦ సాగించితీక్ష్ణంబు ♦ స్వచ్ఛంబుగానుండు ♦ సురణిగనుఁడు
ఎంతటివారికి ♦ నంతఃకరణశుద్ధి ♦ బాధ్యతకోలఁదిని ♦ బట్టియుండు
బైటికినిమంచిగానున్న ♦ మాటలనుచు । బ్రజలమాడ్కైదరధికార్లు ♦ పటిమమెఱుఁగ
నింటఁగనవచ్చువారల ♦ బంటుతనము । ఘూత్కరింపొంకతగుబ్రభ ♦ వోయియుండ. ౯౨

క౦. నిశ్చింతగమెఱయంగనెఁ । బశ్చిమదిక్పద్మగంధి ♦ పలితన్నఁజేరం
బశ్చాత్తాపమునొందెన । భశ్చంపకగంధితమము ♦ పాజెన్నదగుటన్. ౯3.

తే. తనదుపద్మినిజ్యోతిక ♦ తరులఁగనఁగఁ । దనపతివ్రతధర్మంబు ♦ తలఁగుననుచు
విభుఁడుదేశాంతరంబేగ ♦ వికసనంబు । భ్రమలకాస్పదమగునంచుఁ ♦ గమలమొగిడె.

క౦. తూరుఁడుపైఁగావుండినఁ । గ్రూరులచోరులనుబడక ♦ క్రూర్మిఁదిరుగనౌ
జారినాతఁడూరులఁ । జేరుటెతగునంచుఁబసులు ♦ సేరసేలవులన్. ౯౪

ఆ. వేపాలుంగథండ ♦ పిట్టపింగటఁగని । కటికిచీకటుండు ♦ క్రమ్మవచ్చు
చండుపోధముసుచు ♦ నొండొంటిఁబిలుచుచు । నుండుపుల్లఁజేరి ♦ నండజములు. ౯౫.

క౦. కనఁగనరాజకసమయం । బన్నైగాఢాంధకార ♦ మంతటనిండె
జ్జనులుత్తములెందభయం । బున్నగూరులురేగిపాఱ ♦ పానీరింపంగన్. ౯౬.

క౦. రవిపోయితేలుపవచ్చిన । దివిజులెకాఁబోలునన్నఁగఁ ♦ దేజరిలెంబై
నవశోభలనుడులచ్చెరు । నవువీడకరేయిరియెల్ల ♦ నట్టుపెనిల్వన్. ౯౭.

చంద్రోదయాస్తమానవర్ణనము.

ఉ. కాలినగుండుతామఁడటు ♦ కైకొనియేయనటున్నదంతయుం
గాలిచెనద్దిడానిపోగ ♦ గాఁడనునీతమద్దితీర్చిమిం
జాంఘయానీహాంబసుచుఁ ♦ జక్కనితెల్లనిగాజుకుప్పెలో
నొలినిడీపమాన్పి సుర ♦ బుంఖిరవత్కళశోభార్పనంపగన్. ౯౮.

సీ. మిత్రుండుకానసైజ ♦ చిత్రదీప్తులుసూపె ♦ జగమేమియగడోందీ ♦ దిగులుపడనో
అంధకారముపెనే ♦ బంధకమైమీఱె ♦ జంతుజాలంబెంత ♦ చింతపడునో
క్రూరజంతువులును ♦ జోరులుజారులు ♦ మీఱిదురేడచే ♦ మేల్కొచెడునో
తాపంబులిన్నిట్లు ♦ తొలిమిచెఱుపంగ ♦ నోఁపకజగమెట్టి ♦ యూహపడునో
చల్లచేయకరియుండిన ♦ సరసతచెడు । నమృతమయుఁడనుచు నేనునిక్క ♦ వ్యర్థమగును
వేగఁబోవంగవలెనంచు ♦ నేనుసెందు । నతివిజంద్రుఁడు గాన్పించె ♦ గగనమందు. ౧౦౦.

తే. పూర్వదిక్కాంతసంతోష ♦ పూర్ణయయ్యె । నల్లభిండన్నచల్లని ♦ వాఁడుచిక్క
డాబుకొనముందుగానుగు ♦ లావిచీరె । యంతలోఁదలిపోల్వయు ♦ నమరఁగులికె. ౧౦౧.

సీ. చొక్కజంతువులుసు ♦ షుప్త్యవస్థనుజెంద ♦ హాయిఁడానొసగూర్పు ♦ నలరుచుఁబచ్చు
సాధుసంతతులనే ♦ చల్లగాసుఖపెట్టు ♦ శిష్టరక్షణమది ♦ శ్రేష్ఠమనుచు
చోరులనరికట్టి ♦ పాఱనీయఁడుకాలు ♦ విరహులజారుల ♦ వెతలఁబెట్టు
దుష్టశిక్షణమది ♦ శిష్టధర్మంబని ♦ సర్వదాతాఁజేయు ♦ జగమునందు
చంద్రుఁడగుతాను శ్రీరామ ♦ చంద్రునందుఁ । గొనకనసాన్నైనఁజేయక ♦ గుణముఁగనడె
యనుచునెట్లైనదోషాక ♦ రాఖ్యఁబోలఁగఁ । జూచుఁగానికళంకికిఁ ♦ జొప్పడెడినె.

క౦. కుముదంబులువికసింపఁగఁ । దమముగఁబూల్బూరఁబార ♦ దారాపతులుం
దమితోజతపడుటొప్పఁగ । నమలశశాంకుండునభము ♦ నంపలరారెన్. ౧౦౩.

సీ. గురుపత్నిఁగూడిన ♦ గుణహీనుఁడంచును ♦ దనునిశాచరుఁడంచుఁ ♦ దల్పఁపజగతి
కొమరుఁడంతెబుధుండు ♦ కూర్మిఁదోఁగన్నను ♦ బరమశత్రుగఁదన్ను ♦ నెరపునరియొ
అండజబాలల ♦ నమరిచికొన్నను ♦ నందుసాముద్రుండె ♦ రంజిలనియొ

క్రమిణీజనులల్ల ♦ వేదనబడితన్ను ♦ దూఱుచుండఁగవిని ♦ దుఃఖితుగనిదాని
రాజుతానైననోక్కింత ♦ రద్దివ్వక | లోపముండుటనుఱుకత్తి ♦ యోగ్యమాలి
యేమితోఁ బ్రకవాద్ధిలో ♦ దాముమంగ | నఘము లెడఁబాయునవిశశి ♦ యణఁగుచుండె.

సూర్యోదయ వర్ణనము.

తే. మక్కువలఁజిక్కి సతిపతు ♦ లక్కుఱింకఁ | దక్కు కంబడెదక్కనీ ♦ దెక్కడిదిది [నొ
నిక్కిరయొక్కడిఁజూడుడ ♦ మ్మక్కయనుచు | వెక్కసపు లెక్కనవేఁగు ♦ చుక్కపొడ.

ఆ. ఇనుఁడువచ్చుచుండె ♦ నింకనునిద్రింత్రె | సతుయకృత్యములను ♦ జరిపికొనక
యనుచు నెజ్జపాటి ♦ యాగ్రహమునమీఱి | యుండుశాఁగనరుణుఁ ♦ డుదయమయ్యె.

సీ. ముగురుమూర్తులకును ♦ మూలమానీస్వామి ♦ ముఖ్యమానయమును ♦ ముచ్చటకనొ
కొంకకలెండీశుఁ ♦ గొండాడికొండిఁకఁ ♦ గొఱమాఁబొండను ♦ గుఱుతునకునో
ముప్పొద్దులీశుని ♦ గొప్పగాధ్యానించు ♦ టొప్పుసుండీయని ♦ చెప్పుటకునొ
ఆదిమధ్యంబుల ♦ కైక్యమంత్యంబెన్నఁ ♦ డీలొక్కటేయొడ ♦ దీక్షమనకొ
కొక్కొకోయటంచును ♦ నొక్కినొక్కి | యంతటనుజెప్పఁగాల్జ ♦ సంతతులది
బహురహస్యముగల మేటి ♦ పల్కుటంచు | నమ్మకంబుగబుధులుండు ♦ నమ్మియుగన.

చం. తెలతెలవారెలెండనుచుఁ ♦ దెల్పఁగనోయడికాడుమావలెం
డొలికొలినీశుబ్రాథ్ధనము ♦ దొడ్డరవంబునుబూనిఁజేసిరా
కలపలుకార్యముల్గనఁగఁ ♦ గైకొనఁడంచెతిఁగింపమూవనో
కలకలనాదముండజని ♦ కాయము చేసెడినెల్లదిక్కులన్ ౧౦౯.

సీ. బ్రాహ్మణోత్తముతేగి ♦ పాఱునేఱులలోనఁ ♦ గడువడిమున్గియు ♦ ఘర్మంబులోసఁగ
కులకాంతలెల్లరు ♦ స్థలపారిశుద్ధంబు ♦ నొనరిచిచిత్రించు ♦ పనుల మెలఁగ
నందిమాగధపంక్తి ♦ వరనువిద్యార్థులు ♦ పలువిధగ్రంధము ♦ ల్పఠనచేయ
వెలివాటిజగమెల్ల ♦ వెలసినసంతోష ♦ మునమున్నయాసన్నఁ ♦ గనఁబఱపఁగ
మూర్తియునుఁడుగ్రహాధిపుఁ ♦ డార్తిహరుఁడు | వచ్చి చేరునొవిసఁగన ♦ విచ్చఁగనునొ
యెట్టులైననుదగిసవొ ♦ నట్టిపనుల | నుండనందఱుభాస్కరుఁ ♦ డుదయమయ్యె ౧౧౦.

కం. మందలుగొనులక్కసులను | జిందరవందరగఁజంపు ♦ శ్రీరాముండీ
పొందేహులవిడిచెన్న | న్నుఁదవులఁగనంచిముందు ♦ నులుసుఁగొనుఁగడా. ౧౧౧.

తే. కానఁగిరణమ్ములునుదీప్తి ♦ కానరాక | న్యూనతనుబుట్టుకోపము ♦ మానముగుట
గనఁగముబ్బడియాకృతిఁ ♦ గొనియదంత | రొజ్జవాతిసక్కివో ♦ యినటులయ్యె.

ఆ. అంతధాత్రిదేవ ♦ తార్క్ష్యబిందువులను | రాముబాణములను ♦ రహటువాసి
సతతమొప్పనుండె ♦ జతనుండన్నుతినిండె | సంతపించితెలుపు ♦ సరణిఁబరగ. ౧౧౨.

తే. మృగమదంబుండలుగఁజేసి ♦ మెల్లనేయుఁ | బద్మినీకాంతలేపఁగా ♦ భానుఁడన్న
విధమునన భృంగములుపడు ♦ విడలునపుడు | తామరసమునమధువును ♦ దమినిగ్రోల.

కం. కరములగిలికించెడినో | యొరులెఱుఁగకయుండసైగ ♦ లొడ్లొనరుచునో
బిరబిరవిరిపెడిసరసెజ | ధరణిందాఁదగుచునింగి ♦ దరణిపరగనే. ౧౧౪.

చం. ఇటులనుబ్రాచిఁదోఁపఁగను ♦ హేళిరఘూద్వహకాల్యకృత్యసం
ఘటనముగాఁగనాపతిస ♦ గౌరవరూఢిమనంబుసక్కసే
యుటతమిసెమ్మదిందలఁచు ♦ టొప్పఁగనింకొకభానుమండలం
బటులభ్రబళస్తదీధితుల ♦ పహాసునఁబుష్పకమేగుదేరఁగన్. ౧౧౫.

శ్రీరాముఁడులు పుష్పకారూఢులై దండు వెడలుట.

ఉ. దండునయోధవీరులును ♦ దంతులుఘోటకముల్రథంబులు
ద్దండపరాక్రమోద్యమని ♦ దానమెధైర్యముదానశౌర్యము
న్దండిగనొప్పనుత్సుకత ♦ దానవటీనుడుముప్పిరుల్గొన
న్మెండుగనిబ్బడించెనటు ♦ మీఱినపుష్పకమెక్కఁగల్గుటన్. ౧౧౬.

కం. రామాజ్ఞమునుబలములు | భామామణియోధవరులుఁ ♦ బౌరులలోన
న్సామాన్యపురుషులింతులు | నేమానఁగనెల్లవార ♦ లెక్కిరిపతియున్ ౧౧౭.

ఉ. అంభోధిధ్వనులైక్యముంగనఁగబ ♦ ఖ్యార్యతుముల్వారది
కుంభీంద్రంబులుఘీంకృతుల్ప్రతులిడ ♦ ఘోరారిపృథ్వీదృసం
రంభోత్సాహముతెల్పుభేరులొకఁటం ♦ బ్రఖ్యాతధామప్రభా
గాంభీర్యంబులువెల్లడింపబలము ♦ ల్ఘట్టించుపుష్పింగనెన్. ౧౧౮.

తే. అంతఁబుష్పకమల్లన ♦ నరుగలేవఁ | బౌరనారులుహారతు ♦ లీరహోఁదగి
పేరుతెలిఁగినవారలు ♦ పేరలకొలుక | పలుచుచుంజూచిచెప్పంగఁ ♦ బరగిరిట్లు. ౧౧౯.

సీ. రాము రాక్షసహంత ♦ రమణినిగంటిరే ♦ యింద్రజిజ్జయలక్ష్మ ♦ సౌంద్రుఁగనుఁడి
భరతశత్రుఘ్నులు ♦ పరగదరల్లదె ♦ మునులందొఱొకగుమి ♦ గొనిరికనుఁడు
అలలోకబలపుత్రుఁ ♦ డతఁడెలంకంగాల్చె ♦ నావానరేశుసు ♦ గ్రీవుఁగనుఁడి

వాఁడె మందోదరి ♦ నీడిచినంగదుం ♦ డాజాంబవంతుఁడౌ ♦ శరభహనుమ
అసురులను బట్టి చంపిన ♦ యావిభీష | ణాఖ్యులను నీలు నాసుషే ♦ ణాదిఘనుల
నలసుమంత్రిని సైన్యాధి ♦ పులఁగనుండి | వేగ జయముందివారలదీ ♦ వింతమమ్మ.

వ. అని మహోత్సాహంబుల బల్కఁగాంచి రింకం దామునుకామినులై నందున నట్టి వానోమరై రనికొన్నిరేకాని యొక్కరును దూరపుఁబయనంబనియు క్రూర రాక్షసవీర సంగ్రామారంభమునఁగదా యేరీతినగునోయనియు శంకింపనైనఁదలంపరేలన. ౧౨౧.

కం. జనపతియండయె మేటిది | యినుమిక్కిలి యూంజవేయు ♦ వెసకంబెసఁగుం
జనువారెల్లరు సుఖముగఁ | జనుదెంచ్రనుపల్కవేఱు ♦ చక్కటులున్నే. ౧౨౨.

తే. కనఁగనౌనంతదవ్వును ♦ గాంచుచుండి | యాగఁబౌరులు పుష్పక ♦ మేగవేఁగఁ
దేజరిల్లెడి పుష్కర ♦ ద్వీపముఁగని | నిలిపియంబరమునఁబతి ♦ నలికెనిట్లు. ౧౨౩.

శ్రీరాముండు పుష్కరద్వీపమును వర్ణించుట.

సీ. కనుఁడి పుష్కరమిది ♦ కనకాద్రి నిరసించు ♦ దనసువర్ణచ్ఛాయ ♦ ఘనముగాఁగ
మహినొప్పు భానుని ♦ మండలంబోయను ♦ రీతి నిశోభిల్లు ♦ ఖ్యాతి గరిమ
క్రిక్కిరిసిన మేటి ♦ రక్కసులెక్కండ్రు ♦ నెక్కొనస్వర్గంబుఁ ♦ దక్కఁగఁగొన్న
వైకుంఠకైలాస ♦ నగ్ననీయౌన్నత్య ♦ మీలంక నొకవంక ♦ కనయదగు వె
అలయయోధ్యకు సింహళి ♦ మనుఁబడింత | లిద్దినూఱంతలగు లంక ♦ ముద్దనకును
అగును సాయమేము కేవొండె ♦ తగుననాకు | వానికాఁబడి వేయూత్తు ♦ వీనికరయ

కం. చక్కఁగనట్టువుగాఁదగి | యొక్కధరాధరమునడుమ ♦ నొప్పంగొన
ద్దిక్కులఁజక్కని పురములు ♦ మిక్కిలి శోభిల్లనెసంగ ♦ మెఱియుఁగనుండీ. ౧౨౫.

తే. నడిమిచక్కటి నొప్పెడి ♦ నగమునందు | గడిది పురమెప్పు రాక్షస ♦ ఘనుఁడటందు
ఘనము లోదాచుచక్రివైఁ ♦ బరులకలవి | కానిదశమండలియగుఁబుష్క ♦ కంబుకలిమి

ఉ. నాలుగుపట్టణంబులకు ♦ నానామణి గోపురంబులీ
శాలయశైలపుంబులికి ♦ నానలుదిక్కులనొప్పుద్వారము ♦
ల్బాలులు మూలలం గ్రలిగి ♦ చాకములైదయికూడి యొక్కటౌ
లీలను భిత్తి స్వర్ణరస ♦ లేపితమైతగుదార్ఢ్యమెచ్చుగాన్. ౧౨౭.

ఉ. ఎన్నికకగన్న సౌధముల ♦ యొచ్చటులుల్లంతమగార సంతతు ♦
ల్గన్నసజన్మధోక్కటియుఁ ♦ గానఁగదాఁడయి దేమిచోద్యమో

యున్నతదేహ్నాళ్ళక్షితిజ ♦ లున్నికి వారి స్వహించిపఁబూనిక్కకి ♦
దిన్నగనుండ్లనీగ్గిమఁ ♦ దేజరిలుంగవనద్భుతంబుగాన్. ౧౨౮.

కం. ఏవాఁడచిలుకలు మూఁపులు | క్రేవాకొయునన్న యట్టు ♦ లిదియారయుఁడే
చేనవకీవినిసున్నతి | నేవెలయును జంతువితతి ♦ యొల్లనరవులున్. ౧౨౯.

శా. ఉద్యానంబులనూన పుష్పఫలర ♦ మ్యోద్భిజ్జమల్లద్భుత
చోద్యంబై మితిమీఱినున్నతములై ♦ చూపట్టనొక్కొక్కెడ
స్వేద్యంబులెపునగట్టులట్టియరుగు ♦ లిక్షుజీర్ణములావారికి
న్హాద్యంబుల్విహరించి శ్రాంతిగొనఁగా ♦ వేర్పడ్డవౌఁజూడుఁడీ. ౧౩౦.

శా. కాసారంబులుగంటిరే యవిమహా ♦ గాంభీర్యములు పూర్ణము
ల్ప్రాసాదంబులపొంతఁగొన్నియును ♦ ప్రాంతంబులంగొన్నియు
న్హాసోల్లాసవిలాసవేషములన ♦ దైత్యాదైత్యభామామణు
ల్వైభవింగాంచినవారు దిగ్గటకు వో ♦ ప్రాణంబులేద్పడ్డవో. ౧౩౧.

ఉ. మున్నలలంకలోనొకటి ♦ ముద్దగునీలముఁగంటి రావణుం
డెన్నికదాని షైఁగడుని ♦ నెక్కపదంబులనంగ వింటిని
క్లెన్నఁగరాని లెక్కఁ దగు ♦ నీడఁగొలంకులఁజూడఁగంటిరే
యన్నులవక్త్రశుద్ధదీప్తి ♦ జాంఘ్రులత్తాళినకర్మలందగున్. ౧౩౨.

సీ. సికతామయంబెల్ల ♦ సీమమై భూసార ♦ పటిమచేసస్యము ♦ ల్పెరగఁగన్నర
పెనువృక్షములభాతిఁ ♦ బెఱిగియాహాకలు ♦ దండిగాఁబండునే ♦ ధాన్యమొక్క
తిన్ననిజఠరదీ ♦ ప్తినిగన్నహారికే ♦ కూడినవైయుండుఁ ♦ గూటికిన్న
మత్తేభములకంటె ♦ సత్తుసత్త్వలొప్పు ♦ క్రొత్తవాపసులుండు ♦ మొత్తములఁగ
గజములల్ల వెకనుఁడున ♦ గంబులెల్లు | హయములొప్పెడి సౌధంబు ♦ లంతలచట
స్యందనంబులు గాబోలు ♦ చాలసాగి | శిఖరగతకేతనములివే ♦ చేరుమనల. ౧౩౩.

చం. పురములవీథులంగనక్కె ♦ పుష్కరణుల్నగముల్వనంబులుం
బురములునుండెరావులగి ♦ పుష్కలమైనవిశాల మొప్పెడిదరి
దరిఁదగుసౌధసంతతులను ♦ దైత్యవధూటులచ్చీత్తిత్తుల్స్ఫుట
స్వరముల్బల్కఁగా సెరుక్కి ♦ హరువవింతురువార్కికేలగన్. ౧౩౪.

కం. అదివారికొకవితాలను | వేయులదైత్యభూపునఁజూచి ♦ హరిదముపట్టెను
బదిపఁద్రెండతునుతెంపుగుఁ | గదమనురులకున్ను సేదవఁ ♦ గాంచనైకల్ప ౧౩౫.

వాఁడెమందోదరి ♦ నీడిచినంగదుం ♦ డాజాంబవంతుఁడా ♦ శరహతిమహా
సురులనుతప్పఁబట్టిన ♦ యావిభీష | ణాఖ్యునలునీలునాసుషే ♦ ణాదిఘనుల
నలసుమిత్రినిసైన్యాధి ♦ పులఁగనుండి | వేఁగజయమందిమరలదీ ♦ వింతమమ్మ.

వ. అనిమహోత్సాహంబులఁబల్కఁగాంచిరింకం దామెకామినులైనందున నటుపోనోమరై రనికొనిరేకాని యొక్కరును దూరపుఁబయనంబనియు క్రూరరాక్షసవీరసంగ్రామారంభముగదా యేరీతినగునోయనియు శంకింపనైనఁదలంపరేలన. ౧౨౧.

కం. జనపతియందయెమేఁటిది | యినుమిక్కిలియాంజనేయు ♦ వెనకంబోసఁగుం
జనువారెల్లరుసుఖముగఁ | జనుదెంత్రనుపల్కెవేఁటు ♦ చక్కటులున్నే. ౧౨౨.

తే. కనఁగనౌనంతదవ్వున ♦ గాంచుచుండి | యాగఁబ్రౌఢులుపుష్పక ♦ మేగవేఁగఁ
దేజరిల్లెడిపుష్కర ♦ ద్వీపముఁగని | నిలిపియంబరమునఁబతి ♦ పలికెనిట్లు. ౧౨౩.

శ్రీరాముండుపుష్కరద్వీపమునువర్ణించుట.

సీ. కనుఁడిపుష్కరమిది ♦ కనకాద్రినిరసించుఁ ♦ దనసువర్ణప్రాభవము ♦ ఘనముగాఁగ
మహినొప్పుభానుని ♦ మండలంబోయను ♦ రీతినిశోభిల్లు ♦ ఖ్యాతిగరిమ
క్రిక్కిరిసినమేఁటి ♦ రక్కసులపైక్కంద్రము ♦ నెక్కొనస్వర్గంబుఁ ♦ దక్కఁగొన్న
వైకుంఠకైలాస ♦ వర్ణనీయౌన్నత్య ♦ మీలంకనొకవంక ♦ కేనయదగు వె
అలయయోధ్యకుసింహళీ ♦ మకుఁబదింత | లిద్దినూటింతలగు లంక ♦ ముద్దనకును
అగునునాయమేముక్షీమెుండె ♦ తగునునాకు | పానికాఁబదివేయాతయె ♦ వీనికరయ

కం. చక్కగనట్టువుగాఁదగి | యొక్కధరాధరమునడుమ ♦ నొప్పంగాన
ల్దిక్కులఁజక్కనిపురముల్ | మిక్కిలిశోభిలనెసంగ ♦ మెళ్ళియుఁగనుండీ. ౧౨౫.

తే. నడిమిచక్కటినొప్పెడి ♦ నగమునంధఁ | గడిదిపుర మెప్పు రాక్షస ♦ ఘనుఁడటుండు
ఫణముఁలోదాచుచక్రిపైఁ ♦ బరులకలవే | కానిదళమండియగుఁబుష్ప ♦ కంబుకలిమి

ఉ. నాలుగుపట్టణంబులకు ♦ నానౌముతౌమణిగోపురంబులీ
శాలయశైలపుంబులికి ♦ నానలుదిక్కులనొప్పుద్వారముఁ
ల్బాలుబుమాలలుంగ్రలిగి ♦ చౌకములైదయికూడియొక్కటౌ
లీలనుభిత్తిస్వర్ణరస ♦ లేపితమైతగుదార్ఢ్యమెచ్చుగాన్.

ఉ. ఎన్నికఁగన్నసౌధముల ♦ యెచ్చటులుంతమగారసంతతు
ల్గన్నునఁజెన్నదొక్కటియుఁ ♦ గానఁగరాదెయిదేమిచోద్యమో

యున్నతదేహులైతిజ ♦ లున్నికివార్ధిహరింపఁబూన్కికిం
దిన్నగనుండనీగ్రహిమఁ ♦ దేజరిలుంగవనద్భుతంబుగాన్. ౧౨౮.

కం. ఏవాఁడచిలుకయాపళ్ళు | కేవాకొనునన్నయట్టు ♦ లిదియారయుఁడీ
చేవనఁటీవినినున్నతి | నేపెలయునుజంతువితతి ♦ యొల్లతరువులున్. ౧౨౯.

శా. ఉద్యానంబులనూనపుష్పఫలర ♦ మ్యాద్భిజమూల్దట్టమై
చోద్యంబైమితిమీఱుమున్నతములై ♦ చూపట్టనొక్కొక్కెడ
న్వేద్యంబైపెనుగట్టులట్టియరుగు ♦ ల్విస్తీర్ణములాస్థికి
న్హృద్యంబుల్విహరించిశ్రాంతిఁగొనఁగా ♦ నేర్పడ్డవాఁజూడుఁడీ. ౧౩౦.

శా. కాసారంబులుగంటిరేయవిమహా ♦ గాంభీర్యములూర్ణము
ల్ప్రాసాదంబులపొంతఁగొన్నియుపవ ♦ ప్రాంతంబులంగొన్నియు
న్హాసోల్లాసవిలాసవేషములన ♦ య్యైదైత్యభామామణు
లైసింగాంచినవారుడిగ్గటకుసో ♦ పానంబులేర్పడ్డవో. ౧౩౧.

ఉ. మున్నలలంకలోనొకటి ♦ ముద్దగునీలముఁగంటిరావణుం
డెన్నికదానిపైఁగడుగి ♦ నెక్కిపదంబులనంగవింటిని
క్లెన్నఁగరానిలెక్కిఁదగు ♦ నీడఁగొలంకులఁజాడఁగంటిరే
యన్నులవస్త్రశుద్ధిదితి ♦ జాంఘ్రులతాళీనకర్మలందగున్. ౧౩౨.

సీ. సికతామయంబెల్ల ♦ సీమనై భూసార ♦ పటిమచేసస్యము ♦ ల్వరగుఁగన్నరె
పెనువృక్షములభాతిఁ ♦ బెటిగియామొకలు ♦ దండిగాఁబండునే ♦ ధాన్యమొక్క
తిన్ననిజఠరదీ ♦ ప్తినిగన్నపారికే ♦ కూడినవైయుండుఁ ♦ గూఁటికెన్న
మత్తేభములకంటె ♦ నెత్తుసత్తువలొప్పు ♦ క్రొత్తవాపసులుండు ♦ మొత్తములుగ
గజములల్లవెకనుఁడున ♦ గంబులట్లు | హయములొప్పెడిసౌధంబు ♦ లంతలచట
స్యందనంబులుగాబోలు ♦ చాలసాగి | శిఖరగతకేతనములివే ♦ చేరుమవల. ౧౩౩.

చం. పురములవీధులంగనరే ♦ పుష్కరణుల్నగముల్వనంబులుం
బురములునుండఁదాపులగి ♦ పుష్కలమైనవిశాలమొప్పెడురఁ
దరిఁదగుసౌధపంక్తులను ♦ దైత్యవధూటులుచీతితత్స్ఫట
స్వరముల్బల్కఁగానెరుట్టి ♦ వారువచింతురువార్తికేలగున్ ౧౩౪

కం. అదివారికొకవిశాలమె | వేదములదైత్యుఖలుఁజూచి ♦ పాదముపెట్టెం
బదిపదిరెండతుగుతెయుగుఁ | గదమనునరులకునునడమఁ ♦ గాలాన్మైనక్షా. ౧౩౫.

సీ. అలసింహళద్వీప ♦ మందొప్పునగరులీ ♦ చాయసేవకగృహ ♦ సముములగుచె
అలంకలోనుండు ♦ చాలవనంబులీ ♦ శైలనొక్కపాలంబు ♦ లీలకగుచె
అందలిమణిగోపు ♦ రాట్టాలకంబులిం ♦ దండటియిండ్లకు ♦ నమరుఁగనరె
ఆరావణాసురు ♦ నా ర్భాటములవెల్ల ♦ నీడనెల్లరకుండఁ ♦ గూడుసుండి
కనుఁడుకనుఁడదెయుట్టనటుఁ ♦ గలదితిజుల । స్త్రీలఁబురుషులవారున్న । లీలలెల్ల
కొందఱుద్యానవనములఁ ♦ గొందఱాగ్ల । స్వరసులందుంద్రుకొందఱు ♦ సరణిఁగనుఁడి. ౧౩౭.

చం. పదితలలున్నవాఁడొకఁడె ♦ బంటుట రాక్షణిఁడీడఁగందురే
పదులిఱుమూళ్లుమూళ్లయిదు ♦ పంక్తులుదీటిముఖంబులొప్పఁగా
మెదలెదరెందరొకనుఁడు ♦ మేఁడలనిండ్లనిఁకెందఱుందురో
యదయులువీరు రావణుని ♦ యంతటిక్రూరులుఁగాకయుందురే. ౧౩౮.

కం. అతికాయమహాకాయులు । జతపడిరొకయిద్ధఱందు ♦ సందడిగొనియిం
దతితమమహాస్తమాంగుల । మితముగఁగాన్పింత్రెయింక ♦ మేఁటులటుండఁ. ౧౩౯

సీ. సర్పవృశ్చికరోమ ♦ సంజ్ఞలేపడయుచు ♦ నెన్నికగాఁగొంద ♦ రెసఁగిరాడ
అట్టిచిహ్నలుగని ♦ పట్టిపేర్లిడుటకు ♦ ననువుగాదీడనె ♦ ట్లనఁగవినుఁడు
సర్పవృశ్చికఖడ్గ ♦ సన్నిభంబులెసర్వ ♦ రోమంబులిటుఁగల ♦ తామసులకు
ప్రత్యేకమొకరికిఁ ♦ బరగవుతెగలుగా ♦ నందటికవియొప్పు ♦ ననువుసరణి
దీర్ఘములుసర్పములయట్టు ♦ తీరియుండు । చుట్లుగొన్నవితేళ్లకొం ♦ డ్లట్లుతగును
నిక్కియున్నవికత్తుల ♦ లెక్కకగును । అన్నివిధములునందటి ♦ కున్నవెకద. ౧౩౯.

ఉ. మేనులెఱుంగకుందురదె ♦ మేఁటులుకొందఱుగ్రాలుచుండఁగాఁ
జానలువారియొత్తునకు ♦ సత్తువకున్నరిఫర్లవారలై
పూనికఁగొంచుఁబోదురదె ♦ భూతములన్నవిధానఁగాననొ
సేనరులైనవీరిఁగన ♦ నేపడిచత్తురునిల్వనేర్తురే. ౧౪౦.

కం. అల్లదెయుద్యానంబున । వెల్లగిలంబడియొనొందు ♦ వేదికపైనం
గొల్లగఁద్రాగెనుగాలో । లెల్లయొడల్లఱుగవంద ♦ రేంష్టులబరువౌ. ౧౪౧.

కం. పిల్లలయాటలుగన్గొనుఁ । డల్లరికొండొరులుగ్రుద్దు ♦ లాడుకొనంగా
మల్లడిగొనుజగమెల్లను । మల్లకులునుములులైన ♦ మార్కొనఁదరమే. ౧౪౨

ఆ. వారిమేనులందు ♦ మీఱిశోభిల్లెడి । తీరుతీరునగల ♦ తీరుఁగనుఁడు
పసిడియొప్పిదంబు ♦ పరగెడురత్నము । ల్స్థాపితంబులైన ♦ యాపగిదియు. ౧౪౩

గుణహీనత వినాశహేతువను రామోపన్యాసము.

ఉ. ఇంతటిభాగ్యభోగ్యములు ♦ నీతనుపాటనమీవిలాసము
ల్చింతలెఱుంగరానిదశఁ ♦ జెందినమన్కియుఁగల్గివీరలి
ట్లింతగఁగ్రూరులౌటనెక ♦ దేబుధశత్రులునాశపాత్రులై
రెంతటివారికైనగుణ ♦ మేశరణంబగునండ్రునీతిఙ్ఞులెన్నరే. ౧౪౪.

తే. కలిమిబలములుగలిగిన ♦ గడియలోన । బలిసి వెలసెడిఁదొలఁగదు ♦ పొడఁమదము
తలఁగమెలఁచినబలియుఁడై ♦ ధన్యతఁగను । నలరఁగులికినఁదలపడు ♦ హాస్యతఁగను. ౧౪౫.

చం. ధనికులువీరలైమదము ♦ తారసిలంగఁదొలంగినీకయ
య్యనువునవర్తిలంగనిన ♦ నట్టిదురాత్ములెరాక్షసుల్గదా
జనులకుహానిచేయుదురు ♦ సౌఖ్యముస్వీయమెచూచికొందురిం
కనుబెరగొప్పలేమరయఁ ♦ గాల్మదివెట్టరుదానహానిదౌ. ౧౪౬.

కం. బలవంతులైయుద్ధుర్ణయు । లలతులగారింత్రువార ♦ లలమటఁజెందం
గులమెల్లనాశనంబగు । ఫలితమెకననొనుగుణము ♦ పాయుటనెకదా. ౧౪౭.

కం. తలిదండ్రులుగురువులుద । మ్మలయనిపనులందుమెలప ♦ హర్షింపకతా
మలవరదికొండ్రుపెరపను । లాలిసిననాపదలచేడ్తు ♦ రౌదవమిగుణముల్. ౧౪౮.

ఆ. మిన్నుమన్నుగాన ♦ కున్నంతగామేటి । వన్నెగన్నవారి ♦ యెన్నికఁగనఁ
దన్నుసున్నచేయు ♦ క్రొన్నడకలవడ । జన్నెయెన్నగొనమ ♦ దున్నదనగుసె. ౧౪౯.

ఆ. పాపమన్నదొకటి ♦ ప్రాప్తించుననుమాట । యపుడునరకమొందవు ♦ నన్నమాట
మరలజన్మలందు ♦ మలసెడుననుమాట । యెఱుకపడవుగుణము ♦ కొలతయౌట. ౧౫౦.

కం. ధార్మికుఁడౌగుణిశ్రేయమె । కర్మంబులనందసేర్పఁ ♦ గలుగదిదియెయా
ధర్మగుణరహితునకునీ । మర్మముజగమెఱుఁగుమెఱుఁగు ♦ మాటౌమాటౌ.

తే. అట్టుగావుననీలంక ♦ పట్టణంబు । దిట్టఁదనముననిండఱు ♦ జెట్టులున్నఁ
జుట్టుకొన్ననుగట్టడిఁ ♦ బట్టితెలియ । ముట్టుపెట్టంగఁబడరట్టె ♦ యొట్టులున్నె. ౧౫౨.

కం. ఇఁకఁగానరానివీరలు । లకలుకలేగతినిగూర్చు ♦ లావరులౌకదా
యెకిమీని పోములఁగంబుల । ప్రకటితపటిమంబుమున్న ♦ ఫణితమెయాయెఁ. ౧౫౩.

తే. ఇట్టివీరలపైమన ♦ మెత్తివచ్చి । యిట్టిపట్టివిచేయరా ♦ నట్టియూహ
లారయకచేసిమితిమీఱ ♦ నూరకేగఁ । బాడిగాదింకఁగాఁగల ♦ పల్కువినుఁడు. ౧౫౪.

వ. అని యాతఁడు నాథాత్మజయాచేతఁ బ్రియమునొంది సూతాసంగ్రహము చూపింపఁ భ్రాత
లను వానరనేతలను సైనికవ్రాతంబును శ్రీతింగలయంగ మధ్యగ్ని ఘాతుకంబులుఁడిగ్గి
లోతయిన యాతెఱంగులెఱింగి యాతనియానలె చేతనీతమునికోనఁ బాతుకకాన
నిట్లనియె.

యుద్ధరంగయోధాదినిరూపణంబు రాముఁడు చేయుట.

సీ. నాల్గుపురంబుల ♦ సొదుమవి స్త్రీకైకై ♦ నూనికటంబున ♦ వగరులమొగిఁ
దిగుపల్లరత్నము ♦ తగుఁగదకంబున ♦ కాడడిగ్గదమున్పై ♦ నాదుఁపీఁక
నెదుటిమధ్యపురంబు ♦ లేఁజాడ్డఁగాఁగుఁ ♦ బైరఘ్నుఁడు సౌమిత్ర ♦ భరతులకగు
నరబలంబులుముని ♦ నరులఁగాచు కేచాలు ♦ సేనాపతులువారి ♦ సైనఁగాపు
ఏడఁగూడినవారల ♦ నాథమడిపి | వీఁడులన్నియు వేవేగ ♦ బీడులుగను
బౌముచేయక యుండిన ♦ వాఁడును మొఁన | గాఁడెమాడంగఁబడు నెల్ల ♦ ప్రోఁదఁదనము.

సీ. హనుమంతుఁడేచాలు ♦ సైన్యనలాదులు ♦ నాకండగానుండి ♦ నడవనగును
అంగదుండేచాలు ♦ సైననీలాదులు ♦ లక్ష్మణునకునంగ ♦ రక్షకగుఁడు
జాంబవంతుఁడేచాలు ♦ జతగవయాదులు ♦ భరతునకుండుఁడు ♦ ప్రాపుగాఁగ
సుగ్రీవుఁడేచాలు ♦ నూసుషేణాదులు ♦ శత్రుఘ్నునకు బాహు ♦ మిత్రులగుఁడు
మనవిభీషణుఁడొప్పెడు ♦ తనబలముల | వోఁడుగాఁగొని యెల్లర ♦ జాఁడఁగూడ
నరుగుచుఁగనొచెల్లయు ♦ నరయుచుండి | బల్మికో లోడుచోఁ బ్రాపు ♦ పరగఁదగును.

వ. అనియుక్తిమ తమడిగుట కఠినకఠినమగు సమరరంగము నదిసమచతురనగరములకు నడి
మిత్రమంగితి బలిమి పురమగుట నట్టినడుమ నట్టిపాడుమ గట్టిపటిమ గట్టిగనమి నట్టి
గిరిమనగు దిట్టఁబోను పెట్టుశ్రమలని యెట్టియమరసములకు నిట్టెభ్రమలుపుట్టెనుమి
యని సమరసమయపుగమనికలును దానసమునిపొందికవండటు బృందములుగ నందికొ
లోనెయుండురనుచుంటము ముందుగనెఱుంగందగు నందంబున నమందబలులగు వందా
రుభ్రాతృవానరేంద్రులకుం దొరనందించి మునిసందోహంబులందామండి కొండలమండ
నీకుందుమనుపొందుబోటున నందొందులకునుగాని నర్థులుందుమనియానందించురని
యును బలికి. ౧౫౮.

కం. జనవిభుఁడు జనకవిభుసుత | వనితానన్నంటియుండు ♦ వాయువుగాదే
మనమిరువురమీపుష్పక | మున నేవెలయుదముచూచు ♦ ముచ్చటకనియెన్. ౧౫౯.

చం. జననిను హాత్మపుష్కరము ♦ చాయకుఁజేరిసయాత్మగంబునం
దనమొగమందు లేనగవుఁ ♦ దారసిలంగనొనర్చి రాముఁడా

యనువునఁజెప్పితంతయును ♦ టచ్చెరునందుచు విన్నయట్టితే
విశనివియేమి సాఁకయిన ♦ వేఱగు నేపతియెంచెనట్టులే. ౧౬౦.

కం. కావుననంతమనీరంద్రుల | తోవారలునిల్వఁజక్క ♦ తోడ్పాటువిధు
ల్తావేగఁజెప్పిశ్రీరా | మావనిపతియు త్తెరంభ ♦ మద్భుతరవమున్. ౧౬౧.

తే. తోడలక్ష్మణభరతశ ♦ త్రుఘ్నులాకఁట | దండడి నెవ్వట్టుతమతము ♦ చిందములను
వేఁగఁబూరింపవానర ♦ వీరులెల్ల | నార్చిరొర్కఁటజయభేరు ♦ లపుడు మ్రోగె. ౧౬౨.

కం. ఆకసమునఁదగునలఘ్వని | వీఁకంగొని యెల్లభువన ♦ వివరంబులలో
డీకొనిచొచ్చిననవియువి | తాకువడెందాకుహాని ♦ దాకొనునంచున్. ౧౬౩.

శా. జృంభింపన్ఘనఘోషమట్టి లోకఁట ♦ న్సింధుల్కలత్రగంధుల్తై
స్తంభించెన్దిశేఘృత్తులజ్జహితుఁడా ♦ జంభారిదంభోళిద్రి
క్కుంభుల్సన్నిభము తాచుసంభృతివిడె ♦ ఘూర్ణిల్లెబ్రహ్మాండము
ల్కంభుండద్భుతమంది మెచ్చెరవము ♦ స్సంరంభసంభూతమున్. ౧౬౪

తే. అట్టిఘోరధ్వనుతెఱుఁగకు ♦ న్నట్టిదైత్యు | లిట్టియట్టిదివినభీతి ♦ పుట్టనార్చి
మెట్టుచట్టుట్టులనుదమ ♦ దిట్టకడకు | నుట్టిపడిరిసహస్రాస్యుఁ ♦ డొట్టిపట్ట ౧౬౫

కం. ఆయుంగొండలనుసందడి | నందిందుఁగనంగనైన ♦ యద్భుతశ్రంబ
దుందవిల్లి వెలుగుపుష్పక | ముందానందెలియనైన ♦ మురిగనిరపుడే. ౧౬౬.

వ. అట్లుకలకాలంబు నింతలంతలువంతలెఱుంగక నితాంతసంతోషాక్రాంతులై పెఱిగినయా
కృతాంతసములగు దితిసంతతివారు తామునరాంతకులైయును భ్రాంతిమాత్రంబున
నెంతయుసంభ్రమాక్రాంతులై యంతయుందమచింతలుడుపు దొరకెఱిఁగింతమని గంతు
లుడిగి అంతులిడుచుఁజనునంత. ౧౬౭.

సహస్రముఖరావణవిలాసాభివర్ణనము

సీ. సింహళద్వీపమి ♦ క్షీరంబులో నొప్పు ♦ నంబరంబంటెడు ♦ నంత్రయెత్తు
కలిగి పెన్బ్రహ్మాండ ♦ గహ్వరంబోయన ♦ నంతఃపురంబొప్పు ♦ నందులోన
నలువదియోజనం ♦ బులపొడవు వెడల్పు ♦ ముప్పదియామడ ♦ లొప్పియుండు
గొప్పభవ్యరత్నంబు ♦ కడిదిశలనైన ♦ స్వేచ్ఛగాఁబఠలించి ♦ విచ్చలవిడి
తనదువేగురసతులతో ♦ మనసుధీర | సరససల్లాపములఁ బ్రీతి ♦ బరచిఁగనుము
వారియానందవాక్యము ♦ మీరువినుచు | దీరికయెఱుంగకుండున్నా ♦ వీరుఁడితఁడు.

సీ. కొండలంబంక్తిగాఁ ♦ గూర్చుండ నేమించి ♦ కుడికాలుబారల ♦ తొడలఁజాచు
నింకఁగొండలేనట్టె ♦ యేర్పడఁగాఁజేసి ♦ వామపాదముఁజాచు ♦ జారితోపల
మటికొండ లెడమప్ర ♦ క్కఁబరపఁగూడఁగఁజేసి ♦ నాగ్గేపిచేతుల ♦ వలిబిలిగొను
దక్కఁకొండలఁగుడి ♦ దిక్కునఁజేర్చిది ♦ మక్కువపను లెన్నో ♦ చక్కఁగఁగొను
నిట్టులుసహస్రవక్త్రుఁడు ♦ నట్టనడిమి | పట్టనందగిశోభిల్లుఁ ♦ జట్టునున్న
దిట్టలైనసహస్రస ♦ తీమణులను | గుట్టుచేరిపెడిచందాన ♦ ముట్టడిగొని. ౧౬౯.

సీ. అత్తరుపన్నీర ♦ మగరుచందనముల ♦ నెత్తుపై నెత్తుగా ♦ మెత్తికొండ్రు
తట్టెడువిరులొక్క ♦ దండక్షైనంజాల ♦ వెట్టొకట్టఁగ రెట్టిఁ ♦ జుట్టికొండ్రు
బండమండనముల ♦ దండిరత్నంబులు ♦ మెండుగామండఁబై ♦ నుండగండ్రు
మిఱ్ఱుపట్టినవేయ ♦ బిఱ్ఱుగానెత్తిగా ♦ విఱ్ఱవీఁగెడివల్వ ♦ వెత్తిగండ్రు
ఎట్టులుండిననాథుండు ♦ పట్టువిడక | గుట్టుకనిపట్టినట్టులఁ ♦ బట్టుఁబమ్మ
పట్టులుండఁగదట్టమా ♦ నట్టిసొగసు | రెట్టికామింత్రుసతులుమా ♦ పట్టుగతుల. ౧౭౦.

కం. అలవారిభాషణంబుల | కలకలమునఁబడిమునుంగుఁ ♦ గదపకపకనాఁ
బలుమఱువే మొగములనగు | చలరుంగదవానికెట్టు ♦ లాగ్వని తెల్పియుఁ? ౧౭౧

తే. కానినిసుమంతవిన్నన ♦ నూనపటిమఁ | గన్న ధీరుండువానికా ♦ సన్నయెన్నఁ
దోఁచునేనాఁగనట్లుండు ♦ నాచెలువము | మీఱినపుడల్లభ్రాంతులు ♦ సేరి రాడ. ౧౭౨.

వ. అట్లుమందగతింబొఱుచుఁదాఱుచు మందలు సేరి సందడిమీఱి మందరోపమంబగు తన్మం
దిరద్వారంబునందవిలి పెండడనొందుచు ముందుప్రార్థనగనిట్లనిరి. ౧౭౩.

ప్రగుణ. అసురాధీశా! అసమావేశా! వసుధాగ్యత్యా! ద్విసహస్రాక్షా! ౧౭౪.

కుమారలలిత. మహాపదలురానే; సహింపఁగానానే?
సహింపు ప్రతిబాధా! సహస్రముఖనాథా! ౧౭౫.

భుజంగ. తలంపన్నగంబుల్వి ♦ దారింతుకాదే? కులాద్రుల్పొడింజేయఁ ♦ గుప్పింపనాదే!
యిలన్నిన్నుమార్కొండు ♦ రేపాటిద్రోహుల్ని ల్వరెండు వేలుండు ♦ బాహుల్మహాహులే!

పౌరులు సహస్రముఖునకు విలయపుసన్నతెలుపుట.

వ. అనియిట్లొక్కపెట్టున నెల్లరు గొల్లుమను మహోద్ధతిని బ్రస్తుతించుటయును వాం
డ్రనెల్లఁ న్లోనికిఁబ్రవేశింపను దనదక్షిణపార్శ్వంబున బాహుతీరిమీఱి వాహుగన్నవైవ
రీత్యము విన్నవింపను సెలవొసంగ వారట్లుచేసియిట్లనిరి. ౧౭౬.

శా. వింటేరావణయేయుధ్వాంతమద్రిమో ♦ వింటన్నికట్లిక్కఁశా
గంటుల్ఛాత్రుదిగంతరాళమిదియే ♦ గంటున్న వారుంద్రుడే
కంటేకృత్స్నజగంబులంగలుగరే ♦ కంటేయదేవచ్చెడి
న్మింటన్నాభనిలుచే మొదానఁగలరో ♦ మిసుల్కఁవ్రకొంగుల్గనన్. ౧౭౭.

కం. వారేరామీటివత్తురు | ధీరుల్గాన్వింత్రుప్రాస్య ♦ దేహుల్తెమొచు
న్వీరులుమనవారలుగద | చేరుదురెట్లీడఱంతు ♦ చేసెదరాడన్. ౧౭౮.

తే. ఇంక నేరైనభువిలోన ♦ మంకులున్న | జాఁడఁగాంచిననీవుచెం ♦ తాడకున్న
నిట్టులెప్పుడొరామీఱు ♦ పట్టఁగన్న | గడ్డుగానొప్పఁగాదయే ♦ రెడ్డమిన్న. ౧౭౯.

వ. అనివిన్నబన్నము సన్నఁదెలుపుచు విన్నవించునెడ రోసమొకపొంత యీసడింపా
కచెంతినుట్టిపడ నల్లనఁదొల్లిమో చేతులు నంతనెల్లపాణులును జల్లగనూనుచు నయ్యో
ల్లమాలినయెడలెల్ల నెత్తుగనలేచు మనిట్లనియె. ౧౮౦.

విద్యున్మాల. ఏమీవాండ్రే ♦ రెట్లుంద్రండ్రే | భీముల్గండ్రే ♦ బెగ్గింత్రాండ్రే
బ్రామన్గాండ్రిం ♦ పన్గండ్రింతుఁ | స్వామీతండ్రీ. ♦ నాఁగాఁబుత్తున్. ౧౮౧.

తే. వేముఖంబులనిట్టులఁ ♦ భీమవాక్కు | లనుచునల్లనబాహువు ♦ లాన్చిలేచి
పటిమగలమేనవిఱిచెను ♦ నెటికలట్రుడు | బయటవినఁబడ్డధ్వనికిని ♦ బ్రతిధ్వనఁగ.

ఉ. అప్పుడువారలంగనుచు ♦ నద్భుతమేమదియేఁటిచప్పుడో
గుప్పెదసేనమీఱెచని ♦ కూకలఁగొండటినేట్లఁగొండటిం
ద్రుప్పనుమాఱిగానెగురఁ ♦ దోలుదురేలభయంబునందగాఁ
జెప్పెదసర్వముండెలియఁ ♦ జేరదఁగొల్వునమీరువేగమే. ౧౮౨.

ఆ. పొండుపోయిమంత్రి ♦ పుంగవులనుసైన్య | సాధవరులనాదు ♦ నందనులను
బంధుబృందములను ♦ బంటులవేఁటుల | నర్బుదంబుఁగూర్పఁ ♦ డటకువత్తు. ౧౮౩.

సహస్రముఖుడుకొలువుతీరు నేర్పాటు.

వ. అనివారింబుచ్చి కొలువుకూటంబున కేగంగృతారంభుండగుట యప్పుడ తనమనోహారి
ణులకెఱింగింపఁగా. ౧౮౪.

సీ. ఒక్కొక్కతలకొక్క ♦ రొక్కరుగాఁజేరి ♦ చక్కగానవితీర్చ ♦ మక్కువపడి
అందంబుగాదూవి ♦ పొందికముడువేసి ♦ యందఁగిరీటము ♦ గ్రక్కుండుకొలిపి
కెంజేసిభుజముల ♦ మెండైనవమణి ♦ మండితాంగదములు ♦ నిండుకొలిపి

అన్నికంఠంబుల ♦ నన్నులవిన్నాలు ♦ శౌర్యసైసహారము ♦ ల్వన్నెగనిడి
వ్రేళ్లనుంగరములుపది ♦ వేలుపెట్టి | గండపెండారములురెండు ♦ కాళ్లఁబెట్టి
వందలవ్వేత్తిపట్టెఁగఁ ♦ గొందఱూన్పఁ | జేలలిరువురుత్రిప్పిరి ♦ చిత్రముగను. ౧౮౭.

ఉ. చేతులనొప్పుమున్నె మణి ♦ చిత్రితముల్కటకాదులత్తతిం
బ్రీతినిగందవత్తరుసు ♦ బీటికిలేద్వ్రిడేఁబూసిగీసియా
హేతులుబాణముల్గదలు ♦ సెన్నికఁగన్న మహారుధంబుల
న్లాతజేసాతఁడెందికొని ♦ యల్లనలేవఁగనైనఁజూడఁగాఁ. ౧౮౮.

కం కాలాగ్నిరుద్రుఁడితని | నాలోకించినను బౌర ♦ నాఁగాకున్నం
గాలేత్తిముందువెట్టునె | యేలెక్కాతండుపీని ♦ యెదుటలాడితెడా. ౧౮౯.

తే. యెక్కలున్నత్రిమేరువు ♦ నిక్కరణిన | తోఁచియుండునటంచన ♦ లేచినడచె
దానుదలఁచినవారలా ♦ స్థానమునకు | మున్నెరాఁగాంచిరాడకుఁ ♦ దిన్నవరుగ.

కం. జోహారులుపొసరిచియును | బాహాబలశౌర్యములను ♦ బ్రస్తుతిసేయం
గాహంకృతిహాసలలీదగ | దాహాహారాహారిఁబనికిఁ ♦ దలపడెవిసుఁడీ. ౧౯౧.

వ. అని యావాల్మీకిమహర్షీశ్వరుండు వివరింపన్వింతనొందుచు నంతరంగంబున సంతసిల్లి
బులింతంతనరానివగుస్తుఁ దమకంబున మునులు ముందరికథవిన నపేక్షించుటయు.

కతిపయపద్యగర్భిత సరసిజవృత్తరథబంధ కందములు
సమచిత్రపదాదిమ మణిగణనికరాంతిమ కందద్వయోపగమ
సరసిజవృత్తము.

ధీరమ్యాసింహాచలధీరా ♦ స్థిరమతిసురవిభవి ♦ భమునులసురలుకా
భారాస్థాహేమాచలధారీ ♦ దళితఁదగుతతేఁజను ♦ దరుగనినుతులకా
పారంగోదారాభృతభారా ♦ పరిపరివిధములఁ ♦ బ్రణతులొనరుపకా
హారాహీంద్రాంచద్భుహహారా ♦ యరరయుదుముదమున ♦ నభయతమునుపకా ౧౯౩.

1. చిత్రపద-ప్రతిపాదపూర్వసమాక్షరి;
2. మణిగణ-ప్రతిచరణాంతరాఖిలము.
3. ప్రథమకందము-పూర్వపాదద్వయము
4. ద్వితీయము-ఉత్తరచరణద్వయము

అద్భుతోత్తరరామాయణాఖ్యాంచిత రథబంధకందము.

అత్యద్భుతమహితోద్ధృత | నిత్యాధ్యాత్మప్రభావ ♦ నిర్మలచరణా
సత్యోత్సాహాధీరా | రాత్యంతకగార్వమార ♦ రమ్యాయుగణా. ౧౯౪.

పంచచా. సురేంద్రముఖ్యులార్తినొంది ♦ సూరలన్వసించిని
పరోపకారచిత్రకృత్య ♦ పాలిపాశానంత్రునీ
పెటింగిదానవారిఁబ్రోతు ♦ పెప్పడొప్పునంచునీ
చరిత్రలంగనంగఁగల్గు ♦ సాకుమమ్మంగోర్కనీ. ౧౯౫.

ఇది శ్రీమన్మేధా దక్షిణామూర్తీశ్వరాత్మజవరప్రసాదలబ్ధ కవితాభాగధేయ
నాదెళ్ల పురుషోత్తమనామధేయ బుధవిధేయ ప్రణీతంబైన
శ్రీమదద్భుతోత్తరరామాయణమునఁ
బంచమాశ్వాసము

శ్రీమేధాదక్షిణామూర్తయేనమః.

షష్ఠాశ్వాసము.

కం. పరవృషభరాట్తురంగా । గిరిజాముఖసాబ్జభృంగ ♦ గీష్పతిరంగా
మరపతికమలపతంగా । తరళాంగామాళిగంగ ♦ దానవభంగా. ౧.

తే. అవధరింపుమువిశాలమ ♦ హర్షులకును । విన్నకొలఁదినిహర్షము ♦ మిన్నగాఁగ
మీఁదిజరుగుచుమునుముందుఁ ♦ జేరుచుండఁ । బల్కెవాల్మీకమౌనియీ ♦ పక్కినూని.

సహస్రముఖరావణసభాభివర్ణనము.

ఉ. అప్పుడురావణుండువిభ ♦ వాఢ్యుఁడుబంగరుమిట్టగద్దెపై
నొప్పెడుమేరుశైలమున ♦ నుంచినరోహణపర్వతంబన
న్గొప్పునిఁగొప్పిదంబునకుఁ ♦ గూడినకాంచనరత్నదీప్తుల
న్మెప్పులుగొన్నరాక్షసులు ♦ కోటులకోటులకూటముండటన్. ౩.

తే. మంత్రులొకవేయిమగఁటిమి ♦ మంత్రపటిమ । గలభయంకరరూపులు ♦ ఘనశరీరు
లుంయరందొలుసన్నిధి ♦ నందుముఖ్యు । లైనవారలఁజేర్కొందు ♦ మానఘనుల. ౪.

సీ. కోటీశపూర్ణులుఁ ♦ గోణపపాతులుఁ ♦ బిచ్ఛలచక్రులుం ♦ గచ్ఛకుండు
కాలవేగుండుఁబ్ర ♦ కాలనుండుహిరణ్య ♦ బాహుండుఁగృకుఁడుమ ♦ హాహనుండు
కరణహాలీమక ♦ శరభమానసభద్ర ♦ మండలకశలులుం ♦ ఖేండకుండు
పిండశక్తుఁడుఁగాల ♦ దండకప్రచ్ఛాండ ♦ లవికీరణోచ్ఛిశ ♦ లకరమూఢ
బిందుతేజప్రలేపన ♦ భీషణోగ్ర । హరిణబహురోమపారావ ♦ తాగ్నిదంష్ట్ర
పారిపాత్రమహాఘాల ♦ పాండురోమ । ముద్గరాదులుముఖ్యులు ♦ ముందుఁదగిరి. ౫.

ఉ. వీరలుతొంటినుండిప్రభ ♦ వీర్యముశౌర్యమెటింగిరాజుతో
దూరపుయోచనల్తెలిపి ♦ దొడ్డపనుల్ఘటియింపఁబూనినం
దారెపురోగులైజరిపి ♦ ధన్యతఁగాంచెడిమేటులొటఁజే
కూరినపెద్దకార్యమిది ♦ కూడరముందుగనెందఱుండినన్. ౬.

ఆ. ఒక్కలక్షగలర ♦ టుక్కుపర్వతముల । ఘక్కిదేహపుష్టి ♦ బలిసినారు
దానవేంద్రరాష్ట్ర ♦ సేనాధికారులు । మూడుకోట్లగొప్ప ♦ సేడుంతలల. ౭.

ఆ. రక్తనీలవర్ణ ♦ సిక్తమహాంగులు । ఘోరదంష్ట్రలబ్ధి ♦ ఘోషభాషు
లగ్నినేత్రులమితి ♦ హస్తులువారెల్ల । గామరూపులింకఁ ♦ గామబలులు ౮.

సీ. కుంభనాసికపద్మ ♦ కుముదనికుంభులు ♦ ఘృణిభుజకృష్ణోప ♦ కృష్ణనంద
కాంచనాక్షప్రియ ♦ కప్రవెూదస్వస్తి ♦ కానందధ్రువకమ ♦ హాసినఖులు
అంతకస్కంధమ ♦ హాపారిషదజల ♦ ధరసుప్రతాపసిం ♦ హరవహాస
గోవ్రజకనకరో ♦ మాసృతబహుదంష్ట్ర ♦ సమరోత్కటాంధక ♦ శమదమనులు
క్షేమబాహుసుబాహులు ♦ సిద్ధపాత్ర । వ్యాళవాహవరాహవా ♦ హహాదివాహ
మకరవాహేభవాహులు ♦ మహిషవాహ । ముఖ్యులందఱునయ్యెడ ♦ ముసరుకొనిరి.

ఆ. దశసహస్రసంఖ్య ♦ తనయులుప్రబలులు । తక్కినారుకోట్లు ♦ లెక్కవారు
వారిపేర్లుచెప్ప ♦ వశముగాదైనను । దగలుసెప్పవచ్చుఁ ♦ దగినమచ్చు. ౧౦.

సీ. కూర్మకుక్కుటనాగ ♦ కుంభీవీగారుడ । నక్రకుక్కురవృకా ♦ ననులుమఱియు
మస్తకకంధర ♦ హస్తోరుజానునీ ♦ కటిబాహుమూలవ ♦ క్షనయనలును
గజనక్రసూకర ♦ గార్దభకాసర ♦ శార్దూలహర్యక్ష ♦ చర్మలుమఱి
ఘనకర్ణఘననాస ♦ ఘనదంష్ట్రఘననఖ ♦ బహుశిఖబహుదీర్ఘ ♦ బాహులునయి
హ్రస్వకంఠులుదీర్ఘోరు ♦ లద్రికటులు । దీర్ఘపృష్ఠులుదీర్ఘోష్ట ♦ దీర్ఘగళులు
శ్వేతలోహితపింగనీ ♦ లాతతాక్షు । లంఘ్రిశిఖులూర్ధ్వవక్త్రులు ♦ నైరతుదురు. ౧౧.

ఉ. వారలుభూరిభూషలను ♦ బావిరిగాధరియించిమించియా
మేరువుబిడ్డలొక్కయన ♦ మేటివిలాసములందిస్వీయులా
వారలసైన్యనాయకుల ♦ వాసిగలారినిజక్రరక్షకు
ల్గారహినిల్పికొంచునటఁ ♦ గ్రచ్చిరిముచ్చటమీఱుముచ్చునన్. ౧౨.

ఆ. అయుతసంఖ్యలల్లె ♦ యాతనిదౌహిత్రు । లన్నవారుపెంపు ♦ గన్నవారు
మేనమామలల్లె ♦ మేనివిలాసంబు । లొప్పఁబోల్కెలట్టు ♦ లొప్పుఁగాద. ౧౩.

కం. పౌత్రులుటలక్షలకొలఁదులు । పైతృకసాయూష్యములనె ♦ ప్రబలుదురచట
న్గాత్రములపటిమకెన్నఁగఁ । బాత్రమ్ములుపర్వతములె ♦ ప్రాయఁపువారల్. ౧౪.

ఉ. తక్కినపెక్కురక్కసులు ♦ దిక్కువిహారలుగారువారుఁబెం
పెక్కఁగనిక్కినిల్చినన ♦ కైత్తునఁదాశమహీజతుల్యులై
నెక్కొనుపుష్టినేనుఁగుల ♦ నీలుగఁదొండముఁబట్టియీడ్చిమ
త్తెక్కినవానిపైకెగసి ♦ తొత్తువడంగనుద్రొక్కుచుంద్రటన్. ౧౫.

తే. ఇట్టివీరలుగూడిన ♦ యట్టిమేఁటి । సభనుగలలొక్కయర్బుద ♦ సంఖ్యవార
లొక్కపెట్టునసొక్కక్క ♦ చక్కటియన । ప్రక్కలయ్యేడిబ్రహ్మాండ ♦ మక్కడిఁదిని.

వ. అన్నియవుడ నున్నతింగన్న మిన్నగద్దియునున్న యన్నిశాచరేంద్రుం డన్నిమొగం
బులుం దిన్నగం గన్నిం గెడ మున్ను విన్నయెన్నికయున్నియతపుడో నిర్ణయింతమన్న
యన్నాయంబున మున్ను గనిల్లనియె. ౧౭.

కం. ఏంద్రోగంద్రంద్రుంద్రట । గాంద్రింత్రటపత్తురంట ♦ కంద్రేమోమీ
తీంద్రంబులేలఁజూడరో । మంద్రాటము గాంద్రతెవాంద్రు ♦ మంద్రేయాడన్ ? ౧౮.

వ. అని సహస్రముఖంబుల మహానాదంబు పుట్ట నావిష్టరోషావిర్భూతభాషణంబులె
బహుభీషణంబుగాఁబలుక రక్షస్సేనాధినాథముఖ్యుండగు నొకసప్తాస్యుండు దిగ్గన లేచి
యిట్లనియె. ౧౯.

అల్లసభాసదుల గర్వాతిశయము.

కం. ఎత్తున నెవ్వండో చను । చిత్తతిఁ గనభీతి పుట్టి ♦ యేడ్చిరి కానా
వత్తురు చొత్తురు చిత్తతిఁ । దుత్తునియలొనర్తు నెట్టి ♦ ధూర్తులనయినన్. ౨౦.

వ. ఆతండను వెంటనె తత్సహాయాధికారాగ్రణియగు మఱియొకసప్తశీర్షుండు లేచి తమ
యేలికం జూచి యిట్లనియె. ౨౧.

కం. ఇత్తావుగన్న వాండ్రకుఁ । జిత్తము చెడి బొబ్బలేయు ♦ చిత్రంబద్దా
మిత్తిని మ్రింగెడి నాపే । శత్తిన నేచత్తురేగ ♦ నిత్తెయరులన్ ? ౨౨.

వ. వారి గంభీరభాషణంబులు విని యానందించు ప్రభుం గాంచి యనంతర సైన్యాధికారి
యగు నొక షడ్వక్త్రుండంతట లేచి యిట్లనియె. ౨౩.

కం. ఇద్దికనిదద్దర్ల్లనె ♦ సద్దట్లఁ బెత్తదరయ్యె ♦ శ్రద్ధగ జేసే
గద్దించియద్దికన్ను ను । బుద్దులుడిగి మొద్దులల్ల ♦ ప్రొద్దున జారే. ౨౪.

వ. అనియిట్లు స్వాతిశయోత్కర్షంబుఁ దెలుపుచు నాతండు పలుకుచు రాజు మెచ్చు
కొనుటయు నవంతర సేనానాయకుండగు నొక పంచాననుండిట్లనియె. ౨౫.

కం. గడ్డాయిదిదొడ్డాయగ । పడ్డనెయేయడ్డు గానఁ ♦ ఖడ్డవిధువకే
గొడ్డులగతి దుడ్డులహతి । షడ్డవిడక గడ్డిఁ గుడిపి ♦ జడ్డంబులుపుదున్. ౨౬.

వ. ఆతండిట్లు వచియింపనుబ్బి తబ్బిబ్బులఁ గనునట్లయినీ యూగబ్బి దొరయెదుర నెగసి
లేచి కుమార సైన్యాధిపాగ్రగణ్యుండగు నొక చతుర్ముఖుండిట్లనియె. ౨౭.

కం. ఇయ్యెడ నెయ్యరులొయ్యన । గయ్యంబున కడుగు వెట్టు ♦ గయ్యాళురు? కా
నయ్యూర్వయుర్యౌసాఁగా । వయ్యము గనని య్యనొక్కై ♦ యయ్యార్య యేన్నే ? ౨౮.

వ. అనియిట్లాడిన యతని మాటలు పాటింపంబడుటయు నంద త్సహాయాధికారి
యగు నొక్క త్రిమస్తకుండిట్లనియె. ౨౯.

కం. పుష్టియుటఁ గలదియె యిఁగిక । స్పష్టము గావిరిఁ గష్ట ♦ పఱపనెరాఁగా
నష్టమభీష్టహరంబుగఁ । దుష్టినిగ్లిష్టము హరింప ♦ దుష్టులఁద్రుంతున్. ౩౦.

తే. అనుచు నిందఱుఁ దనుతమ ♦ యతిశయముల । బలికియొక్కుమ్మడిని నాథు ♦ ప్రాభవంబు
బొగడు నెచ్చరికకు గాను ♦ మిగుల భక్తి । ననిరి చేతులు జోడించి ♦ యతని గాంచి. ౩౧.

శా. ఓరక్షోధిప యోసహస్రవదనా ♦ యోమేరుతుల్యాంగనీ
ఘోరాహీంద్రసహస్రబాహుచయము ♦ న్నోరంత ధ్యానింపనే
నీకైవసహాసరయెట్టిధీరులిలలో ♦ నీరాష్ట్రము న్మెట్టఁగా
వీరలువ్వట్టినవారలందుఁగలరే ♦ వేవత్తురేయీడకున్ ? ౩౨.

కం. అన నెసహస్రముఖంబుల । ననువుగనొక పెద్దనవ్వు ♦ నవ్వియె యెవండో
చను దెంచిరండ్రె యేమో । మనిఁ గనటంచు స్తపంద ♦ మూఢులనంగా. ౩౩.

కం. రాకరీడకు వచ్చినఁ । బోరింకేడకును గాలు ♦ పురికే తక్క
న్నీరావణనామస్మర । ణారావము విన్నఁ ద్రక్క ♦ లయ్యెదుగుండెల్. ౩౪.

ఆ. అననెపొంగియరచె ♦ నహహాయటంచును । మాఱుఁద్రెళ్ళగదిక్కు ♦ లారవమున
నట్టిసంతసంబు ♦ పట్టుచిక్కనదని । పత్కు మంత్రిచయము ♦ ప్రభునితోడ. ౩౫.

దండయాత్ర వెడల మంత్రిముఖ్యులు రావణునడుగుట.

ఉ. ఎన్నియొ సార్లు విన్నపము ♦ లెంతగఁ జేసిన నొప్పకుందువే
మన్ననుమాఱు పల్కవది ♦ యందఱికుంగనవింత యోఁజామీ
తిన్ననిసంతసంబునకుఁ ♦ దీరుదువిప్పుడు మా మొఱల్విన౦
బున్నె ముకట్టికొందువని ♦ పూనెదమింకొకమాఱు తెల్పఁగన్. ౩౬.

ఉ. వారిధులీదిపోయియటు ♦ వైపులమధ్యనిఁ కేమియుండునో
యూరసియన్ని గెల్తుమది ♦ యంతయునీదగు రాజ్యసైతగం
గారవిఁ జేసి భోజ్యములు ♦ గల్గభుజించుచు మేటి వీరులం
జేరటమన్న నెత్తుడటి ♦ యీడ్తుము నీపదసన్నిధింబడన్. ౩౭.

ఆ. పంపుమయ్య మమ్ముకి ♦ బరికింపఁగావలెఁ । బూరుషుండుపుట్టు ♦ నూరుబిడ్డమి
భీతివిడఁడు క్రొత్త ♦ రీతులెఱుంగఁడు । ధైర్యసాహసముల ♦ ఘాటిఁగనఁడు. ౩౮.

సీ. ఒకతూరియెంతైన ♦ సుకరముకానింప ♦ మాటిమాటికినబ్ధి ♦ దాఁటనైన
నాంధ్రుబిడ్డలు నేగు ♦ నంతపనుల్వట్టఁ ♦ దోడనేయంబుధిఁ ♦ బూడుతుమని
యిల్లుభూభాగంబు ♦ నెచ్చించియంతట ♦ నేమున్ననాదఁపీ ♦ వేలికపని
క్రిందిపైదిక్కుల ♦ నెంచెంపఁబుండిన ♦ తారిఁదెత్తుమునీదు ♦ చేరికకని
మమ్ముఁబంపవెయొకమాఱు ♦ సమ్మతికొని । యనుచుఁ జెక్కుతెఱంగుల ♦ మనవిజేసి
కొసుచుసందుముమమ్మేల ♦ వినవొనాథ। బయటఁగలచందమెఱుఁగిమి ♦ భయమిటయ్యె

కం. ఇప్పటికైననుమాపై । నొప్పుదయన్విడుతువేని ♦ యొక్కుమ్మడినే
కుప్పించియెల్లదిక్కుల । నెప్పటిమకలారలున్న ♦ నీడ్చెదమిటకున్. ౪౦.

తే. ఎట్టిసంపత్తుకల్గిన ♦ నేసుఖంబు । దానఁబడయంగవచ్చునో ♦ దానిఁగనమి
నానికొప్పినసంపద ♦ వ్యర్థమగును ♦ అడవిఁగాచెడివెన్నెల ♦ యట్టులధిప. ౪౧.

కం. సౌఖ్యపడఁదాఁబొసంగిన । ముఖ్యబలంబింతకలిగి ♦ మూఢులమైనీ
వ్యాఖ్యయెఱుంగకయుండినఁ । బ్రఖ్యాతింబడయుటెట్లు ♦ పరికింపఁగదే. ౪౨.

ఆ. పదవియంతకంత ♦ కొదవించికోవలె । వృద్ధికాఁగనద్దె ♦ విహితధర్మ
మగునుగానివట్టి ♦ యప్రయోజకువలె । మూలముఱుగనగనె ♦ యేలినయ్య? ౪౩.

కం. నిన్ననరమ్మనియన్నను । మిన్నసుఖంబులనుబాయ ♦ మిమ్మిన్నకయీ
వున్నంవగునన్నారమె । పిన్నదొరల్లేరెవారి ♦ పితిదింజనమే? ౪౪.

ఆ. చిన్నయేలినారు ♦ చిన్నలునీకని । కొన్నలోకమునకుఁ ♦ గొలఁదివారె
యెన్నరానివీరు ♦ లీపాటివీరని । యెన్నువారలైన ♦ నున్నవారె? ౪౫.

ఉ. మమ్మటుపంపియొక్కతటి ♦ మాదిరియైనసుజాడవేలకో
యిమ్మహియెల్లనేడరసి ♦ యెల్లియొనత్తుముతెత్తుమెల్లనీ
సమ్మతికొప్పువస్తువులు ♦ సక్కనివెక్కడనున్నఁగొంచునో
మమ్ములనేలినాఁడయును ♦ మానముపీడుముపీడుమమ్ములన్. ౪౬.

కం. కడుపులునిండఁగఁదిందుము । వడిమృదుజంతువులనవ్వి ♦ వర్తిల్లునెడం
బొడగన్నగడుసులనునీ । కడనుంతుమటందుమెపుడుఁ ♦ గైకొనవేలన్? ౪౭.

ఆ. ఎన్నిమాఱులిట్లు ♦ విన్నవించెదమయ్య । వీడకుందువేమి ♦ చూడకుండ
భీతిపుట్టుఁగన్న ♦ నూతనమేయది । యిప్పుడైనఁబంపు ♦ మేగిరాఁగ. ౪౮.

సహస్రముఖుడు తనబ్రహ్మవాక్యనిష్ఠ దెలుపుట.

కం. అనవినిసహస్రకంఠుడు । మనమునవొక్కింతయెంచి ♦ మఱుమాటలుతా
ననకున్ననెల్లకాలము । తనవారెఱుఁగమినివేఱు ♦ తలఁతురనియనెన్. ౪౯

సీ. మాతాతమహితుండు ♦ మనలక్ష్యేయమెకోరు ♦ ననుబెంచిమిక్కిలిమించి ♦ చనువొసఁగెను
ఈడపీడకయుండి ♦ యేడకేగికయున్నఁ ♦ గల్పింతుసిరులనెఁ ♦ గలుగఁజేసె
నేనొండయిటనుండ ♦ నిట్లర్బుదంబుగా ♦ సంతతిమీరలు ♦ జతపడితిరి
తినఁగట్టనన్నియు ♦ నొనగూడెహాయిగా ♦ మనకాతఁడనుపల్కు ♦ వినమియేల
ననుచునుండెదమాతాత ♦ ననుఁగనుగతి । మిమ్ముఁగాంతునుగావున ♦ నిమ్మహివిడ
నన్నునాతండునలపన్న ♦ యన్నియతినె । మీరువోఁగోరనెటకువే ♦ యూరులనిన.

కం. పనిగలిగినజగదండము । లనునేనొండొంటిఁదార్చి ♦ లంబుడుగఁగమ
ర్దనసేయఁజాలనేసరి । పనియేమనియూరకుందు ♦ భావ్యమకాదే. ౫౧.

కం. ఏఁడైనప్రోడతానిటు । చూడఁగరానైనవానిఁ ♦ జొప్పుచుఁబోఁబోఁ
జూడికినెల్లంబడుఁగనఁ । గూడెడినవికొందుఁగాని ♦ కూడదెయదియే. ౫౨.

ఆ. అట్టులైనఁదాత ♦ పెట్టినయొట్టును । దప్పినట్లుకాదు ♦ గొప్పవోదు
పిమ్మటెన్నిచేసి ♦ యెమ్మెయినిమ్మహి । నున్నవన్నికొన్న ♦ వన్నెమిన్న. ౫౩.

పుత్రులు రావణునెగతాళిచేసి తలక్రిందుధర్మములుపలుకుట.

కం. అనియాతండనఁగావిని । ఘనపుత్రులువల్కిరిట్లు ♦ కల్గియుగనీతు
ల్దనుజులువారలుగావున । మనమునకవిపథ్యములగు ♦ మాటలయితగున్. ౫౪.

శా. అప్పావింతలునీదుమాటలుగదే ♦ యన్యుల్వినన్నవ్వరో
యిప్పేర్మిందగియింతమేటివయినీ ♦ వింకల్లతాతయ్యతాఁ
జెప్పెంజేయుదుఁదాతయల్లెముదిగాఁ ♦ జిట్టాడసైరింపనం
చొప్పంగూడనివిట్టులాడఁదగునే ♦ హెంతొందుటింత్లొటకే? ౫౫.

ఉ. తాతలువృద్ధులౌటబెడి ♦ దంబులువారికిసైనకార్యము
ల్చేఁతయనంగఁగుజ్జలకుఁ ♦ జేకుఱుఁగష్టములంచుమానుపం
జూతురుపెక్కులాభములు ♦ సూడరుబిడ్డలతుష్టిపుష్టులే
ప్రీతిగఁగంద్రుదీనికినె ♦ పెచ్చులకేగకయుండవచ్చునే? ౫౬.

ఆ. తాతతాతగాని ♦ తాతవీవాదువే | యేముతాతలముగ ♦ నేర్పడితివె?
మూతవెట్టినట్లు ♦ మురుగమూలనెయున్న | రోతగాదెయిద్ది ♦ తాతనడుగు. ౫౭.

కం. మున్నీవుచిన్నప్రాయము | గన్నప్పుడుతాతయనఁగఁ ♦ గలిగెనొయేమో
యెన్నినయున్నతిఁగననిపు | డన్నన్నిగఁబట్టితాత ♦ నాఁడింతమునరా. ౫౮.

ఆ. బుద్ధిపటిమతోఁగు ♦ వృద్ధులకనుమాట | వారిదూరదృష్టి ♦ దారితోఁగి
యుండఁగాంచినట్టి ♦ దండివారందురు | అట్టితాతపల్కు ♦ జెట్టికగునె? ౫౯.

ఉ. పెద్దయతండ్రుప్రాయమునఁ ♦ బేరిమినద్దటులుంచు మేఁటికే
సుద్దిని నీకునుద్దియగుఁ ♦ జూడఁగమస్తకసంఖ్యవారనే
పెద్దటికంబునీకుఁదగుఁ ♦ బెంపుబలాననపారమింకనీ
నిద్దపువీరవారములు ♦ నీకగుభృత్యులునిన్నుఁబోలునే? ౬౦.

ఆ. తానుగొప్పదశకు ♦ దాకొనియింకను | బెలనుచుబుద్ధి ♦ పెడకుఁబట్టి
తమ్ముఁబోలియుండ ♦ సమ్మతిబోధించు | పిటికిముదులనగునె ♦ సరకుగొనఁగ? ౬౧.

చం తమినునశ్రేయమారసెడిఁ ♦ దాతయటంటివిపుట్టుచోటనే
శ్రమమునుబొందకుండితిని ♦ చచ్చెడికీటకపంక్తియట్లునా
ఋములనుబాసినష్టపతి ♦ మానినియౌవనమట్టుబల్మికా
నమరెడిదుష్టజీవనము ♦ నందగనీకునుజేయుబోధనే? ౬౨.

చం చనువునుజూపెనంటిమటి ♦ సాకినమోహముకద్దటంటివా
యనువుననేమతేఫలము ♦ లందఁగనీయకయున్నమట్టునం
దినుమనిపవ్వళింపుమని ♦ తేజమువాయఁగఁజేసికొమ్మటం
చనియెనెకాకయేయశము ♦ నార్జనచేయఁగదారిచూపెనో! ౬౩.

సీ. ఈడపీడమిఁదాత ♦ యిచ్చెనుసిరులంటి ♦ వింతకంటెనుమాఢ్య ♦ మెందుఁగలదు
తాతయబ్బదిసొమ్ము ♦ దాచినదిచ్చెనే ♦ మాయచేసినసమ్మి ♦ మమతఁగొనితి
తాదున్నిపెట్టెనో ♦ త్రవ్వితానిచ్చెనో ♦ భూమిలోఁగలదేదొ ♦ పుట్టిదొరకు
నిలయములొసెమ్మలు ♦ నిర్మించియిచ్చెనో ♦ పసులబిడ్డలఁగాచు ♦ పనులఁగనునొ
తాతకంటెఁబెద్ద ♦ తాతనునినుఁజేసి | బుద్ధిమలపురిత్త ♦ సుద్దితక్క
అతఁడిచ్చుసిరుల ♦ రీతియేమదిచెప్పు | పాటుపడెడివారు ♦ వాటపడరొ! ౬౪.

కం నీకుఁగలయెల్లసిరులుం | జేకూరఁగఁజేసితేనె ♦ శ్రేష్ఠుండనటం
చేకొలఁదివారువల్కిన | నీకంటెన్నమ్మువారు ♦ నెరయుదురెభువిన్? ౬౫.

ఉ. ముందొకఁడుండుఁబెండ్లియయి ♦ ముద్దియరాజతయానికంగనం
గొందఱుబిడ్డలేర్పడఁగ ♦ గుంపుగువారలునుద్వహింపఁబెం
పందుబలంగమాముసుపె ♦ యాంధ్రననేకులఁగట్టికొన్నచో
నందలువేలిచేర్పడిన ♦ వాటియిదంతయుఁదాతెయిచ్చెనే? ౬౬.

కం తినఁగూడుఁగట్టగుడ్డయు | నొనగూడినఁజాలునందు ♦ ఫొప్పిదమానే
మనమితరజంతుతతులవె | ఘనులముగాఁబుట్టిచేయు ♦ కర్మంబిద్దే? ౬౭.

ఆ. మొన్నపుట్టుఁబెలుగు ♦ నిన్ననుజూడంగ | నేఁడుసచ్చుఁబురువు ♦ లేడఁగన్న
వానిజాడఁగూడఁ ♦ గానియమింతువే | మమ్ముఁగూడఁద్రాత ♦ సమ్మతిఁగొన? ౬౮.

సీ. అంధునకెదురనొ ♦ నందపువస్తువు ♦ బధిరునకునువీణ ♦ పాటవినికి
మూఁకచెప్పఁగనొన ♦ నేకచరిత్రలు ♦ ముక్కిడికస్తూరు ♦ ముందుఁదగుట
తగునపుంసకునకుఁ ♦ దరుణీమణులపొందు ♦ రోగికిబహుభక్ష్య ♦ రోచనంబు
బీదపండితునకుఁ ♦ బెనుహస్తిబహుమతి ♦ యాడుదానికిఁజిక్కు ♦ నర్థచయము
వలెనుమాకొప్పునట్టియా ♦ బలమువ్యర్థ | ముగనుదత్ఫలమందలే ♦ ముగదతండ్రి
లేనివారలులేకేడ్వ ♦ నూనియిట్లు | హేయమందుదుమయ్యయ్యో ♦ నీయుపేక్ష. ౬౯.

కం. ఏసంపదతనకబ్బునొ? | యాసంపదఫలముఁగన్న ♦ నధికుఁడతండౌ
వాసిపడనేర్చుఁగనమిని | గాసున్నసుంగాడుపేరు ♦ గానకచచ్చున్. ౭౦.

కం. బలమొదవిభూమిఁబుట్టుట ♦ బలులందటికంటెనంచుఁ ♦ బ్రఖ్యాతిపడం
గలిగినకార్యములొనరుప | వలెఁగాకీమూలఁజేరి ♦ వాగుటకొఅకే? ౭౧.

ఆ. దూరమనకరెంత ♦ మేరనున్నదియును | మెట్టిచూచివారిఁ ♦ బట్టియూచి
తద్ధనంబులెల్లఁ ♦ దయుఁగొనకున్నఁ | బుష్టియున్నదన్న ♦ తుష్టియున్నె? ౭౨.

శా. దోర్వీర్యంబిటులొప్పమాపికొనుచు ♦ స్దఃఖించుచున్రోయుచు
న్గర్వారంభమొనర్పమానియిటులం ♦ గాంక్షించియేమున్నెడం
బూర్వాచారములేదుమానుమనని ♦ నోఘధించెనాతాతయే
సర్వోపద్రవకారియాతఁడగుసూ ♦ సాధింతుమేతాతముగా? ౭౩.

కం. పనుపడునీబలమునకును | బనులేమొనరించియేమి ♦ పనిలేదందో
వినవింతజగములన్నియుఁ | జనదేనీవేలఁగామి ♦ సత్తువిదేలా? ౭౪.

చం. బలియురుమంత్రులున్హితులు ♦ బంధుచమూపతిపుత్రపౌత్రులు
న్బలములసంఖ్యలొప్పనిన ♦ పొటియధీశులమిట్టులుండవే

తులుకలుమున్న దారిఁగొని ♦ త్రొక్కెదరెట్టివారలట్టి లైన నే
తలఁపకుమంటికార్యమునఁ ♦ దాతకునష్టమునగోప మేమొకో! ౭౫.

కం. రానేరాఁడేఁడునురాఁ | గానేయిటఁజచ్చుఁగాక ♦ కదలి వెనుకకుం
బోనేర్చు నెయష్టాతని | తోనేగుటమనకునగునె? ♦ తోచెసుపథమై! ౭౬.

తే. ఇట్టులెప్పుడుఁగాఁబోవ ♦ దేఁటికింత | తాతమాటకునీవద్దు ♦ దాఁటలేవు
నిన్ను నలవనేమనుమాన్వ ♦ నిన్నుడీగెనె | మమ్ముఁబంపుటకడ్డేమి? ♦ సమ్మతింపు. ౭౭.

వ. అనికుమారసమూహంబు సముల్లాససన్నాహంబున స్వాతంత్ర్యంబు పేర్మిని దమపైఁ బెంపుచెడఁగూడఁగాననిదై యొప్పునాతనివాత్సల్యంపుబల్మిని దమ్ముంబయనమ్ముంజేసి విజృంభణమ్ముంజూపనోపకుండెడినని భీషణంబులగురోషభాషణంబులె వేసంబుమార్చి నీతులరీతినిజూతరననొప్పించి యిప్పొండికనాతనినొప్పించియైనందప్పించుకొనికుప్పించి మరలవచ్చి మెప్పించునట్లునిశ్చయించి పలికినపలుకులకలరి యలమంత్రివరులును బలి యురగుసకలసైన్యనాయకులును దమ్మువెలగుబలముగను మెల్లఁకువఁదిలకింప వలనగునని యాద్విసహస్రాత్ములతో వినయంబునయ్యంబును భినఁగొలుపు చునిట్లనిరి. ౭౮.

ఆ. ధార్మికుండవీవు ♦ తగుతేనయులెనికు | ననఁగఁజాలినట్టి ♦ యేనుఁగుసుతుల
ధర్మవచనసరణి ♦ మర్మంబుఁదెలిసితే | జాగుమానుమమ్ము ♦ వేఁగఁబంపు. ౭౯.

కం. శంకింపకురక్షోధిప | జంకునుబెడఁబెట్టియెల్ల ♦ జగములలోనం
బొంకములగునన్నియునీ | లంకకుఁజేర్చెదముపరుల ♦ లసుకుదుమటనే. ౮౦.

వ. అనియిట్లు అమాత్యశేఖరాదులెల్లం గుమారాలాపంబులె ప్రమాణంబులుగాఁగొనియన్వ మోఘంబులని యీాదిపలుకుచుఁ బ్రమేయరూబువకుసమీపిరిప నుంకించునట్లు ప్రయాణంబునకు నమేయాసక్తినున్న దెల్లంబొడగాంచి సహస్రముఖరావణుండిట్లనియె. ౮౧.

కం. ఆలోచింతముచూతము | బాలురయత్నములుదుడుకు ♦ పాటులఁగూర్చుం
గాలము వెంబడినేము | న్లీలగనొకసారికాంచి ♦ లిపఁగనియంతుఁ౯. ౮౨.

కం. అనునంతనెయానకములు | చినవోవఁబరస్పరంబుఁ ♦ జేసైగలచే
మనవిమలొక్కట్టఁజేయఁగ | ననువొనరించుకొనియుండు ♦ నప్పట్టునసే. ౮౩.

వనపాలకులుసభ జేరి శ్రీరాముడు దండువిడిసినది చెప్పుట.

చ. వనపరిపాలకుల్గడుసు ♦ వారలురోజుచుఁబారివచ్చియా
మనుపరియల్ల యోలగపు ♦ మండపముఖదుమ్మహావిలాసిమై.

కనఁబడఁగాంచియాగమన ♦ కారణమారయుకున్నముందె తా
మునిరిపులంబ్రమేయమది ♦ యాగడమాటను వేగపాటునన్. ౮౪.

తే. అయ్యవినుఁడిద్దపూర్వము ♦ నచ్చెరువగుఁ | గోతులాడించిబిచ్చము ♦ కొంద్రొయేమొ
నరులటంటొక్కసారికి ♦ నమలిమ్రింగఁ | జాలునూత్కృశరీరులు ♦ చాలవచ్చి. ౮౫.

కం. తమకోతులఁగట్టుకవిడ | నమరినఫలవృక్షతతుల ♦ నన్నిఁటిఁజెఱుమం
దమినరులమ్రింగఁగలిగియుఁ | దమకతిఁగించితిమికనఁగఁ ♦ దవ్వోప్పేద్యంబుల్. ౮౬.

కం. అనిసభనువాంద్రుతెల్పం | గనుబోదమెకాదిటూటఁ ♦ గనఁబిలుతమెయుం
చనికొనుతటిజయభేరుల | నినదమువినఁబడిరెయొహృదుల్మ ♦ నెమ్మదిచెడఁగన్. ౮౭.

సీ. మునుబోయియెుక్కమ్మ ♦ డిని మ్రింగుదమటంచు ♦ సందడిచేయుచుఁ ♦ గొందఱనఁగ
ఆటలేవియొమున్ను ♦ పాటించియాపైనఁ ♦ గందముపనులంచుఁ ♦ గొందఱనఁగ
తుఱుమనద్దురవారిఁ ♦ దఱుముచుఁబోదము ♦ ముందీకుఁడెసెనంచుఁ ♦ గొందఱనఁగ
పెంచుచుంచుచువిచా ♦ రించివార్తలెఱుంగ ♦ ముందుచూతమటంచుఁ ♦ గొందఱనఁగ
అందఱినిమాన్పియయ్యాగు ♦ రాధిపుండు | బిచ్చగాండ్రైననాపంగఁ ♦ బెచ్చుతలఁపు
చాలకలిగినఁబాలఁగాఁ ♦ దోలనాన | వెట్టియంతఃపురముదారిఁ ♦ బట్టెనంత. ౮౮.

చం. దొనదొనరాక్షసేశ్వరుని ♦ దొడ్డబలంబఖిలంబుసాగియుర
గనుఁగొనరాఘువుల్లనులు ♦ కార్ముకహస్తులుఁగోమలాంగులు
న్మనుదగువానరోత్తముల ♦ మూకలుకేకలువెట్టువారలుం
డనెటఁగినాటియత్నమును ♦ డాబునుగేరుచునవ్వెరొక్కటన్. ౮౯.

ఆ. అర్బుదంబుసంఖ్య ♦ యతికాయులటుమీాఱి | యొక్కపెట్టనన్వ ♦ బిక్కవోక
నిక్కియుండిపెక్కు ♦ చక్కటులకునెక్క | వారువీరులనియె ♦ వాకటఁగిరి. ౯౦.

రాక్షస బలమర్బుదమును రాము నెదిరించుట.

కం. అవిచారణనందొఱఁదమ | జనమునకునుపగినయుద్ధ ♦ ఘామగ్రులుగొం
చువడిని రాఁగావారల | కవురూపబలములుతమకు ♦ నాశ్చర్యము గాన్. ౯౧.

సీ. తవిలిచూచుచునుండు ♦ తరుచరవీరులఁ ♦ దొలిఁగాంచుభరతశ ♦ త్రుఘ్నులఁగని
శ్రీరామచంద్రుండు ♦ సింహనాదముచేసి ♦ యెచ్చటికకువారి ♦ కిట్టులనియె
మునుసింహళంబుధుఁ ♦ బనిగొన్నయల్లది ♦ యెన్ననీలెక్కవి ♦ ఘ్నుకుపూజ
అద్దిసొంతంబాయె ♦ నగునిదినిర్విఘ్ను ♦ పరిసమాప్తిగబల్స ♦ పర్యయగుచు

భరతశత్రుఘ్నులక్ష్మణు ♦ పట్టిమఁగవరు । వారిమెప్పింపుఁడనిపుచ్చె ♦ వానరులను
మమ్మెతేఁగికొల్చుకపివరు ♦ లిమ్ముఁగొలువఁ । దవిలిడీకొనుఁడనిపూన్చెఁ ♦ దమ్ములవెస.

వ. అట్టియెడ నూర్ధ్వవక్త్రుండు నఘశిఖుండు దీర్ఘతరబాహుండు మహోత్తమగాత్రుండునగు నలసహస్రాస్యాగ్రతనూభవుండు వీరాగ్రేసరుండజేయుండనువాఁడు దర్పోద్ధతుండై శ్రీరామచంద్రుంగాంచియీసడింపుగనిట్లనియె. ౯౩.

రావణజ్యేష్ఠపుత్రుఁడు రామునితోఁ బ్రేలి యాతనిచేమడియుట.

ఉ. మిమ్ములమాభటుల్మ్రుగురు ♦ మ్రింగఁగజాలినవాండ్రసాటిగా
సమ్మతిఁజేసిపెట్టుకొని ♦ సన్నిధిఁజేర్చివచింపఁబూనఁగా
నెమ్మదిమేమునిల్చుటది ♦ నిండినభాగ్యముమీకునొంగదా
యిమ్మెయివచ్చినందులకు ♦ నీఫలమబ్బెనుముందుకంటివే. ౯౪.

ఆ. ఇంకఁగలుగుభాగ్య ♦ మింటియాఁకుఁబాసి । మాకునశనమగునటె ♦ కాకిఁ కేమి
పెచ్చుకుడుముఁగోరి ♦ వచ్చితికాఁబోలుఁ । జచ్చుపదమెలుఁగాడ ♦ సంభవించు. ౯౫.

ఉ. ఎప్పనియిద్దిమీకగునె ♦ యింతటిహీనులుమీరుమాకునొ
గొప్పరయెఱుంగమాలియిటు ♦ కూడితిరింతటనైనఁబాసిపో
నొప్పినఁబోవనీయరెట ♦ నుద్ధతినొప్పినధీరులక్కటా
చెప్పఁగనున్నదేమయినఁ ♦ జెప్పుఁడువిందుముకందుభూపయిన్. ౯౬.

కం. మీకణుమాత్రశరీరము । లేకొలఁదిని జెద్దయూహ ♦ తేర్పడఁగల్గు
న్నీక్షించిజ్ఞాతఁబట్టిరె । కాకిట్టులు రాకఁగంద్రె ♦ ఘనులిటనుండన్. ౯౭.

కం. అగుదురెయాటలాడుచు । సాగుదురే తెలివితక్కు ♦ సమరంబునకు
న్నాగుమరణేనిపోనివి । లోఁగుదురేయిప్పుడైన ♦ లోఁటకొందురే? ౯౮.

చం. అపుడటభీకరాసురులు ♦ నారఘువీరులువానరోత్తము
ల్విపులమహోగ్రరోషముల ♦ విప్లవకారణయుద్ధకాంక్ష నే
యపరిమితోద్ధతింపవిలి ♦ యచ్చటఁజేరినయట్టిదేవత
ల్సపతులుమింటనిల్చిరిఁక ♦ జంకెడమాఁదమకంచుఁబొంగుచున్. ౯౯.

ఆ. అలసహస్రకంఠ ♦ రాత్మజాగ్రేసరుఁ । డన్నపొగరుపల్కు ♦ లన్నివినియు
రామచంద్రుఁడప్పు ♦ డేమిపల్కనొతుని । ప్రీతినున్నరాముఁ ♦ డాతఁడనెను. ౧౦౦.

ఆ. బలిసియున్నమిమ్ముఁ ♦ దెలిసియేవచ్చినఁ । బలుకులన్నలొరగఁ ♦ గలుగుటెట్లు?
బలిమిఁగన్నమిమ్ముఁ ♦ దెలియకేవచ్చినఁ । బలుకువిన్నలొంగఁ ♦ గలుగుటెట్లు? ౧౦౧.

కం. అనరుగదశరణుజొచ్చిన । మునిచెదమునియొక్కమాట ♦ మాత్రంబైన
న్ననవులమీతోఁజేసినఁ । గనుఫలమిఁక నేమిపోవఁ ♦ గానీమంద్రే! ౧౦౨.

కం. కూడంగలిగితిరొక్కట । నాడంగలమాటలెన్నొ ♦ యాడుచునిఁకమ
మ్మాడంగలరేయందురు । చూడంగలరేమొనిల్వఁ ♦ జూచికొనుండా. ౧౦౩.

ఆ. అనఁగనలుచినవ్వి ♦ యార్భాటములుచేసి । పొట్టిపానిబుద్ధి ♦ పుట్టెడనఁగ
వింతపల్కులుగనె ♦ యెంతలంటిరయని । యాడుపోరినేమె ♦ చూడలేమె? ౧౦౪.

కం. పరిగదరయొన్నఁడుయుద్ధపు । సరణియెవినికననియట్టు ♦ సాగితివేరా
తరుణింధోఁగొనివచ్చితి । స్వరసాలాపములెయుద్ధ ♦ సన్నాహంబుల్? ౧౦౫.

కం. ఇదెచూడుమెదిగిప్రేబతి । ముదితనుజేఁజిక్కఁగొందు ♦ ముండీవతి
న్వధనమ్ముఁబ్రాల్చెదుకంత । న్పదడగునీయత్న మెల్లఁ ♦ బడిఖండింపన్. ౧౦౬.

కం. ఈలీలనమదుఁగఱఁగుడు । వాలమ్ముకడేసిరామ ♦ వసుధాధిపుఁడా
వాలింగూల్చినయట్టుల । నోలివజేయాఖ్యుఁగూల్చె ♦ నుర్వింబడఁగన్. ౧౦౭.

ఆ. అంతప్రేలినట్టి ♦ పెలుంత కాఁడగువాఁడు । కొంతయైనఁబెనఁగఁ ♦ గూడకపడ
వింతనొందిరుభయ ♦ వీరులుశ్రీరాము । బాహుబలమువైరి ♦ భయదమనుచు. ౧౦౮.

ఉ. అంతటిదీర్ఘదేహుఁడపు ♦ డార్చితటాలునప్రాలనప్పుడా
చెంతమగల్గురక్కసుల ♦ సేనలనల్పుఁడుమగ్గిరుద్ధతి ♦
న్వింతగువ్వానికాయమది ♦ వేఁగురుపట్టినదొగ్గదద్దిరే
యెంతగఁబెంచిరోలోలుత ♦ నేర్పడినాత్మజుఁడొట్టప్రీతితోన్. ౧౦౯.

చం. తమయునరాజుఁగూల్చఁగనె ♦ తాలిమివాసిచమూపతీంద్రుఁడా
హిమనగధీరసప్తముఖుఁ ♦ డేమరయుంజనకామహీశుపై
నమరినగాఢకోపమున ♦ నద్భుతశబ్దముపుట్టనార్చుచు
న్నమముగతిఁబోయిపట్టికొన ♦ యత్నముచేయమరుత్సుతుండటన్. ౧౧౦.

హనుమంతునియుద్ధప్రకారము.

ఆ. మున్నువార్ధిదాటఁ ♦ బన్నినరూపంబు । వడిగఁదాల్చియాతఁ ♦ డడినశవముఁ
జేతఁగొంచునేడు ♦ శిరములయాక్షట్టి । దానబాదికూల్చి ♦ వానినూని. ౧౧౧.

ఉ. చిల్లరసేనలెల్లవెసఁ ♦ జిందరవందరచేసికూల్చుచో
నల్లదిచెడ్డనింకొకటి ♦ యప్పుడెకైకొనియల్లియేసియా

బల్విదులెక్కి పీడినవి ♦ బల్మిరథంబులు గూల్చుచు వానిచే
నల్లరియాటలాడికొను ♦ నట్టులగొట్టిన నేకశీర్షుల౯. ౧౧౨.

ఉ. ఆతతదేహమాతనికి ♦ నంతట దొడ్డ పుట్టబల్మి పేర్మినా
రీతిఁ బనుల్ఘటించుటయుఁ ♦ బ్రీతిని గాంచి రిక్కై కపట్టియిం
కాతని తమ్ముఁడుం దనుట ♦ యప్పుడె కావున నంతరాక్షసు
ల్ఖ్యాతము గాఁద లంచి తమ ♦ పొంగులు క్రుంగఁగ నార్చి రొక్కట౯. ౧౧౩

ఆ. అంతలో నెతోంటి ♦ యంతటివాఁడయి | సంతసమున రాము ♦ చెంతఁ జేర
గానియానలాదు ♦ లూని రోచొప్పు నా | పెఱుగకున్న శక్తి ♦ పేర్మి కొలఁది. ౧౧౪.

కం. ప్లవగేంద్రులు మఱికొందఱు | తవిలి మహావృక్షములను ♦ ద్వారఁగొని దోయా
ప్లవము డిగ్గి చాలసేనలు | భువిఁబడఁ బైనెక్కి త్రొక్కి ♦ పొలియించిరట౯. ౧౧౫.

ఆ. తెలిపి యగ్నిజ్వాల ♦ వలెను సేనలు చావ | సమరరంగమట్టువి ♦ శాలమైనఁ
దెలియఁబడఁగనైరి ♦ నిలిచిన వీరులు | పేరు పెరుసఁ జచ్చు ♦ పెద్దలగుచు. ౧౧౬.

ఉ. వారలు శూరులు ప్రధిక ♦ వర్యులవార్య పరాక్రమోన్నతు
ల్మీఱిన యస్త్రశస్త్రములు ♦ మేగలి నేయఁగలారు బారుగాఁ
జేరిన రేంద్రచంద్రునకుఁ ♦ జీదరవుట్టఁగ బాణవర్షము
ల్ధారలు వట్టఁగాఁ గురియు ♦ ధాటిక నంబడి జేసి రొక్కట౯. ౧౧౭.

ఉ. చక్కఁగ వారలేయు శర ♦ జాలములన్నియు నొక్క టొక్కఁట
న్మక్కలు సేసి యంతటన ♦ మోఘములైన శిలీముఖంబుల
న్నెక్కొన నేయ నవ్విక న ♦ నిక్కుటడంగుడుఁ దోఁక నెత్తురు
ల్క్రక్కుచుఁ గూలి రా సమర ♦ రంగమునం గపులార్చి పొంగఁగ౯. ౧౧౮.

లక్ష్మణాంగదులు రాక్షసుల జంపిన విధము.

సీ. ఆలక్ష్మణస్వామి ♦ కార్బుర్యకరులయి ♦ యతిభీకరాంగులు రాక్ష ♦ సాధనాధ
సూనులుం బ్రెగడలు ♦ సేనాధినాథులు ♦ షట్పంచశీర్షులు ♦ సాహసించి
మున్నెగ్గులాడంగ ♦ మొదలిడ గర్వోక్తు ♦ లుద్ధతిఁ బల్కుచు ♦ నుబ్బుచుండ
నొక్కొక్క యార్పున ♦ దిక్కులఁ బ్రతిశబ్ద ♦ మెక్కువ గా నింగి ♦ బ్రక్కలుగను
జేయుచుండిన వీరుల ♦ జేయు ననుజు | లపుడు భుజబలములు సూప ♦ నైనవారి
బాణపంక్తులు ఖండించి ♦ జాణయతఁడు | వింతశరములు సంధించి ♦ వేయుటయును.

చం. శరముల్లద్దీప్తి కాంక్షిషనె ♦ చాలభయంపడి రంత చేష్టలం
దొఱఁగి ఘటించు కార్యములె ♦ తోఁపక యుండిన నవ్విభో యీయా
యురములఁ గంఠనాళముల ♦ నుద్ధతి ఫాలములందు దూఱఁగా
మొరలిడుచ ప్పుకూలిరిల ♦ మూలములూడినఁ బ్రెల్లు చెట్లమై. ౧౨౦.

ఆ. దొరలు వడఁగ నొచ్చి ♦ దొరలు మట్టైబడ | వీఁక వచ్చు నయ్య ♦ నీకపతుల
కష్టమేగి యార్చి ♦ యంగదుండు శ్వాడు | తాకి వారి నటమి ♦ తాకుమల్ప ౧౨౧.

ఆ. కోఁట కొమ్మ యొండు ♦ గొబ్బునఁ బెఱికియు | ధాట్టిదాన నేయఁ ♦ దలలు డుల్లి
పెద్దమూల్గులొప్పఁ ♦ బెనుభూతములరీతి | నేలఁబడిరి సురలు ♦ గేలిగొట్ట. ౧౨౨.

కం. ధ్వజమొక్కటూడఁ బెఱికియు | గజములహయములను మోదఁ ♦ గానవియెల్లం
గజిబిజి గొనిపడి చచ్చెను | భుజబలమున నంగదుండు ♦ పొగడఁబడంగ౯ ౧౨౩.

మ. అలనీలాదులు చుట్టుపట్లఁ దగిబ ♦ హ్వాన్నత్యముం గాంచునా
ఫలవృక్షంబులు పెల్లగించి కొనుచుం ♦ బాహాబలంబొప్పఁట
న్బలముం దట్టము మాపి మట్టుగొనఁగా ♦ ఖండించి రొక్కుమ్మడిం
దలలుం గాళులు సేతులూడిపడి రా ♦ దైత్యుల్గతప్రాణులై. ౧౨౪.

ఆ. ఇంకమిగిలియుండి ♦ యంకెలేయుచునుండు | మిన్న పేర్లుగొన్న ♦ యున్నరాని
వీరవరుల బాణ ♦ ధారలముంచెను | లక్ష్మణుండు శౌర్య ♦ లక్ష్మణుండు ౧౨౫.

భరతశత్రుఘ్నులు రాక్షస సంహారమున జూపిన నేర్పు.

సీ. భరతశత్రుఘ్నులు ♦ పటుబాహుశక్తుల ♦ పారంబు గాఁగల ♦ ధీరులైయు
అన్నలు మిన్నలు ♦ వన్నెకన్నారవొ్న ♦ యెన్నికొ పట్లను ♦ దిన్నవడిరి
వారలతో నీడు ♦ తారువత్తురొ లేదొ ♦ తారసిల్లిన దన్న ♦ మీఱినపని
ముందెయుత్సాహంబుఁ ♦ బొందించునప్పుడే ♦ యందించెఁ బతితమ ♦ కందలువిన
నెట్టులైనను మితిమీఱి ♦ నట్టులఁ బని | జెట్టితనమును గాన్పింప ♦ గట్టివార
అట్టి రామునితోడనే ♦ పుట్టినార | యంద్రు కాకున్న నగుదురే ♦ యనుచుఁ దలఁచి.

సీ. దోశ్శక్తికిలను నెం ♦ దుస్సాధ్యమనునమ్మ ♦ కమ్మునుగనిసంత ♦ సమ్మునుగని
శ్రీరామపదభక్తి ♦ చిత్తమునఁ గలదై ♦ ర్యమ్మునుగని సాహ ♦ సమ్మునుగని
తమకండపతియిచ్చెఁ ♦ దగుమహావీరుల ♦ నెమ్మినిననిసాధ ♦ నమ్ముగఁ గొని
పైఁగాపురాజుండుఁ ♦ బఘనాత్మజుండుఁ దడు ♦ లెమ్మనియవిరక్ష ♦ ణమ్ములుగొని

యుద్ధమునకునువారుస ♦ న్నద్ధులగుడు | రూపములనెల్లిపోలితో ♦ యూపగిదినె
రామలక్ష్మణులకుమాఱు ♦ రామెలంగిరి | వానరులుమిాటినుతియింపఁ ♦ గానఁబడట.

ఉ. రావణుకూర్మినందనులు ♦ అంతులుసేయుచుమంత్రిపుంగవు
ల్గావరులైనసైన్యపులు ♦ లంకెలఁగొల్వఁగమిాతిపైఁబయిం
జేవశరంబులేసిరపు ♦ చిత్తముతత్తరవెట్టువారికిం
దావులుతప్పి రాఁగనిన ♦ దారులుపట్టుదురన్నకాంక్షలన్ ౧౨౮.

తే. భరత శత్రుఘ్నులప్పుడా ♦ బాణములను | వచ్చునప్పుడెచేసిరి వ్రక్కలుగను
గానియామేయువీరుల ♦ మేననవయు | వమ్ములేవెటనున్నవో ♦ వానినెఱుఁగ ౧౨౯.

కం. వింతగనారయఁజొచ్చిన | ఘంతటనొకకొంతపడికి ♦ న్నాయావిపరం
బంతయుఁగనఁగలుగంగా | సంతసపడిరదములొత్తి ♦ సన్నాహమునన్ ౧౩౦.

ఉ. వాడిశిలీముఖంబులను ♦ వారపుడెక్కిడిలెక్కవెట్టఁగాఁ
గూడనిధాటిసేయుడును ♦ గొందలమందుచజేయుతమ్ములా
పీడినయన్నపోనయిన ♦ వీధినిబట్టిరిమర్మదేశము
ల్గాడఁలుపడ్డపైఁలుపెను ♦ గాడ్పునఁబడ్డతరుల్గగూలఁగన్ ౧౩౧.

తే. భరతశత్రుఘ్నులనుబాహు♦పటిమలందు|బాణములనేయువడియందుఁ♦బరులఁగెల్చు
లాఘవంబునుదెలిసిన♦లాగునందు | వన్నలకుడీఁటెయనికపు♦లెన్నరయ్యె ౧౩౨.

కం. భరతునిఁదామెదిరించిన | చిఱుతదొరల్గొలతోసి ♦ చిడిముడిపడుచుం
గఱుతముపొడుతమటంచును | జఱచఱచతురాస్యరాక్ష♦సచమూనాథుల్ ౧౩౩.

జాంబవంతునియుద్ధప్రకారము.

సీ. వడిఁబోవఁగాజాంబ ♦ వంతుఁడడ్డమువారి♦యొక్కనిపైఁబడి ♦ త్రొక్కిచంపి
యింకనొక్కనినింగి ♦ కెగురవైచుచుఁగూల్చి ♦ వేఱొక్కనింబట్టి ♦ గీటిపొలిపి
అంతనొక్కరథంబు ♦ హస్తంబునంగొని ♦ దానమత్తేభంబుఁ ♦ దానుగూల్చి
యయ్యిభంబుంగొని ♦ హతులనుగాసైన్య ♦ పతులఁజేసెనువింత ♦ పద్ధతులను
గిడమసేనలమ్రాకులఁ ♦ బిడుగునగుద్దు ♦ లేయుటఁగూల్చిగతేయూదు ♦ లాయుపాయ
మునసురంగమెఱుఁగెఱిఁగి ♦ నొనరిచిరికఁ ♦ మిగిలిచిక్కినబలియరు ♦ మిాటియున్న.

కం. భరతుఁడంబకతతులను | గురిపించినమన్గచదుఁ ♦ గూతలుమూల్గు
ల్వెరవిగఁబెట్టచుమడిసిరి | దొరలేగిరిగానఁదాముఁ ♦ దోడునడుటకై. ౧౩౪.

కం. చిఱుదొరలనుశత్రుఘ్నుఁడు | పొరిగొనుటనుసైన్యపతుల ♦ బుద్ధులుచెడఁగా
బిరబిరనాతనిపైఁబడఁ | బరువిడఁగాదారినడ్డఁ ♦ బాటినవాఁడై. ౧౩౬.

సుగ్రీవునియుద్ధప్రకారము.

కం. సుగ్రీవుండఖిలానే | కగ్రీవులఁద్రుంచెనపుడు ♦ ఘనబాహుబలో
దగ్రములగుపెనుముష్టుల | యుగ్రహతింగొందఱనిఁక ♦ నున్నారలలోన్. ౧౩౭.

సీ. ఒకనిఁజేఁగొనిత్రిప్పి ♦ యుంకించిపైకేయు ♦ వేఱొక్కనింగొని ♦ విసరునల్లె
పైన్వాఁడుపడునల్ల ♦ పథమునఁగ్రిందివాఁ ♦ డేగుచోవీనిపై ♦ నెత్తునుండి
వచ్చువాఁడుల్కమై ♦ వడిఁబడ్డనుభయులా ♦ త్మకునఁబ్రాణము ♦ ల్వలఁగినేల
బడనింకనూపిరి ♦ ఘట్టించునొక్కని ♦ యెక్కిత్రొక్కిడివారి ♦ నొక్కగూటి
కొంపటింగొనియుటఁగల ♦ కుహరమందు | బాటుగొనిచావఁగానేయుఁ ♦ బాటవమున
సూఁటిగాపునరీతి ♦ మెలపినలిపి | డులిపిపొలిపెనుబంతులా ♦ టలుగఁజెలఁగి. ౧౩౮.

ఉ. ఆడనుబడ్డమేఁటిలకు ♦ హస్తములంగలపెన్గదల్తరు
ల్గూడనుజేతఁగైకొనుచుఁ ♦ గూటము లైతగు సేనప్రాణము
ల్వీడగుషేణముఖ్యులటు ♦ వేడుకశౌర్యముఁజూపిరంతట
న్వీడయిరంగమేర్పడిన ♦ బింకపులావరులింకనుండఁగన్. ౧౩౯.

కం. శత్రుఘ్నుఁడమ్ముతేయఁగ | గాత్రములందూట్లుపడుడుఁ ♦ గడువడిఁబడియా
శత్రువులాత్రమయమపుర | యాత్రకుఁదెరువెఱుఁగఁగలిగి ♦ యరుగిరయారే. ౧౪౦.

విభీషణయుద్ధప్రకారము.

సీ. వారుపోరటనిట ♦ వడినేటులేయంగ ♦ బారికిఁదొలఁగుచుఁ ♦ బాటినారు
కొందఱురక్కసు ♦ లుక్కుందుచునటువోయి ♦ మనుజసంతతిఁగాంచి ♦ మందబుద్ధి
ద్రిమ్మంగుదమునిపోవ ♦ నింగిఁగాపుండియు ♦ నెల్లనీక్షించెడి ♦ బల్లిదుండు
అలవిభీషణుఁడప్డ ♦ బలములఁబురికొల్పి ♦ మారణమప్పుడు ♦ నాఁడుజేసి
మునులనరసేనమంత్రుల ♦ ముఖ్యజనుల | జెదరకుండఁగఁగాపాడె ♦ నిదియెకాక
తానియుక్తుఁడుగానేడఁ ♦ గానఁబడదు | తెఱుగులేదేడజవమున ♦ మెఱుగెవిరివి. ౧౪౧.

తే. ఇద్దిమేలయ్యెనరఁడీన ♦ నిపుతెలిసి | యలవిభీషణుఁడేసురుఁడై ♦ యరులనరుల
గొలిచినిజజాతికెగ్గును ♦ గూడఁజేయు | ననుచురోపించిరయారావ ♦ ణాసురజాలు.

కం. నరులకువానరులకుబల | మరయఁగనెటనుండుపీఁడె ♦ యరులమరుగుచుం
బురికొల్పియింతచేసెను | బొరిగొనుఁడీముందుపీనిఁ ♦ బూన్కినటంచున్ ౧౪౩.

తే. ఒక్కపెట్టునఁగుమిగూడి ♦ యుక్కుగదలు । విసరిపైకేయునవ్వియే ♦ వీఁకఁబట్టి
మరలనేయుఁడు దెబ్బకుఁ ♦ దిరుగులేక । నేలఁగూలిరియాకపుల్ ♦ యేలినార్తు. ౧౪౪.

ఉ. అంతటభూమికిందిగియు ♦ నల్లవిభీషణుఁడార్చి పెన్గద
న్వింతగఁద్రిప్పియేర్పడిన ♦ వేడుకనాడుచుఁ జింతవీడుచుం
బంతమువల్కియేఁటునకు ♦ బల్మిగలాఁడొకఁడీల్గుచుండఁగా
వంతుపన్నుల్లటించెఁడగు ♦ వాసియుఁగాంచెను రామసేనలోన్. ౧౪౫.

వ. అల్లయర్బుదసంఖ్యగల కర్బురవీరవారంబెల్లను దమకర్బురచింతలనెదుర్బలంబు నొంది యుండు గాన నతిశీఘ్రంబుగహరించుట నప్పటికిఁ జాతుర్భాగశేషంబయ్యె. చిల్లర సైన్యంబులుకొల్లలుగను వీరులునుసగముమీఱు సుమారుగను మడిసిరి. కదనరంగం బెల్లఁబీనుంగుపెంటలను రక్తప్రవాహంబులను నిలువఁదావెలేకయుండె. సహస్రవక్త్ర ముఖ్యమంత్రియగు కోటీశుండప్పటికి నడచిన చొప్పెల్లను దమగొప్పయేలికకు విప్పి చెప్పందగు నొక్కనీబలిమి రక్కసు వీఁటికింబుచ్చి యున్నవీరుల నెల్లర నొక్కచ క్కటికిం జేరునట్లుతీరిచె. శ్రీరామ చంద్రుండును దమవారి నెల్లందదభిముఖులై నిల్వ నేమించుటయు న్మరలసమరారంభంబయ్యె నిందుంగొందఱు కామరూపులుండి మా యా మోహావేశంబు లొందింపంజాగిన హనుమద్విభీషణ లక్ష్మణులు రామచంద్రుఁ డును మిగుల జాగరూకులైయుండ వలసెనెట్లనిన. ౧౪౬.

మాయాయుద్ధచమత్కారవర్ణనము.

చం. ఒకఁడొకఁడున్నతాంగుఁడయి ♦ యున్నకపీంద్రులమ్రింగుచుండలో
నికిఁజనిముక్కునంజెవుల ♦ నిక్కుచువెల్వడివచ్చుచంద్రువా
రకటమరుత్కుమారుఁడటు ♦ లందుడుమ్రింగినలోనికేగియా
ప్రకటబలుండుమేన్చెనిచె ♦ రక్కసుఁడొక్కలుద్రక్కలైపడన్. ౧౪౭.

చం. ఒకఁడువశిష్ఠరూపమ్మున ♦ నొప్పుచు రామునిఁజేరఁబోవఁగా
సకలమెఱింగియాహనుమ ♦ చావఁగమోదెనుమున్నెయాతఁడ్డీ
తికమకలెన్నియేఁబడిన ♦ ధీరుఁడుగావునలక్ష్యముంచియా
వికృతులఁగాంచినారలను ♦ వేలకొలందులద్రుంచెనిట్టులే. ౧౪౮.

చం. ఒకఁడటుపెద్దపాముగుచు ♦ నుద్ధతిరాఁగవిభీషణుండువా
నికినెదురేఁశితాగరుడు ♦ నింబలెవేసమునూనిపట్టుచు
న్నకనకపాటువాఁడుగన ♦ నట్టుపతానొనరించియంతలో
నిఁకనొకకార్యమేర్పడిన ♦ నీలుగనొక్కనువానిదుత్తుకన్. ౧౪౯

చం. ఒకఁడుమదేభరూపమున ♦ నుగ్రుఁడుగాఁగనుపించివచ్చుపాం
దికనువిభీషణుండుకని ♦ తీవ్రవేగసింగపురూపుతానువై
చికొనుమనడ్డమేగియరి ♦ సింధురకుంభముద్రక్కలాగతిం
బ్రకరములార్వఁజేఁజఱచి ♦ ప్రాణమువాపెనువానినప్పుడే. ౧౫౦.

చం. ఒకఁడటవాయురూపుఁడయి ♦ యూదరవీవఁదొడంగనెల్లరుం
జకితులుగాఁగనేర్పడిన ♦ జాడఁగనుంగొనిలక్ష్మణుండుసా
ధకమగునొరగాస్త్రముగఁ ♦ దారసిలంబడనేయసర్పము
ల్సకలమరుద్విశేషమును ♦ జయ్యనమ్రింగెనువాఁడమాపిగాన్. ౧౫౧.

చం. ఒకఁడిసుమాచురేగఁగని ♦ యొయ్యనలక్ష్మణుఁడప్పుడే సెఁదా
నకలుషసత్త్వమూర్తిపఫ ♦ న్యాస్త్రముఁద్రానవదాడఁబ్యాసిపో
యికడలిలోఁబడెన్మనిఁగె ♦ నిట్టులనేకములింద్రజిత్తుతో
ళకలుకలందునాఁడెఱుఁగు ♦ లావరికావునమాయలార్పుడిన్. ౧౫౨

చం. ఒకఁడపుడగ్నిరూపశిఖల ♦ మన్నతదీప్తులఁజేసివెల్గఁగాఁ
బ్రకటితతేజుఁడైయెసఁగు ♦ రామమహీపతివారుణాస్త్రము
న్సకరమునేయవాఁడపుడు ♦ చొక్కనువానకుఁబాసెఁబ్రాణము
ల్వికటములిట్టులెవ్వరెవి ♦ వీఁకనొనర్చినవ్యర్థమైచనన్. ౧౫౩.

చం. ఒకఁడటుబ్రహ్మరూపుఁడయి ♦ యొద్దికనంచపయిన్వసించియా
యకుటిలు రామచంద్రుఁగని ♦ యయొయ్యరియెఱుంగవెనాకుసీయుతే
సుకరులువీరువీరినిటఁ ♦ జొక్కఁగఁజేయఁగనాయమానెనాఁ
దికముకనొందెరాఘవుఁడు ♦ తెల్పెవిభీషణుఁడద్దిమాయగాన్. ౧౫౪.

తే. తెలియఁగానైనవెంటనే ♦ దీప్తభాణ । మొక్కటెయ్యడువాఁడాడ ♦ నిక్కటుఁడిగి
పక్కితోఁగూడనెత్తురు ♦ గ్రుక్కుచుఁబడె । నింగిఁగన్గొనుదేవత ♦ లొప్పంగియార్వ

అర్బుదసంఖ్యరాక్షసులుంజావగా రాముడుపొగడ్తగనుట.

సీ. మాయలరక్కసు ♦ లమ్మాయమీతెఱఁగునఁ ♦ గానైరితెలిసిన ♦ ఘనులవలన
ఇఁకఁబుష్టిగలవీరు ♦ లొకఁటఁబెనంగుడు ♦ మల్లురనెల్లర ♦ మడిపిరల్ల
ఘనుఁడుసుగ్రీవుఁడం ♦ గదకుమారుఁడుజాంబ ♦ వంతుండుఁదక్కిన ♦ వనచరులును
రధికులుమీఱుచు ♦ నధికవేగంబున ♦ బాణపరంపర ♦ ల్పఱపనెదిరి

భరతశత్రుఘ్నులావచ్చ ♦ పటుశరముల | నెల్లఖండించిదేవత ♦ లుల్లసిల్ల
నౌానవీరులనందఱ ♦ నుర్విఁబడఁగ | గూల్చియన్నకు మ్రొక్కిరి ♦ కూర్మిఁగన్గిరి. ౧౫౬.

తే. కనఁగనొకఁడైనలేఁడేఁడఁ ♦ గర్బురుండు | అర్బుదముసంఖ్యవారెల్ల ♦ హతులిపైతి
నిర్భయంబుగనుందుము ♦ నేమటంచుఁ | బొంగెశ్రీరాముదేవత ♦ ల్పొగడిపొగడి. ౧౫౭.

కం. పూవులవానలువారల | పైవేడుకకొలఁదికురిసి ♦ బహుహర్షముతో
దీవించిపాడి రాడిరి | దేవతలునువారివతులు ♦ దేవమునీంద్రుల్. ౧౫౮.

కం. వానరవరులవిభీషణు | మానవనాయకుఁడుగాంచి ♦ మహితులుమీర
ల్పానికఁదగినంగాదే | యేనిట్టులవినుతిఁగనఁగ ♦ నేర్పడెననియెన్. ౧౫౯.

ఉ. మానవసేనలంగొనుచు ♦ మంత్రులుమానులుఁగూడికొంచురా
గానఁగనైనయావిలయ ♦ కర్మనుదైత్యమహోన్నతాకృతు
ల్పానినడంపఁగాఁబతులు ♦ వానరవీరులుఁజూపునేర్పులు
న్మానసహర్షదంబులగు ♦ మాటలవేవిధులన్నుతించిరో ౧౬౦.

తే. ఇట్టులనుజెట్టులనుగొట్టు ♦ టిట్టికాఁగ | బట్టుచిక్కమహోత్సాహ ♦ భరితులగుచు
వానరేంద్రులురాఘవు ♦ ల్మానవులును | జేయుపనిలేకముచ్చట ♦ లైపట్టకొనఁగ.

సహస్రముఖరావణుడు యుద్ధమునకు వెడలుట.

సీ. అప్పుడుకోటీశుఁ ♦ డంపినరక్కసుం ♦ డఱిగియంతిపురంబుఁ ♦ జొరఁగఁగలిగి
యందుమహావిభ ♦ వాతిశయంబున ♦ మేనెఱుంగకయున్న ♦ మేఁటివీరుఁ
బొడఁగనియంతకు ♦ నడచినదెఱిఁగింప ♦ నడలుచునప్పటి ♦ కొడలుతెలిసి
పయనమౌనంతవే ♦ హయములనూన్చిన ♦ రథమాయితంబౌడు ♦ రాజకీవిఁ
దనకుఁగలిగినయుద్ధసా ♦ ధనముతెల్ల | రెండువేలకరంబుల ♦ నిండుకొలిప
బండులోకవేయినిండఁగ ♦ దండిశరము | లింకఁగైకొనిరణభూమి ♦ వంకకరుగ. ౧౬౨.

చం ఉదయకులాచలంబిటకు ♦ నుద్ధతివచ్చనిదేమనంగనా
పదిపదులామడల్పొడవు ♦ బారునకుందగులావుగల్గుగొ
ప్పదియగుస్యందనంబపుడు ♦ బంగరుచెల్వునరత్నదీప్తుల
న్మొదట్టఁగనంగనైననర ♦ ముఖ్యులుగాంచిరిక్రొత్తవింతగన్ ౧౬౩.

చం. అదికకద్దిరాఁగనెస ♦ హస్రముఖంబులురెండువేలుబా
రొందినచేతులందులమ ♦ హోద్ధృతఖడ్గగదాదులట్టెపె

న్మండలుగూడుమేనుగల ♦ మానవభక్షకనాథుఁగాంచియా
యుండఱుఁగొండఱంబుఁగని ♦ యప్పుడరామునియుండకేఁగఁగన్. ౧౬౪.

సీ. వాఁడటకేతెంచి ♦ వసుధాతలంబెల్ల ♦ రక్తసముద్రమై ♦ రాణచెడఁగ
అంతటఁబడియున్న ♦ యంగంబులాంగికా ♦ నయనములూచిపట్ట ♦ భయదములుగ
కండలునెమ్మలు ♦ దండిప్రేవులుఁదిత్త ♦ లొండొంటిపైఁబడి ♦ యొాలలాడ
బహువిధాయుధములుఁ ♦ బలువాహనంబులు ♦ చామరాపములుతే ♦ కేమొకాఁగ
వృకసృగాలాదులునుగాక ♦ వితతులెసఁగ | బలుపిశాచములాడాడఁ ♦ బ్రబలియాడ
జూడభయకంపరంబులు ♦ తోడనెయగు | యుద్ధభూమినిగన్ననే ♦ యుద్ధతిచెడె.

తే. మాటలైనను జెప్పెడి ♦ పాటికైన | దక్కకొక్కఁడునట్లుర్వి ♦ దంబుఁజావ
నిట్టికననైనమూర్ఖులై ♦ నెప్పటికినో | తెలిసియార్చుచువిలపించి ♦ మలపిబుద్ధి ౧౬౬.

వ. విధాత్రోక్తవచనంబులెల్లను విధివిధానంబులెకా నవిహితధర్మంబులని నమ్మియున్న వాఁడు కాన నప్పరమేష్ఠి చెప్పినచొప్పున నడచునన్నాళ్లొప్పిదంబును వానిం దప్పఁగుప్పించునప్పటినే తప్పనిముప్పును గలుగునని యెప్పుడొచెప్పంబడిన యప్పలుకు గుప్పునమనోగోచరంబగుడుండెలివితెచ్చికొని పలవించుట తొలఁగించికొని సలలీతవైరాగ్యభావంబలవరచికొని సద్ధర్మంబు వశపఱచికొని యట్టియప్పుడిట్టులనియె.

సహస్రశీర్షుడు విరాగమున జెప్పినపరమధర్మములు.

కం. ఇయ్యణుమాత్రపునర్థులే | దయ్యమ్ములఁబోలునట్టి ♦ దైత్యులఁజంపం
గయ్యమునందునుగాలం | బియ్యెడకిట్లయ్యెవీరి ♦ యెగ్గుతభఁపులన్. ౧౬౮.

ఆ. బారుపాములట్లు ♦ పరగుదైత్యులకును | నరులునకులముల్లయి ♦ జరగిరకట
మత్తసింధుసదృశ ♦ మహితదానవులకు | జనులుహరులనంగఁ ♦ జనునెకట్ట! ౧౬౯.

ఆ. బుద్ధిమాలినట్టి ♦ స్థూలులుకాయుచుఁ | బెద్దలైనవారి ♦ పేర్మిఁగనక
హద్దుమీఱిచెలఁగ ♦ నాసింపఁగానిట్టి | పద్దువడియెమీఱి ♦ పదరుటగునె ౧౭౦.

ఆ. ఎత్తరానిపరువు ♦ లెత్తెదమనినన్ను | నొత్తియొత్తియడుగ ♦ నూరకున్న
బత్తిమాలిజనకు ♦ బ్రహ్మదేవునిదూఱి | జిత్తవిత్తులుగను ♦ జెడరెయిట్లు ౧౭౧.

ఆ. చెట్టలైనవీంద్రు ♦ ఛెడెదరువిడిచినఁ | బట్టియుంతమనుచుఁ ♦ బాటువడితి
గుట్టుదేవుఁడెఱిఁగి ♦ కుదిరిచెనీడనే | చెట్టఁదలఁచువాంద్రు ♦ చెందుఫలము. ౧౭౨.

ఆ. పేర్మియొరులదెఱుఁగఁ ♦ బ్రియపహకెప్పుడు | కూర్మినాత్మబలమె ♦ గొప్పదనుచు,
మర్మమెఱుఁగలేక ♦ మాటలాడెడివార | ధర్మపరులుగారె ♦ చెళనఁగనరె ౧౭౩.

ఆ. కన్నులుండురెండు ♦ కలవట్లె చెవులును | ఎన్నొకనఁగవినఁగ ♦ నేర్పడునని
ఉన్నదొక్కనోరె ♦ సన్నుఁబుద్దితోఁగిన | మిన్నమాటలాడి ♦ మున్నగుదురా? ౧౭౪.

ఆ. దుష్టపథముతమకుఁ ♦ దృష్టిగానబ్బిన | శిష్టజనులమీఁటి ♦ దుష్టులంద్రు
కష్టకాలమొదవుఁ ♦ గట్టడివీడిన | నష్టపడఁగఁగంద్రు ♦ నాశనంబె ౧౭౫.

ఆ. యోగ్యులైనవారి ♦ యుక్తులువినఁగల్గు | భాగ్యమునకుదుఁలయె ♦ పరమపదము?
భోగ్యవస్తుకాంక్ష ♦ బుధులధర్మముమీఱు | మృగ్యహానియరయు ♦ మృతియుపడయు

ఆ. పెక్కుమాళ్లునన్ను ♦ మిక్కిలితాతను | దక్కుపఱచునెక్కు ♦ సక్కియములు
తిక్కననఁగదేవుఁ ♦ డెక్కడవినెనోకో | యిక్కడికినెతెచ్చె ♦ యెగ్గుతగదె? ౧౭౭.

ఆ. సర్వలక్షణముల ♦ సదుపాయములుగల | పూర్వధర్మములను ♦ బూనతోసి
గర్వలగుచునైజ ♦ ఘనతనుమితిమీఱు | దుర్విచారులకును ♦ దోసఁగుపాసఁగు౧౭౮.

ఆ. పేర్మిఁగన్నవారు ♦ పెద్దలమదులఁగా | దుర్మదంబుగలిగి ♦ తొలఁగవిడువ
ధర్మహీనమైన ♦ తగవులువల్కిరి | కర్మఫలమదేలఁ ♦ గాకమానున్? ౧౭౯.

ఆ. వృద్ధులింటనిలిచి ♦ విశ్రాంతిఁగనఁజెప్ప | బద్ధకులయివారు ♦ పలికిరటని
యిద్ధపదవికెక్కి ♦ సద్ధతిఁదలపడు | బుద్ధిమాలినారు ♦ పోలియరెట్లు? ౧౮౦.

ఆ. చిన్నప్రాయమపుడె ♦ చెప్పినవినపలె | మిన్నలైనమీఁతే ♦ మెలఁగవలెను
ఎన్నకేరినసుమ ♦ నెన్నినదుష్టాత్మ | లెన్నిహానులెట్లు ♦ కన్నఁదగదె? ౧౮౧

ఆ. దృష్టిదూరముగను ♦ దెమలుఁబెద్దలకని | పుష్టిఁగన్నవారె ♦ బుధవరులని
స్పష్టముగనుబలుక ♦ సాహసించినవాంద్రు | దుష్టులగుటఁగనరె ♦ దొడ్డహాని? ౧౮౨.

ఆ. ఉన్నచోటనున్కి ♦ యూరడిఁగనుమన్కి | వన్నెగాకయల్ప ♦ వాసములను
మిన్నఁదనముపచ్చు ♦ మిఱుఁగఁదగునంచు | నెన్నికొన్నవార ♦ లెగ్గుఁగనరె ౧౮౩.

ఆ. పొందనైనఁబేర్లు ♦ పొరుగులఁగలవారి | గొందలంబుపఱుపఁ ♦ గూడెడినని
చెందవచ్చుసిరులు ♦ శ్రేష్ఠమాపనియను | మందబుద్ధులకును ♦ మరణమెగతి౧౮౪.

ఆ. తేజమనఁగదూర ♦ దేశములంగల | భోజనులనెకొన్న ♦ భోజనముగ
నౌజగంబునందు ♦ నంచుఁదలంచెడి | వ్యాజములనెకనిరె ♦ వాయరెట్లు? ౧౮౫.

ఆ. దేవుఁడిచ్చునసఁగ ♦ సేవయాతఁడుసేత | యేవియెట్లుకన్న ♦ నెచ్చుతమది
గావచించినట్టి ♦ కాపురుషులవోరె | చేవయెంతయున్నఁ ♦ జెడిచెడుగతి? ౧౮౬.

ఆ. సంతతులనుబడయ ♦ సతులనుగట్టికో | నంతకూడునచుచు ♦ వింతలవిరి
యెంతకైనఁదాత ♦ యెచ్చునుదలఁపరె | చిఁతపడఁగనేలఁ ♦ జెడరెవీరు? ౧౮౭.

ఆ. ఈశుఁడిచ్చినట్టి ♦ యీపదవినిరోసి | యాశప్రబలనోరుల ♦ హానిచేయ
దేశికులుగఁగోరి ♦ దేశికులనుదిట్ట | నాశమొందకున్న ♦ న్యాయమగునె? ౧౮౮.

ఆ. చెట్టచేసియశము ♦ చెందుటఘనమన్న | తుట్టెపురుపుబుద్ధి ♦ తోడనుండ
మిట్టిపడనెకందు ♦ రిట్టివారలనెట్టు | మట్టుపెట్టకుంద్రు ♦ మర్త్యులైన? ౧౮౯.

ఆ. పుష్టికలుగుఫలము ♦ భూతములకునెగ్గు | లిష్టముగనుజేయ ♦ నేతగునని
గోష్ఠులాడిరల్ల ♦ గోష్ఠినిటింతలో | స్రష్టయన్నయట్లె ♦ చావుకలిగె. ౧౯౦.

ఆ. పూర్వపద్ధతులును ♦ బూర్వులబోధలు | సర్వహానికరము ♦ సటయటనుచు
దుర్వదంతులనెడి ♦ దుష్టులువీరలు | నిర్వహింతురెట్లు ♦ నీల్గకిట్లు? ౧౯౧.

ఆ. ధాతకెగ్గుచేయఁ ♦ దమిదలఁచినమహా | పాతకులగువీరు ♦ పలికినపుడె
నాతలంపునందు ♦ నాఁటెనుముల్లట్టు | లాతెఱంగెవీరి ♦ కయ్యెనీడ. ౧౯౨.

ఆ. మూఢుఁడనుచునన్ను ♦ మూతులెపొడిచిన | గాఢమైనప్రీతిఁ ♦ గలఁగనైతి
గూఢనీతిమాలి ♦ గురులనిందించిన | ప్రౌఢులైనవారె ♦ పడదుగారె? ౧౯౩.

ఆ. మంత్రిసైన్యపతులు ♦ మత్తులుకలిగిన | యంత్రవసతిచాల ♦ నమరియున్న
దంత్రిమెఱుఁగలేని ♦ దర్పమాత్రమ్మునఁ | గాంత్రుహానిగాని ♦ కలిమియగునె? ౧౯౪.

ఆ. ఈపకేఁడురాఁడ ♦ టేతేరఁబోనీము | పాడుచేయుదుమని ♦ పలికిరాడ
ఆడినంతతమకె ♦ కూడియిట్లైరొక్కొ! | జాడయెఱుఁగమాలి ♦ చచ్చిరీడ. ౧౯౫.

ఆ. వీరిదుడుకులెటేఁగి ♦ విడిచెడియప్పుడే | పొరఁదోలుటకునె ♦ పలికియుంటి
మీఱిపనులుసేయ ♦ మేమఱచిరోయేమొ | కారెహానినొందఁ ♦ గానలైన? ౧౯౬.

రావణుడు బ్రహ్మవాక్యము స్మరియించుట.

వ. అనియిట్లు స్వజనావిష్కృతరోషబలంబు నందులకష్టుడైనతద్దోషఫలంబును వివరించి
కొనుచునంగలార్చివిరాగంబుమాత్రము పరాకుపటిచియిట్లనియె. ౧౯౭.

సీ. వేధయప్పుడునాకు ♦ బోధసేసినవన్ని ♦ వేదవాక్యములుగా ♦ విశ్వసింతు
దుష్టబుద్ధులులేక ♦ తొలఁగకయిటనున్నఁ ♦ గలుములిచ్చెదనెఁ ♦ గలుగఁజేసె
ఎన్నఁడన్యమహృది ♦ నెన్నఁజూతురోనాఁడె ♦ సున్నయౌనవ్వనె ♦ యన్నదయ్యె
చిరకాలమానంద ♦ భరితులమైయుండఁ ♦ గొలఁదికాలమునుండి ♦ తులువబుద్ధి
యొదవమొదలిడెఁదత్ఫల ♦ మదియిటకునె | వచ్చిసంప్రాప్తమయ్యెను ♦ వచ్చినట్లె
పిరులువోయెనుమదమెదఁ ♦ బెఱుగునంత | నాశమొందరెయెంతయు ♦ ధీశులైన? ౧౯౮.

ఉ. ఐనదికర్మమిట్టులిఁక ♦ నైననునెమ్మదిబుద్ధిసెప్పికొం
చేనిపుడీఁడనున్నజను ♦ లెన్వరొకర్గానివచ్చినట్టిచం
దానసెవెన్కఁకుంబన్నిచి ♦ ధాతఁదలంచిమహాత్మసద్దయం
బూనికసర్వసంతతియుఁ ♦ బోయినదెల్లఁదలంతుఁగైకొనన్. ౧౯౯.

వ. అని కృతనిశ్చయుండై సారధికాజ్ఞాపింప వాఁడరదంబు శ్రీరామచంద్రపుష్పకసాన్నిధ్యంబునకుననతివేగంబుననడపుడు నమ్మానవేశుంగాంచి యమ్మానవాశవేశుండిట్లనియె.

రామరావణప్రసంగము.

సీ. ఎవ్వరుమీరలీ ♦ చివ్వకుఁగతమేమి ♦ యెట్టులనిటకుఁగా ♦ లెట్టఁగనితి ?
రిందనేకులఁగన్న ♦ నేమియునోవక ♦ యుందురేవీరంద ♦ ఱున్నదేడ ?
నేరేరువీరలై ♦ ధీరులుశూరులా ♦ యాతుధానులజంప ♦ నైతిరయ్య ?
ఇంకనేమొనరింప ♦ జంకకయిటనుండ్రు ♦ లంకాపురంబుల ♦ లావులడఁగె ?
వచ్చినట్టిత్రోవ ♦ నిచ్చనేపోదురే | పెచ్చుపనులనింకఁ ♦ బెఱుఁగఁగంద్రె ?
మీతలంపదేమొ ♦ లోఁతెఱింగించినఁ | జేతనైనదేమొ ♦ చేయఁజూతు. ౨౦౧.

కం. అనివాఁడిటుచని యడుగుడు | జనులున్నావనరులుపడఁక ♦ సాగిరికనియా
జనపతి రాముండిట్లను | ననుమానముపాయనెల్ల ♦ యర్థముఖిజముల్. ౨౦౨.

సీ. ఇనకులీనులమేము ♦ దనుజసంహారమే ♦ పనిమాకయోధ్యమా ♦ యునికిపట్టు
పుష్పకమిదియెక్కి ♦ పుష్కరంబుఁజేరఁ ♦ గలిగితిమీజను ♦ ల్కాదనముఁగను
వేడుకవచ్చిరి ♦ చూడనయ్యోన్నోక ♦ నలువురమేమువా ♦ నరులమాత్ర
మీడఁబెనంగుదు ♦ మింతయేనిక్కము ♦ మున్నొక్కచక్కటి ♦ యున్నదివిను
నీదుసోదరుదశకంఠుఁ ♦ డౌదురాత్మ | భ్రాతృబహుపుత్రబహుమంత్రి ♦ బంధుయుతఁగ
బొలిపితిమిసింహళమునవ ♦ ట్టులనెయీడ | నందనైరింకనీవొండ ♦ యుందువన్న.

కం. రోషానలమునఁగనలుచు | భీషణుండైకానుపించి ♦ ప్రియవచనముగా
భాషించువేషమేని | యోషామణివినఁగనన్ను ♦ నుండేచంపన్ ? ౨౦౪.

రావణుడస్త్రమేసిరాముసేనలనయోధ్యబడనేయుట.

ఆ. అనుచుఁబ్రళయమారు ♦ తాస్త్రముసంధించి | వచ్చునారిఁబట్టి ♦ వారలెల్ల
నాయయోధ్యఁబడఁగ ♦ నొఁగాతమంచును | రావణుండువిడువ ♦ నావిధమున. ౨౦౫.

ఉ. పాక్కియిఁకేమెఱుంగకటఁ ♦ బుష్పకమందునుసీతారాములుం
దక్కనరుల్కపీంద్రులును ♦ దావవులుఁదమవాహనాదులుం
బొక్కుచులేచియావడికిఁ ♦ బోయిరయోధ్యనుబద్దవారిలో
నక్కటగాలిపట్టియొకఁ ♦ డారొనెరేవఁదొరల్కఁబుంబుగన్. ౨౦౬.

కం. మఱునాఁడుమొదలుదినముల | వరుసనుదత్తద్బలముల ♦ వారలకొలఁదిం
దరుచరదానవనరులట | మరలంబుట్టంగనైరి ♦ మఱికిఁగనంగన్. ౨౦౭.

కం. రావణబలాతిశయమును | భూవిభుబలమెల్లనట్లు ♦ పోయినవిధము
న్దేనతలుగాంచియచ్చెరు | వావేళంబొందిపాసి ♦ రాసలుహృదులన్. ౨౦౮

సీ. రావణదోర్బల ♦ ప్రావీణ్యమునకింక ♦ నట్టియస్త్రంబేయు ♦ నధికతకును
లావరియైయట్టు ♦ లావిర్భవించినీ ♦ కీవికిశ్రీరాముఁ ♦ డావిలపడె
తానేసెనంతటి ♦ దండియస్త్రమెదొనఁ ♦ దలఁగరేరాముండు ♦ నెలఁతకూడ
నెంతటిపీరుండో ♦ యింతియునేంతదో ♦ యనిసహస్రగ్రీవుఁ ♦ డద్భుతపడె
ఇట్టులప్పుడుముక్కుఁ ♦ బెట్టిద్రేళు | లొండొరులఁగఱచుబొమ్మల ♦ ట్లుండిరాడ
అంతివారికవింతయా ♦ నంతపనులు | మనకుఁగాకున్నమునులార ♦ యనెమహర్షి.

వ. అనియావామలూరు తనయుండు భరద్వాజాదులతోననుటయు. ౨౧౦.

ఆ. అయ్యయింకమీఁద ♦ నరనిముషంబైన | నాగలేమువినక ♦ యకలికథను
సరగఁజెప్పుమనుచు ♦ జరిగిరిచేరువ | కల్లమౌనులెల్ల ♦ నాస్థకొల్ల ౨౧౧.

బహువృత్తబహుకంద గర్భితభాస్కరవిలసితము.

సారసభవనుత ♦ సంగర ♦ వీరా ♦ సంతత ♦ గర్వధర ♦ విరహిత ♦ యోగీ
మారమణఘటిత ♦ మంగళ ♦ శూరా ♦ మంత్రక ♦ పురహర ♦ సురనుత ♦ త్యాగీ
చారుమణిలసిత ♦ జంగమ ♦ హారా ♦ శాంతిద ♦ స్మరహర ♦ పరిహృత ♦ రాగీ
భైరవనయయుత ♦ భంగహ ♦ భారా ♦ భ్రాంతిహ ♦ హరిశర ♦ పరిణత ♦ భోగీ. ౨౧౨.

గర్భిత బహువృత్తములు.

1. సారసభవనుత ♦ సంగరవీరా | మారమణఘటిత ♦ మంగళశూరా
చారుమణిలసిత ♦ జంగమహారా | భైరవనయయుత ♦ భంగహభారా

2. సారసభవనుత ♦ సంతతయోగీ | మారమణఘటిత ♦ మంత్రకత్యాగీ
చారుమణిలసిత ♦ శాంతిదరాగీ | భైరవనయయుత ♦ భ్రాంతిహభోగీ

3. సారసభవనుతవీరా ♦ సంతతగరధరయోగీ
మారమణఘటితశూరా ♦ మంత్రకపురహరత్యాగీ
చారుమణిలసితహారా ♦ క్షాంతిదస్మరహర రాగీ
భైరవనయయుతభారా ♦ భ్రాంతిహహరిశరభోగీ

4. సారసభవనుత ♦ సంగరవీరా ♦ సంతతగరధరయోగీ
మారమణఘటిత ♦ మంగళశూరా ♦ మంత్రకపురహరత్యాగీ
చారుమణిలసిత ♦ జంగమహారా ♦ క్షాంతిదస్మరహర రాగీ
భైరవనయయుత ♦ భంగహభారా ♦ భ్రాంతిహహరిశరభోగీ

5. సంగరవీరా ♦ సారసభవనుత ♦ సంతతవిరహితయోగీ
మంగళశూరా ♦ మారమణఘటిత ♦ మంత్రకసురనుతత్యాగీ
జంగమహారా ♦ చారుమణిలసిత ♦ క్షాంతిదహరిహితరాగీ
భంగహభారా ♦ భైరవనయయుత ♦ భ్రాంతిహపరిణతభోగీ

6. ♦సంగరవీరా ♦ సంతతయోగీ | మంగళశూరా ♦ మంత్రకత్యాగీ
జంగమహారా ♦ క్షాంతిద రాగీ | భంగహభారా ♦ భ్రాంతిహభోగీ

7. సంగరధీరాగరధరవిరహిత ♦ సారసభవనుతయోగీ
మంగళశూరాపురహరసురనుత ♦ మారమణఘటితత్యాగీ
జంగమహారాస్మరహరవిరహిత ♦ చారుమణిలసిత రాగీ
భంగహభారాహరిశరపరిణత ♦ భైరవనయయుతభోగీ

8. సంగరవీరాగరధర ♦ సంతతవిరహితయోగీ
మంగళశూరాపురహర ♦ మంత్రకసురనుతత్యాగీ
జంగమహారాస్మరహర ♦ క్షాంతిదహరిహిత రాగీ
భంగహభారాహరిశర ♦ భ్రాంతిహపరిణతభోగీ

9. సంతతగరధర ♦ సంగరవీరా | మంత్రకపురహర ♦ మంగళశూరా
క్షాంతిదస్మరహర ♦ జంగమహారా | భ్రాంతిహహరిశర ♦ భంగహభారా

10. సంతతగరధర ♦ సంగరవీరా ♦ సారసభవనుతయోగీ
మంత్రకపురహర ♦ మంగళశూరా ♦ మారమణఘటితత్యాగీ
క్షాంతిదస్మరహర ♦ జంగమహారా ♦ చారుమణిలసిత రాగీ
భ్రాంతిహహరిశర ♦ భంగహభారా ♦ భైరవనయయుతభోగీ

11. సంతతయోగీ ♦ సంగరవీరా | మంత్రకత్యాగీ ♦ మంగళశూరా
క్షాంతిదరాగీ ♦ జంగమహారా | భ్రాంతిహభోగీ ♦ భంగహభారా

12. సంతతవిరహిత ♦ సారసభవనుత ♦ సంగరవీరాయోగీ
మంత్రకసురనుత ♦ మారమణఘటిత ♦ మంగళశూరాత్యాగీ
క్షాంతిదహరిహిత ♦ చారుమణిలసిత ♦ జంగమహారారాగీ
భ్రాంతిహపరిణత ♦ భైరవనయయుత ♦ భంగహభారాభోగీ

13. గరధరసంతత ♦ విరహితయోగీ | పురహరమంత్రక ♦ సురనుతత్యాగీ
స్మరహరక్షాంతిద ♦ హరిహితరాగీ ♦ హరిశరభ్రాంతిహ ♦ పరిణతభోగీ

14. గరధరయోగీ ♦ విరహితవీరా | పురహరత్యాగీ ♦ సురనుతశూరా
స్మరహరరాగీ ♦ హరిహితహారా | హరిశరభోగీ ♦ పరిణతభారా

15. గరధరసంగరవీరా ♦ విరహితసంతతయోగీ
పురహరమంగళశూరా ♦ సురనుతమంత్రకత్యాగీ
స్మరహరజంగమహారా ♦ హరిహితక్షాంతిదరాగీ
హరిశరభంగహభారా ♦ పరిణతభ్రాంతిహభోగీ

16. గరధరసారసభవనుతయోగీ ♦ విరహితసంతతసంగరవీరా
పురహరమారమణఘటితత్యాగీ ♦ సురనుతమంత్రకమంగళశూరా
స్మరహరచారుమణిలసితరాగీ ♦ హరిహితక్షాంతిదజంగమహారా
హరిశరభైరవనయయుతభోగీ ♦ పరిణతభ్రాంతిహభంగహభారా

17. విరహితసంగర ♦ వీరాయోగీ | సురనుతమంగళ ♦ శూరాత్యాగీ
హరిహితజంగమ ♦ హారారాగీ | పరిణతభంగహ ♦ భారాభోగీ

18. విరహితసంతతగరధరసంగర ♦ వీరాసారసభవనుతయోగీ
సురనుతమంత్రకపురహరమంగళ ♦ శూరామారమణఘటితత్యాగీ
హరిహితక్షాంతిదస్మరహరజంగమ ♦ హారాచారుమణిలసిత రాగీ
పరిణతభ్రాంతిహహరిశరభంగహ ♦ భారాభైరవనయయుతభోగీ

19. విరహితసారసభవనుతసంగర ♦ వీరాసంతతయోగీ
సురనుతమారమణఘటితమంగళ ♦ శూరామంత్రకత్యాగీ
హరిహితచారుమణిలసితజంగమ ♦ హారాక్షాంతిదరాగీ
పరిణతభైరవనయయుతభంగహ ♦ భారాభ్రాంతిహభోగీ

20. విరహితసంగర ♦ వీరాగరధర । సురనుతమంగళ ♦ శూరాపురహర
హరిహితజంగమ ♦ హారాస్మరహర । పరిణతభంగహ ♦ భారాహరిశర

21. వీరాగరధర ♦ విరహితయోగీ । శూరాపురహర ♦ సురనుతత్యాగీ
హారాస్మరహర ♦ హరిహితరాగీ । భారాహరిశర ♦ పరిణతభోగీ

22. వీరాసంతత ♦ విరహితగరధర । శూరామంత్రక ♦ సురనుతపురహర
హారాక్షాంతిద ♦ హరిహితస్మరహర ♦ భారాభ్రాంతిహ ♦ పరిణతహరిశర

23. వీరాసంతత ♦ సారసభవనుత ♦ విరహితగరధరయోగీ
శూరామంత్రక ♦ మారమణఘటిత ♦ సురనుతపురహరత్యాగీ
హారాక్షాంతిద ♦ చారుమణిలసిత ♦ హరిహితస్మరహరరాగీ
భారాభ్రాంతిహ ♦ భైరవనయయుత ♦ పరిణతహరిశరభోగీ

24. వీరాగరధర ♦ విరహితసంతత ♦ సారసభవనుతయోగీ
శూరాపురహర ♦ సురనుతమంత్రక ♦ మారమణఘటితత్యాగీ
హారాస్మరహర ♦ హరిహితక్షాంతిద ♦ చారుమణిలసితరాగీ
భారాహరిశర ♦ పరిణతభ్రాంతిహ ♦ భైరవనయయుతభోగీ

25. వీరాయోగీ । శూరాత్యాగీ । హారారాగీ । భారాభోగీ

26. యోగీవీరా । త్యాగీశూరా । రాగీహారా । భోగీభారా

27. సంగరవీరా । మంగళశూరా । జంగమహారా । భంగహభారా

28. విరహితయోగీ । సురనుతత్యాగీ । హరిహితరాగీ । పరిణతభోగీ

ఇంకగర్భితకందపద్యములు.

29. సారసభవనుతసంగర । వీరాసంతతగరధర ♦ విరహితయోగీ
మారమణఘటితమంగళ । శూరామంత్రకపురహర ♦ సురనుతత్యాగీ

30. సారసభవనుతసంగర । వీరాసంతతగరధర ♦ విరహితయోగీ
చారుమణిలసితజంగమ । హారాక్షాంతిదస్మరహర ♦ హరిహితరాగీ

31. సారసభవనుతసంగర । వీరాసంతతగరధర ♦ విరహితయోగీ
భైరవనయయుతభంగహ । భారాభ్రాంతిహహరిశర ♦ పరిణతభోగీ

32. మారమణఘటితమంగళ । శూరామంత్రకపురహర ♦ సురనుతత్యాగీ
చారుమణిలసితజంగమ । హారాక్షాంతిదస్మరహర ♦ హరిహితరాగీ

33. మారమణఘటితమంగళ । శూరామంత్రకపురహర ♦ సురనుతత్యాగీ
భైరవనయయుతభంగహ । భారాభ్రాంతిహహరిశర ♦ పరిణతభోగీ.

34. మారమణఘటితమంగళ । శూరామంత్రకపురహర ♦ సురనుతత్యాగీ
సారసభవనుతసంగర । వీరాసంతతగరధర ♦ విరహితయోగీ.

35. చారుమణిలసితజంగమ । హారాక్షాంతిదస్మరహర ♦ హరిహితరాగీ
భైరవనయయుతభంగహ । భారాభ్రాంతిహహరిశర ♦ పరిణతభోగీ.

36. చారుమణిలసితజంగమ । హారాక్షాంతిదస్మరహర ♦ హరిహితరాగీ
సారసభవనుతసంగర । వీరాసంతతగరధర ♦ విరహితయోగీ.

37. చారుమణిలసితజంగమ । హారాక్షాంతిదస్మరహర ♦ హరిహితరాగీ
మారమణఘటితమంగళ । శూరామంత్రకపురహర ♦ సురనుతత్యాగీ.

38. భైరవనయయుతభంగహ । భారాభ్రాంతిహహరిశర ♦ పరిణతభోగీ
సారసభవనుతసంగర । వీరాసంతతగరధర ♦ విరహితయోగీ.

39. భైరవనయయుతభంగహ । భారాభ్రాంతిహహరిశర ♦ పరిణతభోగీ
మారమణఘటితమంగళ । శూరామంత్రకపురహర ♦ సురనుతత్యాగీ.

40. భైరవనయయుతభంగహ । భారాభ్రాంతిహహరిశర ♦ పరిణతభోగీ
చారుమణిలసితజంగమ । హారాక్షాంతిదస్మరహర ♦ హరిహితరాగీ.

గోమూత్రికాబంధ కందము.

క౦. గరధరవిరహితభావా । కరిహరహరిహితప్రముదిత ♦ ఘనమమువిందో
పురహరసురనుతదేవా । హరిశరపరిణతసముదిత ♦ యనయమునుగందో. ౨౯౩.

ప్రగుణ. నినునేరక్తిఁ । ఘనమాభక్తిఁ । గనమేల్భుక్తిఁ । గొననీముక్తిఁ. ౨౯౪.

ఇది శ్రీమన్మేధా దక్షిణామూర్తీశ్వరాక్షీణ వరప్రసాదలబ్ధ కవితాభాగధేయ
వాడ్ల పురుషోత్తమ నామధేయ బుధవిధేయప్రణీతంబయిన
శ్రీమదద్భుతోత్తరరామాయణమునందు
షష్ఠాశ్వాసము

శ్రీమేధాదక్షిణామూర్తయేనమః.

సప్తమాశ్వాసము.

కం. శుభకరప్రజ్ఞామేధా । విభవాకరమానినాథ ♦ వితతిసుబోధా
అభయకృతవిష్ణువేధా । ఇభసంహరవిమలగాథ ♦ హృతబుధబాధా. ౧.

తే. చెప్పునట్టిచరిత్రము ♦ చిత్రమగుట । హాళిహృద్రంజకంబది ♦ యనుచుఁగోరి
వినుచునుండినఋషులతో ♦ మునివరేణ్యుఁ । డైనవాల్మీకినుడివిన ♦ దవఘరింపు. ౨.

ఉ. రాముఁడురావణుండటుల ♦ భ్రాంతులఁగన్గొనుచుండికొంతసే
పామెయిఁగాఁగఁజిత్తముల ♦ హానముమానిచిచేనఁజేర్చుడుం
దామసమట్టియుట్టిపడఁ ♦ దానఁబ్రవర్తిలసిద్ధమాటచే
రామునిఁగాంచిరావణుఁడు ♦ రౌద్రముఁజూపుచుఁబల్కెనిట్టులన్. ౩.

రామరావణుల పునఃప్రసంగము.

శా. ఏరా రాఘవపోవకుంటివిటనీ ♦ వెట్లాగఁగాఁగాంచితో
రా రాత్రిప్రపులెక్కదగ్దాయిటనా ♦ యస్త్రంబులన్నింటిలోఁ
జేరంగాంచెదవిల్లునాఁదలఁచితిం ♦ జేఁబూనకేహానియుం
గ్రూరత్వంబొడిగట్టుకోవలసెని ♦ త్వద్రుష్మాతుంజేయఁగాన్. ౪.

ఆ. రెండువేలుబాహు ♦ లుండివేమస్తము । ల్గండుమిగిలియుండు ♦ దండిమ్రోల
రెండెచేతులింక ♦ నొండెశిరమ్ముండి । మొండిచఱవనెంత ♦ యుండుఫలము? ౫.

కం. కావుననాపల్కులువిని ♦ నీవచ్చినత్రోవఁబట్టి ♦ నీకున్నాకుం
బైవేడుములకుఁజూడని । యావేడుకకలుగునన్న ♦ నవనిపుఁడనియెన్. ౬.

ఆ. ఏఁటిఁకాయెనోళ్ళ ♦ మాఁటలఁబంపుదే । ఏఁటికాయనుష్ణు ♦ గోఁటునుడులు
ఘాటిపోటుగలని ♦ శాటులమేఁటిది । పాటితెలియనైన ♦ పాటిదెహ్యదిని? ౭.

వ. అనిలోకసాధారణంబగు పరిపాటిమాటగ శ్రీరామచంద్రుండు పలుకుటయు నల ద్విస
హస్రలోచనుండు నగుచునిట్లనియె. ౮.

ఉ. ఔనటునీవుపల్కినది ♦ యానిజమైననునాచరిత్రనీ
వూనినశ్రద్ధవిన్నకుడి ♦ నున్నతలంపదిపాసియింటికిం

బోనపుడైననెంతనుచుఁ ♦ బూన్కివచించెదఁదొంటినుండియు
న్నానిఖిలప్రచారమును ♦ నమ్ముమునిక్కముసుమ్ముదంతయున్. ౯.

తే. నాకుఁదలిదండ్రులేలేరు ♦ నాకొలఁదికి । నన్నుఁగనుపాటివారుందు ♦ రన్నఁదగుసె
ఎట్టులోపుట్టియీమేటి ♦ మెట్టుమీఁదఁ । బెఱుగుచుండంగఁగాఁబోలు ♦ సరగవచ్చి.

సీ. మాతాతయఁటధాత ♦ ప్రీతినంబెనుచుచోఁ ♦ జిన్నప్పుడేనాట ♦ చేష్టమఱిగి
భానుసోములఁబట్టి ♦ బంతులాడఁగఁబుట్టు ♦ నుత్సాహమునఁబని ♦ కుద్యమింప
నప్పుడుతావచ్చి ♦ యప్పనిమానిచి ♦ చెప్పెబుద్ధులునాకుఁ ♦ జెప్పఁగలవి
అన్నియుహితములే ♦ యట్టులవిందునా ♦ నన్నుముద్దులుగొని ♦ వెన్నుచఱచి
చెప్పినశ్లోనువిన్నట్టి ♦ మెప్పునకును । గొప్పపదవులుగల్పించి ♦ చెప్పెనవ్వి
తప్పకుండిననివ్వియుఁ ♦ దప్పకుండుఁ । దప్పివర్తింపనాశమౌఁ ♦ దప్పదనుచు. ౧౧.

ఆ. మున్నుతాతనన్ను ♦ నన్నయానాఁడట్టు । లున్నదెన్నినిప్పు ♦ డున్నజాడ
తలఁచికొన్నమేనఁ ♦ బులుకలువారెడిఁ । దాతప్రేమఁదెలుప ♦ నాతరంబె! ౧౨.

ఆ. అట్టిదిట్టలుండ్రె ♦ యవనిలోనన్నంత । మొట్టమొదటనాకుఁ ♦ గట్టివిడిచె
జిట్టచివరకిపుడు ♦ చేటొనగూడెను । బెట్టియున్నయానఁ ♦ బెడకుఁద్రోయ. ౧౩.

కం. నేఁదప్పకున్నసుతముఖు । లౌదర్పములాడిరోడి ♦ రారీతిన్నే
నీవోర్పులమునవోడను । గాదంటినెబ్రహ్మపలుకు ♦ కడముట్టంగన్? ౧౪.

ఆ. గురులపల్కువిన్న ♦ గొనములుసెడకున్న । మనసుపటిమఁగొన్న ♦ ఘనతనున్న
వారులయముఁగన్న ♦ నేరుందురిఁకనెన్న । బుద్ధికుదురమిన్న ♦ పోరయన్న. ౧౫.

శ్రీరాముఁడుగుఱిపటిమమువర్ణించుట.

తే. ఆమనోరూఢిగలధీరు ♦ నట్టివీరు । మారణముచేఁతతనచేతఁ ♦ దీరదనుచు
గలఁకపాటినమనసున ♦ కలుకుపాటె । యోగమునుబట్టిశ్రీరామ ♦ యోగికపుడు. ౧౬.

వ. దానంజేసి యామానవాధనాథునిమానసంబునఁ బూనికచెడనైన విధానంబులెకొనంబడ్డ
నూనిన వానినవితర్కించు ధ్యానంబుననిట్లనియె. ౧౭.

కం. వినఁగమనోరూఢిబలం । బునఁగాదెమునీంద్రులెల్లఁ ♦ బూనినపనులం
బొనరింపఁజాలియుందురు । ఘనమదియగుసుమ్మటంచు ♦ ఘనుఁడెదఁదలఁచెన్. ౧౮.

చం. గురుఁడనినమ్మియొక్కసరు ♦ గుఱ్ఱుగనాతనిపల్కుచొప్పునం
జరగినఁజాలుమానిసియ ♦ సాధ్యుఁడవధ్యుఁడునౌధరాస్థలి

న్సరసిజసూతితాతయని ♦ చక్కటులాతనివొక్కటీరుగా
గుఱిగనుమూర్ధరాక్షసుఁడు ♦ కోల్పడఁడంచ నెరాఘవుం డేవఁగన్. ౧౯.

తే. గురుఁడుమాత్రముగానెన్ను ♦ కుదిరిక తనకు | బలిమిఁగను ఘక్తి బాగ్యత ♦ పటిమ మెఱయఁ
దాతయంచును దెలిసియా ♦ ప్రీతి నెంచు | భయము భక్తియుఁ బెనయన ♦ నియోఁబతిమతి.

కం. గుఱిగరిమ మెఱుఁగుసరసుఁడు | నరసాధుఁడు హృదయమందు ♦ నాఁటిన కలతం
బిఁకిక వడ్డైనత్యాత్రము | కొలికటునిలువంగఁబనికిఁ ♦ గూడఁగననియోగ్. ౨౧.

ఆ. శూరులగుచుఁగూడఁ ♦ జూపట్టఁగానోడఁ | బొఱఁగాంచువాఁడ ♦ పందమూడ
పేరతనిదివాఁడ ♦ దూరెఱదరిడాడ | నారయఁగనుజాడ ♦ ననుచునాడ. ౨౨.

సీ. రావణుఁడప్పుడట్టులను ♦ రాఘవుపల్కు తెఱంగెఱింగియే
త్రోవనుబాయఁడాతఁడను ♦ రూఢిమనంబునఁజిక్కనిట్లనుం
గావలెనెద్దియోయదియు ♦ కాఁదగుఁగాక పెరల్పొసంగునే
యేవిపరించినన్వినవె ♦ యేమఱికింకను గాచికొమ్మనిన్. ౨౩.

వ. అనియొట్టులయినభీతిపుట్టించి రెట్టించివెనుకదాఁకంబట్టించి యెట్టకేలకునికిపట్టుమెట్టిం తమనియెడి గుట్టుతలంపెగట్టిగఁ గలవాఁడగుట దిట్టములగునట్టి కృత్తులున్ననవన్ని యుట్టియుంచి మొట్టమొదట. ౨౪.

రామరావణుల యస్త్రయుద్ధము.

కం. వ్యాళాస్త్రముసంధించియుఁ | గాలానలదీప్తరక్త ♦ కాయుండపుడా
వేళను రామునిఁబిలుచుచు | హాళింగనువంచువిడిచె ♦ నప్పుడుకనఁగన్. ౨౫.

ఆ. దానఁబుట్టెఫణులు ♦ నూనదీర్ఘములయి | వాడికోఱలొప్ప ♦ జాడవెడలి
పడగలెత్తియాడు ♦ నడవడిఁభైరాగ | దశరథాత్మజుండు ♦ తత్క్షణమున. ౨౬.

సీ. వింతగగారుడాస్త్రమును ♦ వేవిడువంగనెయ్యండజేంద్రము
ల్సంతతులైచెలంగియల ♦ సర్పసమూహమునొక్కటొక్కటి
న్సంతసమెంచ్చఁగైకొనుచుఁ ♦ జయ్యననింగికినేగినంతయా
చింతతొలంగనయ్యెఁబయిఁ ♦ జేరిననిర్జరపంక్తికంతటన్. ౨౭.

కం. రాఘవుపేయినప్పుడుదితి | జౌఘేంద్రుఁడురోషమూని ♦ యుత్పాతకరా
హౌఘుంబగుమేఘాస్త్రముఁ | దాఘనభుజబలముపేర్మి ♦ దాకొలుపంగన్. ౨౮.

తే. గాఢతమమప్పుడంతటఁ ♦ గ్రమ్ముకొనియెఁ | గన్నులున్నఫలమ్మలే ♦ కున్నదయ్యె
గఁలమెదలఁగభయమెదఁ ♦ గడుముకొనియె | నట్టిపట్టునఁగౌసల్య ♦ పట్టిదిట్ట. ౨౯.

చం. గురుచరణారవిందములఁ ♦ గూర్మిమనంబుననిల్పి నేర్పుతో
వరమరుదస్త్రముందొడిగి ♦ వైరికిగుండియగట్టి సెట్టికొం
చరుగఁదలంచియేయఁగమ ♦ హాబలవేగములొప్పగాలియ
ద్దిరయపుడిట్టెపుట్టికడ ♦ తేర్చనుమబ్బులనంతవాఁడొగిన్. ౩౦

కం. ఆలీలఁదానువైచెడి | చాలభయావహములెల్ల ♦ క్షణమాత్రమునం
దూలించురాముపైవడిఁ | గీలించియువిడిచెవాఁడు ♦ కీల్యస్త్రంబున్. ౩౧.

తే. కీలలాకాశమంటుచు ♦ లీలమెఱయ | వేడుములకునుజగమెల్లఁ ♦ బోడిమిచెడ
నల్లకల్లోలమొనరించు ♦ నల్లదికని | జానకీహృదయాంభోజ ♦ భానుఁడపుడు. ౩౨.

మ. అవలీలంబురికొల్పఁబూన్చెవడిగా ♦ నావారణాస్త్రంబుఁదా
జవమొప్పన్విడువంగనేవెడలియే ♦ జాడన్మొదల్వెట్టినో
దివికిన్భూమికినేకధారలువడ ♦ న్దేవాళియాశ్చర్యమొం
దవడల్మంటలురూపమారఁగురిసె ♦ న్దట్టంపువర్షంబొగిన్. ౩౩.

వ. ఇట్టుజగద్విదితంబులై ప్రసిద్ధశూరవరాభ్యసన యోగ్యంబులగు నీసాధారణాస్త్రప్రయోగోపసంహారంబులు కొంతవడికాఁగ. ౩౪.

ఆ. తామసుండుకాన ♦ దటికొనసంధించు | దామసాస్త్రమెచ్చు ♦ తమమునీన
భానుకులుఁడుదానిఁ ♦ బాయఁగానేసెడి | భాస్కరాంబకంబుఁ ♦ బ్రబలమూఱ. ౩౫.

ఆ. దానవాస్త్రమపుడు ♦ దర్పించివాఁడేయ | రక్కసులుపెనంగఁ ♦ బిక్కటిల్ల
వైష్ణవాస్త్రమేసి ♦ వారిహరించెను | మాయలన్నియెఱుఁగు ♦ మహితుఁడతఁడు. ౩౬.

వ. శాస్త్రంబులన్నితానెఱయెఱుంగునని నిత్యస్తోత్రంబులువడయుచుండిన యాద్విసహస్రనేత్రుండు అల్లశతపత్రమిత్రకులపవిత్రునిప్రోలం దనయస్త్రవిద్యకొఱవడఁననియెఱింగి యాతెఱంగుమాని. ౩౭.

సహస్రమస్తకుని ఘోరయుద్ధము.

కం. బలుశూరుఁడాతఁడనుచును | దొలఁగింపనలభ్యమనుచు ♦ దుడుకుతనమిఁకం
గలకొలఁదిఁజూపువాఁడై | చెలరేగినయట్లుసమర ♦ సీమనెసంగెన్. ౩౮.

సీ. కొన్నిచేతులగద ♦ లొక్కొన్నింటఖడ్గము ♦ లొక్కొన్నిఁటభాకులు ♦ గుప్పుచుండి
కొన్నిఁటముసలము ♦ లొక్కొన్నింటముద్గరం ♦ బులుఁగొన్నిఁటనుబట్టి ♦ సలుపనేసి

కొన్నిఁటఁ గాలము ◆ లొక్కొన్నింట నండము ◆ లొక్కొన్నిఁట లోహాళు ◆ గుండ్లు వైచి
కొన్నిఁటఁ బరశువు ◆ లొక్కొన్నింట భిండివా ◆ లమ్ములిట్లేయుచు ◆ లక్షలవిగ
మఱియున్నర సంఖ్య చేతుల ◆ శరశరాస | నమ్ములొగిఁ బూని బల్మివా ◆ లమ్ములేయ
మొదలు వెట్టినఁ గోట్లకొ ◆ లఁదులవారయె | వానికవలీలగా నుండుఁ ◆ గానవిడఁడె ౩౯.

ఉ. అట్టులరెండు వేల్కరము ◆ లన్నిఁటనన్నిఁటి నూని యేయునా
దిట్టకుమాఱునిల్వఁగల ◆ ధీరుఁడు లోకమునందుఁ గల్గునే
పుట్టువుఁగన్న విష్ణుఁడగు ◆ భూవిభుఁడా రఘురామమూర్తియా
గుట్టుకలంకముబ్బుడుపఁ ◆ గూడ నెడందఁ బెనంగ నేర్పునన్ ౪౦.

చం. అలశరఖడ్గజాలముల ◆ నన్నిసహస్రములన్ వృథమ్మనం
దలయకచేయుఁ దుత్తునియ ◆ లా రఘువీరుఁడు కానివానిపై
బలముగు బాణమేయుటపుఁ ◆ బట్టటు చిక్కక వెల్లవోవునా
బలియుఁడు రాము నేర్పునకుఁ ◆ బల్మఱు నచ్చెరువందుచుండెడిన్. ౪౧.

ఆ. పొల్కి చెప్పలేని ◆ పొందికనిరువురు | పోరిరింత సేపు ◆ భూరిబాహు
పటిమ లల్ల సురల ◆ ప్రస్తుతిపడయంగ | తలగకుండ్రుబలము ◆ తఱుగకుండ. ౪౨.

రావణురథహయసహస్రమును సారథిని రాముడుచంపుట.

క. అటువాఁడేయుఁగ దల్విభు | పటుశరముల స్రచ్చిమరలి ◆ పైఁబడఁజచ్చెం
గటకట తద్రథఘోటక | పటలం బేమనఁగ వచ్చు ◆ బలము లిపెచ్చున్. ౪౩.

ఉ. ఎప్పుడొ చిక్కఁగాఁ డెఱపి ◆ యేసె శరంబు నరేంద్రుఁ డొక్కటిం
దప్పక కూలె సారథియు ◆ దాననిట్టుచరింపవీలుగా
కప్పటికైన సెల్లెడల ◆ నాడెడునట్టులె బాహుసంపద
స్గుప్పెడిసాధనంబులను ◆ గొప్పపటుత్వమదుప్పతిల్లుటన్. ౪౪.

ఉ. లోఁగనటంచువాఁడెటుల ◆ లోలతనుండునొ యంతకంటెఁదా
లోఁగలశంకబల్మిఁగన ◆ లోఁటునువాఁడెటులొందునంచునే
యాగుటినిబ్బరంబుగన ◆ సైగుటివెట్టఁడె రామభద్రుఁడా
లాగమరేంద్రుల ఫుకని ◆ లంటినుబూన్పబలంబుఁ జొన్పఁగాన్. ౪౫.

ఆ. వజ్రఘటితమగుచు ◆ వరలెడు శరమొండు | జారవిడువరాను ◆ చంద్రమోల
రాముఁడద్దియెత్తి ◆ రహిని జేకొని స్రెక్కి | యెక్కువెట్టి యదియు ◆ నేషినంత ౪౬.

సంశయాత్మాభివర్ణనము.

సీ. సంశయాత్ములు కాఁగ ◆ సాగు నేయర్థంబు ◆ శూరులైనను లోక ◆ వీరులైన
బైపాటవంబింకఁ ◆ బరిభవం బెంతయై ◆ యున్న నెచ్చరికెంత ◆ కన్నులైన
గుదిరికఁ దానెకాఁ ◆ గుదిరిచికొన్నను ◆ వెన్నుదట్టఁగ నేరొ ◆ యున్నలైన
దాఁబరధ్యాసతోఁ ◆ దలపడఁగనైనఁ ◆ దాత్కాలికోత్సాహ ◆ తఁగనలైన
ఎట్టులైనను హృదినిలో ◆ తట్టునందు | గట్టిగాఁ బట్టియున్నట్టి ◆ గుట్టుతలఁపు
మిట్టఁబులకించు మేనష్ట ◆ పుట్టునులుకు | రట్టయియాయది తప్పదే ◆ దిట్టకైన ౪౭.

ఉ. అందఱెఱుంగునద్దియిది ◆ యాత్మఁగ శంకము నెప్పుడొందినం
గొందలపాటె సిద్ధమగుఁ ◆ గూడదు లాభము కూడఁ నష్టమే
యెందఱికెంత చెప్పువిన ◆ నీయదు పొందుకొనుంగదా మదిం
బొందిన శంకయప్పుడు ◆ పొంకముఁ గాంచుఁ దలంపు పెంపునన్. ౪౮

ఆ. మనసులోని ముల్లు ◆ మాయగాసంధిల్లు | నననె మేనుజల్లు ◆ మనసుటిల్లు
కంటిలోని కల్లు ◆ కరణినిరంజిల్లు | శంకకలఁక పొల్లు ◆ జవమె డుల్లు. ౪౯.

ఆ. శంకకలుగువారు ◆ సాహసింపఁగరాదు | పనులు సేయనద్ది ◆ పాటికాదు
సంశయాత్ములకును ◆ జావొప్పునను వాదు | జగమెఱుంగు వేఱు ◆ జాడలేదు. ౫౦.

కం. మదినిగశంకము చేరిన | మొదలంటఁగఁ జెడును గాక ◆ ముదమొందెడి సే
మదముడుగఁ జేయునదియే | పదనుంబడనీక చింత ◆ పడఁగాఁ జేయున్. ౫౧.

రాముని దేవదత్తబాణమును రావణుడు విరిచివేయుట.

ఉ. కావున రాముఁడేసెనను ◆ గట్టితనంబదియందలేదిఁక
న్గావరులైన దేవతల ◆ లాఁతదియందినదన్న నెచ్చెరయా
రావణనామమున్విని న ◆ రారిలు దూఱెదరట్టివారిదా
చేవయువానికెన్నికరొ ◆ చిత్రము గాన దిచేరరాఁగనే. ౫౨.

ఆ. ఒక్క వామపాణిఁ ◆ జక్కగా నది పూని | కాలిక్రిందఁ బెట్టి ◆ లీలవిఱిచి
పాఱవైచి యార్చె ◆ నో రాముఁడదికన | నింక నేమి చెప్ప ◆ జంకుబలిసె. ౫౩.

చం. అదికని రావణాసురుఁడిఁ ◆ కాగుటయుక్తము కాదటంచెద
న్మొదలిఁటి యూహ మార్చికొనె ◆ ముట్టడిఁ గొన్న పరాభవంబున
న్వదితమునయ్యె రాము విలు ◆ విద్యయిఁ కేఁటికి పీడువాఁడదే
యదనని మేఁటిశక్తిఁ గొని ◆ యార్చుచు వేవిడునంగనద్దియున్. ౫౪.

సీ. ఇట్టిదట్టిదనంగ ♦ నెట్టిసామ్యంబుఁజూ ♦ పట్టనిదిట్టమై ♦ నట్టిమహిమ
తప్తమైయత్యుష్ణ ♦ గుప్తమైజ్వలనసం ♦ ప్రాప్తమైరంజిల్లు ♦ దీప్తిగరిమ
నిర్జరేంద్రులహృదు ♦ ల్భర్జించునంతటి ♦ యూర్జితంబగు మేటి ♦ గర్జపటిమ
వర్ణితమైనయా ♦ ఘూర్ణంబెయెల్లర ♦ ఘూర్ణించుననవవ ♦ తీర్ణలఘిమ
బయలువెడలుమదిశల్లెల్లఁ ♦ బర్వుదాని । ప్రభలుశబ్దంబులద్భుత ♦ భయములపుడు
పెనచికొనిమాఱరాముని ♦ మనమునందు। బుష్టిపెడఁబాసెఁజూడని ♦ శ్చేష్టితుఁడయి.

శ్రీరాముఁడు రావణశక్తిని గతప్రాణుఁడగుట.

కం. అదిరాముని వక్షంబునఁ। గుదురుగఁజొరఁగాంచి వ్రాల్చి ♦ కుంభినిఁజొచ్చెం
దుదకహిలోకమునఁబడెం। గదరావణుబాహుబలము ♦ ఘనతకొలందిన్. ౫౬.

సీ. పుష్పకంబుననప్డు ♦ భూవిభుఁడొరగంగ ♦ హాహాధ్వనుల్వుట్టె ♦ నఖిలదిశల
మార్తాండబింబంబు ♦ మాసెఁదేజమువాసి ♦ వేడిగాడ్పులువీఁక ♦ వీవఁదొడఁగె
ఆసహస్రాస్యుపై ♦ నమితంబుగారక ♦ వర్షధారలువడె ♦ వాసిచెడఁగ
త్రిదశేంద్రులెల్లను ♦ దిగివచ్చియేడ్చిరి ♦ వ్యసనంబుననుభీతి ♦ నర్థియరకట
అద్దియంతయుఁగని రావ ♦ ణాసురుండు। మున్నుతానేమెఱుంగక ♦ యున్నమూఢుఁ
డగుటవింతలువేల్పులు ♦ నగపడుటను। దిరుగుడెఱుఁగకమదిచెడి ♦ తెల్లవోయె. ౫౭.

తే. సీతతననేతభావణు ♦ చేతఁబడిన। భీతయునుగాదురోదనో ♦ పేతగాదు
ఏతెఱంగుననుండుండె ♦ నాతెఱఁగున। మాతయుండంగ దేవత ♦ లోఁ తెఱుఁగక. ౫౮.

కం. శ్రీరాముఁడువడినందున। నారాటముపొందనైన ♦ యావ్యసనము చే
నోరికివచ్చినయట్టుల। వారునువీరనక యెల్ల ♦ వారిననుటలో. ౫౯.

దేవతలు సీతాంబనుదూషించుట.

సీ. ఓయమ్మజానకీ ♦ యాయరణ్యంబున ♦ మచ్చుతేడింగాంచి ♦ మక్కువపడి
యద్దితెమ్మనిపంచి ♦ తప్పుడువిభుఁడువో ♦ నామాయవాక్కుల ♦ కలుకునొంది
ఘనుఁడెంతచెప్పిన ♦ వినకయాలక్ష్మణు ♦ మనసునొనాడితి ♦ పనిచితితుద
నందందులకునగు ♦ నాయాఫలంబెల్ల ♦ ఘోరంబుగానదై ♦ కూడివచ్చె
అద్దిచాలకమరలనీ ♦ సుద్దియేలఁ। జెప్పుపురికొల్పి తెచ్చితి ♦ విప్పునికిని
అయ్యోమహితుఁడునాథుఁడి ♦ క్లైనఁగనుచు। సమ్మతిగనుందువిదియేటి ♦ సెమ్మదమ్మ

తే. ఎంతలైననుజేసెద ♦ రింతులకట। పంతములువట్టితుదముట్టు ♦ నంతవఱకు
నింతలోమఱచితివంత ♦ వంతవింత। సుంతెయరయవొమంగళ ♦ సూత్రముగతి. ౬౧.

కం. అయోధ్యామానాభియదము। లెయ్యేయొడలంగనంగ ♦ నేర్పడినసుదాఁ
జయ్యనమానుచుపామియె। యుయ్యెడనిట్లయ్యెఁజేసి ♦ తింతయునీవే. ౬౨.

తే. మామనోభీష్టదుండగు ♦ మహితుఁడగదె। మావినుతివినిపుట్టిన ♦ మహిపుఁడగదె
మాకుఁగలయాపదలనెల్ల ♦ మాన్పెడుఁగదె। మానినీనీదుప్రేరణ ♦ మడిసెనుగదె. ౬౩.

చం. ఇలమముఁబ్రోవజన్మమిటు ♦ లేర్పడవయ్యెననేకవర్షము
ల్సలలితలక్షణంబులను ♦ జక్కనిధర్మములుద్ధరించియుం
బలమవిగానఁజేసెడిని ♦ బాలనమంచుఁదలంచికొంటిమో
నెలఁతతొలంగఁజేసితివి ♦ నేఁటికిమాకగునాసలన్నియున్. ౬౪.

సీ. ఏమెన్నఁడునుజెప్ప ♦ మీరావణుని పేరు ♦ పరమేష్ఠియానలోఁ ♦ బడియెటుంటు
అతిబలవంతుఁడై ♦ యనుపమానుండౌటఁ ♦ కొలఁదికిమీఱునో ♦ కోకయటనియె
తలఁతుమెప్పుడుప్రోల ♦ మెలగంగభీతిగాఁ ♦ దొలఁగియేయుందుమే ♦ దొసఁగుఁగనము
కాలమాసన్నంబు ♦ గాఁబోవునంచుని ♦ రీక్షించుచుందుమే ♦ రేగనైన
నపుడుకందమకారణ ♦ హావమునసె। వాఁడుమితిమీఱఁగాథాత్ర ♦ వాక్యసరణి
ముప్పుగనునంచునేమెల్ల ♦ నొప్పికొనఁగ। నిట్టికొనివచ్చియాపదఁ ♦ బెట్టితిగదె. ౬౫.

కం. అవిచారణఁదలపెట్టితి। రవికులదీపకునిలోక ♦ రక్షకునిట్టి
యవినీతుపాలఁబరచితి। వవుమాకిఁకధర్మహాని ♦ యవనింగట్టా. ౬౬.

కం. ఏమన్నఁబలుకకుందువు। తామసమోరాజసంబొ ♦ తలపెవ్విధమో
నీమగనిపాటుగంటివె। యీమురిపెంబేఁటికమ్మ ♦ యెటఁగనమమ్మా. ౬౭.

సీతాదేవి మహాకాళి స్వరూపిణియగుట.

ఆ. ఇటులవారలనుచు ♦ నీక్షించుచునెయుండ। నప్పుడాపె మేన ♦ గొప్పశబ్ద
ముట్టిపడియెచుందు ♦ కట్టడియదియేమొ। యట్టెపెటిగెఁగాయ ♦ మద్భుతముగ. ౬౮.

చం. సురలకునిల్వఁబల్కగను ♦ జొప్పడకచ్చెరువందిధాటిగా
నతిముతివాగినందులకు ♦ నైనభయంబొకవంకనుండఁగాఁ
బెటిగినయామహాంగమున ♦ భీషణమైనవడంకుపుట్టిన
న్బిరబిరపాతిరబ్జభవు ♦ ప్రీతిఁగనంగనెఱుంగఁజేయఁగన్. ౬౯

సీ. అంఘ్రులుభూభాగ ♦ మంతరిక్షముశీర్ష ♦ మఖిలాంతరమ్ముదే ♦ హమ్ముక్రమ్మ
కోటిభాస్కరదీప్తి ♦ ధాటినిమించిన ♦ ప్రభలంతకంతకుఁ ♦ బ్రబలుచుండ

బ్రహ్మాండభాండము ♦ లవ్వక్కనఁబగిలించు ♦ భీషణారావము ♦ లేఁచెలఁగ బహుబాహువులనొప్పు ♦ భల్లాదిదృఢఖడ్గ ♦ పంక్తులెంతేనిడం ♦ బమున మెఱయ నారయిద్దేరలోకంబు ♦ లన్నివరుస | గ్రుక్కకొక్కటిమ్రింగెడి ♦ లెక్కనున్న దిద్దియేమొక్కొయెద్దాన ♦ నిట్టులయ్యె | నంచుఁదనుమంచునిఁకనంచు ♦ నెంచెనసుర.

సీ. రక్తదేహచ్ఛాయ ♦ రాణఁగన్నవెవాని ♦ రక్తంబువితీగినీ ♦ రంబధారయె భీతమానామేని ♦ రీతిఁగన్నను వాని ♦ ధాతువుగ్ర్లుంగియుఁ ♦ దడబడియెను అమ్మహాధ్వనివిన్న ♦ బమ్మెరవడివాఁడిఁ ♦ కెమ్మాటలాడక ♦ యొగదిగిక నె మిన్నయానాదీప్తి ♦ కన్నంతనేవాని ♦ కన్నులుమిఱుమిట్లు ♦ కనిమెంగిడెను ప్రాణమొక్కటివ్రేలాడుఁ ♦ ద్రాణతప్పి | యైననపుడునుగలదల్ల ♦ లోనిగురుతు దానిగనిపట్టియాశక్తి ♦ తానిటనియె | వాఁడువినఁగల్గినంతనె ♦ పోడిమిచెడ. ౨౧.

సహస్రముఖుని సీతామహాదేవి వధించుట.

తే. రాక్షసాధమువినరనీ ♦ లక్షణంబు | దుష్టసంతతిమరలసం ♦ తుష్టిపేర్మి స్రష్టఁగోరంగనీకొప్పు ♦ నిష్టమరయ | అట్టిదుర్బుద్ధినినుమట్టు ♦ పెట్టురట్టు. ౨౨.

కం. అనుపల్కువాఁడువినవే | కొనయూపిరియొకటితక్క ♦ గుట్టునఁగలయా ఘనమాగుతిసహితముపో | నొనగూడెందపునిక్క ♦ మూహకలదెకా. ౨౩.

ఆ. అట్టుబిక్కవోయి ♦ యారావణుండుండ | దశసహస్రకంఠ ♦ ధట్టములను ధార్ష్ట్యగరిమనపుడు ♦ తటిగిమేన్పొఱలించి | తాండవంబుచేసె ♦ దానిపైన. ౨౪.

ఉ. అంతటమిక్కటంబయిన ♦ హర్షముతోనటఁదాండవంబుతా వింతగఁజేయఁగాఁదొడఁగ ♦ వీఁడులునందలియింతులర్భకు ల్జంతువులన్యవస్తువులు ♦ సౌధములుంబడద్రొక్కఁబుప్కరం బంతయురిత్తనేలయయి ♦ యంబుధిమున్గఁగనయ్యెఁబల్లొగిన్. ౨౫.

కం. మునుధాతఁగనఁగనేగిన | ఘననిర్ఝరులెల్లనతనిఁ ♦ గన్గొని తెల్ప న్మనమున నెల్లనెఱింగిన | వనజోద్భవుఁడపుడు వెడలె ♦ వలనదియగుటన్. ౨౬.

ఆ. ప్రభలుగాంచియెదుటఁ ♦ బడలేకభీతిల్లు | త్రిదశులల్లబ్రహ్మ ♦ దేవువెనుక నిలువనాతఁడపుడు ♦ నిలుకడఁదాఁగాంచి | పరమశక్తికొఱగి ♦ ప్రస్తుతించె. ౨౭.

బ్రహ్మదేవుడు సీతాపరాశక్తిని స్తుతించుట.

శా. అమ్మా కాళిచిదాకృతీభగవతీ ♦ యబ్జాతపత్రేక్షణా వమ్మున్లోకమునొందనీనికృపతో ♦ వర్ధిల్లఁగాఁజేయుదా వెమ్మిన్బ్రానుదువప్పుడప్పుడిటుల ♦ న్నేలైనయాకారమీ సమ్మానంబదెనీకచెల్లుమహితా ♦ సంతోషసంశోభితా. ౨౮.

కరిబృంహితము. నిత్యముదమది ♦ నీకెతగుఁగద ♦ నీదుహృదియకళంకమా సత్యమయమగు ♦ సత్వగుణమునఁ ♦ జక్కగనుదగుచుందువీ దైత్యవధకునె ♦ తాల్చితివిగద ♦ ధార్ష్ట్యగరిమమునందు మే న్భృత్యసురలకు ♦ భీతితొలఁగెను ♦ క్షేమమునఁగనునీవిఁకన్. ౨౯.

తన్వి. అండజవాహాంగజహరులును నే ♦ నండగనిన్గొనియలరుదుమమ్మా దండితదుష్టావళివగునినుమా ♦ తల్లివటంచునుదలఁతుము సుమ్మా ఖండనభీమాకృతియిదివిడుమీ ♦ పాలితసజ్జనవనఁదగురూపున్ దండిగఁగైకోఁదలఁపవెయిఁకమా ♦ దండడివాసెనుగనెదము పెంపున్. ౩౦.

మంగళమహాశ్రీ. సంగరపటిష్ఠవయి ♦ చంపితివిరావణుని ♦ సాహసుసహస్రముఖునమ్మా భంగములువాసెనిఁక ♦ బాములుపెడంబడియెఁ ♦ బందఁదనమాఱునిఁకసుమ్మా పొంగుచునునీవిటులఁ ♦ బూన్కఁగనఁదాండవము ♦ భూతములుభీతిలెడిఁదల్లీ మంగళమొసంగుటకు ♦ మాన్యనగుసీతవయి ♦ మానవపుఁజేరుసుమవల్లీ. ౩౧.

చం. తొలఁగఁగఁజేసితాపదలు ♦ దూరములయ్యెభయంబులింకమా కొలఁదులనుండఁగాంచెదము ♦ కూర్చికొనంగలమెల్లసౌఖ్యము ల్బలియుఁడువీఁడుపుట్టఁగని ♦ భావముహోవమునొందనేఁటికీ వలసటఁదీర్చితావిభుని ♦ యండకుఁబొమ్మిఁకసీతవైయనన్. ౩౨.

రాముబ్రదికింపుమనుచు బ్రహ్మతో సీత చెప్పిన పతివ్రతాధర్మములు

చం జలజజవింటెయేనిపుడు ♦ జానకినైపతిచాయకేగఁగా నలమటనొందనాఁగదయ ♦ హావిభునీద్విసహస్రహస్తుఁడౌ బలమునగాడనేసినను ♦ బ్రాణముఁబాసియుఁబుష్పకంబునం దలరెడిఁజూడుమీవిపుడె ♦ తూతనిజీవితుఁజేయుముందుగన్. ౩౩.

మ. అంతనాతఁడు నన్నుఁ గాంచెడి ♦ నైనకార్య మెటింగెడిన్
సంతసించెడిఁ జిత్తమందును ♦ సన్నుతించెడి నవ్వడిన్
వింతయిద్దివిభుండుకన్నను ♦ వేడ్కనొందెడుఁ గావునన్
జింతనాయదితీఱు మున్విభు ♦ జీవితంబులొసంగినన్. ౮౪.

సీ. అనుపమప్రజ్ఞమ ♦ హాతిశయంబుగాఁ ♦ బెనగొన్న మాయలో ♦ మునిఁగియున్న
బహుకార్యములొనర్చి ♦ ప్రభఁజెందియుండియుఁ ♦ దెలిపినమాయచేఁ ♦ దెలియకున్న
ఈసహస్రాస్యుని ♦ వాసియెల్లను బాపి ♦ గుఱియెన్ను మాయనే ♦ కొట్టకున్న
వాఁడేయఁదాబడి ♦ వాఁడీల్గునట్టుల ♦ నేఁజేయమాయగా ♦ నెఱుఁగకున్న
మాయమానవుఁడై యొప్పు ♦ మహితు రాము | వేగ జీవితుఁ జేయుమో ♦ వేధయతఁడు
అల్పసంతోషికరుణాబ్ధి ♦ యనుఁగు ప్రేమ | మును పెనను గాంచు నిదికన్న ♦ ఘనత నెంచు.

కం. పతికెగ్గువాటిలఁగనే | మతినూవిన రోషమునను ♦ మహితాకృతియి
ద్ధతులితమైజతపడెరిపు | హతుఁజేసితిఁ బతికనంగ ♦ సార్థకమపుడో. ౮౬.

కం. పతికింజేఁదోడగుటయె | యతివకు సల్లక్షణంబు ♦ హాయియుఁ బతికోఁ
జతమూర్చికొన్నకతమని | యతులానందంబునొందు ♦ నాతం డెఱుఁగన్. ౮౭.

కం. ఏపట్టులనెయ్యేవిధి | నాపతికి సహాయినిగనె ♦ యనువర్తిలనో
నాపట్టులనయ్యేవిధిఁ | జూపట్టిన మెచ్చు భర్త ♦ చూచినమాత్రన్. ౮౮.

కం. మానవతికి నాథుఁడెకా | దానాయపు దేవుఁడతని ♦ తలఁపునకను వో
దానినిమానకపూనికఁ | దానొనరించినను మెచ్చుఁ ♦ దత్పతికన్నన్. ౮౯.

కం. తనపతియానందించెడి | పనిచేసెడునంతమేఁటి ♦ భాగ్యమెకన్న
న్వనజాక్షిహర్షవారిధి | మునుకొనుఁ బతితన్ను మెచ్చ ♦ మునుకలలేయున్. ౯౦.

కం. పతికుతుకముఁగనునట్లే | యతివప్రవర్తించు భూమి ♦ నదె పావనియౌ
సతికెచ్చుపతియెవివరణ | నతనికి నానందమెచ్చె ♦ యన్నిటఁ గానన్. ౯౧.

కం. సామాన్యకార్యములనే | ప్రేమాతిశయంబుగల్గు ♦ ప్రియుఁడెద మెచ్చుం
గామాని నినీమేటిది | నామగఁడుగనంగనైన ♦ నతినుతి సేయున్. ౯౨.

కం. పతి మెచ్చుకయే రంతగ | నుతియించిన నేమిఫలము ♦ నూల్కొనెడి నజా
గతిఁగలిగించెడియాతఁడె | సతిగుణదోషములు దెలియు ♦ జతపడ మేలౌ. ౯౩.

కం. నాపతిమీఁ ప్రాపకుఁడగు | ప్రాపవని శ్లాఘికొనుఁడు ♦ పరమామోదం
బాపతిననుగని పొందినఁ | జేపడుమత్కార్యసిద్ధి ♦ చెందెదఁ బ్రీతిన్. ౯౪.

కం. పతివలచిచేయుపనినే | జతపడుచుండుంగమిూకు ♦ సాయంబందో
నతివకు నితరుల్లనుతులా | గతి? పతియేకాకలేవు ♦ కమలజ భర్తన్. ౯౫.

ఆ. అన్న బ్రహ్మదేవుఁ ♦ డాయమకును మ్రొక్కి | యానని పుడచేయ ♦ నూనుదునని
పుష్పకంబుఁ జేరఁ ♦ బోవ నాసురలెల్లఁ | దల్లినడిగికొనిరి ♦ తముక్షమింప. ౯౬.

దేవతలు తమ్ముక్షమింప నమ్మహాదేవిని బ్రార్థించుట.

ఉ. ఓయమ నిన్ను నీశ్వరిఁగ ♦ నున్నతతేజమిదొప్పదానిఁగా
నీయఖిలప్రపంచమును ♦ నేర్పడఁజేసినమేఁటితల్లిఁగా
మాయతిహీనబుద్ధులకు ♦ మాయనెఱుంగఁగ రామిసీతనా
నేయతివోయటంచనిన ♦ హేయము లెన్నకుమమ్ము కాళికా. ౯౭.

ఉ. ఆవచనంబులైననుమ ♦ హాత్ముఁడు రాముఁడు మాకులేమిగా
నీవలనన్నటిల్లెనది ♦ నీవు నెఱుంగక చేష్టితంచునే
మావిభుఁ బాయనైనపర ♦ మాధినటంటిషికంటిమిప్పుడే
మావిధిఁ బల్కఁగూడనిమ ♦ హాత్మవు నీజనిముని నెఱుంగకే. ౯౮.

ఆ. తండ్రియాల్గనయ్యెఁ ♦ దానుదత్కారక | యనఁగఁ బరగితల్లి ♦ యెనరకున్న
నజ్ఞులైనబిడ్డ ♦ లరయఁగా నైనది | మాకుఁగలుగనట్టు ♦ వాకొనితిమి. ౯౯.

కం. క్షమియింపుము మముఁదల్లీ | శమయింపుము మహోగ్రభావ ♦ శరణియిదెల్ల
న్నమియింపు సీతవగుమీ | తమియింపుగఁదీఱనాథు ♦ దతిఁజేరఁగదే. ౧౦౦.

కం. సైరింపుము మాతప్పులు | పూరింపుము కరుణహృదయ ♦ భూషణమదిగా
సారింపుము తద్దృష్టిని | వారింపుము తీవ్రమూర్తి ♦ వసుధసుతవికై. ౧౦౧.

కం. కోరెదము తప్పునైపఁగ | మీయెదమదికూడినంత ♦ మీదయగలుగం
జేరెదము పాదసన్నిధి | వేఱెదము న్నిప్పుడింక ♦ వెలయునెజననీ. ౧౦౨.

కం. చింతకునుగారణంబగు ♦ నంతకునుడు సలతిశయిల్ల ♦ నయ్యెనెఱుఁగమిం
జెంతకును బిలువఁబొంగుచు | నింతకు నేమురియఁ గాంచు ♦ హీనులమమ్మా. ౧౦౩.

కం. ఏమాత్రమందితిరనకు | మేమాత్రపు మంచిచెడుగు ♦ లెఱుఁగని దశలో
నేమాత్రుం గినపితఁగన | నేమాత్రభిమానముడిగె ♦ నెన్నియొయునఁ గాన్. ౧౦౪.

ఆ. కానమమ్ము బ్రోవఁ ♦ గాదగుఁదల్లినా | హర్షమందెజనని ♦ యావిఘ్నంబు
తామ గాంచియంత ♦ నామోదమందుచు | ధాతవెనుకనడచి ♦ యాతతిఁజన. ౧౦౫.

బ్రహ్మదేవుడు శ్రీరాముని బ్రదికించుట.

వ. సీతామహాదేవి యాతెఱంగుననవివిని తచ్చేతఃప్రీతినొసర్తునని విధాతృదేవుండు తత్క్షణంబునఁజని పుష్పకంబుననెలకొని తుర్యాతీతనిద్రంగొని యున్నయయ్యంభోజాతమిత్రకులపవిత్రుండగు సీతాకళత్రుంగని యభిమంత్రపూర్వకంబుగా సాక్షతోదకంబులు సల్లిన నల్లనల్లనయ్యయ్యల్లనమెలఁకువఁగని ప్రఫుల్లపుండరీకోల్లసల్లోచనంబులు సల్లగవిప్పికనుడు మున్నున్నవైఖరికి భిన్నంబుగా నన్నుదటిలేకున్నదియు మున్నుపన్నుకొనియున్న యన్నరాశనుండు చన్నతెన్నుదెలియమియు ప్రోలలీలనొప్పుజేజేలను వేలకొలందుల వెనుగడఁగొన్న యాయేలికలచాలు తోహాళినున్నతమ్ముచూలి కాన్పింపనైనదియుం గూడి మహామోహాభయభ్రాంతుల ముప్పిరిఁగొలుప మున్నెచెదరియున్న చిత్తము తిన్ననకురానియెన్నికకననైనం బిచ్చివానిమచ్చున నిచ్చటచ్చటులకుఁజూపులు పుచ్చుచు ముచ్చటింపనిచ్చయేలేక ఏచ్చినవారిఁజనువిచ్చిపలుకనెనొచ్చికొనుచు నెచ్చినరోఁతనుచ్చరింపమాని యచ్చెట్టరక్కసుఁగాంచితాఁబిచ్చలించియుంటబొచ్చెమొందుదునొక్కొయనుపుచ్చడీకఁదమునసెయుండి తనపడ్డరోఁటునో మునుజేడ్డగోఁటును సతియడ్డవాఁటునుజతపడ్డనీఁటును దగుదొడ్డపోఁటును దనవిడ్డదాఁటును నింతయొఱుంగని యాకృపాంతరంగుని మునుగానుపించి మోమెత్తఁగాంచి ముందునుతించి ముఖ్యవిరించి యిట్లనియె.

బ్రహ్మరాముస్తుతించి భ్రాంతిదీర్చి దేవింజూపుట.

ఉ. ఓకమలాయతేక్షణమ ♦ హోదధిఁగట్టిదశాస్యుఁద్రుంచునాఁ
డాకదనప్రదేశమున ♦ నాస్థనుతించినవాఁడబ్రహ్మనే
నీకనుపించువారమరు ♦ లిందఱమీవిటనుక్కుఁగానఁగా
నీకొలఁదిన్నుతింపఁగను ♦ నీకును మ్రొక్కఁగఁగంటిమిట్లురాఘవా. ౧౦౭.

కం. మునునీవువిష్ణుమూర్తివి । మనవులుమేమపుడుచేయ ♦ మమురక్షింపం
గనెజనియించితివిలలో । నినకులమునరాముఁడవన ♦ నిద్ధచరిత్రా. ౧౦౮.

చం. బొరిగొనితెల్లదానవుల ♦ భూతవిషాదదులైనద్రోహులం
జెఱుతఁదనంబునుండియిచె ♦ చేయుదువెల్లకుపీస్థలంబునం
బురములఁగానననంబులను ♦ బ్రియ్యఁగనైరఖిలాసురుల్మహా
ధ్వరములుసేయుచేలుమిఁక ♦ ధాత్రిభవత్ప్రతిభాచ్ఛగాత్రిగాఁ. ౧౦౯.

సీ. ఈయెడబాహుపీ ♦ ర్యాయతదర్పులై ♦ యీసహస్రముఖాదు ♦ లెసఁగియుండ
సతిచెప్పగానిని ♦ యతివేగమునవచ్చి ♦ కర్బురార్బుదమును ♦ గడియలోన
సంతతభండనో ♦ త్సాహావిక్రమమునఁ ♦ గండలుచెండాడి ♦ యుండినంత
ఆద్విసహస్రాక్షు ♦ నార్భాటమునుగాంచి ♦ వానిలక్ష్యముఁవిన్నఁ ♦ బూనికచెడి
నీవిటున్నమహాతల్లి ♦ నీవధూటి । యైనసీతామహాదేవి ♦ యాదురాత్ము
హాతునిఁగాఁజేసితాండవ ♦ మాడుచుండు । నెదురఁగన్గొందుముదమొప్ప ♦ బెదరకప్ప.

వ. అనివిన్నవించిన యావిధాతృవచనంబులం దొల్లింటివి విశేషసహ్యంబులుగాఁ గొనక పరధ్యానంబునవిన్న సుస్త్రరార్థంబు తత్సమయఘటితార్థంబు నర్థమిచ్చు నదగుటను దదర్థంబెతానిరీక్షించు చుండెనగుటను మిక్కిలిశ్రద్ధగవినుచుండెనుండఁ దుదకుశ్రవణగోచరంబుకానైనమహదాశ్చర్యకరవిషయంబు గ్రాహ్యంబుకాఁగనె. ౧౧౧.

శా. ఏదీ! యేఁటిది! యెక్కడెట్టులఁదగునీ ♦ స్వైళంబెపాళంబెనీ మీ
మీదేవత్వమమున్ననిక్కమెకదా? ♦ మీరెల్లనా రావణుం
డేదైనష్టటియింతుమాయనయియుం ♦ ద్రే? యెట్టులేనమ్ముదుఁ?
గాదేమో! నిజమేరుచెప్పుదురిటం ♦ గాంతేయిటింగూనునే! ౧౧౨.

కం. నిజమేకదయీమాటలె । యజాడవైయీవగుదువయ్య ♦ యమరులెవీర?
ప్రజనీచరేంద్రుశవమును । గజగామినియొప్పుచొప్పుఁ ♦ గనఁజేయుదురే? ౧౧౩.

ఆ. అదియునసురమాయ ♦ యైయుండదనినాకు । నమ్మకంబుతోఁచి ♦ సమ్మతిఁగనఁ
దగినదెల్లఁజేసి ♦ దిగులునుదీర్పరే । నాతిసీతచేఁత ♦ యీతెఱఁగుద! ౧౧౪.

కం. అంతకునడ్డుగఁదగుసుర । లంతటఁదొలఁగిననుధాత ♦ యాభువినేత
న్నంతసపడఁజేసెనుమును । వింతగఁబడియున్నదైత్య ♦ విభుమేన్జూపక ౧౧౫.

ఆ. ఎదురఁజూట్టుపట్ల ♦ నెల్లెడమున్నుండు । పురముటెల్లనడఁగి ♦ భూమిఁగలియు
తెఱఁగుజూపిశక్తి ♦ తూరుపడిఁదెలుపుచుఁ । జిత్తగింపుమొగమి ♦ కీర్తియనియె. ౧౧౬.

కం సంతసముకుదురనయ్యోను । వింతలుగననయ్యెశక్తి ♦ వినఱమెఱింగం
గాంతుఁడుచిత్తముచెదరని । యంతటిదళకపుడువచ్చి ♦ యాపైఁగనఁగాఁ. ౧౧౭.

తే. మాయలెల్లనువిడిపోయె ♦ మహితదివ్య । దృష్టిలభియించెదానసం ♦ తుష్టిమించె
సర్వమర్మంబులెఱుఁగంగ ♦ జతపడెనటఁ । దాండవముఁగాంచినుతియించెఁ ♦ దదనులయను

శ్రీరాముఁడు సీతాదేవిని తాండవవేళను వృత్తములఁబొగడుట.

లయగ్రాహి.

అందమగునీసొబగు ♦ నందముఁగనంగనిట ♦ నందియలమ్రోఁతలయ ♦ కుందగినబ్రహ్మా
నందమున నా డెదవు ♦ చందమిదియే తెలుపు ♦ డెందమున నీకగున ♦ మందముదమమ్మా
కొందలిముఁబాపుదువు ♦ కుందఁగన లేవుబుధ ♦ బృందములకుఁగొండనచు ♦ ముందిడుదులగ్గల్
మందలుగఁగూడికొని ♦ నందునిమిరాక్షసుల ♦ కుందడయకూన్చెదవు ♦ వందలుగనెగ్గల్

లయవిభాతి.

జననివయి లోకముల ♦ ఘనతరపుభక్తిగల ♦ జనులకునొసంగుదువు ♦ జనువునుసుఖంబుల్
ఘనమలరనిత్యమును ♦ నినునెడదనిల్పఁగల ♦ మునులకునుజేయుదువు ♦ పెనఁగొనుముదంబుల్
వినయమున నేరయిన ♦ వినుతులుపొనర్చిననె ♦ యనువుగనువారలను ♦ మనుపుదుచిరంబుల్
పనివడియుఁగోరికొన ♦ వినఁగనెదయారసముఁ ♦ జినుకుచునెకూర్చెదవు ♦ కొనఁదగువరంబుల్.

బంధురము.

సకలజగములకు ♦ సతతము శుభము ♦ న్సౌఖ్యమునిచ్చెదుని వెకదా
ప్రకటితమగుఁదోలి ♦ పలుకులనిదియే ♦ పండితవర్యులెఱుంగసదా
ఒకపనికొకరిఁగ ♦ నునిచితిసుమికం ♦ బోద్భవవిక్రమశంకరులన్
వికసితసరసిజ ♦ వితతనయననీ ♦ విశ్రుతకీర్తిఁగుంధిశలన్. ౧౨౧.

కవిరాజవిరాజితము.

విలసదనేకన ♦ వీనమణుల్గల ♦ వేలకొలందినగల్వెలుఁగన్
గళలనిట్టినువి ♦ కాసపుహాసముఁ ♦ గాయపుఁబెంపుఁబ్రభల్గలుగన్
గలిగినబాముల ♦ కారకుఁద్రొక్కిన ♦ కాళులమేళనమైతగున
గ్గలగలలాడెడి ♦ గజ్జెలమ్రోతలఁ ♦ గ్రమపునృత్యమొనర్తుకనన్. ౧౨౨.

మణిమాల.

ద్విసహస్రసబాహులుసహస్ర ♦ తీక్ష్ణముఖముల్గలట్టిదుడుకే
యసురాధినాథురణభూవి ♦ హారమునఁద్రొక్కిపుష్కరమునికే
కసచూర్ణరక్తములఁగూడు ♦ కర్బురపుఁబంకమైబిగిసెడిన్
వసమాలిసౌధములునెల్ల ♦ పౌరులులయింపనృత్యపువడిన్ ౧౨౩.

లాటీవిటము.

రమణీయతన్ప్రభలారభటి ♦ న్రక్షోధ్యక్షాంఘమ్ములువాపున్
సమరక్షితినీచరణాహుతికై ♦ చచ్చుందచ్ఛేషమ్ములెటోపున్
హిమవన్నగజారమగీరమణీ ♦ హృద్యంబుద్యోగమ్మయిచూపున్
సుమనోత్తమసంతతికెల్లెడల ♦ స్సద్ధర్మిద్ధమ్మారహిప్రాపున్. ౧౨౪

ప్రభాకలితము

భువనములెల్లనునీ వెసృష్టియుఁ ♦ బోషణంబులయుంబులన్.
దవిలినయాస్థయుఁబ్రీతిభారము ♦ దాకొనన్నటియింతిలన్
దివిభువినెల్లెడఁదేజరిల్లుదు ♦ దీనిలోఁగొనియుండెదా
వివరమెఱింగినవారలౌదురు ♦ వేదనేత్తలుసర్వదా. ౧౨౫.

అంబురుహము.

శ్రీమహితాసరసీరుహలోచన ♦ సీతజానకిభూసుతా
సామజదానవసంహరభామిని ♦ శ్యామలాగిరిరాట్సుతా
సామజరక్షకవక్షనివేశిని ♦ సాగరోద్భవశ్రీసతీ
తామరసప్రభవాంకనివాసిని ♦ ధర్మరూపిణిభారతీ. ౧౨౬.

భూతిలకము.

నిర్మలవిగ్రహనిత్యహర్షిణి ♦ నిన్నుఁగొల్చినవారికిన్.
ధర్మవిచారణదార్ఢ్యమబ్బెడి ♦ దానికాఫలసిద్ధికిన్
మర్మములెల్లనుమాయవీడిస ♦ మంజసంపుఁబథంబగున్
కర్మవిపత్తులుకానవైయువి ♦ కారభావహరంబగున్. ౧౨౭.

మత్తకోకిల.

భువనమోహినివైయొకప్పుడు ♦ పుట్టుచుందువిలాసినీ
శివసతీత్వమునందదంగముఁ ♦ జెందునర్థశరీరిణీ
జవముమీఱనొకొక్కవేళను ♦ శక్తిరూపముఁదాల్పనోఁ
దవిలిఘోరదురాత్ములన్వడి ♦ ధార్ష్ట్యపుష్టినిగూల్పనో. ౧౨౮.

పాలాశదళము.

సురవరులుఘనమునులు ♦ స్తుతులొగినిజేయన్
గిరిశుఁడునుహరివిధులుఁ ♦ గినుకలెడఁబాయన్

వరకరుణ సుజనులకు ♦ వడి సుఖము లీయన్
బారిగొనుదుకుజనులను ♦ బొడమఁదగుమాయన్. ౧౨౯.

శిఖరిణి.

మహాదేవీ నిత్యామహితగుణస ♦ మ్మానసహితా
మహేశానస్తవ్యామహిపవరరా ♦ మప్రియహితా
సహస్రాస్యప్రాణేంధనశిఖిసమా ♦ సన్మునినుతా
సహస్రాక్షాద్యాదిత్యతతభయహా ♦ సామ్యరహితా ౧౩౦.

అశ్వగతి.

చక్కని నీమృదుపాదసరోరుహ ♦ సంగతియేహృదయం
బక్కఁగఁ గాంచునొ దానికి సంతత ♦ హర్షమగుం దెలియన్
నిక్కపుమేలివిధానొందఁదలంచిన ♦ నీజపమేవరమా
దక్కినమూర్తులకీశ్వరివౌటను ♦ దాలిమితావరమా. ౧౩౧.

చంద్రశ్రీ.

అచింత్యాయవ్యక్తాసతత ♦ హరదేహాధిగమ్యా
వచోతీతాసీతావిబుధ ♦ వరదాభూతిరమ్యా
సుచారిత్రీమాతాభువన ♦ సుకరార్థప్రదాత్రీ
విచారంబుల్వాయున్నినిటు ♦ వినుతింపంబవిత్రీ. ౧౩౨.

కమలవిలసితము.

సరసిజభవుఁడును ♦ సకలసురేంద్రుల్ | హరిహరులిరుగురు ♦ నఖిలమునీంద్రుల్
నరమృగఖగములు ♦ నగనదులీవే | చరములచరములు ♦ సకలముఁగావే ౧౩౩.

వనమయూరము.

అక్కరనునిక్కముగ ♦ నక్కటికమీవే | దక్కఁగనునెక్కొలుపఁ ♦ దక్కనవిలేవే
చిక్కనగుమక్కువయె ♦ చిక్కెనఁదరింత్రే|యెక్కొలఁదిబక్కజను♦లిక్కడనెమింత్రే

చంచరీకావళి.

అమ్మామిమ్మేసుమ్మా ♦ యమ్మహాదేవియంచున్
నెమ్మిన్నమ్మన్నమ్మ ♦ ల్నెమ్మదింబొందవంచున్
ముమ్మారిమ్మంత్రమ్మే ♦ మున్మరింపందలంతుజ్
ఇమ్మాసమ్మానమ్మే ♦ నెమ్మెయింజెందమింతున్. ౧౩౪.

మేఘవిలసితము.

శ్రీదేవీనిను ♦ స్థిరమతిఁగొలువన్ | గాదేవీలగు ♦ ఘనపడినిలువన్
నీదేవీఁకగు ♦ నిరుపమమరయన్ | లేదేవీరుల ♦ లిపిఁదగుమెఱయన్. ౧౩౫.

చంద్రవర్త్మ.

కాళిచండిగిరి ♦ కన్యఫణిగళా | శూలినీత్రిపుర ♦ సుందరిబగళా
హేళికోటిసమ ♦ హృష్టకరవిభా | చాలనమ్మెదను ♦ సంఘటితశుభా. ౧౩౬.

భుజంగప్రయాతము.

భవానీమృడానీసు ♦ పంకేజపాణీ | అవాశక్తిశాంతాయ ♦ నంతాజవాణీ
శివాశ్రీసతీభద్ర ♦ చిద్రూపిబాలా|యవేద్యాయచింత్యాస ♦ హస్రాస్యకాలా. ౧౩౭.

కతిపయవృత్త కందద్వయ రగడగర్భిత సరసిజము.

నిక్కంబౌడునీమదినెక్క ♦ న్నిలయపుఁబటిమను ♦ నెగడుదయగదా
చొక్కంబౌడునోసోముఁడుసొక్క ♦ జ్జులుకగరిమఁగను ♦ సొగసుమొగముదా
చిక్కంబౌడునీసీమనుచిక్క ♦ జ్జెలఁగునసురకను ♦ జిగినుడుపుటిదా
యొక్కంబౌడునోనోమిడియొక్క ♦ న్నులుకుగదురఁగను ♦ నోగిభవిఁబడఁదా. ౧౩౮.

ఇందలిగర్భితవృత్తములు.

1. నిలయపుఁబటిమను ♦ నెగడుదయగదా | చులకగరిమఁగను ♦ సొగసుమొగముదా
చెలఁగునసురకను ♦ జిగినుడుపుటిదా | యులుకుగదురగను ♦ నోగిభువిఁబడఁదా.

2. నిలయపుఁబటిమను ♦ నిక్కంబౌడున్ | జులుకగరిమఁగనుఁ ♦ జొక్కంబౌడున్
చెలఁగునసురకను ♦ చిక్కంబౌడున్ | ఉలుకుగదురఁగను ♦ నొక్కంబౌడున్.

3. నెగడుదయగదా ♦ నీమదినెక్కన్ | సొగసుమొగముదా ♦ సోముఁడుసొక్కన్
జిగినుడుపుటిదా ♦ సీమనుజిక్కన్ | ఒగిభువిఁబడఁదా ♦ నోమిడియొక్కన్.

4. నిలయపుఁబటిమను ♦ నెగడుదయగదా ♦ నిక్కంబౌడునీమదినెక్కన్
చులుకగరిమగను ♦ సొగసుమొగముదా ♦ చొక్కంబౌడునోసోముఁడుసొక్కన్.
చెలఁగునసురకను ♦ జిగినుడుపుటిదా ♦ చిక్కంబౌడునీసీమనుజిక్కన్
ఉలుకుగదురఁగను ♦ నోగిభువిఁబడఁదా ♦ నొక్కంబౌడునోనోమిడియొక్కన్.

5. నెగడుదయగదా ♦ నిలయపుఁబటిమను ♦ నీమదినెక్కన్నిక్కంబౌడున్
సొగసుమొగముదాఁ ♦ జులుకగరిమగను ♦ సోముఁడుసొక్కంజొక్కంబౌడున్.

జిగినుడుపుటెదా ♦ చెలఁగునసురగను ♦ నీమనుజిక్కంజిక్కంబోడున్
ఒగిభువిఁబడఁదా ♦ నులుకుగదురఁగను ♦ నోమిడియుక్కన్నొక్కంబోడున్.

6. నీమదిసెక్క ♦ న్నిలయపుఁబటిమను ♦ నిక్కంబోడు ♦ న్నెగడుదయగదా
సోముఁడుసొక్క ♦ జ్జులుకగరిమగను ♦ జోక్కఁబోడు ♦ న్సొగసుమొగముదా
సీమనుజిక్క ♦ జ్జెలఁగునసురగను ♦ చిక్కఁబోడు ♦ జ్జిగినుడుపుటిదా
ఓమిడియుక్క ♦ న్నులుకుగదురఁగను ♦ నొక్కంబోడు ♦ న్నొగిభువిఁబడఁదా.

7. నీమదిసెక్క ♦ న్నిక్కంబోడు ♦ న్నెగడుదయగదా ♦ నిలయపుఁబటిమన్
సోముఁడుసొక్క ♦ జ్జొక్కంబోడు ♦ న్సొగసుమొగముదా ♦ జులుకగరిమఁగన్
సీమనుజిక్క ♦ జ్జిక్కంబోడు ♦ జ్జిగినుడుపుటిదా ♦ జెలఁగునసురగన్
ఓమిడియుక్క ♦ న్నొక్కంబోడు ♦ న్నొగిభువిఁబడఁదా ♦ నులుకుగదురఁగన్.

8. కం. నిక్కంబోడున్నీమది । నెక్కన్నిలయపుఁబటిమను ♦ నెగడుదయగదా
చొక్కంబోడున్సోముఁడు । సొక్కజ్జులుకగరిమఁగను ♦ సొగసుమొగముదా.

9. కం. చిక్కంబోడున్సీమను । జిక్కంజెలఁగునసురకను ♦ జిగినుడుపుటిదా
యొక్కంబోడున్నోమిడి । యుక్కన్నులుకుగదురగను ♦ నొగిభువిఁబడఁదా.

10. రగడ. నెగడుదయగదా ♦ నిలయపుఁబటిమను । సొగసుమొగముదా ♦ జులుకగరిమగను
జిగినుడుపుటిదా ♦ చెలఁగునసురగను । నొగిభువిఁబడఁదా ♦ నులుకుగదురగను.

కతిపయవృత్త కంద రగడ గర్భిత మత్తాక్రీడ.

శ్రీరమ్యంబౌనమ్మాచేరన్ ♦ సిరిననుమనుపుము ♦ చిరమగుకరుణన్
ధీరత్వంబౌసుమ్మాతీరన్ ♦ దిరుగనిపదమిడు ♦ స్థిరమగుతరణన్
భారాధ్యంబౌలెమ్మాపారన్ ♦ పరమమ్ముదమొసఁగు ♦ పరువువివరణన్
సారాత్తంబౌనిమ్మాసౌరున్ ♦ జరగఁగసరిపడు ♦ సరణివిహరణన్. ౧౪౦.

✓ ఇందలి గర్భిత వృత్తములు.

1. శ్రీరమ్యంబౌనమ్మా । ధీరత్వంబౌసుమ్మా । భారాధ్యంబౌలెమ్మా । సారాత్తంబౌనిమ్మా.
2. శ్రీరమ్యంబౌఁజేరన్ । ధీరత్వంబౌఁదీరన్ । భారాధ్యంబౌఁబారన్ । సారాత్తంబౌసౌరున్.
3. శ్రీరమ్యంబౌ ♦ చేరన్నమ్మా । ధీరత్వంబౌఁ ♦ దీరన్సుమ్మా
భారాధ్యంబౌఁ ♦ బారన్లెమ్మా । సారాత్తంబౌ ♦ సౌరున్నిమ్మా.
4. సిరినమనుపుము ♦ చిరమగుకరుణన్ । దిరుగనిపదమిడు ♦ స్థిరమగుతరణన్
జరగఁగసరిపడు ♦ సరణివిహరణన్ । పరమముదమొసఁగు ♦ పరువువివరణన్.

5. శ్రీరమ్యంబౌఁ ♦ జిరమగుకరుణన్ । ధీరత్వంబౌ ♦ స్థిరమగుతరణన్
భారాధ్యంబౌఁ ♦ బరువువివరణన్ । సారాత్తంబౌ ♦ సరణివిహరణన్

6. సిరినమనుపుము ♦ శ్రీరమ్యంబౌ । దిరుగనిపదమిడు ♦ ధీరత్వంబౌ
బరమముదమొసఁగు ♦ భారాధ్యంబౌ । జరగఁగసరిపడు ♦ సారాత్తంబౌ.

7. సిరినమనుపుము ♦ చిరమగుకరుణన్ ♦ శ్రీరమ్యంబౌఁ ♦ జేరనెయమ్మా
తిరుగనిపదమిడు ♦ స్థిరమగుతరణన్ ♦ ధీరత్వంబౌఁ ♦ దీరనెసుమ్మా
పరమముదమొసఁగు ♦ పరువువివరణన్ ♦ భారాధ్యంబౌఁ ♦ బారనెలెమ్మా
జరగగసరిపడు ♦ సరణివిహరణన్ ♦ సారాత్తంబౌ ♦ సౌరునెయిమ్మా.

8. చిరమగుకరుణ ♦ న్సిరినమనుపుము ♦ శ్రీరమ్యంబౌఁ ♦ జేరనెయమ్మా
స్థిరమగుతరణ ♦ న్దిరుగనిపదమిడు ♦ ధీరత్వంబౌఁ ♦ దీరనెసుమ్మా
